సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+6 వెల: ₹ 5.50
సంపుటి: 16
సంచిక: 103
మంగళవారం 4-7-2023
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'


చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ..
గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 20 ఏళ్లుగా మూతబడి ఉన్న చిత్తూరు డెయిరీ పునరుద్ధరణలో భాగంగా అమూల్ ద్వారా రూ. 385 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు నేడు చిత్తూరులో భూమిపూజ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

పూర్తి స్థాయి నిర్వహణలో ఉన్న సమయంలో దిగ్గజ సంస్థ అమూల్‌కి గట్టి పోటీ ఇచ్చిన చిత్తూరు డెయిరీ..
గత పాలకుల నిర్లక్ష్యం, పెత్తందార్ల స్వార్థ ప్రయోజనాల కారణంగా మూతబడితే,
దానికి జీవం పోసి పాడి రైతులకు అండగా నిలుస్తూ.. పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ..



చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ..

..జగనన్న పాలవెల్లువ పథకంలో మరో విప్లవాత్మక అడుగు



Amul
The Taste of India


గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 20 ఏళ్లుగా మూతబడి ఉన్న చిత్తూరు డెయిరీకి ఉన్న రూ.182 కోట్ల అప్పులను పూర్తిగా తీర్చి, దానికి మరలా జీవం పోస్తూ, అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకుని, అమూల్ ద్వారా రూ. 385 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు నేడు చిత్తూరులో భూమిపూజ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..
శంకుస్థాపన తర్వాత 10 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించే దిశగా అడుగులు..

చిత్తూరు డెయిరీ పునరుద్ధరణలో భాగంగా రూ. 150 కోట్ల వ్యయంతో దేశంలోనే అతిపెద్ద ఐస్ క్రీం ప్లాంటు నిర్మాణం.. దశల వారీగా పాల కర్మాగారం, బటర్ తయారీ విభాగం, పాలపొడి తయారీ విభాగం, UHT విభాగం, చీజ్ తయారీ విభాగం, పన్నీర్, యోగర్ట్ మరియు స్వీట్ల తయారీ విభాగాల ఏర్పాటు.. తద్వారా ప్రత్యక్షంగా 5వేల మందికి, అమూల్ ఔట్‌లెట్లు, పంపిణీ యంత్రాంగంతో కలుపుకుని పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి.. 25 లక్షల మంది పాడి రైతులకు లబ్ధి..


శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

1
అక్క చెల్లెమ్మలకు, రైతన్నలకు మేలు జరిగేలా సహకార రంగంలో మూతపడిన డెయిరీలను పునరుద్ధరించి పాడి రైతుల కళ్లల్లో వెలుగులు చూడాలన్న లక్ష్యంతో వారికి గిట్టుబాటు ధర, వినియోగదారుడు ఖర్చు చేసే ప్రతి పైసాకు విలువ చేకూరేలా నాణ్యమైన పాలు, పాల పదార్థాలు అందుబాటులో ఉండేలా దేశంలోనే అతి పెద్ద పాడి సహకార సంస్థ అమూల్ తో ఒప్పందం..

ఇది 'జగనన్న పాల వెల్లువ' ద్వారా అమూల్ తో ఒప్పందం తర్వాత పాడి రైతులకు కలుగుతున్న లబ్ధి..





2
మహిళా డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా పాడి రైతుల నుండి పాల సేకరణ.. ఇప్పటి వరకు 17 జిల్లాల్లో 3,06,692 మంది మహిళా పాడి రైతులతో 3,551 సంఘాల ఏర్పాటు.. అక్కచెల్లెమ్మలకు వీటి నిర్వహణలో అవసరమైన శిక్షణ, సహకారాన్ని అందించి వచ్చే లాభాలను ఆ సంఘ సభ్యులైన అదే అక్కచెల్లెమ్మలకు అందేలా చర్యలు..



3
ఇచ్చిన హామీ కంటే మిన్నగా.. జగనన్న ప్రభుత్వం చేపట్టిన పాలవెల్లువ పథకం వల్ల పాడి రైతులకు లీటర్ పాలకు రూ. 20 వరకు అదనంగా ఆదాయం.. మధ్య దళారీలు, కమీషన్ ఏజెంట్లకు స్వస్తి పలుకుతూ సేకరణ.. పాలకు ప్రతి 10 రోజులకు ఒకసారి అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ..

4
గత రెండేళ్లలో అమూల్ ద్వారా 8,78,56,917 లీటర్ల పాలు సేకరణ.. అమూల్ తో ఒప్పందం కారణంగా మార్కెట్ లో పోటీ పెరిగి ప్రైవేటు డెయిరీలు సైతం ధరలు పెంచాల్సిన పరిస్థితి.. దీంతో అక్కచెల్లెమ్మలకు రూ. 4,243 కోట్ల అదనపు ఆదాయం చేకూర్చిన జగనన్న ప్రభుత్వం...


ప్రస్తుత దీనావస్థ



పునరుద్ధరణ తర్వాత..

గ్రామాల్లోని ఆర్బీకేలకు అనుబంధంగా రూ.2,452 కోట్ల వ్యయంతో 4,796 ఆటోమేటెడ్ మిల్క్ కలెక్షన్ సెంటర్స్(AMC), బల్క్ మిల్క్ కూలింగ్ కేంద్రాలను (BMC) నిర్మించి మహిళా డెయిరీ సహకార సంఘాలకు అప్పగించే దిశగా అడుగులు.. రాష్ట్రంలోనే మొదటి సారిగా పాడి రైతులకు వారు పోసిన పాల నాణ్యతను అప్పటికప్పుడే నిర్ధారించి అక్కడికక్కడే రశీదు అందజేత..

అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధి, సాధికారతే లక్ష్యంగా పాడి పశువుల కొనుగోలుకు.. "వైఎస్సార్ ఆసరా", "వైఎస్సార్ చేయూత" పథకాల క్రింద ఆర్థిక సాయం మరియు జిల్లా సహకార బ్యాంకుల ద్వారా అక్కచెల్లెమ్మలకు హామీ అవసరం లేని బ్యాంకు రుణాలు.. పశువుల కొనుగోలులో అక్కచెల్లెమ్మలదే తుది నిర్ణయం..

వైఎస్సార్ చేయూత ద్వారా ఇప్పటి వరకు మూడు విడతల్లో రూ. 3,517.43 కోట్ల వ్యయంతో 3.37 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలకు పాడి పశువులు, మరో 1.32 లక్షల మందికి గొర్రెలు, మేకలు పంపిణీ చేసిన జగనన్న ప్రభుత్వం..

సలహాలు, సూచనలు, ఫిర్యాదులు ఏమైనా ఉంటే..
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్



డా॥ సీదిరి అప్పలరాజు
పశు సంవర్ధక, డెయిరీ, మత్స్య శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ" కార్యక్రమంలో భాగంగా 4 జూలై, 2023 నాడు ఉదయం 10 గంటలకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురి తప్పలేదు!

చిన్నప్పుడు విల్లు ఎక్కుపెట్టింది... లక్ష్యాన్ని ఛేదించింది.
ఇప్పుడు పిస్టల్ గురిపెట్టింది... వరుసగా పతకాలు సాధిస్తోంది.
ఆ మధ్యలో రైఫిల్‌తో కూడా సాధన చేసింది... మేఘన సాదుల.
'నాన్న దగ్గర వెపన్ చూస్తూ పెరిగాను మరి'... అంటూ...
షూటింగ్ ప్రాక్టీస్... సాధించిన పతకాల గురించి చెప్పింది.

హైదరాబాద్‌లో బీటెక్ చేస్తున్న మేఘన సాదుల... అంతర్జాతీయ క్రీడాకారిణి. లక్ష్యానికి గురి పెట్టిందంటే పతకం తోనే వెనుదిరుగుతుంది. గడచిన జూన్‌లో సూల్ (జర్మనీ)లో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్ కప్ షూటింగ్ పోటీల్లో 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో స్వర్ణం సాధించింది. అంతకంటే ముందు ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ షూటింగ్ చాంపియన్‌షిప్, భోపాల్‌లో జరిగిన నేషనల్ షూటింగ్ చాంపియన్‌షిప్ కాంపిటీషన్స్‌లోనూ పతకాలు సాధించింది, ఖేలో ఇండియా స్కీమ్‌కి కూడా ఎంపికైంది. ఈ నెలలో సౌత్‌కొరియాలో జరిగే పోటీల్లో పాల్గొననుంది. షూటింగ్‌లో బుల్లెట్‌లా దూసుకుపోతున్న మేఘన షూటింగ్ విషయాలతోపాటు తన ఇష్టాలు, అభిరుచులను సాక్షితో పంచుకుంది.

నాన్నే నాకు ఆదర్శం

మా నాన్న సారంగపాణి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నతస్థాయి అధికారి. నాన్నే నా రోల్‌మోడల్. నాకు నాన్న వెపన్ మీద క్రేజ్ ఉండేది. కానీ యూనిఫామ్ సర్వీస్‌లోకి రావాలనే ఆసక్తి పెద్దగా కలగలేదు. బుల్లెట్ ఎలా లోడ్ చేస్తారు, ఎలా



● మేఘన సాదుల

ఎయిమ్ చేస్తారనే ఆసక్తి పిల్లలకు సహజంగానే ఉంటుంది. అయితే నాకు సిక్స్‌త్ క్లాస్‌లో ఆర్చరీ (విలువిద్య) ప్రాక్టీస్ చేసే అవకాశం వచ్చింది. ఖమ్మం ఆర్చరీ అసోసియేషన్‌లో పుట్టా శంకరయ్య నా మెంటార్. టెన్త్‌క్లాస్ వరకు కంటిన్యూ చేశాను. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. ట్వెల్త్ క్లాస్‌లో ఉన్నప్పుడు స్కూల్‌లో ఉన్న షూటింగ్ రేంజ్‌లో రైఫిల్ ప్రాక్టీస్ చేశాను. కానీ అదంత సీరియస్ ప్రాక్టీస్ కాదు. రోజూ పది నిమిషాలకంటే అవకాశం ఉండేది కాదు. సీరియస్‌గా ప్రాక్టీస్ మీద దృష్టి పెట్టింది మాత్రం కరోనా టైమ్‌లోనే.

సంగీతంతో స్నేహం

ఇంట్లోనే షూటింగ్ రేంజ్ ఉంది. రోజూ ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రాక్టీస్ చేస్తాను. మధ్యాహ్న భోజనం తర్వాత రెండు–మూడు గంటల విరామం. సాయంత్రం ఫిట్‌నెస్ ప్రాక్టీస్ ఉంటుంది. ఏకాగ్రత సాధన కోసం మెడిటేషన్ చేస్తాను. ఉదయం షూటింగ్ తగ్గినప్పుడు సాయంత్రం ఓ గంట- రెండు గంటలు ప్రాక్టీస్ చేస్తాను. ప్రాక్టీస్‌లో బాగా రాణించినప్పటికీ ఒక్కోసారి పోటీల్లో రాణించలేకపోవచ్చు. నాకూ కొన్ని అనుభవాలున్నాయి. అందుకు నాకు నేనుగా ఆలోచించుకుని ఒక రొటీన్‌ని డిజైన్ చేసుకున్నాను. ఇంట్లో ఎలాగైతే షూటింగ్ తర్వాత మ్యూజిక్ వింటూ రిలాక్స్ అవుతానో, కాంపిటీషన్‌లకు వెళ్లినప్పుడు కూడా అదే రొటీన్‌ని కొనసాగించాలనుకున్నాను. ఈ గేమ్‌లో లక్ష్యాన్ని ఛేదించడానికి మెదడును చాలా కండిషన్ చేసుకుంటాం. మైండ్ అదే కండిషన్‌లో కొనసాగకూడదు. తప్పనిసరిగా రిలాక్స్ కావాలి. అలా నాకు మ్యూజిక్ ఒత్తిడిని తగ్గించే బెస్ట్ ఫ్రెండ్. సినిమాలు బాగా చూస్తాను.

కలా... నిజమా!

కరోనా టైమ్‌లో క్లాసులు ఆన్‌లైన్‌లో జరిగేవి. ఖాళీ సమయం ఎక్కువగా ఉండేది. అప్పుడు మా కోచ్ ప్రసన్న కుమార్ సూచనతో 25 మీటర్ల పిస్టల్ షూటింగ్ ప్రాక్టీస్ మొదలు పెట్టాను. నేను పూర్తిస్థాయిలో పిస్టల్ షూటింగ్ ప్రారంభించిన నాటికి మూడు వారాల్లో రాష్ట్రస్థాయి పోటీలున్నాయి. ఆ పోటీల్లో పాల్గొనడం, గోల్డ్ మెడల్ తెచ్చుకోవడం అంతా కలలా జరిగిపోయింది. అదే ఏడాది రాష్ట్ర స్థాయి పోటీల్లో నాలుగు పతకాలు రావడంతో నా మీద నాకు నమ్మకం కలిగింది, ఆత్మవిశ్వాసం పెరిగింది. జాతీయస్థాయిలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించాను. ఉస్మానియా తరఫున ఆల్ ఇండియా షూటింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాను. మన దేశం తరఫున ఆడటం గర్వంగా ఉంది.

సాంత్వన అమ్మ ఫోన్‌తోనే!

ఖేలో ఇండియా క్యాంప్‌లో మాకు సౌకర్యాలు చాలా బాగుంటాయి. నిపుణులు సూచించిన ఆహారం, ప్రాక్టీస్‌కు అనువైన వాతావరణం ఉంటుంది. నేను ఏమాత్రం షూటింగ్‌లో సరిగ్గా రాణించనట్లు అనిపించినా, మొదట చేసే పని అమ్మకు ఫోన్ చేయడమే. అమ్మ ఇచ్చే కౌన్సెలింగ్ నన్ను తిరిగి నా లక్ష్యం మీద దృష్టి పెట్టేలా ప్రోత్సహిస్తుంది. నా ప్రతి మూమెంట్‌లో మా అమ్మానాన్న, అన్నయ్య ఉంటారు. అన్నయ్య స్పెయిన్‌లో చదువుకుంటున్నాడు. పోటీల్లో పాల్గొనడం ఒక వైపు... ఇంజినీరింగ్‌లో క్లాసులు మరోవైపు... ఈ రెండింటినీ బాలెన్స్ చేయడం కష్టమవుతోంది. అందుకే బీటెక్‌లో ఓ ఏడాది విరామం తీసుకుని ప్రాక్టీస్ మీదనే దృష్టి పెట్టాను. షూటింగ్ లో అత్యున్నత స్థాయికి చేరాలనేది నా ఆకాంక్ష. ఆ తర్వాత బీటెక్ మైనింగ్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేసి, సివిల్ లేదా మైనింగ్ ఫీల్డ్‌లో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాలనేది నా ఆశయం. ఇప్పటికైతే ఇదే, ఆ తర్వాత అభిప్రాయం మారవచ్చేమో'' అని నవ్వేసింది మేఘన.

– వాకా మంజులారెడ్డి, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి
ఫొటోలు : మోహనాచారి

ఇంటిప్స్



● మార్కెట్లో దొరికే డిష్ వాష్ బార్‌లు, లిక్విడ్‌లు మన చేతులకు హాని చేస్తాయి. రసాయనాలతో తయారయ్యే ఈ వాష్ బార్లు మన చర్మంలోని తేమని హరించి వేసి వివిధ రకాల చర్మ సమస్యలకు దారి తీస్తాయి. అందువల్ల వీటికి ప్రత్యామ్నాయం చూద్దాం...

● వెనిగర్‌లో కలిపిన నీటిలో పదినిమిషాలు గిన్నెలను నానబెట్టి తరువాత కొబ్బరి పీచు లేదా స్క్రబ్బర్‌కి బేకింగ్ సోడాని అద్దుకుని తోమితే గిన్నెలు తళతళలాడతాయి.



● గంజినీళ్లలో బేకింగ్ సోడా వేసి పదినిమిషాలు ఉంచాలి. తరువాత ఈ నీటితో గిన్నెలను తోమితే మురికితోపాటు, జిడ్డు కూడా పూర్తిగా పోతుంది.

● బేకింగ్ సోడాలో నిమ్మరసం కలిపి గిన్నెలు తోమితే జిడ్డు, వాసన వదిలి చక్కగా శుభ్రపడతాయి.

న్యూస్‌మేకర్

'కీజ తెరు' అనంటే
తమిళంలో 'దిగువ వీధి' అని అర్థం.
ప్రతి ఊరిలో దిగువ వీధి ఉంటుంది.
దిగువ వీధిలో ఎవరుంటారో
ఊరి వారికి తెలుసు.
దళితులు.
వారు నివసించే ప్రాంతాన్ని
ఆ విధంగా గుర్తిస్తారు.
'ఇలా పేరులో వివక్షను తొలగించండి' అని
తమ వాడ పేరును మార్చడానికి
సంవత్సరం పాటు
పోరాడింది అనసూయ అనే అమ్మాయి.
దిగువ వీధికి బదులుగా వారి వీధి
మొన్నటి జూలై 1న
'ఇందిరా నగర్' అయ్యింది.
వివక్ష గుర్తులను చెరిపే
పోరాటం
కొనసాగిస్తానని
అంటోంది అనసూయ.



● ఇందిరా నగర్ బోర్డు దగ్గర తన పేట వాసులతో అనసూయ

మాది దిగువ వీధి కాదు

తమిళనాడు ముఖ్యమంత్రిగా స్టాలిన్ పదవి స్వీకరించాక 2022 అక్టోబర్‌లో గ్రేటర్ చెన్నై అంతటా కులాలను సూచించే వీధుల పేర్లను, భవంతుల పేర్లను తొలగించవలసిందిగా ఆదేశించాడు. దేశంలో అన్నిచోట్ల ఉన్నట్టే తమిళనాడులో కూడా ఊళ్లలోని కొన్ని వీధులను కులాల పేర్లతో పిలవడం వాడుకలో ఉంది. సామాజిక స్పృహ పెరిగాక ఈ ధోరణి తగ్గినా చైతన్యం ఎంతో అవసరం ఉంది. ముఖ్యంగా దళితుల విషయంలో. వీరికి ఆలయాల ప్రవేశంలోగాని, ఊరి కట్టుబాట్లలో ప్రాధాన్యం ఇవ్వడంలోగాని వివక్ష పాటిస్తున్నారనే ఎన్నో వార్తలు తమిళనాడు నుంచి వింటూ ఉన్నాం. ఈ నేపథ్యంలో అనసూయ శరవణ ముత్తు అనే 28 ఏళ్ల సివిల్ ఇంజినీర్ తన ఊరిలోని తన వాడకు మర్యాదకరమైన పేరు సాధించడంలో విజయం పొందింది.

ఆది ద్రావిడార్ తెరు

తమిళనాడులోని అరియలూర్ జిల్లాలో ఆనందవాడి అనే చిన్న పల్లె ఉంది. ఆ పల్లెలో 1994లో దళితులకు పట్టాలిచ్చారు. 2000 సంవత్సరానికి 100 కుటుంబాలు అక్కడ ఇళ్లు కట్టుకుని తమ పేటకు 'ఇందిరా నగర్' అని పేరు పెట్టుకున్నారు. అయితే వారు పెట్టుకునే పేరు వారు పెట్టుకోగా ఊరు వారిని తాను 'ఎలా గుర్తించాలనుకుంటున్నదో' అలా గుర్తించి ఆ పేటను 'ఆది ద్రావిడార్ తెరు', 'పార తెరు', 'ఆది ద్రావిడార్ తెరు', 'కీజ తెరు', 'దళిత కాలనీ'... ఇలా పిలవడం మొదలెట్టింది. ఇవన్నీ కూడా దళితులు నివసించే ప్రాంతాన్ని సూచించేవే. 'నా చిన్నప్పుడు స్కూల్లో మా పేట పేరు చెప్పిన వెంటనే నేనెవరో పోల్చుకునేవారు. అప్పుడు నేను ఏమీ చేయలేకపోయాను' అని ఇదే ప్రాంతం, సామాజిక వర్గం నుంచి చదువుకుని సివిల్ ఇంజనీర్ అయిన అనసూయ శరవణముత్తు అంది. 'నేను కాలేజీ పూర్తి చేసి ఉద్యోగం కోసం వెళ్లిపోయాను. 2022లో తిరిగి వస్తే ఇంకా కులాన్ని సూచించే పేరుతోటే నా పేటను పిలుస్తున్నారు. ఇది ఎంతమాత్రం కుదరదు అని నిశ్చయించుకున్నాను' అంది అనసూయ.

అందరితో పోరాడి...

ఇందిరా నగర్ అనే పేరును రెవిన్యూ వారు ఏ మాత్రం పట్టించుకోకుండా 'దిగువ వీధి' అనే పేరుతోనే వీరి పేటను రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. అలాగే రేషన్ కార్డుల్లో, ఆధార్ కార్డుల్లో, ఓటర్ కార్డుల్లో, చివరకు పాస్‌పోర్టుల్లో కూడా ఇందిరా నగర్ అని తప్ప రకరకాల వివక్ష పేర్లతో ఇక్కడ నివసిస్తున్న దళితుల గుర్తింపు కార్డులు నమోదై ఉన్నాయి. దాంతో అనసూయ 2022 ఆగస్టు నుంచి పోరాటం మొదలెట్టింది. 'మొదట కలెక్టర్ చుట్టూ తిరిగాను. తిప్పించుకుని తిప్పించుకుని అక్టోబర్ నాటికి అఫీషియల్‌గా రికార్డుల్లో మార్చారు. కాని అసలు సమస్య పంచాయతీతో వచ్చింది. ఆనందవాడి పంచాయతీ మా పేటను దిగువ వీధి అని పిలవకూడదనే తీర్మానం చేయడానికి ఏమాత్రం ముందుకు రాలేదు. నేను పోరాడితే ఫిబ్రవరిలో తీర్మానం చేశారు. ఆ తర్వాత పంచాయితీ పెద్దలొచ్చి మా పేట ముందు బోర్డు పెట్టే కార్యక్రమంలో పాల్గొనమని ఎన్నిసార్లు తిరిగినా రాలేదు. దాని కోసం మళ్లీ పోరాడాల్సి వచ్చింది. చివరకు మొన్న జూలై 1న పంచాయతీ పెద్దలంతా వచ్చి బోర్డును నిలబెట్టి వెళ్లారు' అని తెలిపింది అనసూయ.

వివక్షాపూరితం

వెనుకబడ్డ, దళిత వర్గాలను సులువుగా గుర్తించేందుకు ఎప్పటి నుంచో వారు నివసించే ప్రాంతాలకు వివక్షాపూరితమైన పేర్లు పెట్టే ఆనవాయితీ ఉందని ఈ ఉదంతం విన్నాక అనసూయను అభినందిస్తూ విల్లుపురం ఎంపీ రవికుమార్ అన్నారు. 'నువ్వు ఎక్కడుంటావు అనే ప్రశ్నతో ఎదుటివారి కులం ఏమిటో ప్రాంతాన్ని బట్టి అర్థమవుతుంది. దీంతో వివక్ష మొదలవుతుంది. ఇలాంటి వివక్షాపూరితమైన పేర్లను రాష్ట్రమంతా తొలగించాలి' అని రవికుమార్ అన్నారు.

అనసూయలాంటి అమ్మాయిలు పూనుకుంటే అదెంత సేపు?

బోరున్న చోటే నీటి సంరక్షణ!

సాగుబడి
ఆరుద్ర కార్తె : జూలై 5 వరకు
పునర్వసు కార్తె : జూలై 6 నుంచి



● బోరు చుట్టూ ఇంకుడు గుంత నిర్మించిన దృశ్యం



● ఇంకుడు గుంత నిర్మించే ముందు ట్యాంకర్ నీరు పోసి బోరు సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న దృశ్యం

బోర్ల నుంచి ఎప్పుడంటే అప్పుడు నీటిని తోడుకోవాలంటే వానాకాలంలో వాటికి నీటిని తాపాలన్న అవసరాన్ని ఇప్పుడు చాలా మంది బోర్ల యజమానులు గుర్తిస్తున్నారు. సాధారణంగా వాన నీరు 10–15% మాత్రమే భూమిలోకి ఇంకుతుంది. బోరు చుట్టూ గుంత నిర్మిస్తే అక్కడ కురిసిన వర్షంలో 50%ని ఇంకింపజేసుకొని భూగర్భ జలాలను పెంచుకోవచ్చు. అయితే, ఎండిపోయిన, ఎండిపోబోతున్న బోర్లన్నిటికీ నీటిని ఇంకింపజేసుకునే సామర్థ్యాన్ని నిర్ధారించడం కోసం నీరు తాపే పరీక్ష చెయ్యాలని నిపుణులు చెబుతున్నారు. వాటర్ ట్యాంకర్ ద్వారా 5 వేల లీటర్ల నీటిని తీసుకువచ్చి బోరులో పోసి, నీరు లోపలికి ఎంతమేరకు వెళ్తున్నదీ పరీక్షిస్తారు. 200 మీటర్ల పరిధిలో పరిసరాల్లో ఏ బోరు నుంచీ నీటిని తోడకుండా ఉన్నప్పుడు ఈ నీటి పరీక్ష చేయాలి.

నీటి పరీక్షకు సాఫ్ట్‌వేర్ సాధనం

బోరు లోపలికి నీరు పోస్తున్నప్పుడు నీరు ఎక్కువగా బయటికి వచ్చేస్తే.. ఆ బోరుకు నీటిని ఇంకించుకునే సామర్థ్యం లేదని.. అది రీఛార్జ్ గుంత నిర్మాణానికి తగినది కాదని నిర్ధారించవచ్చు. ఒకవేళ నీరు చాలా వరకు లోపలికి ఇంకిపోతే ఆ బోరు చుట్టూ రీఛార్జ్ గుంత నిర్మాణానికి అనువుగా ఉందనుకోవచ్చు. ఈ నీటి పరీక్ష చేసేటప్పుడు ఉపయోగించే ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాధనాన్ని సికింద్రాబాద్‌కు చెందిన 'వాటర్ లైవ్‌లీహుడ్ ఫౌండేషన్' వ్యవస్థాపకులు రామ్‌మోహన్ రూపొందించారు. పేటెంట్‌కు దరఖాస్తు చేశారు. ఈ సాధనం ద్వారా బోరు వద్ద ఇంకుడుగుంత నిర్మించుకోవాలో వద్దో ఖచ్చితంగా నిర్ధారించుకోవచ్చని రామ్‌మోహన్(94401 94866) తెలిపారు.

అన్ని బోర్లూ పనికిరావు

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రాంతంలోని ఐనోల్, రామాజిపల్లి గ్రామాల్లో ప్రాంతంలో వాటర్ అండ్ లైవ్లిహుడ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 బోరు బావుల చుట్టూ వాన నీటి రీచార్జి గుంతల నిర్మాణం కోసం ట్యాంకర్లతో నీటి పరీక్ష చేశారు. 5 బోర్లు అనుకూలమని తేలింది. 2 బోర్లు అనుకూలం కాదని తేలింది. మరో 3 బోర్లకు రీచార్జి సామర్థ్యం తక్కువగా ఉంది. కాబట్టి, రీచార్జ్ గుంతకు బదులు ఫారం పాండ్‌ను ఏర్పాటు చేసుకోవటం మేలని నిపుణులు తేల్చారు.

ఏ బోర్లు అనుకూలం?

● బోరు బావి చుట్టూ భూమి లోపల విడి మట్టి పొరలు ఉంటే.. ఆ బోరు బావికి వాన నీటిని లోపలి పీల్చుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ● బోరు బావి చుట్టూ గట్టి మట్టి పొరలు భూమికి నీటిని పీల్చుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. ● భూమి లోపల మొరం లేదా బంక మట్టి పొరలు ఉంటే నీరు ఇంకదు. ● గుట్టలు, ఎత్తయిన ప్రదేశాల్లోని బోర్లు, భూమిలో దట్టమైన సున్నపు రాయి ఉన్న బోర్లు రీచార్జ్ గుంత నిర్మాణానికి అనువు కాదు.

7న నూజివీడులో మామిడి రైతుల సదస్సు

ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా ఈ నెల 7(శుక్రవారం)న నూజివీడులో మామిడి రైతుల సదస్సు జరుగుతుంది. నూజివీడులోని ప్రభుత్వాసుపత్రి రోడ్డులో బ్రహ్మకుమారి మఠం పక్కన ఛత్రపతి సదనంలో ఉ. 9 గం. నుంచి భారతీయ కిసాన్ సంఘ్, నోఫాల ఆధ్వర్యంలో సదస్సు జరగనుంది. పలువురు శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, మామిడి ఎగుమతిదారులు పాల్గొని అనేక అంశాలపై చర్చిస్తారని నోఫా కార్యదర్శి బి. రాజేశ్ తెలిపారు. అందరూ ఆహ్వానితులే.

● పండ్ల తోటల్లో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేసుకుంటున్న రైతులు
● సెన్సార్ల ద్వారా గాలి వేగం, తేమ, ఉష్ణోగ్రతల సమాచారం ఇస్తాయి. ఏ సమయంలో ఎంత నీరు పెట్టాలో చెబుతాయి.
● చీడపీడల ముప్పును ముందే హెచ్చరిస్తూ యాజమాన్య పద్ధతులను రైతు మొబైల్‌కు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తాయి.
● 20% ఖర్చు తగ్గి, 20% ఆదాయం పెరిగిందంటున్న అనంతపురం రైతులు

స్మార్ట్ సేద్యం!



● ఆటోమేటిక్ వెదర్ స్టేషన్

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ బహుళ ప్రయోజనాలు పొందుతున్నారు అనంతపురం జిల్లా పండ్ల తోటల రైతులు. 'ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల'ను ఏర్పాటు చేసుకుని చీడపీడలను ముందే పసిగట్టి తగిన జాగ్రత్తలు పాటిస్తూ పంట నష్టాన్ని నివారించుకుంటున్నారు. పనిలో పనిగా సస్యరక్షణ ఖర్చు సగానికి తగ్గినట్టే. నాణ్యత పెరగడమే కాదు.. ఆశించిన దిగుబడులు సాధిస్తున్నారు. ఈ సూత్రాలను 'స్మార్ట్'గా పాటిస్తూ పండ్ల తోటల్లో 'ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల' ద్వారా చక్కటి ఫలితాలను సాధిస్తున్నారు అనంతపురం రైతులు. దానిమ్మ, ద్రాక్ష, బొప్పాయి, బత్తాయి వంటి పండ్ల తోటలు సాగు చేసే పెద్ద రైతులకు వెదర్ స్టేషన్లు ఉపయుక్తంగా ఉన్నాయి. తోటల యాజమాన్యాన్ని 'స్మార్ట్' సాధనాలతో సులభతరం చేసుకోవడమే కాక ఖర్చును తగ్గించుకుంటూ అధికాదాయాన్ని ఆర్జిస్తున్నారు.

ఆటోమేటిక్ స్మార్ట్ వెదర్ స్టేషన్ సోలార్ సిస్టమ్‌తో నడుస్తుంది. భూమి రకాన్ని బట్టి 3 ఎకరాలకు ఒకటి సిఫారసు చేస్తున్నారు.. ఒకే పంటను సాగు చేసే రైతులు ఒక పరికరంతోనే సత్ఫలితాలను పొందుతున్నారు. రూ.50 వేల వ్యయంతో దీన్ని తోట మధ్యలో అమర్చుకోవాలి. భూమి లోపల కనీసం 2–3 మొక్కలను కలుపుతూ ఒక అడుగు లేదా 15 అంగుళాల లోతులో సెన్సార్‌ను పెడతారు. అలాగే, రాబోయే 14 రోజుల్లో ఉండే ఉష్ణోగ్రతలను అంచనా వేసేందుకు టవర్‌కు మధ్యలో మరో సెన్సార్‌ను ఏర్పాటు చేస్తారు.

గాలివేగం, తేమశాతం తెలుసుకునేందుకు టవర్‌కు రెండో వైపు 2.5–3 అడుగుల ఎత్తులో మరో సెన్సార్‌ను ఏర్పాటు చేస్తారు. భూమిలో ఉండే సెన్సార్ మొక్కల వేర్లకు ఏ స్థాయిలో నీరు అందుతోంది? వేర్ల దగ్గర తేమ శాతం, ఒత్తిడి ఎలా ఉందో చెబుతుంది. అలాగే రెండో సెన్సార్ ఉష్ణోగ్రతలను, మూడో సెన్సార్ ద్వారా గాలిలో తేమ శాతం, గాలి వేగం గురించి చెబుతుంది. రెయిన్ గేజ్ ద్వారా వర్షపాతాన్ని నమోదు చేస్తుంది. 3 సెన్సార్ల ద్వారా వచ్చే సమాచారాన్ని తనే విశ్లేషించుకొని రైతులకు తగిన సూచనలు, సలహాలతో మెసేజ్‌లు పంపుతుంది.







● బాగా పండిన బొప్పాయి, ద్రాక్ష, దానిమ్మ తోటలు

మంచి ఫలితాలొస్తున్నాయి



నేను 25 ఎకరాల్లో దానిమ్మ, 10 ఎకరాల్లో ద్రాక్ష పండ్లు సాగు చేస్తున్నా. మహారాష్ట్రకు చెందిన డాక్టర్ బాబాసాహెబ్ ఘోరే శిక్షణా కార్యక్రమంలో వీటి ప్రయోజనాల కోసం తెలుసుకున్నా. రెండేళ్ల క్రితం వీటిని మా తోటల్లో ఏర్పాటు చేశాం. చాలా బాగా పనిచేస్తున్నాయి. వచ్చే సిఫార్సులకు అనుగుణంగా యాజమాన్య పద్ధతులు పాటిస్తున్న. మంచి ఫలితాలు వస్తున్నాయి. ఏర్పాటు చేసిన ఫసల్ కంపెనీ ఏడాది పాటు ఉచితంగా సేవలందించింది. మా జిల్లాలో 10 మంది రైతులు ఈ పరికరాలను ఏర్పాటు చేసుకున్నారు. ఎకరాకు 5 టన్నులు దిగుబడి రాగా, పెట్టుబడులు పోను రూ.2-3 లక్షల వరకు నికరాదాయం వస్తోంది.

– గౌని పాతిరెడ్డి, కల్యాణదుర్గం, అనంతపురం జిల్లా (9440752434)

ఉంటుందో కూడా రైతులకు తెలియజేస్తుంది. టవర్ లోపల సిమ్ కార్డు నిక్షిప్తం చేసి ఉంటుంది. ఇది ఎప్పటికప్పుడు టెక్స్ట్ మెసేజ్ రూపంలో రైతుకు సమాచారం వస్తుంది. రైతు తోటలో ఉండాల్సిన అవసరం లేదు. ఎక్కడున్నా సరే ప్రత్యేక యాప్ ద్వారా మెసేజ్ రూపంలో అన్ని విషయాలు ఎప్పటికప్పుడూ తెలిసిపోతాయి.

ఏమైనా తెగుళ్లు సోకినట్టు గుర్తిస్తే తప్ప అనవసరంగా మందులు కొట్టే అవసరం ఉండదు. సిఫారసు చేసిన పురుగుమందులను సిఫార్సు చేసిన మోతాదులో స్ప్రే చేయడం వలన అదనపు ఖర్చు తగ్గుతుంది. సరైన సమయంలో సరైన మందు స్ప్రే చేయడం వలన దిగుబడి కూడా పెరుగుతుంది. తెగుళ్ల, చీడపీడలు సోకకుండా ముందస్తుగా గుర్తించడం వలన పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గించుకోవచ్చు. పురుగుమందుల వినియోగం తగ్గడంతో ఆశించిన స్థాయిలో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు. పొలంలో వెదర్ స్టేషన్‌ను ఏర్పాటు చేసుకున్న తర్వాత పెట్టుబడి ఖర్చు 20% తగ్గడంతోపాటు, నాణ్యత 50%, దిగుబడి 25% వరకు పెరుగుతుంది. 20% పైగా అదనపు ఆదాయం వస్తున్నదని రైతులు చెబుతున్నారు.

ఇంట్లో నుంచే తోట యాజమాన్యం



నేను 64 ఎకరాల్లో దానిమ్మ, బత్తాయి, బొప్పాయి తోటలు సాగు చేస్తున్నా. ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నా. ఇంట్లో కూర్చొని వ్యవసాయం చేయొచ్చు. వంట ఏ తెగులు బారినపడుతుందో అన్న దిగులు లేదు. ఎప్పటికప్పుడు సెల్‌ఫోన్‌కి మెస్సేజ్‌లొస్తాయి. సమాచారం చాలా పక్కాగా ఉంటుంది. అనుగుణంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటే చాలు. గతంతో పోలిస్తే నీరు 50% ఆదా అవుతుంది. 25% పెట్టుబడి ఖర్చులు తగ్గాయి. దిగుబడి పెరిగింది. పండ్ల నాణ్యత 50% పెరిగి మంచి రేటు కూడా వస్తోంది.

– సుగాలి చిన్న నాగరాజు, యలగలవంక తండా.
బేలుగుప్ప మం., అనంతపురం జిల్లా (7702828062)

చీడపీడలను ఇట్టే పసిగడుతుంది

గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉంది.. ఫలానా చీడపీడలు వచ్చే అవకాశం ఉంది. ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంది.. ఫలానా తెగులు సోకే ప్రమాదం ఉంది.. మరో గంటలో వర్షం పడే అవకాశం ఉంది వంటి హెచ్చరికలు పంపిస్తుంది. భూమిలో ఉండే సెన్సార్ ఆధారంగా ఏ సమయంలో ఎంత మేరకు నీరు పెట్టాలో చెబుతుంది. పోషక లోపాలు ఏమేరకు ఉన్నాయో గుర్తించి తగిన సిఫారసులు చేస్తుంది. చీడపీడలకు పిచికారీ చేసేందుకు వాతావరణం అనుకూలంగా ఉందో లేదో కూడా తెలియజేస్తుంది. ఎంత మోతాదులో ఎటు నుంచి పిచికారీ చేయాలో కూడా చెబుతుంది. టవర్‌కు ఉండే రెయిన్ గేజ్ ఆధారంగా పంటపొలం వద్ద ఎన్ని మిల్లీమీటర్ల వర్షపాతం పడింది? ఆ ప్రభావం పంటలపై ఏ మేరకు

– పంపాన వరప్రసాదరావు, సాక్షి, అమరావతి



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+6 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 103

మంగళవారం 4-7-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | CHENNAI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL







నాలుగేళ్ళ క్రితం
జగనన్న నాటిన సంక్షేమ విత్తనం
నేడు మహావృక్షం అయ్యింది.
వైఎస్సార్ నేతన్న నేస్తం
జగనన్న వసతి దీవెన
వైఎస్సార్ భీమా
డ్వాక్రా సున్నా వడ్డీ రుణాలు
వైఎస్సార్ చేయూత
జగనన్న సంపూర్ణ గృహ హక్కు
వాహనమిత్ర
అర్చకులకు గౌరవ వేతనం
వైయస్ఆర్ ఈబీసీ నేస్తం
వైఎస్సార్ జగనన్న ఇళ్ల పట్టాలు
జగనన్న పాల వెల్లువ
వైఎస్సార్ పెన్షన్లు
వైస్సార్ రైతు భరోసా
వైయస్ఆర్ కాపు నేస్తం
జగనన్న చేదోడు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా
పాస్టర్లకు గౌరవ వేతనం
దిశ యాక్ట్
మహిళా రక్షణకు అభయం
అమ్మఒడి
వైఎస్సార్ ఆసరా
రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ
జగనన్న విద్యా దీవెన
రైతులకు సున్నా వడ్డీ
ఆరోగ్యశ్రీ
జగనన్న చేదోడు
వైఎస్సార్ ఆసరా
వైఎస్సార్ పంటల భీమా
జగనన్న తోడు
వైఎస్సార్ మత్స్యకార భరోసా
నాడు-నేడు
రండి.. తరలిరండి...
"మాట తప్పని" మనసున్న దాత... జనరంజక "పాలనా" విజేత...
సకుటుంబ "సంక్షేమ" జననేత ఆంధ్ర రాష్ట్ర 'అభివృద్ధి' ప్రదాత,
ప్రజా హృదయ 'విశ్వ విఖ్యాత'...
మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు
నేడు చిత్తూరులో పాల డెయిరీ ప్రారంభోత్సవానికి మరియు
CMC 300 పడకల ఆసుపత్రి శంకుస్థాపనకు విచ్చేస్తున్న శుభసందర్భంగా
వారికి ఇదే మా హృదయపూర్వక స్వాగతం - సుస్వాగతం.
నేడు జరగనున్న
బహిరంగ సభకు
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు,
కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు
విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం
చేయాలని కోరుకుంటూ...
వేదిక: డి.టి.సి మైదానం
(పోలీసు గ్రౌండ్), చిత్తూరు
ఎం.సి.విజయానంద రెడ్డి
రాష్ట్ర వైస్ ఛైర్మన్, డైరెక్టర్ APSRTC (కేబినెట్ హోదా)
జిల్లా వై.ఎస్.ఆర్.సీ.పీ. ప్రధాన కార్యదర్శి, చిత్తూరు



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+6 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 103

మంగళవారం 4-7-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | CHENNAI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL







మెయిన్ 'డ్రా'కు రష్మిక

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నమెంట్‌లో హైదరాబాద్ అమ్మాయి శ్రీవల్లి రష్మిక సింగిల్స్ విభాగంలో మెయిన్ 'డ్రా'కు అర్హత పొందింది. థాయ్‌లాండ్‌లో సోమవారం జరిగిన క్వాలిఫయింగ్ చివరి రౌండ్ మ్యాచ్‌లో రష్మిక 6-1, 7-6 (8/6)తో మా షయి (చైనా)పై గెలిచింది. ఈ మ్యాచ్‌లో రష్మిక తొమ్మిది ఏస్‌లు సంధించింది. హైదరాబాద్‌కే చెందిన హుమేరా బహార్మస్, స్మృతి భాసిన్ క్వాలిఫయింగ్ చివరి రౌండ్ మ్యాచ్‌ల్లో ఓడిపోయారు.



వింబుల్డన్ టోర్నీ నుంచి వైదొలిగిన కిరియోస్

ఆస్ట్రేలియా వివాదాస్పద ఆటగాడు నిక్ కిరియోస్ సోమవారం మొదలైన ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ నుంచి వైదొలిగాడు. మణికట్టు గాయంతో బాధపడుతుండటంతో అతను ఈ నిర్ణయం తీసుకున్నాడు. గత ఏడాది పురుషుల సింగిల్స్ విభాగం ఫైనల్లో సెర్బియా స్టార్ జొకోవిచ్ చేతిలో కిరియోస్ ఓడిపోయి రన్నరప్‌గా నిలిచాడు. 30వ సీడ్‌గా బరిలోకి దిగిన కిరియోస్ తొలి రౌండ్‌లో బెల్జియం ప్లేయర్ గాఫిన్‌తో తలపడాల్సింది. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లోనూ అతను బరిలోకి దిగలేదు.



జొకోవిచ్



కెరీర్‌లో 24వ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ లక్ష్యంగా వింబుల్డన్ టోర్నీలో అడుగు పెట్టిన సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్ తొలి అడ్డంకిని అలవోకగా అధిగమించాడు. వరుస సెట్‌లలో గెలిచి టైటిల్ వేటను ఆరంభించాడు. 2018 నుంచి ఈ టోర్నీలో ఓటమి ఎరుగని ఏడుసార్లు చాంపియన్ ఎనిమిదోసారి విజేతగా అవతరించాలని పట్టుదలతో ఉన్నాడు. ఈ ఏడాది జరిగిన రెండు గ్రాండ్‌స్లామ్ టోర్నీలు ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్స్ జొకోవిచ్ ఖాతాలోకే వెళ్లాయి. వింబుల్డన్‌లోనూ జొకోవిచ్ అజేయంగా నిలిస్తే అరుదైన 'క్యాలెండర్ గ్రాండ్‌స్లామ్' ఘనత సాధించేందుకు జొకోవిచ్‌కు రెండోసారి అవకాశం లభిస్తుంది. 2021లో జొకోవిచ్ ఆస్ట్రేలియన్, ఫ్రెంచ్, వింబుల్డన్ టోర్నీలను గెలిచి చివరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచాడు. 1969లో రాడ్ లేవర్ (ఆస్ట్రేలియా) తర్వాత పురుషుల టెన్నిస్‌లో మరో ప్లేయర్ 'క్యాలెండర్ గ్రాండ్‌స్లామ్' ఘనతను సాధించలేకపోయాడు.

వేట మొదలు...

- జొకోవిచ్ శుభారంభం
- రెండో రౌండ్‌లోకి డిఫెండింగ్ చాంప్

లండన్: కాస్త పోటీ ఎదురైనా... కీలకదశలో స్పష్టమైన ఆధిపత్యం కనబరిచిన సెర్బియా టెన్నిస్ మేటి నొవాక్ జొకోవిచ్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో శుభారంభం చేశాడు. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో రెండో సీడ్ జొకోవిచ్ 6-3, 6-3, 7-6 (7/4)తో పెడ్రో కాచిన్ (అర్జెంటీనా)పై గెలుపొంది రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. 2 గంటల 12 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో జొకోవిచ్ 13 ఏస్‌లు సంధించాడు. తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేశాడు. 45 విన్నర్స్ కొట్టిన జొకోవిచ్ నెట్ వద్దకు 35 సార్లు దూసుకొచ్చి 23 సార్లు పాయింట్లు గెలిచాడు. జొకోవిచ్ 18వ సారి వింబుల్డన్ టోర్నీలో ఆడుతుండగా... కెరీర్‌లో తొలిసారి వింబుల్డన్ టోర్నీలో బరిలోకి దిగిన కాచిన్ పది ఏస్‌లు సంధించి, 29 అనవసర తప్పిదాలు చేశాడు. పురుషుల సింగిల్స్ ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో నాలుగో సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే) 6-1, 5-7, 6-4, 6-3తో లారెంట్ లోకిలి (ఫ్రాన్స్)పై, ఏడో సీడ్ రుబ్లెవ్ (రష్యా) 6-3, 7-5, 6-4తో మాక్స్ పర్సెల్ (ఆస్ట్రేలియా)పై, 14వ సీడ్ ముజెట్టి (ఇటలీ) 6-3, 6-1, 7-5తో వారిలాస్ (కెనడా)పై, 17వ సీడ్ హుర్కాజ్ (పోలాండ్) 6-1, 6-4, 6-4తో రామోస్ వినోలాస్ (స్పెయిన్)పై నెగ్గి రెండో రౌండ్‌లోకి ప్రవేశించారు.

స్వియాటెక్ బోణీ

మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ స్వియాటెక్ (పోలాండ్), నాలుగో సీడ్ జెస్సికా పెగూలా (అమెరికా), ఐదో సీడ్ కరోలినా గార్సియా (ఫ్రాన్స్), ప్రపంచ మాజీ నంబర్‌వన్ అజరెంకా (బెలారస్) రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు. తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో స్వియాటెక్ 6-1, 6-3తో లిన్ జు (చైనా)ను ఓడించగా... పెగూలా 6-2, 6-7 (8/10), 6-3తో లారెన్ డేవిస్ (అమెరికా)పై, గార్సియా 6-4, 6-3తో కేటీ వోలినెట్స్ (అమెరికా)పై, అజరెంకా 6-4, 5-7, 6-4తో యు యువాన్ (చైనా)పై విజయం సాధించారు.

నెదర్లాండ్స్ ఆశలు సజీవం



విక్రమ్‌జీత్

- ఒమన్‌పై 74 పరుగులతో గెలుపు
- విక్రమ్‌జీత్ సెంచరీ

హరారే: వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నీలో నెదర్లాండ్స్ నిలిచింది. సోమవారం జరిగిన 'సూపర్ సిక్స్' మ్యాచ్‌లో నెదర్లాండ్స్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 74 పరుగుల తేడాతో ఒమన్‌పై గెలిచింది. వర్షంవల్ల 48 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో ముందుగా నెదర్లాండ్స్ 48 ఓవర్లలో 7 వికెట్లకు 362 పరుగుల భారీస్కోరు చేసింది. ఓపెనర్ విక్రమ్‌జీత్ సింగ్ (109 బంతుల్లో 110; 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీతో కదంతొక్కాడు. వెస్లీ బరెసి (65 బంతుల్లో 97; 10 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు సెంచరీ భాగ్యాన్ని త్రుటిలో కోల్పోయాడు. తర్వాత మళ్లీ వానతో ఒమన్ లక్ష్యాన్ని 44 ఓవర్లలో 321 పరుగులుగా నిర్దేశించారు. అయితే ఒమన్ 44 ఓవర్లలో 6 వికెట్లకు 246 పరుగులే చేసింది. అయాన్ ఖాన్ (92 బంతుల్లో 105 నాటౌట్; 11 ఫోర్లు, 2) ఒంటరి పోరాటం చేశాడు.

నేడు జింబాబ్వే గెలిస్తే...

ఇప్పటికే శ్రీలంక జట్టుకు ప్రపంచకప్ బెర్త్ ఖరారు కాగా... రెండో బెర్త్ కోసం జింబాబ్వే, స్కాట్లాండ్, నెదర్లాండ్స్ రేసులో ఉన్నాయి. ఈరోజు స్కాట్లాండ్‌తో తమ చివరి 'సూపర్ సిక్స్' మ్యాచ్‌లో జింబాబ్వే గెలిస్తే మిగతా మ్యాచ్‌ల ఫలితాలతో సంబంధం లేకుండా ప్రపంచకప్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ స్కాట్లాండ్ విజయం సాధిస్తే మాత్రం జింబాబ్వే జట్టుకు అర్హత అవకాశాలు క్లిష్టమవుతాయి. నెదర్లాండ్స్, స్కాట్లాండ్‌ల మధ్య ఈనెల 6న జరిగే మ్యాచ్ ఫలితం తర్వాతే రెండో బెర్త్ ఎవరికి దక్కుతుందో ఖరారవుతుంది.

భారత్ టైటిల్ నిలబెట్టుకునేనా?

నేడు కువైట్‌తో 'శాఫ్' టోర్నీ ఫైనల్
- రాత్రి గం. 7:30 నుంచి డీడీ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

బెంగళూరు: దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య (శాఫ్) టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ భారత్ తొమ్మిదోసారి టైటిల్ సాధించాలనే లక్ష్యంతో నేడు జరిగే ఫైనల్లో పటిష్టమైన కువైట్‌తో ఆడనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్, కువైట్‌లు తలపడటం ఇది రెండోసారి. లీగ్ దశలో హోరాహోరీగా జరిగిన మ్యాచ్ 1-1తో 'డ్రా'గా ముగిసింది. లెబనాన్‌తో జరిగిన సెమీఫైనల్లో భారత్ చక్కని ప్రదర్శనతో పెనాల్టీ షూటౌట్‌లో గెలిచింది. మరోవైపు బంగ్లాదేశ్‌తో జరిగిన మరో సెమీస్‌లో కువైట్ 1-0తో విజయం సాధించింది. కువైట్, లెబనాన్ పశ్చిమ ఆసియా దేశాలైనప్పటికీ పోటీతత్వం ఉండాలనే ఉద్దేశంతో నిర్వాహకులు ఈ రెండు దేశాలకు ప్రత్యేకంగా ఆహ్వానించాయి. కంఠీరవ స్టేడియంలో ప్రేక్షకుల మద్దతుతో భారత్ నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. సొంతగడ్డపై జరుగుతుండటం భారత్‌కు అనుకూలాంశమైతే... హెడ్ కోచ్ ఇగోర్ స్టిమాక్ ఈ ఫైనల్‌కు కూడా జట్టుకు అందుబాటులో ఉండటం లేదు. పాకిస్తాన్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో మైదానంలోకి వెళ్లి ప్రత్యర్థి ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగడంతో 'రెడ్ కార్డ్'తో ఓ మ్యాచ్ సస్పెన్షన్‌కు గురయ్యారు. దీంతో లెబనాన్‌తో కీలకమైన సెమీస్ మ్యాచ్‌కు దూరమయ్యారు. అయితే టోర్నీ క్రమశిక్షణ కమిటీ అతనికి రెండు మ్యాచ్‌ల సస్పెన్షన్ విధించడంతో.... కువైట్‌తో అమీతుమీకి కూడా గైర్హాజరు కానున్నారు.



ట్రోఫీతో భారత జట్టు డిఫెండర్ సందేశ్ జింగాన్, కువైట్ జట్టు గోల్‌కీపర్ బదర్ బిన్ సానూన్

1 ఇప్పటి వరకు భారత్, కువైట్ జట్ల మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగాయి. భారత్ ఒక మ్యాచ్‌లో గెలిచింది. ఒక మ్యాచ్‌ను 'డ్రా' చేసుకుంది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.

కాంస్యం నెగ్గిన వ్రితి



సాక్షి, హైదరాబాద్: జాతీయ సీనియర్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు రెండో పతకం లభించింది. గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న ఈ పోటీల్లో సోమవారం మహిళల 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో తెలంగాణ అమ్మాయి వ్రితి అగర్వాల్ కాంస్య పతకాన్ని సాధించింది. వ్రితి 18ని:09.50 సెకన్లలో గమ్యానికి చేరి మూడో స్థానంలో నిలిచింది. ఆదివారం మహిళల 400 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలోనూ వ్రితికి కాంస్య పతకం దక్కింది. మహిళల 200 మీటర్ల మెడ్లే విభాగంలో హాషిక రామచంద్ర (కర్ణాటక) కొత్త జాతీయ రికార్డు నెలకొల్పింది. హాషిక 2ని:21.15 సెకన్లలో గమ్యానికి చేరి విజేతగా నిలువడంతోపాటు 2010 నుంచి రిచా మిశ్రా (2ని:23.62 సెకన్లు) పేరిట ఉన్న జాతీయ రికార్డును బద్దలు కొట్టింది. పురుషుల 800 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో ఆర్యన్ నెహ్రా (గుజరాత్; 8ని:01.81 సెకన్లు), మహిళల 100 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో అనన్య నాయక్ (మహారాష్ట్ర; 57.31 సెకన్లు) కూడా స్వర్ణ పతకాలు సాధించడంతోపాటు కొత్త జాతీయ రికార్డులు సృష్టించారు.

కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో యూకీ బాంబ్రీ



న్యూఢిల్లీ: గతవారం మలోర్కా ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో డబుల్స్ టైటిల్ సాధించిన భారత టెన్నిస్ ప్లేయర్ యూకీ బాంబ్రీ తన కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్‌కు చేరుకున్నాడు. సోమవారం విడుదల చేసిన డబుల్స్ ర్యాంకింగ్స్‌లో 30 ఏళ్ల యూకీ ఏకంగా 17 స్థానాలు పురోగతి సాధించి 58వ ర్యాంక్‌లో నిలిచాడు. రోహన్ బోపన్న ఒక స్థానం పడిపోయి 12వ ర్యాంక్‌కు చేరుకోగా... సాకేత్ మైనేని 76వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు.

మిగతా 'యాషెస్' టెస్టులకు లయన్ దూరం



లండన్: ఆస్ట్రేలియా మేటి ఆఫ్ స్పిన్నర్ నాథన్ లయన్ ఇంగ్లండ్‌తో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లోని మిగతా మూడు టెస్టులకు దూరమయ్యాడు. రెండో టెస్టులో బరిలోకి దిగడంద్వారా 36 ఏళ్ల లయన్ వరుసగా 100 టెస్టులు ఆడిన తొలి బౌలర్‌గా గుర్తింపు పొందాడు. అయితే రెండో టెస్టులో ఆట రెండో రోజు ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో లయన్ కాలి పిక్క కండరాల గాయానికి గురయ్యాడు. అనంతరం బౌలింగ్‌కు, ఫీల్డింగ్‌కు దిగని లయన్ ఆస్ట్రేలియా జట్టు అవసరాలదృష్ట్యా గాయంతోనే రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగి 15 పరుగులు చేశాడు. 2011లో అరంగేట్రం చేసిన లయన్ ఇప్పటి వరకు 122 టెస్టులు ఆడి 496 వికెట్లు పడగొట్టాడు. 2013 నుంచి పదేళ్ల కాలంలో లయన్ వరుసగా 100 టెస్టుల్లో ఆడాడు. ప్రస్తుత యాషెస్ సిరీస్‌లో మూడో టెస్టు గురువారం నుంచి లీడ్స్‌లో జరుగుతుంది.


సెప్టెంబర్ 8,9 తేదీల్లో ప్రొ కబడ్డీ వేలం



ముంబై: ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్ కోసం ఆటగాళ్ల వేలం కార్యక్రమం సెప్టెంబర్ 8, 9వ తేదీల్లో ముంబైలో జరగనుంది. స్వదేశీ, విదేశీ ఆటగాళ్లను 'ఎ', 'బి', 'సి', 'డి' కేటగిరీలుగా విభజించారు. 'ఎ' కేటగిరీలో ఉన్న వారి కనీస ధర రూ. 30 లక్షలుగా... 'బి' కేటగిరీ ప్లేయర్లకు కనీస ధర రూ. 20 లక్షలు... 'సి' కేటగిరీ ఆటగాళ్ల కనీస ధర రూ. 13 లక్షలుగా... 'డి' కేటగిరీ క్రీడాకారుల కనీస ధర రూ. 9 లక్షలుగా నిర్ణయించారు. వేలంలో 500కుపైగా క్రీడాకారులు బరిలో ఉన్నారు. తొమ్మిదో సీజన్‌లో పాల్గొన్న ఆటగాళ్లలో ఆరుగురిని అట్టిపెట్టుకునే సౌలభ్యం ఆయా ఫ్రాంచైజీలకు ఉంది. మొత్తం 12 జట్లు ఈ లీగ్‌లో ఉన్నాయి.

సినిమా

టీజర్‌కి వేళాయె



'సలార్'లో ప్రభాస్

సినిమా ప్రేమికులు ఎంతగానో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'సలార్' సినిమా టీజర్ విడుదలకు ముహూర్తం ఖరారైంది. ప్రభాస్ హీరోగా 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'సలార్'. శ్రుతీహాసన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హోంబలే ఫిలింస్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్న ఈ సినిమా మేజర్ షూటింగ్ పూర్తయింది. తాజాగా ఈ నెల 6న (గురువారం) ఉదయం 5 గంటల 12 నిమిషాలకు 'సలార్' టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సోమవారం చిత్రయూనిట్ ప్రకటించింది. ''కేజీఎఫ్ 2', 'కాంతార' చిత్రాలతో ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్‌ను సొంతం చేసుకున్నాం. ఇప్పుడు మా బ్యానర్ నుంచి వస్తున్న 'సలార్' చిత్రం కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తుంది. యాక్షన్ ప్యాక్డ్ మూవీ 'సలార్' టీజర్‌ను విడుదల చేయడానికి సర్వం సిద్ధమైంది'' అని హోంబలే ఫిలింస్ ప్రతినిధులు తెలిపారు. కాగా 'సలార్' చిత్రం ఈ సెప్టెంబరు 28న విడుదల కానుంది.

నాలుగోసారి...

హీరో అల్లు అర్జున్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో నాలుగో సినిమా తెరకెక్కనుంది. 'జులాయి' (2012), 'సన్నాఫ్ సత్యమూర్తి' (2015), 'అల..వైకుంఠపురములో..' (2020) చిత్రాల తర్వాత అల్లు అర్జున్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందనున్న కొత్త సినిమా ప్రకటన వెల్లడైంది. పద్మశ్రీ అల్లు రామలింగయ్య-మమత సమర్పణలో హారిక-హాసినీ క్రియేషన్స్, గీతా ఆర్ట్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించనున్నాయి. సోమవారం గురుపూర్ణిమ సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. 'ప్రపంచవ్యాప్త ప్రేక్షకులను అలరించడానికి అంతర్జాతీయ స్థాయిలో ఈ సినిమాను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ సినిమాకు చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు, ఇతర వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది. కాగా ఈ సినిమా సోషియో ఫ్యాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందని టాక్.



త్రివిక్రమ్ • అల్లు అర్జున్

రొమాంటిక్ ఎంటర్‌టైనర్

అనుష్కా శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి'. పి.మహేశ్ బాబు దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ సినిమాను ఈ వేసవిలో విడుదల చేయాలనుకున్నా కుదర్లేదు. దీంతో తాజాగా ఆగస్టు 4న ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు ప్రకటించి, కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. చెఫ్ అన్విత రవళి శెట్టి పాత్రలో అనుష్కా శెట్టి, స్టాండప్ కమెడియన్ సిద్ధు పాత్రలో నవీన్ పొలిశెట్టి కనిపిస్తారు. ఈ సినిమాకు సంగీతం: రధన్.



అనుష్క, నవీన్

కొత్త కామెడీ టైమింగ్‌ను చూస్తారు - హరీష్ శంకర్



అర్జున్ దాస్యన్, శ్రీసింహా, వశిష్ఠ, దశరథ్, హరీష్ శంకర్, ప్రణీత్, కాలభైరవ

''భాగ్ సాలే' సినిమాను నేను నిర్మించాల్సింది.. కానీ కుదరలేదు. శ్రీసింహాలో మంచి టైమింగ్ ఉంది. ఈ సినిమాలో కొత్త కామెడీ టైమింగ్‌ను చూస్తారు. దర్శకుడు ప్రణీత్‌తో నేను, విష్ణు కలిసి ఓ సినిమాను నిర్మించనున్నాం'' అని డైరెక్టర్ హరీష్ శంకర్ అన్నారు. శ్రీ సింహా కోడూరి, నేహా సోలంకి జంటగా ప్రణీత్ బ్రహ్మాండపల్లి దర్శకత్వం వహించిన చిత్రం 'భాగ్ సాలే'. అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కల్యాణ్ సింగనమల నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో శ్రీ సింహా మాట్లాడుతూ–''ఈ సినిమాతో అందర్నీ నవ్విస్తాం'' అన్నారు. ''భాగ్ సాలే' ప్రేక్షకులను అలరిస్తుంది'' అన్నారు ప్రణీత్. ''మంచి క్రైమ్ కామెడీ ఫిల్మ్ ఇది'' అన్నారు అర్జున్ దాస్యన్. ''ఈ తరహా చిత్రాలు చాలా తక్కువగా వస్తాయి'' అన్నారు యష్ రంగినేని.

అది సవాల్‌గా అనిపించింది - యుక్తి తరేజ

''నా మాతృభాష హిందీ. 'రంగబలి' కోసం తెలుగులో పెద్ద పేరాగ్రాఫ్ డైలాగులు నేర్చుకొని చెప్పడం సవాల్‌గా అనిపించింది. ఈ విషయంలో డైరెక్షన్ టీమ్‌కి థ్యాంక్స్. అలాగే దర్శకుడు పవన్‌గారు స్క్రిప్ట్‌ని ముందే నాకు ఇవ్వడంతో కొంచెం సులభం అయింది'' అని హీరోయిన్ యుక్తి తరేజ అన్నారు. నాగశౌర్య హీరోగా పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహించిన చిత్రం 'రంగబలి'. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ యుక్తి తరేజ మాట్లాడుతూ–''మాది హరియాణ. ఢిల్లీ యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ చేశాను. ఆ తర్వాత మోడలింగ్ మొదలుపెట్టాను. అనంతరం యాక్టింగ్ ఆడిషన్స్ ఇచ్చాను. 'లుట్ గయ్..' అనే పాట మంచి పేరు తీసుకొచ్చింది. పవన్‌గారు ఆడిషన్ చేసి 'రంగబలి'కి ఎంపిక చేశారు. ఇందులో మెడికల్ స్టూడెంట్ సహజంగా కనిపిస్తా. నా మొదటి సినిమాకే నాగశౌర్యగారితో పాటు మంచి నిర్మాణ సంస్థలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. తెలుగులో నాకు ఇష్టమైన హీరో అల్లు అర్జున్. ఆయనతో కలిసి డ్యాన్స్ చేయాలని ఉంది. హీరోయిన్స్‌లో అనుష్క శెట్టిగారు అంటే ఇష్టం. ప్రస్తుతం తెలుగులో కొన్ని కథలు వింటున్నాను'' అన్నారు.




ఆ ట్రెండ్ నిర్మాతలకు మంచిదే - అనిల్ సుంకర



''ప్రస్తుతం ఇండస్ట్రీలో రీ రిలీజ్ సినిమాల ట్రెండ్ నడుస్తోంది. వాటి ద్వారా నిర్మాతలకు అదనపు ఆదాయం వస్తోంది. ఏ ప్రొడ్యూసర్‌కి డబ్బులు వచ్చినా అది ఇండస్ట్రీకి వచ్చినట్లే. రేపు మా సినిమా కూడా రీ రిలీజ్‌కి రావచ్చు.. అది నిర్మాతలకు మంచిదే'' అని నిర్మాత అనిల్ సుంకర అన్నారు. శ్రీవిష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'సామజ వరగమన'. అనిల్ సుంకర సమర్పణలో ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మించిన ఈ సినిమా జూన్ 29 విడుదలైంది. ఈ సందర్భంగా అనిల్ సుంకర మాట్లాడుతూ...

- 'సామజ వరగమన' మా యూనిట్ నమ్మకాన్ని నిలబెట్టింది. ఈ విజయం చాలా తృప్తి ఇచ్చింది. ఈ కథకు శ్రీ విష్ణు కరెక్ట్‌గా సరిపోయాడు. మహేశ్ బాబు, నాని, శ్రీవిష్ణు... ఇలా ఎవరి మార్కెట్ వాళ్లది. 'సామజ వరగమన'ని తమిళంలో రీమేక్ చేయాలనే ఆలోచన ఉంది. ఇదే కాంబినేషన్‌లో మళ్లీ ఓ సినిమా ఉంటుంది.
- 'ఏజెంట్' ఫలితం విషయంలో యూనిట్ అందరి తప్పు ఉంది. కొన్ని కారణాల వల్ల బౌండ్ స్క్రిప్ట్‌తో వెళ్లలేకపోయాం. ఇకపై పూర్తి కథ లేనిదే ఏ సినిమాని సెట్స్‌పైకి తీసుకెళ్లను. పెద్ద సినిమాలకు కాంబినేషన్‌ని బట్టి బిజినెస్ ఉంటుంది. కానీ, చిన్న సినిమాలకు కొంచెం రిస్క్ ఉంటుంది. కథ బాగుంటేనే వర్కవుట్ అవుతాయి.
- మా బ్యానర్‌లో తీసిన 'హిడింబ' ట్రైలర్ నచ్చడంతో టేబుల్ ప్రాఫిట్ బిజినెస్ జరిగింది. అలాగే 'ఊరు పేరు భైరవ కోన' కంటెంట్ కూడా యూనిక్‌గా ఉంటుంది. చిరంజీవిగారితో తీస్తున్న 'భోళా శంకర్' ఫ్యామిలీ మూవీ. ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. ఆగస్ట్ 11న సినిమా విడుదలవుతుంది.

నేను దిగితే మిగిలేదుండదు!



రామ్

రామ్ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాకు 'స్కంద' అనే టైటిల్ ఖరారు చేశారు. 'ది ఎటాకర్' అనేది ఉపశీర్షిక. ఈ చిత్రంలో రామ్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. సోమవారం 'స్కంద' టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు చిత్రయూనిట్. 'మీరు (సినిమాలో రౌడీలను ఉద్దేశిస్తూ..) దిగితే ఊడేదుండదు... నేను దిగితే మిగిలేదుండదు..' అంటూ రామ్ చెప్పే డైలాగ్‌తో ఈ గ్లింప్స్ విడుదలైంది. జీ స్టూడియోస్, పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సెప్టెంబర్ 15న విడుదల కానుంది. ఈ సినిమాకు సంగీతం: తమన్, కెమెరా: సంతోష్ డిటాకే.

పాత రోజులు గుర్తొచ్చాయి - శ్రీకాంత్



ఆదిత్య ఓం, శ్రీకాంత్


''నాతో నేను' చిత్రంలోని రెట్రో సాంగ్ వినగానే మళ్లీ పాత రోజులు గుర్తొచ్చాయి. ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టు ఈ పాటను తీర్చిదిద్దారు'' అని హీరో శ్రీకాంత్ అన్నారు. సాయికుమార్, శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్ ప్రధాన పాత్రల్లో శాంతకుమార్ తూర్లపాటి దర్శకత్వం వహించిన చిత్రం 'నాతో నేను'. ప్రశాంత్ టంగుటూరి నిర్మించిన ఈ చిత్రంలోని రెట్రో మెలోడీ సాంగ్‌ను శ్రీకాంత్ విడుదల చేశారు. ''ఈ పాట చూస్తే ప్రేక్షకులు 1980 జ్ఞాపకాల్లోకి వెళతారు'' అన్నారు శాంతకుమార్. ''త్వరలో మా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తాం'' అన్నారు ప్రశాంత్ టంగుటూరి. ఈ చిత్రానికి కెమెరా: మురళీ మోహన్ రెడ్డి, సంగీతం: సత్య కశ్యప్, నేపథ్య సంగీతం: ఎస్ చిన్న, సమర్పణ: ఎల్లలు బాబు టంగుటూరి.

తెలంగాణ నేపథ్యంలో...



'పాక్కిలి' పోస్టర్ రిలీజ్ చేస్తున్న సుకుమార్

నేత్ర, శ్రేయస్ బట్టోజు, సుధీర్ శర్మ, సాయి రాఘవేంద్ర, ప్రద్యుమ్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'పాక్కిలి'. మహేష్ గంగిమళ్ల దర్శకత్వంలో వీఆర్‌జీఆర్ మూవీస్‌పై గొంగటి వీరాంజనేయ నాయుడు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు పోస్టర్‌ని డైరెక్టర్ సుకుమార్ విడుదల చేశారు. ''తెలంగాణ పల్లెటూరి నేపథ్యంలో, వాస్తవ ఘటనలతో రూపొందుతోన్న చిత్రం 'పాక్కిలి'. క్లైమాక్స్, రెండు పాటలు మినహా షూటింగ్ పూర్తయింది'' అన్నారు దర్శక-నిర్మాతలు. ఈ చిత్రానికి కెమెరా: జయపాల్ నిమ్మల.


'రాష్ట్రంలో నిరుపేదలెవరూ డబ్బులేని కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదు. అందుకే ఫీజుల చెల్లింపు పథకాన్ని చేపట్టాం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+6 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 103

మంగళవారం 4-7-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




ఐబీపీఎస్ నోటిఫికేషన్
4,045 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం - భవితలో




సెన్సెక్స్.. 65,000
19,300 పైకి నిఫ్టీ. ర్యాలీకి అధిక వెయిటేజీ షేర్ల దన్ను - బిజినెస్‌లో



ప్రధాని నివాసంపై డ్రోన్ కలకలం
ప్రధాని మోదీ నివాసంపై డ్రోన్ కనిపించిందన్న సమాచారం తీవ్ర కలకలం సృష్టించింది. అయితే దీనికి ఆధారాలు లభించలేదు.
వివరాలు 6లో ▸



హరియాణాలో అవివాహిత పింఛన్
అవివాహిత మహిళలు, పురుషులకు పింఛన్ అందించాలనుకుంటున్నట్లు హరియాణా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ చెప్పారు.
వివరాలు 6లో ▸



ఎత్తులు.. పై ఎత్తులు
మహారాష్ట్రలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీపై ఆధిపత్యం కోసం అజిత్ పవార్, శరద్ పవార్ వర్గాలు ప్రయత్నిస్తున్నాయి.
వివరాలు 6లో ▸



13న చంద్రయాన్-3 ప్రయోగం
చంద్రుడిపై అన్వేషణ కోసం ఈనెల 13వ తేదీన చంద్రయాన్-3ను ప్రయోగించనున్నట్లు ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ ప్రకటించారు.
వివరాలు 6లో ▸

ఫ్యాక్ట్ చెక్

రైతుకుంది ధీమా.. రామోజీకే లేదు

- దేశం మెచ్చిన వైఎస్సార్ ఉచిత పంటల బీమాపై ఈనాడు విషపు రాతలు
- చంద్రబాబు మళ్లీ అధికారం పొందడన్న ఆందోళనతో అడ్డగోలు కథనం
- అత్యంత పారదర్శకంగా రైతు ఎదుటే దెబ్బతిన్న పంట నమూనా సేకరణ
- బాబు హయాంతో పోలిస్తే నాలుగేళ్లలోనే దాదాపు రెట్టింపు కంటే ఎక్కువ పరిహారం
- బాబు ఐదేళ్లలో 30.85 లక్షల మందికి రూ.3,411.20 కోట్ల పరిహారం.. జగన్ ప్రభుత్వంలో ఇప్పటికే 44.28లక్షల మందికి రూ.6,684.84 కోట్ల పరిహారం
- ఖరీఫ్–22 సీజన్ కింద 10.20లక్షల మందికి మరో రూ.1,117.21 కోట్ల పరిహారం
- పారదర్శకంగానే పరిహారం లెక్కింపు.. సామాజిక తనిఖీలో భాగంగా ఆర్బీకేల్లో ప్రదర్శన
- వారంలో వచ్చిన అభ్యంతరాలు కేవలం 160.. జిల్లాలవారీగా పరిహారం వివరాలు
- అయినా 9 జిల్లాలకు సున్నా అంటూ అడ్డగోలు ఆరోపణలు

7 లో

తాడేపల్లిలో 108 అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





మరింత సేవకు..

146 కొత్త అంబులెన్స్‌లను ప్రారంభించిన సీఎం జగన్

రాష్ట్రంలో 768 అంబులెన్స్‌లు

గతంలో మండలానికొక అంబులెన్స్ కేటాయించిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి

అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా 146 కొత్త 108 వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. వీటిని తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. క్యాంపు కార్యాలయం బయట ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకున్న ఆయన అత్యాధునిక వసతులతో కూడిన అంబులెన్స్ వాహనాన్ని పరిశీలించారు. ఇందులో ఉండే వసతుల గురించి వైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. అనారోగ్య బాధితులను ఏ విధంగా అంబులెన్స్‌లోకి ఎక్కిస్తారో సీఎం అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేదిక పైకి చేరుకుని దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సీఎం జగన్ నివాళులు అర్పించారు. తర్వాత జెండా ఊపి అంబులెన్స్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ నందిగం సురేశ్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్, ఆరోగ్యశ్రీ సీఈవో హరేందిరప్రసాద్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. 108 అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా రూ.34.79 కోట్లతో 146 కొత్త అంబులెన్స్‌లను ప్రభుత్వం కొనుగోలు చేసింది. గత టీడీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన 108 వ్యవస్థను బలోపేతం చేస్తూ 2020లోనే మండలానికి ఒక 108 అంబులెన్స్‌ను సమకూర్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్రంలో 768 అంబులెన్స్‌లు ఉన్నాయి. కాగా, వీటిలో మరమ్మతులకు గురైన వాహనాల స్థానంలో కొత్త వాటిని ప్రవేశపెట్టారు.

గ్రామాలకు చేయూత


డల్లాస్ 'నాటా' తెలుగు మహాసభలనుద్దేశించి సీఎం జగన్ వీడియో సందేశం

- మీ అపార నైపుణ్యాలు, అనుభవంతో రాష్ట్రాభివృద్ధికి తోడ్పడండి.. మీ మూలాలన్నీ మన మట్టిలోనే.. మన గ్రామాల్లోనే
- గ్లోబల్ సిటిజన్‌గా ఎదగాలంటే చదువన్నది పెద్ద సాధనం
- నాలుగేళ్లలో విద్యారంగంలో తెచ్చిన విప్లవాత్మక మార్పులను చూడండి.. ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలను మార్చేశాం
- పిల్లల చదువులకు ప్రోత్సాహం
- గ్రామీణ ఆర్థిక సుస్థిరత దిశగా చర్యలు తీసుకున్నాం.. గ్రామీణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నాం
- ఊరూరా విలేజ్ క్లినిక్.. ఫ్యామిలీ డాక్టర్.. ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు
- రానున్న రోజుల్లో అపరిమిత బ్యాండ్‌విడ్త్‌తో ఇంటర్నెట్, డిజిటల్ లైబ్రరీలు కూడా..
- గ్రామ స్థాయిలో మన కళ్లెదుటే సాకారమవుతున్న గొప్ప మార్పులివి.. ఎన్నడూ లేని విధంగా 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టాం

2 లో

న్యూస్‌రీల్

అధికారికంగా 'అల్లూరి' జయంతి



మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవం ఈ నెల 4న(మంగళవారం) అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది.
వివరాలు 2లో ▸

ఈ ఏడాది 2.60 లక్షల టిడ్కో ఇళ్లు



ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 2.60 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ చెప్పారు. యలమంచిలిలోని ఎర్రవరం సమీపంలో నిర్మాణం పూర్తిచేసిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించారు.
వివరాలు 5లో ▸

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN
సూచించిన నేటి గుడ్లు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

గుడ్ల రిటైల్ ధర ₹ 72 డజన్	ఫారం దగ్గర లైవ్ బర్డ్	128	డ్రెస్డ్ స్కిన్‌తో	218
	రిటైల్ లైవ్ బర్డ్	150	స్కిన్‌లెస్	248

పోలవరానికి రూ.17,148 కోట్లు

ఈ నెల 31లోగా ఆ నిధుల మంజూరుకు కేబినెట్ మెమొరాండం సిద్ధంచేయండి

- కేంద్ర జల్‌శక్తి, సీడబ్ల్యూసీ, పీపీఏ అధికారులకు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి దిశానిర్దేశం
- దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ స్థానంలో కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి సూత్రప్రాయ అంగీకారం
- దీనిపై సోమవారంలోగా తుది నిర్ణయం చెప్పాలని అధికారులకు ఆదేశం





సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు తొలిదశ పూర్తికి అవసరమైన రూ.17,148 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర కేబినెట్‌కు పంపాల్సిన ప్రతిపాదన (మెమొరాండం)ను ఈనెల 31లోగా సిద్ధంచేయాలని కేంద్ర జల్‌శక్తి శాఖ, సీడబ్ల్యూసీ, పీపీఏ అధికారులకు ఆ శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ దిశానిర్దేశం చేశారు. ఢిల్లీలో ప్రాజెక్టు పనుల పురోగతిని సోమవారం ఆయన సమీక్షించారు. రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ సి. నారాయణరెడ్డి, పీపీఏ సీఈఓ శివ్‌నందన్‌కుమార్‌లు ఆ వివరాలను తెలిపారు. ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ గ్యాప్–2లో వరదల ఉధృతికి ఏర్పడిన అగాధాలలో ఇసుక పూడ్చివేత పనులు పూర్తయ్యాయని.. వైబ్రో కాంపాక్షన్ ద్వారా యథాస్థితికి తెచ్చే పనులు చేస్తున్నామని అధికారులు చెప్పారు. షెడ్యూలు ప్రకారమే పనులు చేస్తుండటంతో మంత్రి షెకావత్ సంతృప్తి వ్యక్తంచేశారు.

36 గ్రామాలకు పునరావాసం కల్పించడానికి ఓకే..

ప్రాజెక్టు తొలిదశ పూర్తికి రూ.12,911.15 కోట్లను మంజూరు చేసేందుకు కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని.. కానీ, 41.15 మీటర్ల కాంటూరు పరిధిలోకి మరో 36 గ్రామాలు వస్తాయని..
మిగతా 7వ పేజీలో ▶



ప్రశాంత విశాఖ..

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

విశాఖ నగరం అంతా టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి.. హోంశాఖ ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: విశాఖపట్నంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రశాంత విశాఖే లక్ష్యంగా అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు సిద్ధమైంది. విశాఖను టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి విస్తరించింది. విశాఖ పోలీస్ కమిషనరేట్‌నంతా టాస్క్ ఫోర్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి తెచ్చింది. ఈ మేరకు హోం శాఖ సోమవారం ఉత్తర్వులిచ్చింది. ఉత్తర్వులు మే 24 నుంచి
మిగతా 2వ పేజీలో ▶

తాడిపత్రి అర్బన్ సీఐ ఆనందరావు ఆత్మహత్య

- ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణం
- అంతకుముందు సీఐకి, ఆయన భార్యకు మధ్య తీవ్ర వాగ్వాదం
- కుటుంబ సమస్యలతోనే తన తండ్రి ఆత్మహత్య చేసుకున్నారన్న కుమార్తె
- ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు



తాడిపత్రి: అనంతపురం జిల్లా తాడిపత్రి అర్బన్ సీఐ ఆనందరావు(51) సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సమస్యల కారణంగా ప్రాణాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. 1998 బ్యాచ్‌కు చెందిన ఆనందరావు పలు ప్రాంతాల్లో సీఐగా పనిచేసి, బదిలీపై గతేడాది సెప్టెంబర్‌లో తాడిపత్రి వచ్చారు. ఆదివారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన సీఐ ఆనందరావు, భార్య అనురాధ
మిగతా 8వ పేజీలో ▶

కేజీ డీ-6లో మూడో బావి నుంచి

గ్యాస్ వెలికితీత

- ఇప్పటికే రెండు బావుల నుంచి వెలికితీస్తున్న రిలయన్స్–బీపీ
- వీటన్నింటి ద్వారా రోజుకు 30 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ ఉత్పత్తి
- దేశీయ డిమాండ్‌లో 15 శాతం ఇక్కడి నుంచే వెలికితీత.. గ్యాస్, నీటిని వేరుచేయడానికి రూబీ పేరుతో ప్రత్యేక ఫ్లోటింగ్ హార్బర్

5 లో



ఇంతంజాకాత్



...అదిరింది! సీఎం కాకుండా డిప్యూటీ సీఎం పదవితోనే విపక్షాలను బాగా మ్యానేజ్ చేయొచ్చు!!

హైదరాబాద్‌లో అఖిలేశ్‌యాదవ్‌తో కేసీఆర్



సొంతంగా ఎదుగుతాం..

కలిసొస్తే ఆదరిస్తాం

- కాంగ్రెస్, బీజేపీ మినహా భావసారూప్య పార్టీలతో కలుస్తాం
- యూపీ మాజీ సీఎం అఖిలేశ్‌తో భేటీలో తెలంగాణ సీఎం కేసీఆర్

- వివరాలు 7లో

ఇక రావనుకున్న సర్టిఫికెట్లు వచ్చాయి

- విశాఖ జ్ఞానాపురానికి చెందిన పి.సంతోష్‌కుమారి ఆనందం
- గతంలో కాళ్లరిగేలా తిరిగినా రాని సర్టిఫికెట్లు
- ఇప్పుడు రోజుల వ్యవధిలోనే ఇచ్చేశారు
- ఈ ప్రభుత్వంలో అన్నీ ఇంటికే వస్తున్నాయంటూ హర్షం



ఆమె ఓ మధ్య తరగతి గృహిణి. బొటాబొటిగా ఉండే సంపాదనతో కుటుంబాన్ని నడపాల్సిన పరిస్థితి. ప్రభుత్వ సాయం కోసం చాలా కాలంగా ఎదురు చూస్తోంది. ఏదైనా ప్రభుత్వ పథకం అందితే తమ కుటుంబానికి భరోసాగా ఉంటుందని విశాఖ జ్ఞానాపురానికి చెందిన సంతోష్‌కుమారి ఆశ. కానీ ఆమెకు చాలా కాలంగా ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు లేవు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా దక్కలేదు. ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోయింది. ఇంక విసుగొచ్చేసింది. దాంతో ఆ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయడమే మానేసింది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 'జగనన్న సురక్ష' ద్వారా ఎవరికి ఏం కావాలన్నా ప్రభుత్వం మంజూరు చేస్తుందని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటికి వచ్చి చెప్పారు. గతంలో ధ్రువీకరణ పత్రాలు కోసం తాను పడ్డ కష్టాలు వారికి తెలిపింది. వెంటనే వారు వివరాలు అడిగారు. వివరాలన్నీ ఇచ్చి.. ఇప్పుడు కూడా ఆ ధ్రువీకరణ పత్రాలు రావులే అని భావించింది. అయితే రోజుల వ్యవధిలోనే ఆమెకు ఫోన్ వచ్చింది. 'రేపు సురక్ష క్యాంపు ఉంది. మీ సర్టిఫికెట్లు సిద్ధంగా ఉన్నాయి తీసుకెళ్లండి' అని ఆ ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. తొలుత నమ్మలేకపోయింది. తర్వాత రోజు క్యాంపునకు వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకుని మురిసిపోయింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ''ఏళ్ల తరబడి లేనిది వారం రోజుల్లో ఎలా వచ్చేస్తాయని అనుకున్నాను. క్యాంపులో పాల్గొన్నాను. నా పేరు పిలిచి.. నాకు అవసరమైన సర్టిఫికెట్స్ ఇచ్చారు. విసుగొచ్చేలా తిరిగినా రానివి పైసా ఖర్చు లేకుండా రావడం నిజంగా మాలాంటి వారికి ఒక పెద్ద వరమనే చెప్పుకోవాలి. జగనన్న ప్రభుత్వంలో ప్రతి పని ఇంటి తలుపు ముంగిటే జరుగుతుందని అందరూ అంటే.. ఏదో అనుకున్నాను. నాకూ అలా జరగడంతో.. ప్రజలంతా జగనన్నని సీఎంగా కాకుండా కుటుంబ సభ్యుడిగా ఎందుకు చూస్తారో ఇప్పుడు అర్థమైంది'' అని ఆనందం వ్యక్తం చేసింది.

ఉత్సాహంగా జగనన్న సురక్ష క్యాంపులు - 7లో

చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పనులకు

నేడు శ్రీకారం

- సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా భూమి పూజ
- రూ. 385 కోట్ల పెట్టుబడితో పునరుద్ధరణ పనులు
- తొలిదశలో లక్ష టన్నుల సామర్థ్యంతో మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్.. పాలు, పెరుగు, పన్నీరు, బటర్, మజ్జిగ ఉత్పత్తి
- సహకార డెయిరీలను మూతపడేట్టు చేసిన చంద్రబాబు
- ఆ డెయిరీల పునరుజ్జీవమే లక్ష్యంగా పనిచేస్తున్న వైఎస్ జగన్ సర్కార్

- వివరాలు 3లో

క్లుప్తంగా...

అధికారికంగా 'అల్లూరి' జయంతి

- అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు
- నేడు జయంతి కార్యక్రమాలకు ఏర్పాట్లు

సాక్షి, అమరావతి: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవం ఈ నెల 4వ తేదీన అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు సోమవారం ఉత్తర్వులిచ్చింది. క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ శాఖల పరిధిలో మంగళవారం అల్లూరి జయంతిని జరపాలని పేర్కొంది. ఇందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన అధిపతులు, జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముత్యాలరాజు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

'ఉపాధి' కూలీల వేతనాలకు మరో రూ.1,726 కోట్లు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద పనులు పొందిన కూలీలకు వేతనాలు చెల్లించేందుకు మరో రూ.1,726.02 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరకని సమయంలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ నెలాఖరు వరకు ప్రభుత్వం దాదాపు రూ.4 వేల కోట్ల మేర పేదలకు పనులు కల్పించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఉపాధి కూలీల వేతనాల చెల్లింపులకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మొదటి విడతగా రూ.1,046.40 కోట్లు, రెండో విడతగా రూ.1,019.91 కోట్లు, ఇప్పుడు మూడో విడతగా రూ.1,726.02 కోట్లు కలిపి మొత్తం రూ.3,792.33 కోట్లు మంజూరు చేసినట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. ఇందులో జూన్ మూడో వారం వరకు కూలీలు చేసిన పనులకు సంబంధించి రూ.3,405.47 కోట్లు ఆయా కూలీల బ్యాంకు ఖాతాలకు జమ అయ్యాయని వెల్లడించారు. మిగిలిన మొత్తాలు కూడా త్వరలోనే జమవుతాయని స్పష్టం చేశారు.

న్యూయార్క్‌కు ఉలవపాడు మామిడి

ఉలవపాడు: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఉలవపాడు మామిడి అమెరికాలోని న్యూయార్క్‌కు చేరింది. ఈ ఏడాది మామిడిపండ్ల నాణ్యత సరిగా లేకపోవడంతో విదేశాలకు ఎగుమతి కాలేదు. అయితే, కవర్లు కట్టిన మామిడిపండ్ల నాణ్యత బాగుండడంతో ఉలవపాడులోని రైతు స్ఫూర్తి ఆర్గనైజేషన్ వారు గుర్తించి ఎగుమతి చేసేందుకు బెంగళూరులోని ఇన్నోవా ప్యాక్ హౌస్ సభ్యులతో చర్చించారు. రైతు స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలచంద్ర వారం రోజులపాటు ఇన్నోవా ప్యాక్ హౌస్ సభ్యులతో మాట్లాడి న్యూయార్క్‌కు ఎగుమతి చేసేలా ఒప్పించారు. ఈ మేరకు రెండు రోజుల కిందట ఉలవపాడు బంగినపల్లె రకం మామిడిపండ్లు బెంగళూరు నుంచి విమానంలో న్యూయార్క్ నగరానికి చేరుకున్నాయి.

శ్రీలంకలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సీఎం సానుకూలత



సీఎం జగన్‌ను కలిసిన శ్రీలంక ఈస్టర్న్ ప్రావిన్స్ గవర్నర్ సెంథిల్ తొండమాన్

సాక్షి, అమరావతి: శ్రీలంక ఈస్టర్న్ ప్రావిన్స్ గవర్నర్ సెంథిల్ తొండమాన్, శ్రీలంక డిప్యూటీ హై కమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్, ఇతర అధికారులు సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీలంకలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని వారు కోరగా సీఎం సానుకూలంగా స్పందించారు. శ్రీలంక నుంచి భారతదేశానికి వచ్చే భక్తుల్లో 50 శాతం మంది తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి వస్తారని వారు చెప్పారు. భక్తుల ద్వారా ఏపీలో జరుగుతున్న అభివృద్ధి గురించి విన్న తర్వాత సీఎం జగన్‌ను వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించాలన్న తమ అధ్యక్షుడి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రిని కలిసినట్లు శ్రీలంక ప్రతినిధులు సెంథిల్ తొండమాన్, వెంకటేశ్వరన్ చెప్పారు.

పటిష్టంగా వ్యర్థాల నిర్వహణ : సీఎస్

సాక్షి, అమరావతి: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఘన, ద్రవ, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణను స్థానిక సంస్థలు పటిష్టంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణపై అధికారులతో సోమవారం సీఎస్ సమీక్షించారు. ఘన, ద్రవ వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాలను సక్రమంగా నిర్వహించని సంస్థలకు నోటీసులివ్వాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. వర్చువల్‌గా హాజరైన రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ అధ్యక్షుడు, ఎంపీ ఎ.అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను పాటిస్తూ వ్యర్థాల నిర్వహణ చేపట్టాలన్నారు. సమీక్షలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

97.10 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

సాక్షి, అమరావతి: గ్రామ, వార్డు వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సోమవారం కూడా పింఛన్ల పంపిణీ కొనసాగించారు. సాయంత్రం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 61,16,652 మంది అవ్వాతాతలు, వితంతు, దివ్యాంగ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వివిధ చేతి వృత్తిదారులకు రూ.1,684.93 కోట్లు అందజేశారు. ఇప్పటికే 97.10 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయిందని, మిగిలిన వారి కోసం మంగళ, బుధవారాల్లో పంపిణీ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.



విజయవాడ రాజరాజేశ్వరిపేటలో మంగళం బసవమ్మకు వృద్ధాప్య పింఛను అందజేస్తున్న వార్డు వలంటీర్ మణికంఠ



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మహిమలూరులో షేక్ ఖాజామియాకు వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సుభానీ



శ్రీకాకుళంలోని జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లావేరు మండలానికి చెందిన జనార్దన్‌కు పింఛను ఇస్తున్న వలంటీర్ కృష్ణవేణి



ఒంగోలు హౌసింగ్‌బోర్డు కాలనీలో దివ్యాంగుడు వెంకటేశ్వర్లుకు పింఛను అందజేస్తున్న వలంటీర్ వెంకటేష్

గ్రామాలకు చేయూత

డల్లాస్ 'నాటా' తెలుగు మహాసభలనుద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వీడియో సందేశం

- మీ అపార నైపుణ్యాలు, అనుభవంతో రాష్ట్రాభివృద్ధికి తోడ్పడండి
- మీ మూలాలన్నీ మన మట్టిలోనే.. మన గ్రామాల్లోనే
- గ్లోబల్ సిటిజన్స్‌గా ఎదగాలంటే చదువన్నది పెద్ద సాధనం
- నాలుగేళ్లలో విద్యారంగంలో తెచ్చిన విప్లవాత్మక మార్పులను చూడండి



మీలో ఎంతో మంది మూలాలు మన మట్టిలోనే, మన గ్రామాల్లోనే ఉన్నాయి. పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చిన మీలో ఎంతో మంది అక్కడ రాణించేందుకు కఠోరమైన కమిట్‌మెంట్, ఫోకస్ కారణం. ఈ రెండూ మిమ్మల్ని ఆ గడ్డ మీద నిలబెట్టాయి. అలాంటి కమిట్‌మెంట్, ఫోకస్ మన రాష్ట్రంలోని పిల్లల్లో ఎంతగానో ఉండటాన్ని నేను చూశా. ఆకాశాన్ని అధిగమించి ఎదిగేందుకు వారికి కావాల్సిన సదుపాయాలన్నీ కల్పించాలన్న తపనతో నాలుగేళ్లలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తేగలిగాం. గ్లోబల్ సిటిజన్స్‌గా ఎదగాలంటే చదువన్నది ఒక పెద్ద సాధనం.

\- ప్రవాసాంధ్రులతో సీఎం జగన్

సాక్షి, అమరావతి: ప్రవాసాంధ్రులు విలువైన తమ నైపుణ్యాలు, అనుభవాలను పంచుకుంటూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఐక్యంగా కాపాడుకుంటూ ఎన్నారైలు విదేశాల్లో కీలక పదవుల్లో, ఉన్నత స్థానాల్లో రాణిస్తుండటం పట్ల సీఎం జగన్ హర్షం వ్యక్తం చేశారు. అమెరికాలోని డల్లాస్‌లో జరుగుతున్న 'నాటా' (నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్) తెలుగు మహా సభలనుద్దేశించి ముఖ్యమంత్రి జగన్ సోమవారం వీడియో సందేశం పంపారు. గ్లోబల్ సిటిజన్స్‌గా ఎదిగేందుకు చదువన్నది కీలక సాధనమన్నారు. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు నాలుగేళ్లుగా విద్యా రంగంలో తెచ్చిన విప్లవాత్మక మార్పులు, గ్రామాల్లోనే అందిస్తున్న సేవలను గమనించాలని ఈ సందర్భంగా కోరారు. ముఖ్యమంత్రి జగన్ ఇంకా ఏమన్నారంటే..

మీరంతా మాకు గర్వకారణం..

2023 నాటా కన్వెన్షన్‌కు హాజరైన ప్రతి ఒక్కరికీ అభినందనలు. నాటా కార్యవర్గానికి మరీ ముఖ్యంగా శ్రీధర్, అనిల్, ప్రేమసాగర్‌తోపాటు అందరికీ శుభాకాంక్షలు. నాలుగేళ్ల క్రితం నేను డల్లాస్ వచ్చిన సందర్భంగా మీరు చూపిన ప్రేమ, అభిమానం, ఆప్యాయత ఎప్పటికీ మరువలేను. విదేశాల్లో ఉన్న ఇంత మంది తెలుగువారు గొప్పవైన మన సంస్కృతి, సంప్రదాయాల్ని కాపాడుకుంటూ చక్కటి ఐకమత్యాన్ని చాటడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. పెద్ద పెద్ద కంపెనీల్లో సీఈవోలుగా, ఐటీ నిపుణులుగా, నాసా సైంటిస్టులుగా, విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లుగా, అమెరికా ప్రభుత్వంలో ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, పేరు పొందిన డాక్టర్లుగా రాణిస్తున్న మిమ్మల్ని చూసి మేమంతా గర్వపడుతున్నాం.

సర్కారు స్కూళ్ల స్వరూపాన్ని మార్చేశాం

రాష్ట్రంలో విద్యారంగంలో తెచ్చిన మార్పులను గమనిస్తే మన గవర్నమెంట్ బడులన్నీ పూర్తిగా రూపురేఖలు మారుతున్నాయి. నాడు – నేడు **అనే గొప్ప** కార్యక్రమం ద్వారా స్కూళ్లలో మౌలిక **సదుపాయాలు** కల్పిస్తున్నాం. 8వ తరగతిలోకి **రాగానే** ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు **ట్యాబ్‌లు** ఇస్తున్నాం. 3వ తరగతి నుంచి సబ్జెక్ట్ **టీచర్లను** నియమించాం. 6వ తరగతి **నుంచి** ప్రతి తరగతిలోనూ డిజిటల్ విద్య అందించేలా ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నాం. డిసెంబరు నాటికి అన్నిచోట్లా వీటి ఏర్పాటు పూర్తి అవుతుంది. మన గవర్నమెంట్ బడుల్లోనే 3వ తరగతి నుంచే టోఫెల్‌కు **శిక్షణ** ఇచ్చేందుకు ఈటీఎస్, ప్రిన్స్‌టన్‌తో **ఒప్పందం** చేసుకున్నాం. 3వ తరగతి **నుంచే** సన్నద్ధం చేసి టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ **జూనియర్**.. ఇలా పదో తరగతి వరకూ శిక్షణ **ఇస్తారు.** ఇంటర్‌మీడియట్‌లో టోఫెల్ సీనియర్‌ను **వచ్చే సంవత్సరం** ప్రవేశపెట్టబోతున్నాం. అమ్మ **ఒడి, గోరుముద్ద,** విద్యాకానుక, విద్యాదీవెన, **వసతి దీవెన** లాంటి పథకాలన్నీ రాష్ట్రంలో గొప్పగా అమలు చేస్తున్నాం. ఇవన్నీ విద్యా వ్యవస్థలో తెచ్చిన మార్పులు. చదువు అనే ఆయుధం ఎంత అవసరమో తెలియచేసేందుకు ఇవన్నీ ఇంతగా చెప్పాల్సి వస్తోంది. సుదీర్ఘంగా వెల్లడించే సమయం లేకున్నా రాష్ట్రంలో మన తర్వాత తరం గురించి ఎంత చిత్తశుద్ధితో ఆలోచన చేస్తున్నామో మీ అందరికీ క్లుప్తంగా వివరించగలిగా.

గ్రామాల్లోనే 600 రకాల పౌర సేవలు

విద్యారంగం ఒక్కటే కాదు.. ఏది చూసినా ఇలాంటి మార్పులే కనిపిస్తాయి. అంతెందుకు.. మీ అందరికీ గ్రామాల్లోనే మూలాలు, పరిచయాలు ఉన్నాయి.

ఏది కావాలన్నా ఇంగ్లిష్‌లోనే..

ఇవాళ ప్రతి గ్రామంలోనూ ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు కనిపిస్తున్నాయి. బైలింగ్యువల్ టెక్ట్స్ బుక్స్‌ను మన పిల్లలు చదువుతున్నారు. ప్రపంచంలో విజ్ఞానాన్ని నేర్చుకునేందుకు, చదువుకునేందుకు ఉపయోగపడే ఒక గొప్ప మీడియం ఇంగ్లిష్. మన పిల్లలు గ్లోబల్ సిటిజన్స్‌గా ఎదగటానికి ఇంగ్లిష్ ఒక సాధనం. ఏది చదువుకోవాలన్నా, సబ్జెక్ట్‌పై అవగాహన పెంచుకోవాలన్నా ముందు ఇంగ్లిష్‌పై పూర్తి స్థాయిలో పట్టు రావాలి. వారికి కావాల్సినంత కంటెంట్ ఇంటర్నెట్‌లో ఉచితంగా అందుబాటులో ఉంది. మన ఫోన్‌లోనే ఇవన్నీ అందుబాటులో ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఇవన్నీ ఇంగ్లిష్ ద్వారా మాత్రమే సాధ్యం కాబట్టి పునాదిని మనం గట్టి పరుస్తున్నాం.

ఒక్కసారి మీ గ్రామాన్ని పరిశీలిస్తే ఎప్పుడూ చూడని విధంగా విలేజ్ సెక్రటేరియట్ మీ కళ్లెదుటే కనిపిస్తుంది. అందులో దాదాపు 10 మంది ఉద్యోగులు మీ ఊరికి సంబంధించిన సేవలు అందిస్తూ కనిపిస్తున్నారు. బర్త్ సర్టిఫికెట్ నుంచి దాదాపు 600 రకాల సేవలు అందిస్తున్నాం. ప్రతి 2,000 మంది జనాభాకు ఒకటి చొప్పున గ్రామ సచివాలయాలను తెచ్చి గ్రామాల్లోనే సేవలందిస్తున్న గొప్ప పరిస్థితి ఇవాళ ఉంది. పౌర సేవల్ని వలంటీర్లు ఇంటింటికీ డోర్ డెలివరీ చేస్తున్నారు. పెన్షన్, రేషన్ అన్నీ మన ఇంటి ముంగిటికే వస్తున్న గొప్ప వాతావరణం మన రాష్ట్రంలో కనిపిస్తోంది. ఇవాళ ప్రతి గ్రామంలోనూ ఒక రైతు భరోసా కేంద్రం కనిపిస్తోంది. విత్తనం నుంచి పంట విక్రయాల వరకూ ప్రతి రైతును చేయి పట్టుకుని నడిపిస్తున్న గొప్ప వ్యవస్థ మన గ్రామంలోనే కనిపిస్తోంది. నాలుగు అడుగులు వేస్తే మన గ్రామంలోనే విలేజ్ క్లినిక్‌లు కూడా కనిపిస్తాయి.

ప్రివెంటివ్ కేర్‌పై దృష్టి

ప్రివెంటివ్ కేర్‌పై ఒక ప్రభుత్వం ఇంత ధ్యాస పెట్టిన పరిస్థితి బహుశా ఎప్పుడూ చూసి ఉండరు. బీపీ, షుగర్ లాంటి జీవన శైలి జబ్బులకు ఇవే కారణాలుగా కనిపిస్తున్నాయి. సరైన సమయంలో ట్రీట్‌మెంట్ చేయలేకపోతే బ్లడ్ ప్రెజర్ కార్డియాక్ అరెస్టుకు, షుగర్, కిడ్నీ వ్యాధులకు దారి తీస్తుంది. **మెడికల్ బిల్స్**‌ను కట్టడి చేయాలంటే ప్రివెంటివ్ కేర్ **చాలా ముఖ్యం.** అందుకే ప్రతి గ్రామంలో విలేజ్ **క్లినిక్,** దానికి అనుసంధానంగా ఫ్యామిలీ డాక్టర్ **కాన్సెప్ట్**‌ను తెచ్చాం. ఎన్నడూ లేనివిధంగా 17 **కొత్త** మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నాం. ఒక్క వైద్య రంగంలోనే 48 వేలకు పైగా పోస్టులను భర్తీ చేశాం. నాడు – నేడుతో ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేశాం.

మన గ్రామాల్లో ఆర్థిక సుస్థిరత

ఇక్కడ మన రాష్ట్రం గురించి మీ అందరితో కొన్ని విషయాలు పంచుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తే **విని**యోగం పెరిగిపోయి ఉత్పత్తిదారులు **లేకుం**డా పోతారు. దీనివల్ల ఆహార ధాన్యాల **కొరత** తలెత్తి విదేశాల నుంచి దిగుమతి చేసు**కోవాల్సి** వస్తుంది. అప్పుడు ద్రవ్యోల్బణాన్ని **కూడా దిగు**మతి చేసుకోవాల్సి వస్తుంది. ఎందుకం**టే ఆహార** ధాన్యాలను పండించిన తర్వాత మనం వాటిని లాభాలకే విక్రయిస్తాం. ఏ దేశమైనా వాటిని దిగుమతి చేసుకోవాలంటే రవాణా వ్యయం కూడా ఉంటుంది. అంతేకాకుండా రీటైల్ మార్జిన్, సరఫరా వ్యయం కూడా భరించాలి. అందుకే ఏ దేశమైనా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడం మొదలుపెడితే ద్రవ్యోల్బణాన్ని కూడా దిగుమతి చేసుకున్నట్లే. అలాంటి పరిస్థితికి అడ్డుకట్ట వేయాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలి. అలా జరగాలంటే ప్రతి గ్రామంలో నివసిస్తున్న వారి ఆకాంక్షలను నెరవేర్చాలి. ఈ రోజు రాష్ట్రంలో మనం చేస్తున్న పనులతో వాటిని చేరుకోగలం. గ్రామాల్లో ఉన్నవారు ఏం కోరుకుంటారో గమనిస్తే.. తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చదివించాలనుకుంటారు. పిల్లలకు ఇంగ్లిష్ రావాలని, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు కావాలని కోరుకుంటారు. ఇప్పుడు మన గ్రామాల్లో ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా గ్రామంలో ఉన్నవారి కోసం విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ప్రవేశపెట్టాం. ఇవికాకుండా వ్యవసాయ రంగంలో ప్రిసిసెన్ అగ్రికల్చర్ అనేది రాబోయే రోజుల్లో సాకారం కానున్న గొప్ప మార్పు. దీనికి బీజం మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలోనే ఆర్బీకేల ద్వారా గ్రామస్థాయిలో పడింది. రాబోయే రోజుల్లో అన్‌లిమిటెడ్ బ్యాండ్ విడ్త్‌తో ఇంటర్నెట్ కనెక్టివిటీ ప్రతి గ్రామానికి వస్తుంది. డిజిటల్ లైబ్రరీలు కూడా వస్తాయి. గ్రామస్థాయిలో మన కళ్లెదుటే జరుగుతున్న గొప్ప మార్పులివి.

పోర్టులు, హార్బర్లు, ఇండస్ట్రియల్ కారిడార్లు..

మౌలిక వసతులపై నాలుగేళ్లుగా పురోగతిని గమనిస్తే పోర్టులు, హార్బర్లు, ఎయిర్ పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు సాకారమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చాక 75 ఏళ్లుగా రాష్ట్రంలో ఆరు పోర్టులు మాత్రమే ఉండగా ఇప్పుడు మరో 4 పోర్టులు వేగంగా నిర్మాణం అవుతున్నాయి. 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని శరవేగంగా చేపట్టాం. తీర ప్రాంతంలో ప్రతి 50 కి.మీ.కి ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరుగుతోంది. ఇప్పటికే కర్నూలులో విమానాశ్రయం ప్రారంభమయింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగంగా జరుగుతున్నాయి. దేశంలో 11 ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటవుతుండగా అందులో మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల పనులు మన రాష్ట్రంలో జరుగుతున్నాయి.

మన గ్రామాలపై దృష్టి పెట్టండి..

చివరిగా మీ అందరికీ ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా.. అక్కడ మీరు ఎంతగానో ఎదిగారు. ఎన్నో ఏళ్ల అనుభవం, అపార నైపుణ్యం మీకుంది. మన రాష్ట్రానికి మీరు ఏ రకంగా ఉపయోగపడగలిగితే ఆ రకంగా తోడ్పాటు అందించండి. ఆర్థికంగా అనే మాటలు కాస్తో కూస్తో బాగుంటాయి కానీ అంతకంటే ఎక్కువగా మీ అనుభవం అవసరం. ఇప్పటికే అభివృద్ధి చెందిన పాశ్చాత్య ప్రపంచంలో మీరు ఎన్నో ఏళ్లుగా ఉన్నారు కాబట్టి మీ అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుంది. మీరు ఇంకా ఎక్కువగా ఆంధ్ర రాష్ట్రం మీద, మన గ్రామాలపైన ధ్యాస పెట్టగలిగితే అవన్నీ మన రాష్ట్రానికి ఉపయోగపడతాయి. ఇది నా తరఫు నుంచి మీకు చేస్తున్న విజ్ఞప్తి. నాటా కార్యక్రమంలో పాలు పంచుకుంటున్న మీ అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నా.

ఈవోడీబీలో మూడేళ్లుగా నంబర్ వన్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మన రాష్ట్రం వరుసగా మూడేళ్లుగా దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో టాప్ 4, 5 స్థానాల్లో ఉంది. మనందరి ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ఇళ్ల నిర్మాణం, మహిళా సంక్షేమం, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమం, సామాజిక న్యాయం, పారదర్శక పాలన.. ఇలా ప్రతి విషయంలో దేశంలోనే గొప్ప మార్పులకు నాంది పలికింది.

అంగన్‌వాడీల్లో ఆహారం.. ఆరోగ్యం

- పిల్లల ఎదుగుదల, టీకాలు, పౌష్టికాహారం, ఆరోగ్య అలవాట్లపై పర్యవేక్షణ
- నెలలో రెండు రోజులు ప్రత్యేక కార్యాచరణ
- ఫ్యామిలీ డాక్టర్‌తో అనుసంధానం
- విద్యార్థినులకు మండలానికో జూనియర్ కాలేజీ
- టెన్త్‌తో ఆగిపోకుండా ఉన్నత విద్య అభ్యసించేలా పథకాలతో ప్రోత్సాహం
- వైఎస్సార్ సంపూర్ణ పోషణతో అందించే సరుకులు అత్యంత నాణ్యతతో ఉండాలి
- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమంపై సమీక్షలో సీఎం జగన్ ఆదేశాలు



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖపై సమీక్షలో సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యం, పారిశుధ్యం, పౌష్టికాహారంపై శ్రద్ధ తీసుకుని నెలకు రెండు రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో దీన్ని అనుసంధానించి ప్రతి నెల మొదటి, మూడో శుక్రవారాల్లో చేపట్టాలన్నారు. పిల్లల ఎదుగుదల, టీకాలు, పౌష్టికాహారం, చక్కటి ఆరోగ్య అలవాట్లు తదితరాలను పర్యవేక్షించాలని సూచించారు. ఇందులో భాగంగా చికిత్స అవసరమైన వారిని రిఫర్ చేసే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్‌తో పాటు అంగన్‌వాడీల సూపర్‌వైజర్ కూడా ఇందులో పాలు పంచుకోవాలని సీఎం ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖపై సోమవారం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమీక్షించి పలు సూచనలు చేశారు.

బాల్య వివాహాలను అరికట్టి చదువుకునేలా..

విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా మండలానికి ఒక జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయడం ద్వారా పదో తరగతితో వారి చదువులు ఆగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పటికే మనం అందిస్తున్న సంక్షేమ పథకాలతో బాల్య వివాహాలను కట్టడి చేయడంతోపాటు బాలికలు ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నాం. బాల్య వివాహాల నిరోధంతో కళ్యాణమస్తు, షాదీ తోఫా, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన లాంటి పథకాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ పథకాలు పొందాలంటే వధూవరులు తప్పనిసరిగా పదో తరగతి చదవాలన్న నిబంధన విధించాం. టెన్త్ తరువాత ఇంటర్ చదివేలా అమ్మ ఒడి, ఆపై చదువులకు విద్యాదీవెన, వసతి దీవెన అమలు చేస్తున్నాం. దీనివల్ల బాగా చదువుకునేలా ఈ పథకాలు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయి. కళ్యాణమస్తు, షాదీ తోఫా, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలు బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం, విద్యారంగం అభివృద్ధికి ఎంతో కీలకమనే అంశంపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి.

సరుకులకు క్వాలిటీ సర్టిఫికేషన్

వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ ద్వారా గర్భిణులు, బాలింతలకు అందచేసే టేక్‌హోం రేషన్ సరుకులన్నీ అత్యంత నాణ్యతతో ఉండాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద 2 కిలోల రాగిపిండి, కిలో అటుకులు, పావు కిలో బెల్లం, పావుకిలో చిక్కీ, పావు కిలో డ్రైఫ్రూట్స్, 3 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అరకిలో వంట నూనె, 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు అందిస్తున్నాం. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కింద 2 కేజీల రాగిపిండి, కేజీ అటుకులు, అర కిలో బెల్లం, అరకిలో చిక్కీ, అరకిలో డ్రైఫ్రూట్స్, 3 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, అరకిలో వంటనూనె, 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు పంపిణీ చేస్తున్నాం. ఈ సరుకుల పంపిణీలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌ఓపీ) కచ్చితంగా పాటించాలి. నాణ్యతాపరమైన ధ్రువపత్రం (క్వాలిటీ సర్టిఫికేషన్) తప్పనిసరిగా ఉండాలి. పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా అర్హులందరికీ అందేలా ఎస్‌ఓపీలు పాటించాలి. దీనికి సంబంధించి అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ సమర్థంగా పర్యవేక్షించాలి.

ఇంగ్లిష్ పదాలు పలికే తీరుపై ప్రత్యేక శ్రద్ధ

అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పీపీ-1, పీపీ-2 తరగతుల పాఠ్య ప్రణాళికపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఆ దశలోనే ఇంగ్లిష్ పదాలు పలికేతీరు, ఫొనెటిక్స్ తదితర అంశాలపై శ్రద్ధ వహించాలి. పిల్లలు త్వరగా నేర్చుకునే వయసు కాబట్టి వారికి అత్యుత్తమ బోధన అందించాలి. అంగన్‌వాడీ టీచర్ల డివైజ్‌లో స్పోకెన్ ఇంగ్లిష్‌కు సంబంధించిన పాఠ్యాంశాలను లోడ్ చేయడం ద్వారా వివిధ పదాలను ఎలా ఉచ్ఛరించాలో పిల్లలకు శిక్షణ ఇచ్చినట్లు అవుతుంది. దీనిపై తగిన కసరత్తు చేసి కార్యరూపంలోకి తేవాలి. తద్వారా బోధనా విధానాలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు – నేడు రెండో దశ పనులు ఫేజ్ – 2 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన స్కూళ్లతో పాటే పూర్తి కావాలి. తరగతి గదులు, టాయిలెట్లు, రక్షిత తాగునీరు, ఫర్నిచర్ ఇలా అన్ని రకాల కనీస సదుపాయాలతో అంగన్‌వాడీలను తీర్చిదిద్దాలి. చిల్డ్రన్ హోమ్స్‌లో సిబ్బంది కొరత ఉండకూడదు. చిల్డ్రన్ హోమ్స్ నిర్వహణలో సిబ్బందికి తర్ఫీదు ఇచ్చి పిల్లలకు మంచి శిక్షణ, బోధనాంశాలు అందేలా చూడాలి. సమీక్షలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉష శ్రీచరణ్, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఆట వస్తువులతో కిట్లు


సచివాలయాల సిబ్బంది ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి ఎక్కడెక్కడ మరమ్మతులు అవసరమో వివరాలు సేకరించినట్లు అధికారులు తెలిపారు. అంగన్‌వాడీల్లో మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు 19 రకాల ఆట వస్తువులతో కిట్లను ఈ నెలాఖరు నాటికి పంపిణీ పూర్తి చేస్తామన్నారు. పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించేందుకు స్టడీ మీటర్, ఇన్‌ఫాంటో మీటర్, సాల్టర్ స్కేల్, బరువు తూచే యంత్రాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు.







108 వాహనంలో సౌకర్యాలను పరిశీలిస్తున్న సీఎం వైఎస్ జగన్



ప్రశాంత విశాఖ..

▶ మొదటి పేజీ తరువాయి

అమల్లోకొచ్చినట్టుగా పరిగణిస్తున్నట్టు కూడా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఇటీవల ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ భార్య, వైఎస్సార్‌సీపీ నేత, బిల్డర్ గన్నమనేని వెంకటేశ్వరరావు(జీవీ) కిడ్నాప్ ఉదంతం కలకలం సృష్టించింది. మరో బిల్డర్ కిడ్నాప్ కూడా పరిస్థితి తీవ్రతను తెలియజేసింది. మరోవైపు అరకు జిల్లా పరిధిలో గంజాయి సాగును ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసినా.. ఒడిశా నుంచి గంజాయి అక్రమ రవాణా సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు వారిపై కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని భావించింది.

అసాంఘిక శక్తులపై కేసులు నమోదుచేయనున్న టాస్క్‌ఫోర్స్

ఇప్పటివరకు ఏ ప్రాంతంలోని కేసులను అక్కడి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేస్తూ దర్యాప్తు చేస్తున్నారు. దీంతో కేసుల దర్యాప్తు, విచారణ, శిక్షలు పడేలా చేయడం మొదలైన ప్రక్రియలో కొంత సమన్వయలోపం కనిపిస్తోంది. ఇక నుంచి విశాఖలో ఏ ప్రాంతంలో అసాంఘిక శక్తులపైన అయినా సరే టాస్క్ ఫోర్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టేందుకు ఆస్కారం ఏర్పడింది. రౌడీలు, ఇతర అసాంఘిక శక్తుల కట్టడి బాధ్యత టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేపడతారు. రౌడీలు, అసాంఘిక శక్తులు, గంజాయి అక్రమ రవాణాదారులు, విక్రేతలు, ఈవ్ టీజర్లు, మహిళలపై వేధింపులకు పాల్పడేవారు... ఇలా అన్ని తరహా కేసులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేపడతారు. అందుకోసం టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్‌కు అదనపు అధికారులు, సిబ్బంది కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనకు పోలీసు శాఖ సన్నద్ధమవుతోంది.

క్లుప్తంగా...

రాజధాని దొంగలు ఊచలు లెక్కపెట్టడం ఖాయం

- 1,009వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు


దీక్షలో పాల్గొన్న బహుజన నాయకులు

తాడికొండ: రాజధాని పేరుతో చంద్రబాబు, నారాయణ క్విడ్ ప్రోకు పాల్పడినట్లు ఏసీబీ న్యాయస్థానం వ్యాఖ్యానించడం హర్షణీయమని, త్వరలోనే రాజధాని దొంగలు జైలు ఊచలు లెక్కపెట్టక తప్పదని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం 1,009వ రోజుకు చేరాయి. రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని పలువురు సందర్శించి, మద్దతు తెలిపారు. రాజధాని ముసుగులో నీకింత, నాకెంత.. అన్న చందంగా లింగమనేనికి సీడ్ క్యాపిటల్ ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఖరారుతో నిబంధనలకు విరుద్ధంగా ప్రయోజనం చేకూర్చినందుకే కరకట్ట నివాసం చంద్రబాబుకు దక్కిందనేది స్పష్టమైందన్నారు. తమ దోపిడీకి సీఆర్‌డీఏ అనే సంస్థను సృష్టించి దానికి చంద్రబాబు చైర్మన్‌గా, నారాయణ వైస్ చైర్మన్‌గా ఉండి చేసిన ఈ భారీ దోపిడీలో అటు రాజధాని రైతులు, ప్రజలతోపాటు యావత్ రాష్ట్రం నష్టపోయిందని చెప్పారు. నాయకులు ఈపూరి ఆదాం, బేతపూడి సాంబయ్య, పులి దాసు, మాదిగాని గురునాథం, పెరికే వరప్రసాద్, నూతక్కి జోషి పాల్గొన్నారు.

సాహితీవేత్త మల్లెమాల వేణుగోపాల్‌రెడ్డి కన్నుమూత


డాక్టర్ మల్లెమాల వేణుగోపాల్‌రెడ్డి (ఫైల్)

కడప కల్చరల్: ప్రముఖ సాహితీవేత్త, సీనియర్ కథకుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ మల్లెమాల వేణుగోపాల్‌రెడ్డి (86) కన్నుమూశారు. కొద్దికాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం ఉదయం 8.30 గంటలకు కడప సింహపురి కాలనీలోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. కథకుడిగా, సాహితీవేత్తగా, ఆధ్యాత్మికవేత్తగా, వైద్యుడిగా మల్లెమాల ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయనకు భార్య వరలక్ష్మి, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పిల్లలు విదేశాల్లో స్థిరపడ్డారు. ప్రముఖ సినీనిర్మాత ఎంఎస్ రెడ్డి (మల్లెమాల సుందరరామిరెడ్డి)కి ఈయన సోదరుడు. ఆయన సతీమణి వరలక్ష్మి రాష్ట్ర ప్రముఖుడు కట్టమంచి రామలింగారెడ్డికి మేనకోడలు. వేణుగోపాల్‌రెడ్డి తొలుత తన పెద్దకుమార్తె శిరీష పేరిట కథలు రాశారు. తర్వాత తన పేరుతోనే వందకథలను ఐదు సంపుటాలుగా ప్రచురించారు. 'ఆవలిగట్టు' నవల కూడా రాశారు. జిల్లా రచయితల సంఘాన్ని స్థాపించి విజయవంతంగా నిర్వహించడంలో ఆయన గొప్ప పాత్ర పోషించారు.

125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని సందర్శించిన మంత్రి మేరుగు

ఖైరతాబాద్: హైదరాబాద్‌లోని 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, పలువురు ఉన్నతాధికారులు సోమవారం సందర్శించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహ ఆవరణలోని మ్యూజియం, థియేటర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహాన్ని సందర్శించడం సంతోషంగా ఉందని చెప్పారు. ఇక్కడ అంబేడ్కర్ విగ్రహం ఎలా ఉంది, ఎలా అభివృద్ధి చేశారనే విషయాలను అధ్యయనం చేశామని తెలిపారు.

మహిళలకు పెద్దపీట వేస్తాం

- టీడీపీ నేత నారా లోకేశ్



నెల్లూరు సిటీ: తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేస్తామని ఆ పార్టీ నాయకుడు నారా లోకేశ్ చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం నెల్లూరులోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న అనిల్ గార్డెన్స్‌లో సోమవారం 'మహాశక్తితో లోకేశ్' పేరుతో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక నిర్భయ చట్టాన్ని కఠినంగా అమలు చేసి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు 'మహాశక్తి' పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని పునరుద్ధరించి పీజీ విద్యార్థులకు వర్తింపజేస్తామని చెప్పారు.

28న చలో ఢిల్లీ

- రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): రాయలసీమకు నీళ్లు, నిధులు, నియామకాల్లో సమాన వాటా కేటాయించాలని కోరుతూ ఈనెల 28న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ చలో ఢిల్లీ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని రాయలసీమ వాణిని వినిపించాలని కోరారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై కేంద్రం స్పందించాలన్నారు.

చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పనులకు నేడు శ్రీకారం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా భూమి పూజ

సాక్షి, అమరావతి: రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పాడి రైతులకు శుభ గడియ రానేవచ్చింది. దేశంలోనే రెండో అతిపెద్దదైన చిత్తూరు డెయిరీ పునరుద్ధరణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రూ. 385 కోట్లతో చేపడుతున్న ఈ పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం భూమి పూజ చేయనున్నారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన మరో కీలకమైన హామీ ఆచరణకు నోచుకోబోతోంది. 2024 ఏప్రిల్ నాటికి ఉత్పత్తి ప్రారంభించే లక్ష్యంతో కార్యాచరణ సిద్ధమైంది. తొలి దశలో లక్ష టన్నుల సామర్థ్యంతో మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ యూనిట్ ద్వారా పాలు, పెరుగు, వెన్న, పన్నీర్, మజ్జిగను ఉత్పత్తి చేయనున్నారు. మలిదశలో రూ. 150 కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఐస్‌క్రీం ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తారు. ఆ తర్వాత దశల వారీగా పాల కర్మాగారం, వెన్న, పాలపొడి, చీజ్, పన్నీర్, యోగర్ట్, స్వీట్లు తయారీ విభాగాలతో పాటు అల్ట్రా హై ట్రీట్‌మెంట్ (యూహెచ్‌టీ) ప్లాంటు ఏర్పాటు చేయనున్నారు. ఈ డెయిరీ పునరుద్ధరణ ద్వారా ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అలాగే 25 లక్షల మంది పాడి రైతులకు లబ్ధి చేకూరనుంది.

సహకార డెయిరీలకు పాతరేసిన బాబు

రైతుల నుంచి గిట్టుబాటు ధరకు పాలు సేకరించి, వినియోగదారులకు సరసమైన ధరకే నాణ్యమైన పాల సరఫరా లక్ష్యంతో 6 వేల లీటర్ల సామర్థ్యంతో చిత్తూరు డెయిరీని ఏర్పాటు చేశారు. దశల వారీగా విస్తరించడంతో రోజుకు 2.5 లక్షల లీటర్ల సామర్థ్యంతో దేశంలోనే రెండో అతిపెద్ద డెయిరీగా అవతరించింది. 1992–93 వరకు విజయవంతంగా పనిచేసిన ఈ డెయిరీని 1995లో అధికారం చేపట్టిన తర్వాత చంద్రబాబు తన హెరిటేజ్ డెయిరీ కోసం నిర్వీర్యం చేయడంతో చిత్తూరు డెయిరీ తన ప్రాభవాన్ని కోల్పోతూ వచ్చింది. లాభాల్లో కొనసాగుతున్న డెయిరీని స్వార్థ ప్రయోజనాలతో నిర్వీర్యం చేసి ఆర్థిక నష్టాలకు గురిచేయడం ద్వారా 2002లో మూతపడేటట్టు చేశారు. చిత్తూరు డెయిరీనే కాదు.. బాబు హయాంలో 2017 జనవరి 23న పులివెందుల డెయిరీ, 2018 జూలై 31న రాజమండ్రి డెయిరీ, 2018 నవంబర్ 30న కృష్ణా జిల్లాలోని మినీ డెయిరీ, 2019 మార్చి 15న చిత్తూరులోని మదనపల్లి డెయిరీతో సహా మరో 8 సహకార డెయిరీలను మూతపడేటట్టు చేశారు. అంతేకాదు అన్నమయ్య జిల్లాలోని యూహెచ్‌టీ ప్లాంట్, ప్రకాశం జిల్లాలోని మిల్క్ పౌడర్ ప్లాంట్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఎంసీసీతో పాటు 141 బీఎంసీయూలు మూతపడ్డాయి. తద్వారా సహకార రంగంలోఉన్న పాల డెయిరీలన్నీ ప్రొడ్యూసర్ కంపెనీల చేతుల్లోకి వెళ్లేటట్టు చేశారు.


చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న సభా ప్రాంగణం

సహకార రంగం బలోపేతమే లక్ష్యంగా..

సహకార డెయిరీ రంగం బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం మేరకు జగనన్న పాల వెల్లువ కింద రాష్ట్రంలో 3,551 మహిళా పాడి రైతుల సంఘాలకు చెందిన 3.07 లక్షల మంది పాడి రైతుల నుంచి రోజుకు సగటున 1.72 లక్షల లీటర్ల పాలను అమూల్ సేకరిస్తోంది. రెండేళ్లలో 8.78 కోట్ల లీటర్ల పాలు సేకరించగా, రూ.393 కోట్లు చెల్లించారు. అమూల్ రాకతో గత రెండేళ్లలో పెంచిన పాలసేకరణ ధరల వల్ల ప్రైవేటు డెయిరీలకు పాలు పోసే రైతులకు రూ.4,243 కోట్ల మేర అదనపు ప్రయోజనం చేకూరింది. మూతపడిన డెయిరీల పునరుద్ధరణలో భాగంగా ఇప్పటికే మదనపల్లి డెయిరీని అందుబాటులోకి తీసుకొచ్చారు. తాజాగా మరో అడుగు ముందుకేసి చిత్తూరు డెయిరీని పునరుద్ధరిస్తున్నారు. ఇందుకోసం డెయిరీకు ఉన్న రూ.182 కోట్ల అప్పులను రాష్ట్ర ప్రభుత్వం తీర్చింది. మంగళవారం చిత్తూరులో జరగనున్న భూమి పూజ కార్యక్రమంలో గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ షమల్‌బాయ్ బి.పటేల్, కైరా జిల్లా కో ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ విపుల్ పటేల్, రాష్ట్ర మంత్రులు, వ్యవసాయ, సహకార శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది తదితరులు పాల్గొననున్నారు.

ఒక్క చిత్తూరు డెయిరీకే నష్టాలు ఎందుకు?

ఒకే జిల్లాలో ఒకే సమయంలో ఉన్న రెండు డెయిరీల్లో ఒకటి ఏటా లాభాలను పెంచుకుంటూ పోతే.. మరో డెయిరీ నష్టాలను పెంచుకుంటూ పోయింది. రైతులు అందరూ కలిసి నిర్వహించుకుంటున్న చిత్తూరు డెయిరీ చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత క్రమంగా నష్టాలను పెంచుకుంటూ పోతే.. అదే సమయంలో ఆయన సొంత డెయిరీ మాత్రం లాభాలను రెట్టింపు చేసుకుంటూ పోయింది. ఇదే సమయంలో దేశంలోని అమూల్ వంటి పలు సహకార డెయిరీలు లాభాల్లో నడుస్తుంటే ఒక్క చిత్తూరు డెయిరీ మాత్రమే నష్టాలను మూటకట్టుకుంది. ఇదంతా ఒక పద్ధతి ప్రకారం చేసి చివరకు 2002లో ఆ డెయిరీని మూసివేయించారు. ఇందుకోసం తనే ఒక కమిటీ వేసి ఆ కమిటీ సిఫార్సుల మేరకు చిత్తూరు డెయిరీని మూసేస్తున్నట్లు ప్రకటించారు. అప్పటికే హెరిటేజ్ పెట్టి 10 ఏళ్లు దాటింది. తన సొంత డెయిరీ కోసం సొంత జిల్లా రైతుల నోటిలో మట్టి కొడుతూ చిత్తూరు సహకార డెయిరీని మూయించేశారు అనడానికి ఇంతకంటే ఉదాహరణలు ఏమి కావాలి. చిత్తూరు డెయిరీ మూసివేత గురించి ఎవరైనా మాట్లాడుతుంటే వెంటనే హెరిటేజ్ డెయిరీ ఉలిక్కిపడటం చూస్తుంటే.. చేసిన తప్పును చెప్పకనే చెపుతోంది అని అర్థమవుతుంది.



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేత ఆనం జయకుమార్‌రెడ్డి

- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం


టీడీపీ నేత ఆనం జయకుమార్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం జగన్

సాక్షి, అమరావతి: నెల్లూరు జిల్లా టీడీపీ నేత ఆనం జయకుమార్‌రెడ్డి సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి జగన్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆనం విజయకుమార్‌రెడ్డి, పార్టీ నేత కోటిరెడ్డి పాల్గొన్నారు.

'హెరిటేజ్'కు ఉలుకెందుకో!

- చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అవినీతిని ప్రస్తావిస్తే.. హెరిటేజ్ స్పందిస్తోంది
- అప్పటి టీడీపీ ప్రభుత్వం అంటే హెరిటేజ్ ప్రభుత్వమేనా..!

సాక్షి, అమరావతి: కుక్క తోకను ఆడించాలి. కానీ, తోకే కుక్కను ఆడిస్తే ఎలా ఉంటుందో.. అలాగే ఉంది టీడీపీ, హెరిటేజ్ ఫుడ్స్ వ్యవహారం. టీడీపీ ప్రభుత్వ హయాంలో అవినీతిని ప్రస్తావిస్తే చంద్రబాబు నోరుమెదపడం లేదు. చంద్రబాబు ప్రభుత్వంలో అవినీతిని సీఐడీ వెలికితీసిందని చెబితే టీడీపీ నేతలు స్పందించడం లేదు. కానీ.. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ మాత్రం స్పందిస్తూ గత టీడీపీ ప్రభుత్వాన్ని వెనకేసుకురావడం విడ్డూరంగా ఉంది. అంటే టీడీపీ హయాంలో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు యథేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడి హెరిటేజ్ ఫుడ్స్‌కు భారీగా ప్రయోజనం కల్పించారన్న ఆరోపణలు, అభియోగాల్లో వాస్తవం ఉందని పరోక్షంగా అంగీకరించినట్టుగా పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తాజాగా.. చంద్రబాబు ప్రభుత్వ అవినీతికి సంబంధించి రెండు అంశాలపై టీడీపీ కాకుండా హెరిటేజ్ స్పందించడం గమనార్హం.

క్విడ్ ప్రోకో లేదంటూ హెరిటేజ్ ఖండన

రాజధాని మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఖరారులో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో భారీగా అవినీతికి జరిగిందని సీఐడీ విచారణలో ఆధారాలతో సహా బయటకొచ్చింది. లింగమనేని రమేశ్ కుటుంబానికి చెందిన భూములను అమరావతి భూ సమీకరణ నుంచి తప్పించారని.. ఆ కుటుంబానికి సంబంధించిన భూములను ఆనుకుని నిర్మించేలా ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను మూడుసార్లు మార్చారని బట్టబయలైంది. అందుకు ప్రతిగా క్విడ్ ప్రోకో కింద లింగమనేని కుటుంబానికి చెందిన కరకట్ట నివాసాన్ని చంద్రబాబుకు ఇచ్చారు. మరోవైపు లింగమనేని కుటుంబానికి చెందిన భూములను కొనుగోలు పేరుతో హెరిటేజ్ ఫుడ్స్‌కు అప్పగించేలా ఒప్పందం చేసుకోవడం కూడా ఆ క్విడ్ ప్రోకోలో భాగమనే తేలింది. సీఐడీ విజ్ఞప్తి మేరకు కరకట్ట నివాసాన్ని అటాచ్ చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అటాచ్‌మెంట్‌కు అనుమతించాలని సీఐడీ వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం ఆమోదించింది. హెరిటేజ్ ఫుడ్స్ భూములకు సంబంధించిన విషయాన్ని ఈ కేసులో ఏ-1గా ఉన్న చంద్రబాబు వెల్లడించలేదని కూడా న్యాయస్థానం తన తీర్పులో వ్యాఖ్యానించింది. ఇదే విషయాన్ని సాక్షి పత్రిక సోమవారం ఎడిషన్‌లో ప్రచురించింది. దీనిపై చంద్రబాబుగానీ.. టీడీపీ గానీ స్పందించలేదు. ఆ వార్త కథనానికి ఎలాంటి ఖండనా ఇవ్వలేదు. కానీ.. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ మాత్రం ఆ వార్త కథనానికి ఖండనగా ఓ పత్రికా ప్రకటన పంపించడం విస్మయపరుస్తోంది. సాక్షిలో ప్రచురించిన వార్త తప్పని హెరిటేజ్ ఫుడ్స్ ఖండిస్తూ తాము క్విడ్ ప్రోకోకు పాల్పడలేదని చెప్పుకొచ్చింది. టీడీపీ ప్రభుత్వం అంటే తమ ప్రభుత్వమేనని హెరిటేజ్ ఫుడ్స్ భావిస్తున్నట్టుగా ఉంది.

చిత్తూరు డెయిరీ విషయంలోనూ అంతే..

చిత్తూరు డెయిరీకి సంబంధించి గత నెల 30న సాక్షిలో ప్రచురించిన కథనాన్ని ఖండిస్తూ హెరిటేజ్ ఫుడ్స్ ప్రకటన జారీ చేయడం విస్మయపరుస్తోంది. చంద్రబాబు 1995–2004 మధ్య సీఎంగా ఉన్న కాలంలో రాష్ట్రంలో సహకార డెయిరీలను నిర్వీర్యం చేసి మూతపడేలా చేశారు. అందులో భాగంగానే చిత్తూరు డెయిరీని కూడా మూయించారని ఆ కథనంలో ప్రస్తావించారు. చంద్రబాబు మూత వేయించిన చిత్తూరు సహకార డెయిరీకి సహకార రంగానికి చెందిన అమూల్ సంస్థ ద్వారా పునరుజ్జీవం కల్పించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని కూడా చెప్పారు. ఈ వార్త కథనాన్ని చంద్రబాబుగానీ టీడీపీ గానీ ఖండించలేదు. కానీ.. హెరిటేజ్ ఫుడ్స్ మాత్రం ఖండిస్తూ ప్రకటన జారీ చేసింది. 1991–93 మధ్య చిత్తూరు డెయిరీ తీవ్రమైన నష్టాలు ఎదుర్కొందని.. ఆ విషయాన్ని శాసనసభా ఉపసంఘం కూడా నిర్ధారించిందని ఆ ప్రకటనలో పేర్కొంది. అసలు టీడీపీ ప్రభుత్వంపై చేసిన విమర్శలు, ఆరోపణలను హెరిటేజ్ ఫుడ్స్ ఖండించడమే విడ్డూరంగా ఉంది. ఇక శాసనసభా ఉపసంఘం విచారణ అంశాలను కూడా హెరిటేజ్ ఫుడ్స్ ప్రస్తావించాల్సిన అవసరం ఏముందన్నది అంతుబట్టడం లేదు. శాసనసభ ఉపసంఘం తన నివేదికను హెరిటేజ్ ఫుడ్స్‌కు సమర్పించలేదు కదా! మరి హెరిటేజ్ ఫుడ్స్ ఆ విషయాలను తన ప్రకటనలో ఎలా ప్రస్తావించిందన్నది ప్రశ్నార్థకంగా మారింది. అంటే చంద్రబాబు అధికారంలో ఉన్నంతకాలం తమ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలను ప్రభావితం చేసినట్టుగా పరోక్షంగా అంగీకరించినట్టేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

యువగళం.. ఓ కామెడీ షో

- చంద్రబాబు నీచ రాజకీయంలో మహిళలే బాధితులు
- కాల్‌మనీ సెక్స్ రాకెట్, వనజాక్షి ఘటనల్ని మహిళలు మరువలేరు
- ఎమ్మెల్సీ పోతుల సునీత స్పష్టీకరణ

సాక్షి, అమరావతి: పప్పునాయుడు లోకేశ్ చేసేది యువగళం కాదని.. కామెడీ షో అని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత ఎద్దేవా చేశారు. సోమవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్రలో లోకేశ్ మాట్లాడే మాటలు ఎవరికీ అర్థంకాక ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఏమాత్రం రాజకీయ అవగాహన లేని లోకేశ్ యాత్రకు ప్రజల్లో స్పందన రావడం లేదన్నారు. దీంతో చంద్రబాబులో ఫ్రస్టేషన్ పెరిగిపోయి పూటకో విమర్శతో ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తూ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. అందులో భాగంగానే లోకేశ్ నెల్లూరులో పది మంది టీడీపీ మహిళల్ని పోగేసి మహిళా సమావేశం పేరిట మాట్లాడించారన్నారు. టీడీపీ హయాంలో జరిగిన దుశ్శాసన, కీచక పర్వాలపై మహిళలు లోకేశ్‌ను నిలదీయాలని సూచించారు. ఇంట్లోని మహిళలను రచ్చకీడ్చి తండ్రీకొడుకులు నీచ రాజకీయం చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు నీచ రాజకీయంలో మహిళలే బాధితులని, బాబు హయాంలో మహిళల వేధింపుల్లో రాష్ట్రం 4వ స్థానం, అక్రమ రవాణాలో 2వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. కాల్‌మనీ సెక్స్ రాకెట్, వనజాక్షి ఘటనల్ని మహిళలు మరువలేరన్నారు.



మహిళాద్రోహి చంద్రబాబు

డ్వాక్రా రుణాలపై వడ్డీని, అసలును కూడా తాను అధికారంలోకి రాగానే మాఫీ చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారం రాగానే రుణమాఫీ చేయకుండా మహిళా ద్రోహిగా మిగిలిపోయారని సునీత ఎద్దేవా చేశారు. మహిళల్ని ఉద్ధరిస్తామని చంద్రబాబు, లోకేశ్ తేనె పలుకులు పలికినంత మాత్రాన ఎవరూ నమ్మరన్నారు. అభూత కల్పనలతో పచ్చమీడియాలో విషపు రాతలు రాయించి, వాటిపై మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. టీడీపీ మహిళా విభాగంలో పని చేసే వారికే సరైన రక్షణ ఉండదని, ఈ విషయంపై ఆ పార్టీ అధినాయకత్వానికి చాలా ఫిర్యాదులు వెళ్లినా చంద్రబాబు నోరు మెదపరన్నారు. జయప్రద నుంచి దివ్యవాణి వరకు వేధింపులు తట్టుకోలేకే ఆ పార్టీని వీడారనేది అందరికీ తెలిసిన విషయమేనన్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఒక మహిళా స్వీపర్‌పై లోకేశ్ పీఏ వేధింపులకు పాల్పడితే, గేటు ఎదుట బాధితురాలు ధర్నాకు దిగిందని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్‌పై పొలిటికల్ టూరిస్ట్, ప్యాకేజీ స్టార్ పవన్‌కళ్యాణ్ చేసిన విమర్శలను ఎవరూ నమ్మే స్థితిలో లేరన్నారు.

చెల్లని చెక్కులిచ్చి టీడీపీ నాయకుడి మోసం

- భూములు కొని డబ్బు ఎగవేత
- పోలీసుల్ని ఆశ్రయించిన బాధితులు

సాక్షి, పుట్టపర్తి: ప్రజల నుంచి భూములు కొనుగోలు చేసి చెల్లని చెక్కులతో మోసం చేసిన టీడీపీ నాయకుడి ఉదంతం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో వెలుగు చూసింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథికి సన్నిహితంగా ఉండే కత్తి మారుతి రూ.32 లక్షలకు చెల్లని చెక్కులు ఇచ్చారని పెనుకొండ మండలం మావుటూరు గ్రామస్తులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఎస్పీ మాధవరెడ్డికి ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పెనుకొండ నియోజకవర్గ పరిధిలోని సోమందేపల్లికి చెందిన కత్తి మారుతి పెనుకొండ మండలం మావుటూరు రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్లు 110, 111, 112, 113లో సుమారు 18 ఎకరాలను 2020 డిసెంబరులో రూ.32 లక్షలకు కొనుగోలు చేశాడు. 2021 జూన్ 19వ తేదీన పెనుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తన పేరిట రాయించుకున్నాడు.


ఎస్పీకి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితులు

విక్రయదారులకు చెక్కులు ఇచ్చి మూడు రోజుల తర్వాత డ్రా చేసుకోవాలని చెప్పాడు. మూడు రోజుల తర్వాత బ్యాంకుకు వెళ్లగా.. ఖాతాలో నగదు లేదని, చెక్కులు చెల్లవని బ్యాంకు అధికారులు తెలిపారు. దీంతో బాధితులు కత్తి మారుతి నివాసానికి వెళ్లి గొడవ చేశారు. అనంతరం ఆయన భార్య శోభారాణి పేరు మీదట చెక్కులు ఇచ్చాడు. అవి కూడా చెల్లలేదు. తర్వాత ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదు. చివరకు డబ్బు ఇచ్చేది లేదని దౌర్జన్యం చేస్తుండటంతో దిక్కుతోచని స్థితిలో బాధితులు సోమవారం స్పందన కార్యక్రమంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

QIS WALK - IN INTERVIEW
GROUP OF EDUCATIONAL INSTITUTIONS
Vengamukkapalem, ONGOLE, AP., E-mail hr.jobs@qiscet.edu.in
Cell: 92464 19574, 92464 19542, 98662 68129.
WANTED
QIS COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (AUTONOMOUS)
PROFESSORS & ASSOCIATE PROFESSORS: (only Ph.D.): CSE, ECE
ASSISTANT PROFESSORS : CSE, IT, CSE(AI&ML), Data Science, ECE,EEE,Civil, Physics, Mathematics, Statistics, Chemistry, MBA, MCA, Environmental science and sociology
Date & Time : July 4 to July 8, 2023 10:00 A.M. to 05:00 P.M.
Venue : QIS College of Engineering & Technology, Ongole, AP
Secretary & Correspondent

GUNTUR ENGINEERING COLLEGE under the Management of KITS AUTONOMOUS
(Approved by AICTE, Affiliated to JNTU Kakinada)
NH 5, Yanamadala (V & P), Guntur - 522 019, A.P.
Ph: 91105 76385; 0863-2288886, 87 www.gecg.in
WALK-IN INTERVIEWS
Walk-in Interviews will be held at the College Campus on 09-07-2023 (Sunday) at 10:00am

Positions	Departments
Professors & Associate Professors	CSE, MCA
Assistant Professors	CSE, ECE, MCA, Maths and CRT(Arithmetic & Reasoning)

Candidates are requested to attend the interview with a copy of Resume, PAN Card, Aadhar Card, 2 Photos and original certificates.
Qualification, experience and pay scale are as per AICTE norms. PRINCIPAL

SRI VASAVI ENGINEERING COLLEGE
(An Autonomous Institution confirmed by UGC & JNTUK)
(Accredited by NAAC with 'A' Grade & NBA Accreditation for 4 UG Courses)
REQUIRES CSE FACULTY
Applications are invited from the eligible candidates for faculty position in CSE and it's allied branches.
Associate Professor/Asst. Professor
Qualification Required: B.E./B.Tech., M.E./M.Tech., (or) MCA/M.Sc. (Computers) and M.Tech. in CSE related specializations. Ph.D. is must for Associate Professor position.
Pay Scales: As per AICTE/UGC Norms. Higher starting pay for deserving candidates.
Applications should reach to our email: career@srivasaviengg.ac.in on or before 10-07-2023 along with all proofs of academic qualifications and experience details, if any.
Pedatadepalli, TADEPALLIGUDEM - 534101. W.G.Dist., (A.P.)
For more details Contact on 94400 72234, 98850 66229
Web: www.srivasaviengg.ac.in Email: career@srivasaviengg.ac.in

WANTED
Civil Supervisors - 50
Mechnical Supervisors - 50
Diploma Must, Work permit Knowlege Must. Any Industry Exprience 2 years. Free Food + Free Accommodation, 2 years Contract.
Client Interview : 05 July for OMAN Multinational Company
TRAINING INSTITUTE : Welder, Fitter, Riggers, Electricians, Pumbler
ALFA TECHNICAL SERVICES
High School Road, Gajuwaka, Visakhapatnam -26
Ph: 9985933774, 7799747684

G.PULLA REDDY ENGINEERING COLLEGE (Autonomous) KURNOOL - 518 007
Ph : 08518-270957, 271017 URL : www.gprec.ac.in Estd : 1985
WALK-IN INTERVIEWS

Date	Post	Dept	Specializations Preferred
07.07.2023 (Friday) 10.00 AM	Assistant Professor	Civil	Structural Engg / GIS
		ECE	Communication & Signal Processing / VLSI & Embedded Systems
		EEE	Control Systems / Power systems
08.07.2023 (Saturday) 10.00 AM	Professor Asso.Professor Asst.Professor	CSE	Artificial Intelligence & Machine Learning / Data Science

Qualifications & Experience: As per AICTE norms. Bring all original certificates and two passport size photos. No TA & DA will be paid. Salary commensurate with qualifications, experience and performance. Selected candidates have to join within a week. SECRETARY

MALLA REDDY UNIVERSITY
(Telangana State Private Universities Act No. 13 of 2020)
Kompally, Hyderabad-500100, Telangana State
WALK-IN INTERVIEW
PROF. / ASSOC. PROF. / ASST. PROF.
Engineering: CSE / AI&ML / Data Science / Cyber Security / IT / IoT.
Qualification: P.G. (or) Ph.D in CSE / IT / ECE (Knowledge in Computer Science subjects).
Date: 09-07-2023 Time: 09.30 AM to 05.00 PM
RAJAHMUNDRY
Venue : Hotel - Shelton Rajamahendri, APSRTC Complex Road, Rajahmahendravaram - 533103
Contact : 9959380786, 9963158540
Forward resumes to: careers@mallareddyuniversity.ac.in; hrd@mallareddyuniversity.ac.in
www.mallareddyuniversity.ac.in Registrar



సాక్షి
మంగళవారం, 4 జూలై 2023

మరో 'మహా' నాటకం!

కొన్ని సన్నివేశాలు, సంఘటనలు మునుపెన్నడో చూసినట్టు, చిరపరిచితమైనట్టు అనిపిస్తుంటాయి. మహారాష్ట్రలో ఆదివారం నుంచి జరుగుతున్న పరిణామాలు, జాతీయవాద కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లో సంక్షోభం, అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీ వర్గం మహారాష్ట్ర బీజేపీ సర్కార్‌లో చేరడం చూస్తే... సరిగ్గా ఏడాది క్రితం సంఘటనలే పునరావృతమవుతున్నట్టు అనిపిస్తుంది. అప్పట్లో శివసేనను చీల్చిన ఏక్‌నాథ్ శిందే వ్యవహారం గుర్తొస్తుంది. ఇప్పుడు మనుషులు, పార్టీల పేర్లు మారాయి కానీ కథ మాత్రం మళ్ళీ అదే. అప్పుడు ఉద్ధవ్ ఠాక్రే సారథ్య శివసేన, ఇప్పుడు శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ. అక్కడ శిందే, ఇక్కడ అజిత్. కాకపోతే ఈసారి తెలివిగా 'చీలిక' అనకుండా, ఎన్సీపీగా తాము ప్రభుత్వాన్ని సమర్థిస్తూ, మంత్రివర్గంలో చేరుతున్నామంటూ సాంకేతిక చిక్కులు లేకుండా చూసుకుంటున్నారు అజిత్. అంతే తేడా. మొత్తానికి గతంలో కర్ణాటక, గోవా తదితర రాష్ట్రాల్లో లాగా మహారాష్ట్రలోనూ ప్రత్యర్థి పార్టీల్ని చీలికలు పేలికలు చేయడంలో బీజేపీ మరోసారి సఫలమైంది. జాతీయస్థాయిలో ప్రతిపక్షాల ఐక్యతా యత్నానికి గట్టి దెబ్బ కొట్టింది.

శరద్ – ఆయన కుమార్తె సుప్రియ ఒకవైపు, అజిత్ వర్గం మరోవైపు నిలవడంతో ఎన్సీపీపై పట్టు కోసం పోరు మరిన్ని మలుపులు తీసుకోనుంది. గత 24 ఏళ్ళలో విడతలు విడతలుగా 17 ఏళ్ళు ఎన్సీపీ మహారాష్ట్రలో అధికారంలో ఉంది. మధ్యలో కొన్నేళ్ళు, మళ్ళీ ఇప్పుడు ఏడాదిగా గద్దెపై లేదు. ఏళ్ళ తరబడి పవార్ కుటుంబాన్ని కలిపి ఉంచిన అధికార బంధం బలహీనమైంది. అధికారం రుచి మరిగిన అజిత్ దేనికైనా సిద్ధమయ్యారు. అన్న కొడుకులోని అధికార కాంక్షను గుర్తించిన శరద్ కొత్త వ్యూహాలతో చెక్ పెడుతూ వచ్చారు. నెల క్రితం కూడా పార్టీ పగ్గాలు వదిలేస్తున్నట్టు ప్రకటించి, తీరా కార్యకర్తల ఆకాంక్ష అంటూ మళ్ళీ మూడు రోజులకే వెనక్కి తగ్గి, కుమార్తెకు పెత్తనం కట్టబెట్టారు. అజిత్‌ను రాష్ట్రానికే పరిమితం చేస్తూ చాణక్య నీతి ప్రదర్శించారు. అజిత్‌కు అది మింగుడు పడలేదు. అదను చూసి, అనుచరులతో కలసి సొంత బాబాయ్‌ని వదిలేసి, కేంద్రంలో మోదీకి జై కొట్టారు.

ఎన్సీపీ ఎమ్మెల్యేల్లో మెజారిటీ తమ వైపే ఉన్నారని అజిత్ అంటున్నా, అందుకు లిఖితపూర్వక సాక్ష్యమేమీ ఇప్పటికైతే లేదు. 'మహారాష్ట్ర పురోభివృద్ధి కోసం, మోదీ సారథ్యంలో దేశ పురోగతి కోసం' ...ఇలా శరద్‌ను వదిలిపెట్టి, పార్టీని చీల్చలేదంటూనే చీల్చిన అజిత్ తదితరులు బోలెడు మాటలు చెబుతున్నారు. కానీ, నాలుగేళ్ళలో ముగ్గురు వేర్వేరు సీఎంల హయాంలో మూడోసారి డిప్యూటీ సీఎం అయిన అజిత్ ఆకాంక్షలు బహిరంగ రహస్యం. పైగా, స్వయంగా అనేక భారీ కుంభకోణాల ఆరోపణల్ని ఎదుర్కొంటున్న అజిత్, ఆయన వర్గపు ఎమ్మెల్యేలు బీజేపీలో ఎందుకు చేరారో ఊహించడం కష్టమేమీ కాదు. వారంతా ఇక బీజేపీ వాషింగ్ మెషిన్‌తో స్వచ్ఛమైపోయినట్టే!

రాజకీయ గూగ్లీలతో ప్రత్యర్థుల్ని బోల్తా కొట్టించే శరద్ ఈసారి తానే క్లీన్ బౌల్డయ్యారు. ప్రఫుల్ పటేల్ తదితరులు విశ్వాసపాత్రులన్న నమ్మకం నట్టేట ముంచింది. 2019లోనే బీజేపీ వైపు వెళ్ళేందుకు అజిత్ విఫలయత్నం చేసినప్పుడే ముకుతాడు వేయాల్సిన శరద్ ఆ పని చేయలేదు. ఇప్పుడు ఏకు మేకైంది. తాజా చీలిక కాని చీలికతో ఎవరిది అసలైన పార్టీ, ఎవరిది ఎన్నికల గుర్తన్నది సైతం వివాదాస్పదమే. మనుగడ కోసం 83వ ఏట ఈ మరాఠా యోధుడు ప్రజాక్షేత్రంలో మళ్ళీ పోరుకు దిగాలి. పదవుల్లోని ప్రత్యర్థులపై ఇరువర్గాల పోటాపోటీ వేటు పర్వం సాగుతోంది. ఎన్సీపీ వర్కింగ్ చీఫ్ ప్రఫుల్ పటేల్‌ను పదవి నుంచి, అజిత్ వర్గ ఎమ్మెల్యేలను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు శరద్ ప్రకటించారు. వచ్చే 3 నెలల్లో మహారాష్ట్రలో పెనుమార్పులు తప్పవంటున్నారు.

ఆ మాటేమో కానీ అజిత్ వర్గాన్ని చేర్చుకోవడం వెనుక బీజేపీకి దాని లెక్కలు దానికున్నాయి. గత నెల సుప్రీం కోర్ట్ ఇచ్చిన ఆదేశాలతో ఏక్‌నాథ్ శిందే సారథ్య శివసేన చీలిక ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయం తీసుకోక తప్పకపోవచ్చు. రేపు సాక్షాత్తూ సీఎం శిందే సహా పలువురు చీలిక వర్గపు శివసేన సభ్యులు అనర్హత పాలైనా, కొత్తగా చేరిన అజిత్ వర్గంతో మహారాష్ట్రలో బీజేపీ సర్కార్ మనుగడకు ఢోకా ఉండదు. కానీ, బహిష్కరణల వేటుతో అజిత్ వర్గం ఎమ్మెల్యేలూ అనర్హత వేటు ఎదుర్కొనే ముప్పు లేకపోలేదు. పాలకపక్ష స్పీకర్ నాన్చకుండా, అంత నిర్ణయం తీసుకుంటారా అన్నది వేరే కథ. వెరసి, సంకీర్ణ రాజకీయాల రచ్చలో పూర్తిగా దెబ్బతిన్నది మహారాష్ట్రలో ప్రజాతీర్పు. అయితే, పార్టీ సంస్థాగత ప్రక్షాళన చేపట్టి, కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు దిగుతున్న కమలనాథుల గురి మొత్తం రాబోయే ఎన్నికలే. ఠాణేలో శిందే, మరాఠ్వాడాలో అజిత్‌లకు గట్టి పట్టుంది. బీజేపీకి పట్టు లేని ఆ ప్రాంతాల్లో ఈ ప్రాంతీయ నేతలిద్దరూ 'మిషన్ 2024'లో అక్కరకు వస్తారనేది లెక్క. అలాగే, శిందే రెక్కలు కత్తిరించడానికీ పక్కనే అజిత్‌ను కూర్చోబెట్టడం కమలనాథులకి పనికొస్తుంది.

2019 ఎన్నికల్లో తమతో కలసి పోటీ చేసి, తీరా గెలిచాక పక్కకు వెళ్ళి అధికారాన్ని దూరం చేసిన ఉద్ధవ్ ఠాక్రే శివసేన పైనా, అలాగే కీలకమైన ప్రతిసారీ ఖంగు తినిపించిన శరద్‌పవార్ ఎన్సీపీ పైనా బీజేపీ చివరకిలా ప్రతీకారం తీర్చుకుంది. ఎన్నికల కల్లా శిరోమణి అకాలీదళ్ లాంటి ఒకప్పటి మిత్ర పక్షాల్ని ఎన్డీఏలోకి తెచ్చుకోవాలని చూస్తున్న బీజేపీకి ఇది సంతోష సందర్భం. ఆపసోపాలు పడుతున్న ప్రతిపక్ష ఐక్యతాయత్నానికి మహా కష్టం. ఎన్సీపీలో చీలిక సఫలమైతే బీజేపీకి లాభం. సఫలం కాకున్నా అజిత్‌కే తప్ప, దానికొచ్చిన నష్టమేమీ లేదు. ఇక బిహార్‌లోనూ ఇలాంటి 'ఆపరేషన్' సిద్ధమవుతోందని వార్త. ఏమైనా, అధికారం కోసం దేనికైనా సిద్ధమై, ప్రజాస్వామ్యాన్ని వట్టి నంబర్ల గేమ్‌గా మార్చేస్తున్న మన పార్టీల, నేతల నిస్సిగ్గు నగ్నత్వానికి 'మహా' నాటకం మరో ప్రతీక.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, తిథి: బ.పాడ్యమి ప.3.21 వరకు, తదుపరి విదియ, నక్షత్రం: పూర్వాషాఢ ఉ.10.23 వరకు, తదుపరి ఉత్తరాషాఢ, వర్జ్యం: సా.5.56 నుండి 7.23 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.10 నుండి 9.02 వరకు, తదుపరి రా.10.55, నుండి 11.43 వరకు, అమృతఘడియలు: రా.2.55 నుండి 4.23 వరకు.

సూర్యోదయం : 5.33
సూర్యాస్తమయం: 6.35
రాహుకాలం : ప.3.00 నుండి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుండి 10.30 వరకు

నేలను విడిచే అభివృద్ధా?

విశ్లేషణ



దొంతి నరసింహా రెడ్డి

భూమి రేట్లు పెరగడం తాము చేసిన 'అభివృద్ధి'కి మచ్చుతునకగా రాజకీయ నాయకులు ప్రచారం చేసుకోవడం శోచనీయం. రాజకీయ అధికారం బడుగులకు ఉండాలనే నినాదంతో వచ్చిన తెలుగుదేశం, భారత రాష్ట్ర సమితి నాయకులు దీన్ని వల్లె వేయడం ఇంకా ఘోరం. భూమి వ్యాపార వస్తువు అయితే, దాని ధరలు కోట్లకు చేరితే, సామాజిక అన్యాయం పెరుగుతుందనే స్పృహ ఈ నాయకులకు లేకపోవడం గర్హనీయం. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ విధానాల వల్ల భూమి క్రమంగా కొందరి పాలు అవుతున్నది. ఈ కొందరు దానిని తమ పెట్టుబడులు పెంచే ఆర్థిక సాధనంగా పరిగణిస్తున్నారు. చుట్టూ కంచె వేసి పదావు పెడుతున్నారు. ఇది ఆహార భద్రతకు ముప్పు!

భూమిని చాలా సాధారణంగా చూడడం అలవాటు అయింది. అసలు భూమి ఒక సహజ వనరు అని గుర్తించేవారు, గుర్తు పెట్టుకునేవారు అరుదు. భూమి, నేల, మట్టి, మన్ను వంటివి పర్యాయ పదాలుగా వాడతారు. కానీ, భూమి మనకు అందించే సేవలు ఆ పదాలలో ఇమిడి ఉన్నాయి. సమస్త పచ్చదనం, నీళ్ళు, అనేక రకాల జీవరాశులకు ఈ భూమి ఆలవాలం. భూమి పైన, లోపల, అంతటా ఉండే సంపద అపారం. సహజ భూవినియోగాన్ని మానవులు టెక్నాలజీ దన్నుతో అసహజ రీతిలో మార్చుతున్నారు. దానికి 'అభివృద్ధి' అని పేరు పెడుతున్నారు. ప్రాణ వాయువు నిరంతరం అందాలంటే చెట్లు, చేమ ఉండాలి. నీళ్ళు ఉండాలి. అవన్నీ ఉండాలంటే నేల కావాలి. ఈ పరస్పర ఆధారిత ప్రకృతి రుతుచక్రాలను మరిచిపోతున్నాము.

తెలంగాణాలో భూమి ఆధారంగా అనేక వృత్తులు, జీవనోపాధులు ఉండేవి. గ్రామాలలో ఆహార ఉత్పత్తికి, స్వయంసమృద్ధికి భూమి అవసరం. పేదరికంలో, ఆకలితో ఉండడానికి భూమి లేకపోవడమే కారణమని గుర్తించి పేదలకు భూమి పంచడం ఒక రాజకీయ, ఆర్థిక, పాలనాంశంగా మారింది. అయితే, గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ విధానాల నేపథ్యంలో భూమి క్రమంగా కొందరి పాలు అవుతున్నది. ఈ కొందరు దానిని తమ పెట్టుబడులు పెంచే ఆర్థిక సాధనంగా పరిగణిస్తున్నారు. చుట్టూ కంచె వేసి పదావు పెడుతున్నారు. ఇది ఆహార భద్రతకు ముప్పు. పైగా లక్షలాది కుటుంబాల జీవన సాధనం హరిస్తున్నారు.

హైదరాబాద్‌లో ఎకరా ధర కోట్లలో ఉంటే పెట్టుబడి కొంత ఇక్కడకు మరలవచ్చుగాక, కానీ ధరలు శిఖరానికి చేరిన తరువాత ఆ భూమిలో ఏమీ చేయలేని పరిస్థితి వస్తుంది. రియల్ ఎస్టేట్ ధరలకు కూడా ఒక పరిమితి ఉంటుంది. అది దాటితే పెట్టుబడి మురిగిపోతుంది. ఆ ఆర్థిక పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంటుంది. పేదలకు వ్యవసాయానికీ, ఆహారానికీ, ఇండ్లకూ భూమి దొరకదు. భూమి ఉన్నవాడు దాని నుంచి పెట్టుబడికి తగ్గ 'లాభం' వచ్చే వ్యాపారం లేక ఇబ్బంది పడతాడు. కోట్ల రూపాయల భూమిలో ఏ వ్యాపారం చేస్తే అన్ని కోట్లు తిరిగి వస్తాయి? అ వ్యాపారాలకు మార్కెట్లు ఉన్నాయా? అటువంటి భూమిలో అపార్ట్‌మెంట్లు, ఇండ్లు కడితే కొనగలిగే స్తోమత ఉన్నవాళ్ళు ఎంత మంది ఉంటారు? ఇండ్లు, వ్యాపార సముదాయాల మార్కెట్లు స్థానిక డిమాండ్ మేరకు ఉంటేనే ఉపయుక్తం. తెలంగాణా ప్రభుత్వం ఇటువంటి సమీక్ష చేయడం లేదు. చేసిన అప్పులు తీరాలంటే ప్రభుత్వ ఆదాయం పెరగాలి. అది రియల్ ఎస్టేట్ ద్వారా పెరుగుతుంది అని బలంగా నమ్మి భూ బదలాయింపు విధానాలు అమలు చేస్తున్నారు. తెలంగాణా అస్తిత్వ ఉద్యమాలకు అందరికీ భూమి అనేది బలమైన పునాది. కానీ అది తెలంగాణా ప్రభుత్వ



అస్తవ్యస్త విధానాలకు బలి అవుతున్నది.

ధరణి, పారిశ్రామిక విధానాలు, భూసేకరణ చట్టం 2017, మునిసిపల్ చట్టం, పంచాయతీ రాజ్ చట్టం, పట్టణాల అభివృద్ధికి అడుగులు, భవనాల నిర్మాణానికి అప్పులు, రైతు బంధు వగైరా తెలంగాణా ప్రభుత్వ చర్యలు భూమి యాజమాన్యం కొందరి దగ్గరే ఉండే విధంగా ఉంటున్నాయి. బడుగులకు ఉన్న భూమిని అమ్ముకునే పరిస్థితి కల్పిస్తున్నది. ఏ ధరకు అమ్ముకున్నా ఆ కుటుంబం భూమి లేని కుటుంబంగా మిగులుతుంది. స్వతంత్ర జీవనోపాధి కోల్పోతుంది. భూమి అమ్మిన ధనం విద్యకు, సంతతి వికాసానికి ఉపయోగపడినా, ఉద్యోగం లేనిదే సుస్థిరం కాదు. అయితే మంచిదే. కాకుంటే, సమస్య ఇంకొక రూపం తీసుకుంటుంది. అటు ఉద్యోగం రాక, ఉపాధి లేక, భూమి కోల్పోయి రోడ్డు మీదకు వచ్చిన కుటుంబాల సంఖ్య తెలంగాణా ఏర్పడక ముందు కంటే తెలంగాణా వచ్చినాక ఇంకా పెరిగింది.

పట్టణాలు, నివాసిత ప్రాంతాల విషయంలో ప్రణాళికబద్ధ అభివృద్ధి పోయి దళారుల రాజ్యం వచ్చింది. స్థానిక పంచాయతీ ప్రతినిధుల చేతి నుంచి నిర్ణయాధికారం అధికారుల వ్యవస్థకు మళ్ళింది. ఇది ఒక రకంగా పల్లెల మీద పట్టణం కొనసాగిస్తున్న సామ్రాజ్యవాదం. ఇదే మోడల్ తెలంగాణలో అన్ని పట్టణాల చుట్టూ అమలు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్లు తయారు చేయటం, పల్లెలను విలీనం చేయటం, భూమి వినియోగం మార్చటం, ఫీజులు వసూలు చేయటం, తద్వారా అవినీతి సామ్రాజ్యానికి ఇంధనం అందించటం! ఈ క్రమంలో వ్యవసాయ భూమి తగ్గిపోయినా, చెరువులు మాయమయినా, గుట్టలు విధ్వంసం అయినా, చెట్లు నరికివేసినా ఏ చట్టానికీ పట్టదు. ఈ మోడల్ చేస్తున్న పర్యావరణ హననంలో అనేక జీవరాశులు, జీవనోపాధులు సమిధలు అయినాయి. గ్రామీణ ఉపాధి తగ్గిపోవడానికి కారణం వ్యవసాయ భూమి వ్యవసాయేతర పనులకు మరలడమే. ఒకవేళ గొర్రెల పథకానికి అవినీతి లేకుండా నిధులు ఇచ్చినా వాటిని మేపే భూములు లేకుంటే ఫలితం రాదు.

తెలంగాణా ప్రభుత్వం 'అభివృద్ధి' పనులకు... అంటే, కొత్త రోడ్లు, ఉన్న రోడ్ల విస్తరణ, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణాల విస్తరణ, చెత్త కుప్పలు, శ్మశానాలకు భూమిని సేకరిస్తున్నది. ఇది ఎక్కువ శాతం వ్యవసాయ భూమి అని గమనించాలి. ఆ భూమి మీదనే ఆధారపడి బతికే కుటుంబాలకు భూమికి బదులుగా భూమిని ఇవ్వవచ్చు, లేదా మెరుగైన జీవనోపాధి కల్పించవచ్చు. ఇవేమీ చేయకుండా చట్టాలను, సహజ న్యాయ సూత్రాలను కాదని భూమిని బదలాయిస్తున్నది. ఆహారం పండించే భూమి వినియోగం మార్చితే భవిష్యత్తులో ఆహార కొరతకు కారణం అవుతుంది. పెద్ద రోడ్లు ఎత్తుగా కట్టడానికి టన్నుల కొద్దీ మట్టి, రాళ్ళను వాడుతున్నారు. ఈ 'అవసరం' కొరకు గుట్టలను పిండి చేశారు. లక్షలాది చెట్లను నరికివేశారు. పెద్ద రోడ్లు కడుతున్నది కార్లు వేగంగా పోవటానికి. వీటి వల్ల వ్యవసాయ భూమి పోతున్నది, వర్షం నీటిని ఒడిసిపట్టే చెట్లు, గుట్టలు పోతున్నాయి. భూమి వినియోగం మార్చితే నీటి కొరత వస్తుంది అనే స్పృహ అధికారులకు, నాయకులకు, ప్రజలకు కొరవడింది.

నీళ్ళు వచ్చినా, విద్యుత్ ఉన్నా, చిన్న, సన్నకారు రైతులు భూములను ఎందుకు అమ్ముకోవాల్సి వస్తున్నది? వ్యవసాయం వారికి ఎందుకు లాభసాటిగా మారడం లేదు? ఈ ప్రశ్నలకు సమాధానంగా సుపరిపాలన పథకాల రచన చేయాల్సి ఉండగా, కేవలం భూమి ధరలు పెంచి ఇదే ఆర్థిక అభివృద్ధి అని తెలంగాణా నాయకులు గొప్పలకు పోతున్నారు. మట్టిలో తేమ కొన్ని వందల టీఎంసీల నీటికి సమానం. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభించేది. మట్టిని, నేలను, పచ్చదనాన్ని సంరక్షించే కార్యక్రమాల మీద పెట్టుబడి పెడితే రైతుల కమతాలలో నీరు దక్కేది. ఆహార పంటలకు అనువైన పర్యావరణంతో పాటు అప్పులు, వడ్డీల భారం ఉండేది కాదు. సుస్థిర ఫలితాలు వచ్చేవి. దీనికి వ్యతిరేక దిశలో అడుగులు వేసి తెలంగాణ ప్రభుత్వం పర్యావరణానికి విఘాతం కలిగించడంతో పాటు ఆర్థిక, సామాజిక వ్యవస్థలను కుదిపింది. 'ఎంత ఖర్చు అయినా వెనుకాడం' వంటి ప్రకటనల పర్యవసానంగా భూమితో కూడిన ఉత్పత్తి సంబంధాలు మారుతున్నాయి. భూమికి నీళ్ళు లక్ష్యంతో మొదలయ్యి, నీళ్ళ కొరకు భూమి అమ్మడం వ్యూహాత్మక తప్పిదం! పర్యావరణ హిత జీవనం మీద, సుస్థిర అభివృద్ధి మీద రాజకీయ, ఆర్థిక, సామాజిక వేత్తలు అత్యవసరంగా దృష్టి పెట్టకపోతే దుష్పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. వచ్చే ఉత్పాతాల నుంచి వెనుదిరిగే సమయం కూడా ఉండదు.

వ్యాసకర్త విధాన విశ్లేషకులు । 90102 05742

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

అంధ నాయకులు



భారత రాజకీయాల్లో చాలా పార్టీలను నాశనం చేస్తున్న ఒక సిండ్రోమ్ గురించి గతంలో రాశాను. దాన్ని ధృతరాష్ట్ర సిండ్రోమ్ అంటారు. తన పిల్లలను మించి ఇంకేదీ చూడని గుడ్డి రాజు ధోరణి అది.

- సాగరికా ఘోష్, జర్నలిస్ట్

టాప్ సీక్రెట్



మా అక్క తన స్నేహితుడితో ప్రేమలో పడింది. రెండేళ్ల తర్వాత వాళ్లు పెళ్లి చేసుకున్నారు. కానీ దాన్ని ఒక అరేంజ్డ్ మ్యారేజ్ అన్నట్టుగానే కథ నడిపించారు. ఆ విషయం మా అమ్మానాన్నలకూ, ఇంట్లోవాళ్లకూ ఎవరికీ తెలీదు. ఇప్పుడు వాళ్లకు నాలుగేళ్ల అబ్బాయి.

- అదితి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్

ఇదా మీ పని?



మణిపూర్ పూర్తిగా స్తంభించిపోయింది. మొత్తం భూభాగం రెండుగా విడిపోయింది. మధ్యలో బఫర్ జోన్ మినహాయించి! కేంద్రం చేష్టలుడిగి చూస్తోంది. అయినప్పటికీ బీజేపీ మాత్రం మహారాష్ట్రలో నీతిమాలిన ఎత్తుగడలతో బిజీగా ఉంది. 'ఈడీ' ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలు సురక్షిత మార్గాన్ని వెతుక్కుంటున్నారు. కానీ క్యాబినెట్ స్థానాలు ప్రజా కోర్టుల్లో నిలబడలేవు.

- మహువా మొయిత్రా, తృణమూల్ ఎంపీ

వాళ్లంతే!



ఒకవైపు పాశ్చాత్య దేశాలకు వెళ్లాలని కలలు కంటూనే, మరోవైపు ఫ్రాన్స్ దహనమవుతుంటే సంతోషపడుతున్నారు అరబ్బులు. ఇక అక్రమ వలసలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నందుకు వామపక్షీయులేమో నన్ను కాల్చుకుతింటున్నారు.

- నెర్వానా మెహమూద్, రాజకీయ వ్యాఖ్యాత

గురువుకు వందనం



గురువుకీ, ఉపాధ్యాయుడికీ మధ్య భేదముంది. ఒకరు లోపలి దీపాన్ని వెలిగిస్తారు, మరొకరు బయటిది. గురు తత్త్వాన్ని ఆవాహన చేసుకోవడం ద్వారానే లోపలి కాంతిని వెలిగింపజేసుకుని మనలోని చీకటిని పారద్రోలగలుగుతాం అని గుర్తించాలి. ఇదే మన జీవిత లక్ష్యం కావాలి.

- జిగ్నా వోరా, రచయిత్రి

పని జరగదు



ప్రతి ఒక్కరూ దక్షిణ యూరప్, మధ్యధరా ప్రాంతాలకు రావాలని కలలు కంటారు. కానీ వచ్చాకే అర్థమవుతుంది. దేన్నయినా రిపేర్ చేయాలంటే ఒక మనిషి రావడానికి కనీసం మూడు రోజులు పడుతుందని; అప్పుడైనా వచ్చి చేస్తాడా? తల గోక్కుని, సమస్యేమిటో చెప్పకుండా, సిగరెట్ కాల్చి వెళ్లిపోతాడంతే!

- పర్గ్‌జాదే, అనువాదకుడు

ఆలూవాదం



ఎన్సీపీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు ఓ సారి నాతో అన్నారు: 'మేము ఆలుగడ్డ పార్టీ'. దానికి అర్థమేంటని అడిగితే, ఆయన ఇలా బదులిచ్చారు: 'క్యాబేజీ, బఠానీ, క్యారెట్, ఉల్లిగడ్డ... దేనితో వండినా ఆలూ బాగుంటుంది; చెప్పాలంటే దేనితోనైనా బాగుంటుంది; అలాగే మా పార్టీ భావజాలం కూడా ఏ పార్టీతోనైనా కలవగలిగే వీలు కల్పిస్తుంది.' ఎంత నిజం!

- హర్ష్ గోయెంకా, పారిశ్రామికవేత్త

జానపద సాహిత్య రక్షకుడు

తెలుగు నేల నాలుగు చెరగులా కాళ్ళరిగేలా తిరిగి, జానపద ప్రజా వాఙ్మయాన్ని సేకరించి, వింగడించి వీలైనంతగా గ్రంథస్థం చేశారు నేదునూరి గంగాధరం. రాజమహేంద్రంలో లక్ష్మీవారపు పేటలో గేటు కూడా సరిగా లేని ఒక పూరి పాకనే జానపద వాఙ్మయ సరస్వతికి నివాస కల్పన చేసిన వాఙ్మయోద్ధారకులు ఆయన. ఆయన రాసిన 'సెలయేరు', 'మిన్నేరు', 'మున్నీరు', 'పసిడి పలుకులు', 'జానపద గేయ వ్యాసావళి' వంటి ఎన్నో పుస్తకాలు పరిశోధకుల ప్రశంసలందుకున్నాయి. 1904 జూలై 4వ తేదీన రాజమండ్రి సమీప గ్రామంలో సామాన్య రజక కుటుంబంలో జన్మించి, బడి పంతులుగా ఉద్యోగించి 1970 మార్చి 11వ తేదీన కన్నుమూశారు. వేమన 5010 పద్యాల గ్రంథం ఆయన స్వేద బిందు సందోహ ఫలం. విశ్వనాథ తన పీఠికలో 'తెలుగు వాఙ్మయానికి జీవితము నంతనూ ధారవోసిన వారు' గంగాధరం గారన్నారు. వీరేశలింగ పరిశోధకుడు, కెనడియన్ జాన్ లియోనార్డు, 'భారతీయ గ్రామీణ మహిళల చుట్టు ప్రక్కల తగువులపై ఆర్థిక ప్రభావం' గురించి ఆంగ్లంలో పరిశోధన చేసిన జర్మన్ మహిళ 'మరియా విలాస్' వంటి వారెందరో సింగిల్ టీలు తాగి, ఆయన సేవలకు తనిసినవారే.



నేదునూరి గంగాధరం

ఆంగ్ల భాష రాని గంగాధరం చైనా సామెతల్ని సైతం సేకరించి 'పసిడి పలుకులు' అనే సామెతల విధుల గ్రంథంలో చేర్చడం అబ్బురపరచే అంశమే. ఆయన సేకరణల జాతీయావసరాన్ని గమనించి ఆచార్య జయధీర్ తిరుమలరావు గంగాధర రచనల్ని 'జానపద కథలు, గాథలు'; 'జానపద విజ్ఞాన వ్యాసాలు' పేరిట తెలుగు విశ్వవిద్యాలయ పక్షాన తన సంపాదకత్వంలో వెలువరించారు.

"రాజ రాజు వ్రాయమంటే నన్నయ భారతాంధ్రీకరణకు పూనుకున్నాడు. ఎవరూ కోరకుండానే ప్రజా వాఙ్మయ రక్షణకు గంగాధరం నడుం బిగించి జోలెపట్టి జానపద వాఙ్మయాన్ని రక్షించాడు. రాజ రాజు స్మరణీయుడైతే నేదునూరి చిరస్మరణీయుడు అనే అర్థవంతమైన ప్రశంస చేశారు పురిపండా అప్పలస్వామి. జానపద పాటలను 'లొల్లాయి పదాలు'గా ఈసడిస్తూ 'వజ్రాయుధం' పత్రికలో వ్యాసం రాసినవారూ, కేవల పద్య సాహిత్యంలో 250 గ్రంథాల వరకూ రాసి తరువాత ఆస్థాన కవి అయిన శ్రీపాద కృష్ణమూర్తికి నేదునూరి శిష్యుడు. గురు మార్గంలో కాక ప్రజా వాఙ్మయ రంగంలో తన మార్గాన్ని తాను ఎన్నుకుని, నమ్మిన ప్రజా సాహిత్యాన్ని మథించడంలో గంగాధరానికి ప్రత్యేకత ఉంది. కోళ్ళపైన గంగాధరం రాసిన 'కుక్కుట శాస్త్రం' గ్రంథానికి అంత ర్జాతీయ ప్రాచుర్యం లభించింది.

జానపద వాఙ్మయ వ్యాసుడు అని ఆరుద్ర; జానపద వాఙ్మయ సరస్వతి అని వేటూరి ప్రభా కర శాస్త్రి శ్లాఘించారు. వీరేశలింగం జీవించిన కాలంలోనే తొమ్మిదేండ్ల పాటు గంగాధరం ఉన్నారు. వీరేశలింగాన్ని చూడటమే కాదు... చిన్నతనంలో తాను పాల్గొన్న వ్యాస రచన పోటీలో వీరేశలింగ స్వహస్తాలతో గ్రంథ బహుమానం అందుకున్న అదృష్ట జీవి గంగాధరం. ఆయన పేరుతో జానపద వాఙ్మయ గ్రంథాలయం ఇప్పుడు కుటుంబ సభ్యుల సేవలతో నడుస్తోంది. ఆయన సృష్టించిన వాఙ్మయ రక్షణ కోసం చేయవలసినది కొండంత ఉంది.

– సన్నిధానం నరసింహశర్మ । 92920 55531
(నేడు నేదునూరి గంగాధరం జయంతి)

భక్తి మార్గం నుంచి దేశ విముక్తి మార్గానికి!

సందర్భం



పి. వేణుగోపాల్ రెడ్డి

దేశ దాస్య శృంఖలాలను తెంచడానికి ప్రాణాలు అర్పించిన అతికొద్దిమంది భారత విప్లవ వీరుల్లో అల్లూరి శ్రీరామ రాజు (సీతారామరాజు) ఒకరు. మైదాన ప్రాంతం నుంచి మన్యం వెళ్లి, గిరిజనులను ఏకం చేసి భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు ఏనాటికీ మరచిపోలేని ఒక మహోద్యమాన్ని నిర్మించారు.

1897 జూలై 4న శ్రీరామరాజు విశాఖ జిల్లా పాండ్రంగిలో జన్మించారు. చిన్నతనంలోనే తండ్రి కలరాతో మరణించారు. 1915లో ఇల్లు విడిచి దేశాటన చేశారు. 1917 జూలై 24న శ్రీరామరాజు దేశ పర్యటనలో భాగంగా 'కృష్ణదేవిపేట' చేరుకున్నారు. అది మొదటి ప్రపంచ యుద్ధం ముగిసి కరువు రాజ్యమేలుతున్న కాలం. ప్రజలకు ఉపాధి కల్పించడానికి బ్రిటిష్ ప్రభుత్వం పనులు ప్రారంభించింది. అలా మన్యంలో రోడ్ల నిర్మాణం మొదలయింది. కానీ గూడెం డిప్యూటీ తహసీల్దార్ అల్ఫ్ బాస్టియన్ బినామీ పేర్లతో కాంట్రాక్టు తీసుకుని, మన్యం మునసబులు, ముఠాదారులను బెదిరించి గిరిజనులను పనికి రప్పించి కూలి ఇవ్వక వేధించేవాడు. ఇలాంటి సమయంలో పెద్దవలస మాజీ ముఠాదారు కంకిపాటి బాలయ్య పడాలు (ఎండు పడాలు), బట్టిపనుకుల మునసబు గాం గంటన్న దొర వంటివారు 1922 జనవరిలో రామరాజు దగ్గరకు వచ్చి గోడు వినిపించుకున్నారు. అప్పటివరకు పూర్తి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తూ, చిన్న చిన్న తగాదాలు తీరుస్తూ వచ్చిన రాజు... బాస్టియన్ మీద పై అధికారులకు ఫిర్యాదు రాశారు. ఫలితం రామరాజు మన్యంలో సహాయ నిరాకరణ ఆరంభించాడంటూ నర్సీపట్నంలో పదహారు రోజులు నిర్బంధించారు బ్రిటిష్‌వాళ్లు. తరువాత పోలవరం డిప్యూటీ తహసీల్దార్ ఫజులుల్లా ఖాన్ (రాజు పిన తండ్రి రామచంద్రరాజు స్నేహితుడు) రామరాజుకు పైడిపుట్ట వద్ద యాభయ్ ఎకరాల పొలం ఇచ్చి, దుచ్చెర్తి ముఠాదారు చెక్కా లింగన్న దొర అజమాయిషీలో ఉంచాడు. అక్కడే నేపాల్ యాత్ర చేయాలని బ్రిటిష్‌వాళ్ల దగ్గర అనుమతి తీసుకుని, నేపాల్‌కు వెళ్లకుండా మన్యంలో ఉద్యమ నిర్మాణం చేపట్టాడాయన.

రాజు గెరిల్లా యుద్ధ రీతిని ఎంచుకున్నారు. అందుకు అవసరమయ్యే ఆయుధాల కోసం పోలీస్ స్టేషన్లపై దాడులు చేశారు. ఎండు పడాలు, గంటన్న, రామరాజు నాయకత్వాలలో మూడు దళాలు ఏర్పాటయినాయి. 1922 ఆగస్ట్ 22న పట్టపగలు మొదట 'చింతపల్లి' పోలీస్ స్టేషన్ మీద దాదాపు 300 మందితో దాడి చేశారు. 11 తుపాకులు దొరికాయి. ఈ ఆయుధాలు తీసుకు వెళుతున్నానని ఒక లేఖ రాసి మరీ వెళ్లారు రామరాజు. ఆగస్ట్ 23న



'కృష్ణదేవిపేట' పోలీస్ స్టేషన్ మీద, ఆగస్ట్ 24న 'రాజవొమ్మంగి' స్టేషన్ (తూర్పు గోదావరి) మీదా దాడిచేసి తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. అదనపు పోలీస్ దళాలు దిగినా... జైపూర్ మహారాజు ఐదు ఏనుగుల మీద పోలీసుల కోసం పంపిన సామగ్రిని సెప్టెంబర్ 3న 'ఒంజేరి ఘాట్'లో రాజుదళం వశం చేసుకుంది.

1922 సెప్టెంబర్ 24న దామనపల్లికి రాజు దళం వస్తున్నదన్న సమాచారం తెలిసి స్కాట్ కవర్ట్, నెవెల్లి హైటర్ అనే ఒరిస్సా పోలీసు అధికారుల నాయకత్వంలో రెండు పటాలాలు వెళ్లాయి. ఆ ఇద్దరినీ కూడా కొండదళం మట్టుపెట్టింది. అక్టోబర్ 15న 'అడ్డతీగల' మీద రాజు దాడి చేశారు. అక్టోబర్ 19న 'చోడవరం' స్టేషన్‌పై దాడి చేశారు కానీ ఈ రెండు చోట్ల ఆయుధాలు దొరకలేదు. అప్పటికే స్టేషన్లలోని ఆయుధాలను ట్రెజరీలకి తరలించడం మొదలయిపోయింది.

కొండలలో పోరాడే మలబారు దళాలు వచ్చాయి. ఎనిమిది మంది రాజు అనుచరులు చనిపోయారు. ఈ మృతదేహాలను మన్యంలో ఊరేగించి, భయానికి బీజం వేశారు బ్రిటిష్‌వాళ్లు. 1923 ఏప్రిల్ 17న రామరాజు దళం ఆకస్మాత్తుగా 'అన్నవరం' పోలీస్ స్టేషన్‌లో ప్రత్యక్షమైంది. ఆ సందర్భంలోనే 'చెరుకూరి నరసింహమూర్తి'కి రామ రాజు ఇంటర్వ్యూ ఇచ్చారు. అదే ఏప్రిల్ 24న 'ఆంధ్రపత్రిక'లో వెలువడింది. ఆ ఏడాది సెప్టెంబర్ 17 రాత్రి మల్లుదొర దొరికి పోవడం ఉద్యమానికి కీడు చేసింది.

1924 జనవరికి అస్సాం రైఫిల్స్ కూడా రామరాజు వేటకు వచ్చింది. ఆ దళ అధిపతి మేజర్ గుడాల్. మన్యం పోలీసు హింసతో, అత్యాచారాలతో తల్లడిల్లిపోయింది. మే నెల ఆరంభంలో 'రేవుల కంతారం' అనేచోట రాజు దళం సమావేశం జరుగుతూ ఉండగా పోలీసులు దాడి చేశారు. రామరాజు ఒక్కడు రాత్రి వేళ 'మంప' చేరుకుని, ఒక చేనులోని మంచె మీద పరున్నాడు. తెల్లవారితే మే 7వ తేదీ. రాజు వేకువనే మంచె దిగి అక్కడి కుంటలో స్నానం చేస్తుండగా ఈస్ట్‌కోస్ట్ దళానికి చెందిన కంచు మేనన్, ఇంటెలిజెన్స్ పెట్రోలింగ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆళ్వార్‌నాయుడు బలగంతో చుట్టుముట్టి అరెస్టు చేశారు.

అరెస్టు చేసిన రాజును ఒక నులక మంచానికి కట్టి, కృష్ణదేవిపేటకు పయనమయ్యారు. దారిలోనే ఉన్న 'కొయ్యూరు'లో మేజర్ గుడాల్ రాజును మాట్లాడతానని గుడారంలోకి తీసుకు వెళ్లాడు. అక్కడే ఇద్దరికీ వాగ్యుద్ధం జరిగింది. ఆగ్రహించిన గుడాల్ ఒక చెట్టుకు కట్టి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఉద్యమం త్వరలోనే అంతమయ్యింది. కానీ రామరాజు అమరుడిగా నిలిచిపోయారు.

వ్యాసకర్త ఏకలవ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు
(నేడు అల్లూరి సీతారామరాజు జయంతి)

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

టోల్ ఫ్రీ నం: 1800 425 9899

క్లుప్తంగా...

శాకంబరీదేవిగా శ్రీశైల భ్రామరి



కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అలంకరించిన అమ్మవారి ఉత్సవమూర్తి

శ్రీశైలం టెంపుల్: ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం శ్రీశైల శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి శాకంబరి ఉత్సవాన్ని నిర్వహించారు. కూరగాయలు, ఆకుకూరలు, వివిధ రకాల ఫలాలతో శ్రీ భ్రమరాంబాదేవి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలోని రాజరాజేశ్వరీదేవి, అంకాలమ్మ అమ్మవారికి శాకాలంకరణ ఉత్సవ సంబంధిత పూజాదికాలు నిర్వహించారు. ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని అనుసరించి ఉత్సవ సంకల్పాన్ని పఠించారు. మహాగణపతి పూజ నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా శాకంబరీదేవిగా అలంకరించిన అమ్మవారి ఉత్సవ మూర్తికి షోడశోపచార పూజలు జరిపించారు.

ఈ ఏడాది 2.60 లక్షల ఇళ్ల నిర్మాణాలు లక్ష్యం

సాక్షి, అనకాపల్లి: ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 2.60 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఇప్పటికే దాదాపుగా 50 వేల వరకూ నిర్మాణాలు పూర్తయ్యాయని, ఆగస్టులోగా లక్ష వరకూ టిడ్కో ఇళ్లు పూర్తి చేయనున్నామని చెప్పారు. యలమంచిలిలోని ఎర్రవరం సమీపంలో హైవే వద్ద నిర్మాణం పూర్తిచేసిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని ఎమ్మెల్యే కన్నబాబురాజు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టిలతో కలిసి మంత్రి సురేష్ సోమవారం ప్రారంభించారు. 432 టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జగనన్న లేఅవుట్‌ల వద్ద పోలీస్ అవుట్ పోస్టులను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలపై ప్రతిపక్షాలు, పచ్చ మీడియా అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. రాష్ట్రంలో 31 లక్షలకు పైగా పేదలకు ఇళ్ల పట్టాలు అందజేసిన ఘనత వైఎస్ జగన్‌దేనన్నారు.

ఆగస్టులో తెలుగుభాష వారోత్సవాలు

సాక్షి, అమరావతి: తెలుగుభాష ఉద్యమ పితామహుడు, వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషుడు గిడుగు వెంకటరామమూర్తి జయంతిని పురస్కరించుకుని ఆగస్టులో తెలుగు భాష వారోత్స వాలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు అధికార భాషాసంఘం అధ్యక్షుడు, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఇన్‌చార్జి అధ్యక్షుడు పి.విజయబాబు చెప్పారు. ఆయన సోమవారం పాత్రికేయులతో మాట్లాడారు. గిడుగు వెంకటరామమూర్తి 160వ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా భాషావారోత్సవాలను నిర్వహించి సాహితీ ప్రముఖులు, భాషాసేవకులను సత్కరిస్తామన్నారు. తమిళనాడులోని సేవాసంస్థల సహకారంతో అక్కడ తెలుగుభాష సేవాకార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. తిరుపతిలో టీటీడీ సౌజన్యంతో తెలుగు భాష బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని, అన్నమయ్య పదసంపద, వేటూరి ప్రభాకరశాస్త్రి పరిశోధ నలు, వెంగమాంబ సాహిత్యం తదితర అంశాలతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం సౌజన్యంతో ఉత్తరాంధ్ర సాహిత్యసభలను కూడా త్వరలో నిర్వహించనున్నామన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో తీర్పులు కూడా తెలుగులోనే వెలువరించాలని రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిని కోరినట్టు ఆయన చెప్పారు.

రూ.21 కోట్లు కొల్లగొట్టేశారు

కాకినాడలో కార్తికేయ బిల్డింగ్ సొసైటీ పేరుతో కుటుంబ సభ్యుల నిర్వాకం

- రూ.10 కోట్ల మేర డిపాజిట్లు గోల్‌మాల్
- బినామీ పేర్లతో రూ.5.36 కోట్ల రుణాలు కూడా స్వాహా
- ప్రెసిడెంట్ సహా 14 మంది డైరెక్టర్లపై క్రిమినల్ కేసులు
- 'సాక్షి' కథనాలతో విచారణకు సర్కారు ఆదేశం
- ప్రభుత్వ చొరవతో బాధితులకు భరోసా
- దోపిడీదారులకు చెందిన రూ.10 కోట్ల ఆస్తులు జప్తు





సాక్షి ప్రతినిధి, కాకినాడ: కుటుంబ సభ్యులనే డైరెక్టర్లుగా నియమించుకుని అధిక వడ్డీల ఆశ చూపి అమాయకులను బురిడీ కొట్టించిన కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ గుట్టు రట్టు అయ్యింది. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంతో అక్రమార్కుల ఆస్తులను సీజ్‌చేసి వేలం వేసేందుకు మార్గం సుగమమైంది. తద్వారా సొసైటీ బాధితులకు ప్రభుత్వం నుంచి భరోసా లభించింది. కాకినాడ కేంద్రంగా ఏర్పాటైన కార్తికేయ బిల్డింగ్ సొసైటీ డిపాజిటర్లకు మెచ్యూరిటీ సొమ్ములు ఇవ్వకుండా బోర్డు తిప్పేసిన వ్యవహారాన్ని 'కొంప ముంచిన కార్తికేయ'.. శీర్షికన 'సాక్షి' గత ఏప్రిల్ 2న వెలుగులోకి తీసుకొచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 'కార్తికేయ'లో జరిగిన రూ.కోట్ల కుంభకోణంపై ప్రత్యేక దృష్టిపెట్టి సహకార శాఖ ద్వారా విచారణ జరిపించింది. ఆ శాఖ కమిషనర్ అహ్మద్‌బాబు, కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సహకార శాఖ ద్వారా వివిధ కోణాల్లో విచారణ జరిపించింది. కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఆర్థిక కుంభకోణం విలువ రూ.21.58 కోట్లుగా లెక్క తేల్చి ప్రభుత్వానికి నివేదిక సిద్ధంచేసింది.

అధిక వడ్డీల ఆశచూపి..

అధిక వడ్డీలు ఇస్తామంటూ 300 మంది డిపాజిటర్లను నమ్మించి సుమారు రూ.19.40 కోట్ల వరకు సొసైటీ వారి నుంచి సేకరించింది. ఈ మొత్తానికి ఇవ్వాల్సిన వడ్డీయే రూ.2.05 కోట్లకు పైగా ఉంది. డిపాజిట్ల మొత్తంలో రూ.10 కోట్లను సొసైటీ ఖాతాలో ఎక్కడా నమోదు చేయకుండానే నొక్కేశారని తేలింది. అలాగే, అసలు రుణాలేమీ ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా 361 మంది బినామీ పేర్లతో రూ.5.36 కోట్లు స్వాహా చేశారు. ఇందుకు వడ్డీ రూ.2 కోట్లు వచ్చినట్లుగా రికార్డుల్లో చూపించారు. అంతేకాక.. రుణాలివ్వగా వాటి నుంచి వచ్చిన వడ్డీ రూ.1.65 కోట్లు అసలు సొసైటీలో జమ చేయకుండానే వాటినీ దారి మళ్లించేశారు. ఈ వడ్డీ సొమ్ములో ఒక్కపైసా కూడా సొసైటీ నగదు పుస్తకంలో లేకపోవడం చూసి సహకార శాఖ అధికారులు విస్తుపోయారు. పిల్లల పెళ్లిళ్లు, ఇల్లు కట్టుకోవడం వంటి భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడుతుందనే ముందుచూపుతో రిటైరైన ఉద్యోగులు, చిరుద్యోగులు, సన్న, చిన్నకారు రైతులు 'కార్తికేయ'లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన రూ.2.56 కోట్లను కూడా మాయం చేసేసి డిపాజిటర్ల నోట మట్టికొట్టారు.

కుటుంబ సభ్యులే డైరెక్టర్లుగా..

ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా సహకార అధికారి బొర్రా కనక దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్‌వీఎస్‌ఎస్ దుర్గాప్రసాద్ విచారణ జరిపి కుంభకోణాన్ని నిర్ధారించారు. బిల్డింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, అప్పటి ప్రెసిడెంట్ కోడి వీరవెంకట సత్యనారాయణ తన భార్య పద్మావతి, ఇద్దరు కుమారులు వెంకటేశ్, శంకర్‌ను డైరెక్టర్లుగా నియమించుకుని ప్రజల సొమ్మును దిగమింగారు. వీరితో పాటు చేపూరి గంగరాజు, బాలం విజయకుమార్, గ్రంధి వీరేంద్ర, టేకి త్రినాథ్ పుష్పరాజ్యం, అంజుమ్ సుల్తానా, దొమరసింగు సింహాద్రిరావు, ఇరుసుమల్ల పార్వతి, ముసినాడ సాంబశివరావు, సొసైటీ మేనేజర్ మీర్ అమీర్‌హుస్సేన్, అకౌంటెంట్ కోన కనకమహాలక్ష్మి కుమ్మక్కై ఈ కుంభకోణానికి పాల్పడినట్లుగా తేలింది.

ప్రభుత్వ చొరవతో ఆస్తులు సీజ్..

మరోవైపు.. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించడంతో కోడి వీరవెంకట సత్యనారాయణ పేరుతో ఉన్న మూడు విలువైన ఆస్తులను సీజ్‌చేశారు. ఇందులో కాకినాడ వాకలపూడిలోని 1,400 చదరపు గజాలు ఖాళీ స్థలం, కాకినాడ నూకాలమ్మ గుడి వద్ద ఉన్న బిల్డింగ్ సొసైటీ భవనంతోపాటు మరో ఇల్లు సీజ్ చేశారు. వీటి విలువ రూ.10 కోట్ల నుంచి రూ.12 కోట్ల వరకు ఉంటాయి. త్వరలో వీటిని వేలం వేసి ఆ సొమ్ముతో డిపాజిటర్లకు ప్రభుత్వం న్యాయం చేయనుంది.

బాధ్యులపై క్రిమినల్ కేసులు..

కుంభకోణానికి పాల్పడ్డ కోడి వీరవెంకట సత్యనారాయణ సహా 14 మందిపై జిల్లా సహకార అధికారి బొర్రా దుర్గాప్రసాద్ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు క్రిమినల్ కేసులు నమోదుచేశారు. కాకినాడ టూటౌన్ ఇన్‌స్పెక్టర్ బి. నాగేశ్వర్‌నాయక్ వీరిపై ఐపీసీ 120బి, 420, 406, 408, 109 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి విచారణ కొనసాగిస్తోందని దుర్గాప్రసాద్ 'సాక్షి'కి చెప్పారు.

రూ.156 కోట్లతో హైవే పక్కన మొక్కలు

త్రిపురాంతకం మండలంలో దేశంలోనే మొదటిసారి పైలెట్ ప్రాజెక్టుగా అమలు



కేశినేనిపల్లి వద్ద హైవే వెంట మొక్క నాటుతున్న అధికారులు

త్రిపురాంతకం: మహిళా పొదుపు సంఘాల వారితో జాతీయ రహదారి పక్కన మొక్కలు నాటించి, వాటిని ఐదేళ్లపాటు సంరక్షించే బాధ్యతను వారికి అప్పగించేందుకు దేశంలోనే తొలిసారిగా రూ.156 కోట్లతో ప్రయోగాత్మకంగా చేపట్టిన పైలెట్ ప్రాజెక్టును ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం కేశినేనిపల్లి వద్ద సోమ వారం ప్రారంభించారు. అమ రావతి–అనంతపురం జాతీయ రహదారి (నంబరు 544బి) పక్కన త్రిపురాంతకం మండలం కేశినేనిపల్లి నుంచి ఉమ్మడివరం వరకు సుమారు 40 కిలోమీటర్ల మేర మొక్కలు నాటి సంరక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల పీడీ పరమేశ్వరమ్ మాట్లాడుతూ ఎన్‌హెచ్ఏఐ, సెర్ప్ ఒప్పందంతో మహిళా గ్రూపుల ద్వారా ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే మహిళా గ్రూపులతో మొక్కలు నాటించి, సంరక్షించే పనుల్ని విస్తరిస్తామని చెప్పారు. సబ్ కలెక్టర్ సేతుమాధవన్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా చేపట్టిన ఈ ప్రాజెక్టును మహిళలు విజయవంతం చేయాలని కోరారు. పీడీ బాబూరావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు కింద ఐదువేల మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. సెర్ప్ డైరెక్టర్ పద్మావతి, అధికారులు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై ముగిసిన శాకంబరీదేవి ఉత్సవాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): విజయవాడలోని శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శాకంబరీదేవి ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఆలయం సమీపంలోని యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ పాల్గొన్నారు. కాగా, ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారిని పండ్లు, కాయలు, డ్రైఫ్రూట్స్‌తో అలంకరించారు. శాకంబరీదేవిగా దుర్గమ్మను తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క దంపతులు, శ్రీలంక ఈస్టర్న్ ప్రావిన్స్ గవర్నర్ సెంథిల్ తొండమాన్, శ్రీలంక డిప్యూటీ హై కమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్ దర్శించుకున్నారు. ఉత్సవాల మూడు రోజులలో సుమారు 1.60 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. మరో వైపున ఆషాఢ మాసోత్సవాలను పురస్కరించుకుని భక్త బృందాలు, భక్తులు అమ్మవారికి సారెను సమర్పించారు. పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులతో గిరి ప్రదక్షిణ జరిపారు.



పూర్ణాహుతిని యాగశాలలో వేస్తున్న పండితులు, చిత్రంలో చైర్మన్, ఈవో

దుర్గమ్మకు శ్రీకాళహస్తి దేవస్థానం సారె సమర్పణ

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని దుర్గమ్మకు శ్రీకాళహస్తి దేవస్థానం నుంచి సోమవారం సారె సమర్పించారు. జ్ఞాన ప్రసూనాంబదేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల దేవస్థానం చైర్మన్ అంజూరి శ్రీనివాసులు, ఆలయ ఈవో కె.వి.సాగర్‌బాబు, పాలక మండలి సభ్యులు సారెతో ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. వీరికి దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం, ప్రసాదాలు అందజేశారు.

రుషికేశ్‌లో శ్రీశారదా పీఠాధిపతుల చాతుర్మాస్య దీక్ష ప్రారంభం

- వ్యాసపూజతో దీక్షకు శ్రీకారం
- సంప్రదాయబద్ధంగా 45 మంది గురువుల ఆరాధన

సాక్షి, న్యూఢిల్లీ/సింహాచలం: విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వాముల చాతుర్మాస్య దీక్ష ఉత్తరాఖండ్‌లోని రుషికేశ్‌లో సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. గురుపౌర్ణమిని పురస్కరించుకుని స్వాములు వ్యాసపూజ నిర్వహించి దీక్షకు శ్రీకారం చుట్టారు. స్వాములు తొలుత గంగానది తీరంలో విశేష పూజలు చేసి, భక్తులతో కలిసి పవిత్రస్నానం ఆచరించారు. తర్వాత గోమాతను అర్చించారు. దీక్ష నిర్విఘ్నంగా కొనసాగేందుకు అఘోర మంత్ర సహిత గణపతి హోమం చేశారు. వ్యాసపూజలో దక్షిణామూర్తి స్తోత్రాన్ని స్వరూపానందేంద్రస్వామి స్వయంగా పఠిస్తూ భక్తులతో చెప్పించారు. శ్రీకృష్ణుడు, వ్యాసుడు, దక్షిణామూర్తి సహా 45 మంది గురువులను ఆరాధించారు. దీక్ష చేపట్టిన అనంతరం భక్తులకు తీర్థం అందజేశారు.



చాతుర్మాస్య దీక్ష చేపట్టిన స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి

ఈ సందర్భంగా అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని ముచ్చుకోట రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు తమ ఆలయాన్ని శారదాపీఠ పాలిత ఆలయంగా ప్రకటించి స్వరూపానందేంద్ర సరస్వతికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని జాతీయ కంపెనీస్ లా ట్రిబ్యునల్ సభ్యుడు బద్రీనాథ్ దంపతులు, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఢిల్లీ కేడర్ ఐపీఎస్ అధికారి రామ్‌గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 29న దీక్ష ముగిసిన అనంతరం అక్టోబర్ మొదటి వారంలో స్వాములు విశాఖ చేరుకుంటారు.

భారత్ ఉమెన్ జట్టులో మనమ్మాయిలు

- ఒకే సీజన్‌లో ముగ్గురు ఎంపిక
- 9 నుంచి బంగ్లాదేశ్ పర్యటన
- మూడేసి వన్డేలు, టీ 20లు



బి.అనూష



అంజలి శర్వాణి



ఎస్.మేఘన

విశాఖ స్పోర్ట్స్ : భారత సీనియర్ ఉమెన్ జట్టుకు మన రాష్ట్రానికి చెందిన ముగ్గురు యువతులు ఎంపికయ్యారు. బంగ్లాదేశ్‌లో ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్న సిరీస్‌లో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ బి.అనూష, అంజలి శర్వాణి వన్డే, టీ20 రెండింటా ఆడేందుకు సిద్ధమవుతుండగా.. ఎస్.మేఘన టీ20 సిరీస్‌లో బ్యాట్ ఝుళిపించేందుకు సిద్ధమైంది. నేషనల్ క్రికెట్ అకాడమీ (బెంగళూర్)లో జరిగిన అత్యున్నత స్థాయి శిక్షణ అనంతరం జట్టులో స్థానం సంపాదించారు. అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లికి చెందిన బి.అనూష ఇటీవల హాంకాంగ్‌లో జరిగిన ఆసియా కప్‌లో ఎమర్జింగ్ ఇండియా తరఫున మంచి ప్రతిభ కనపరిచి, సెలక్టర్ల దృష్టిని ఆకర్షించింది. ఎడమ చేతి స్పిన్నర్, బ్యాటర్ అయిన అనూష 2014లో అనంతపురం ఆర్డీటీ అకాడమీ ప్రోత్సాహంతో జిల్లా, రాష్ట్ర, జోనల్ స్థాయిలో విశేషంగా రాణించింది. తల్లిదండ్రులు బి.లక్ష్మీదేవి, మల్లిరెడ్డి. వీరిది సాధారణ రైతు కుటుంబం అయినప్పటికీ కుమార్తెను క్రికెట్‌లో బాగా ప్రోత్సహించారు. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన అంజలి శర్వాణి లెఫ్ట్ ఆర్మ్ మీడియం పేసర్. బ్యాటింగ్ సైతం ఎడమచేతి వాటమే. అంతర్జాతీయ టీ 20ల్లో ఆరు మ్యాచ్‌లాడింది. ఎన్‌టీఆర్ జిల్లా కొండపల్లికి చెందిన ఎస్.మేఘన వుమెన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జెయింట్స్ తరఫున ఆడుతోంది. కుడిచేతి వాటం బ్యాటర్. మూడు వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు, 17 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లాడింది. 2016లో జరిగిన వుమెన్ టీ20 ఆసియా కప్ సాధించడంలో కీలకపాత్ర పోషించింది.

విద్యుత్ ఉత్పత్తిలో జెన్‌కో ప్రగతి సాధిస్తోంది

సాక్షి, అమరావతి: విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్‌కో రికార్డు ప్రగతిని సాధిస్తోందని, భవిష్యత్‌లో దానిని మరింతగా మెరుగుపరుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్సీ) చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఏపీ ఈఆర్సీ కార్యాలయంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబుతో విద్యుత్ రంగం పనితీరుపై సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్)ను పెంచడంలో ఏపీ జెన్‌కో ప్రయత్నాలను ఆయన అభినందించారు.

కేజీ డీ–6లో మూడో బావి నుంచి గ్యాస్ వెలికితీత

వెలికితీసిన గ్యాస్ నుంచి నీటిని విడదీయడం కోసం రూబీ పేరుతో ప్రత్యేక ఫ్లోటింగ్ హార్బర్

సాక్షి, అమరావతి: కృష్ణ–గోదావరి ధీరుబాయ్(కేజీడీ)–6 బేసిన్‌లో సహజవాయువు వెలికితీతను రిలయన్స్–బీపీ ప్రారంభించింది. ఇప్పటికే రెండు బావుల నుంచి ఉత్పత్తి చేస్తున్న రిలయన్స్–బీపీ.. ఇప్పుడు ఎంజే బ్లాక్‌లోని మూడో డీప్ వాటర్‌ను వాణిజ్యపరంగా అందుబాటులోకి తెచ్చింది. ఈ మూడు బావుల ద్వారా రోజుకు 30 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజవాయువు ఉత్పత్తి కానుంది. మొత్తం దేశీయ గ్యాస్ వినియోగంలో.. 15 శాతం దీని నుంచే ఉత్పత్తి కానుందని రిలయన్స్–బీపీ ఓ ప్రకటనలో పేర్కొంది. కాకినాడ గాడిమొగకు 30 కిలోమీటర్ల దూరంలో 1,200 మీటర్ల లోతులో.. ఎంజే బ్లాక్‌లోని బావుల నుంచి సహజవాయువును ఉత్పత్తి చేస్తున్నా రు. 2013లో ఎంజే బ్లాక్‌లో గ్యాస్ నిక్షేపాలను కనుగొనగా.. 2019లో దీనిని రిలయన్స్–బీపీకి కేటాయించారు. కేటాయించిన ఏడాదిలోనే 2020 డిసెంబర్‌లో ఒక బావి నుంచి రిలయన్స్–బీపీ గ్యాస్ ఉత్పత్తి ని ప్రారంభించింది. 2021 ఏప్రిల్‌లో మరో బావి నుంచి.. ఇప్పుడు మూడో బావి నుంచి ఉత్పత్తి మొదలుపెట్టింది. వెలికితీసిన గ్యాస్ నుంచి నీటిని వేరు చేసి.. వాణిజ్య అవసరాలకు పైప్‌లైన్ ద్వారా సరఫరా చేయడానికి.. రూబీ పేరుతో సముద్రంలోనే ఫ్లోటింగ్ హార్బర్‌ను ఏర్పాటు చేశారు. ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరైన రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ.. సహజవాయువు ఉత్పత్తిలో ఏపీ చాలా కీలకమని.. అందుకే ఒక్క కేజీడీ–6 బ్లాక్‌లోనే రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు ప్రకటించారు. ఇప్పుడు మూడో బావి నుంచి ఉత్పత్తి ప్రారంభమైన సందర్భంగా ముఖేష్ అంబానీ మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా బీపీ సహకారంతో అత్యంత క్లిష్టమైన బావుల నుంచి విజయవంతంగా గ్యాస్‌ను ఉత్పత్తి చేస్తున్నామన్నారు. బీపీ సీఈవో బెర్నార్డ్ లూనే మాట్లాడుతూ.. 15 ఏళ్లుగా రిలయన్స్‌తో కలిసి గ్యాస్, రిటైల్, ఏవియేషన్ ఫ్యూయల్ తదితర రంగాల్లో పనిచేస్తున్నామన్నారు. కేజీ డీ–6లో రిలయన్స్‌కు 66.67 శాతం వాటా, బీపీకి 33.33 శాతం వాటా ఉంది.

జర్నలిస్టు ఉద్యమ నేత అంబటి మృదు స్వభావి

పేర్ని నాని ఘననివాళి



గాంధీనగర్ (విజయవాడసెంట్రల్): జర్నలిస్టు ఉద్యమ నేత అంబటి ఆంజనేయులు మృదు స్వభావి అని, పాత్రికేయ రంగం ఉన్నంత కాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని మాజీ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. సోమవారం విజయవాడలోని ఐలాపురం రామా ఫంక్షన్ హాలులో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యుడు అంబటి ఆంజనేయులు సంస్మరణ సభ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఐజేయూ నాయకులు కె.శ్రీనివాసరెడ్డి తొలుత అంబటి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పేర్ని నాని మాట్లాడుతూ ఉద్యమ జీవితంలో అంబటి తనకంటూ ఓ ప్రత్యేక పంథాను ఎంచుకున్నారన్నారు. దేవులపల్లి అమర్ మాట్లాడుతూ జర్నలిస్టులు, యాజమాన్యం, కార్మికుల మధ్య పొరపొచ్చాలు లేకుండా ఎంతో సామరస్యంగా సమస్యల పరిష్కారానికి దోహదపడేవారన్నారు. ఐజేయూ నాయకులు కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అంబటి తుదిశ్వాస విడిచేవరకు జర్నలిస్టు సమస్యలపై పోరాడారని చెప్పారు. ఐజేయూ నాయకులు బల్విందర్‌సింగ్, ఎస్ఎన్ సిన్హా, ఏపీయూడబ్ల్యూజే నేతలు ఐవీ సుబ్బారావు, చందు జనార్ధన్ పాల్గొన్నారు.

HEAVY WATER PLANT (MANUGURU)

वॉक इन इंटरव्यू

टीजीटी (हिंदी/संस्कृत, बायो/रसायन विज्ञान, गणित/भौतिकी, विशेष शिक्षक) और पीआरटी) के पद के लिए वॉक-इन-इंटरव्यू 07-07-2023 को सुबह 8.00 बजे परमाणु ऊर्जा केंद्रीय विद्यालय, मणुगुरु में आयोजित किया जाएगा। एचडब्ल्यूपी (एम) कॉलोनी, अश्वपुरम, भद्राद्रि-कोठागुडेम।

अधिक जानकारी के लिए
वेबसाइट: www.aecsmanuguru.edu.in
संपर्क ई-मेल: aecsmanuguru@yahoo.co.in
संपर्क: 08746-232423, 08746-232420

WALK IN INTERVIEW

Walk-in-Interview for the post of TGT (Hindi/Sanskrit, Bio/Chemistry, Maths/Physics, Special Educator and PRT on contract basis will be held at 8.00 am on 07-07-2023 at Atomic Energy Central School, Manuguru, HWP(M) Colony, Aswapuram, Bhadradri-Kothagudem.

For More Details :
Website : www.aecsmanuguru.edu.in
Contact e-mail : aecsmanuguru@yahoo.co.in
Contact : 08746-232423, 08746-232420

सं.No. भापसं (म) HWP(M)/ प्रशा (सा) Acm(G)/एचडब्ल्यूपी NIT/15/2023/2452 Dt. 03-07-2023

HEAVY WATER PLANT (MANUGURU)

NOTICE INVITING e-TENDERS

The General Manager, HWP (M), for and on behalf of President of India, invites online item rate bids, in two bid system for the followings work(s) :

e-NIT No. : **HWPM/CIVIL/MP/NIT/2023/27**

Name of Work : **Resurfacing of roads in Main Plant and intake well road (Part) areas at HWPM**

Estimated Cost : **Rs. 35,68,900/-**

Period of completion : **03 months.**

Last Time and Date of Submission of bid : **Up to 18-00 hrs. on 17-07-2023.**

Tender Opening Date : **21-07-2023.**

The bid forms and other details can be obtained from the website https://eprocure.gov.in/eprocure/app. The notice is also available on www.hwb.gov.in

Sd/-
(Signature of tender inviting authority)

सं.No. भापसं (म) HWP(M)/ प्रशा (सा) Acm(G)/एचडब्ल्यूपी NIT/15/2023/2450 Dt. 03-07-2023

Andhra Pradesh State Co-operative Marketing Federation Limited
56-2-11, 4th & 5th Floors, A.P. Markfed Building, APIIC Colony, Autonagar, Vijayawada-520007

AP e-PROCUREMENT TENDER NOTICE

Applications are invited for the work of Design, Supply, Installation, Testing and Commissioning of 3 MT per hour input capacity fully automatic Dall mill Plant on Turnkey Basis at Markfed Feed Mixing Plant Nandyala. RFP containing detailed description of the Tender is available on 05.07.2023 in AP Markfed's Website www.apmarkfed.gov.in under "Tenders" section and www.tender.apeprocurement.gov.in. Interested Firms are advised to go through the detailed RFP and ensure their eligibility and other details before submitting the tender.

Sd/- MANAGING DIRECTOR

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నెం.టి.ఓ/1-9/2023-24, తేది: 26.06.2023
ప్రకాశం జిల్లా మార్కాపురం డివిజన్ కింద 1 నుండి 9 వరకు వార్షిక నిర్వాహక పనుల కోసం ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. **9 పనుల వ్యయం:** రూ.140.50లక్షలు. టెండరు డాక్యుమెంట్లను www.tender.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఫోన్ : 9440818993, 7075135639.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, రహదారులు & భవనముల శాఖ, మార్కాపురం
DIPR RO No.10008/CL/Advt/1/1/2021-22, Dt. 03.07.2023

APSRTC

TENDER NOTIFICATION Nos. Comm-6/2023, Comm-7/2023 & Comm-8/2023

e-Tender ID	Contract for display of Adds through	Contract Period	Districts	Document Download Start Date	Document Download End Date	Bid Submission & Evaluation Date
638471	Unipoles	10 years	22	04-07-23	24-07-23	25-07-23
639059	Digital big Screens	5 years	23	04-07-23	24-07-23	26-07-23
639099	Hoardings	5 years	14	04-07-23	24-07-23	27-07-23

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నిట్ నం.35-84/టి.ఓ/ఇ-ప్రొక్యూర్‌మెంట్/2023-24, తేది: 24.06.2023
గుంటూరు వారి కార్యాలయము పరిధిలో జలజీవన్ మిషన్ ద్వారా గ్రామ త్రాగునీటి సౌకర్యాలు కల్పనకు ఇంటింటికి కుళాయిల నిర్మాణం, 50 పనుల విలువ: రూ.1050.07 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు 05.07.2023 నుండి www.tender.apeprocurement.gov.inలో చూడగలరు.
సం/- కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్య డివిజన్, గుంటూరు
DIPR RO No.10013/CL/Advt/1/1/2021-22, Dt. 03.07.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

నెం.43 నుండి 55 వరకు/2023-24 తేది: 01.07.2023
పనిపేరు: కృష్ణా పశ్చిమ డెల్టాలోని కాలువల మరమ్మతుల నిమిత్తం ఓ అండ్ యమ్ సివిల్ & మెకానికల్ పనులు చేపట్టుట. 13 పనులు విలువ: రూ.130.38 లక్షలు. టెండర్లు లభ్యమగు ఆఖరి తేది: 17.07.2023, ఉ.11.00 గం. వరకు. వివరాలు: https://tender.apeprocurement.gov.in ఫోన్ నెం. 7901093255.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, కృష్ణా పశ్చిమ భాగము, తెనాలి
DIPR RO No.10016/CL/Advt/1/1/2021-22, Dt. 03.07.2023

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి
e-ప్రొక్యూర్‌మెంట్ నిట్ నెం. 12 (3వ పిలుపు)
26 టు 40/టియుడిఎ/2023-2024, తేది: 03.07.2023
తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి వారు సాంకేతిక విభాగము నందు 11 (పదకొండు) పనులకు మరియు ఉద్యాన విభాగము నందు 5(ఐదు) పనులకు మొత్తము 16(పదహారు) పనులకు గాను అర్హత కలిగిన రిజిస్టరు కాంట్రాక్టర్ల నుండి 'e' టెండర్లు కోరుచున్నారు. బిడ్డు వివరముల కొరకు www.tender.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/- యస్.హరికృష్ణ, యం.ఏ, యం.ఫిల్. ఉపాధ్యక్షులు, తుడా, తిరుపతి

SPORTS AUTHORITY OF ANDHRA PRADESH
IGMC STADIUM, LABBIPET, BANDAR ROAD, VIJAYAWADA

Tenders are hereby invited from reputed and experienced companies for the following tenders towards conduct of Aadudham Andhra Programm.
Name of the Work : For procurement of sports material/ Equipment, Cricket, Badminton, Volleyball, Kabaddi, Kho-Kho and Tennikoit under Project Aadudham Andhra.

S. No.	Tender ID	Bid Starting Date	Bid End Date	Bid Opening Date
1.	GEM/2023/B/3635338	01.07.23	14.07.23	14.07.23
2.	GEM/2023/B/3635357	01.07.23	14.07.23	14.07.23
3.	GEM/2023/B/3632557	01.07.23	14.07.23	14.07.23
4.	GEM/2023/B/3630623	01.07.23	14.07.23	14.07.23
5.	GEM/2023/B/3633277	01.07.23	14.07.23	14.07.23
6.	GEM/2023/B/3633979	01.07.23	14.07.23	14.07.23
7.	GEM/2023/B/3631637	01.07.23	14.07.23	14.07.23
8.	GEM/2023/B/3635264	01.07.23	14.07.23	14.07.23
9.	GEM/2023/B/3634861	01.07.23	14.07.23	14.07.23
10.	GEM/2023/B/3635014	01.07.23	14.07.23	14.07.23
11.	GEM/2023/B/3635162	01.07.23	14.07.23	14.07.23
12.	GEM/2023/B/3635214	01.07.23	14.07.23	14.07.23
13.	GEM/2023/B/3635294	01.07.23	14.07.23	14.07.23
14.	GEM/2023/B/3635308	01.07.23	14.07.23	14.07.23
15.	GEM/2023/B/3635330	01.07.23	14.07.23	14.07.23
16.	GEM/2023/B/3635315	01.07.23	14.07.23	14.07.23

Tender documents are available on Gem platform at Gem portal https://bidplus.gem.gov.in/bids. Tenders will be opened in the presence of company representatives who attend evaluation. For further details Contact : 0866-2499699. The pre-bid meeting will held at 11:00 am, Dt. 10.07.2023.
DIPR RO No.2182PP/CL/Advt/1/1/2021-22, Dt.03.07.2023 Sd/- Section Officer

ANDHRA PRADESH STATE WAQF BOARD
4th floor, Imdadghar, K.R.Market, Vijayawada

F.No.28/KST/Permission/2014-(Shops) Date: 03-07-2023.

:: NOTIFICATION ::

Sealed Tenders are invited from the interested individuals / Firms for allotment of (15) shops as one Unit in the 1st floor of Musafirkhana building, BPR Road, Wynchipet, Near Railway Station (West), Vijayawada for a period of three (3) years from the date of execution lease agreement. The successful bidder can remove inner walls for his business purposes.

Upset price is fixed as **Rs.1,13,124/-** (Rupees One lakh thirteen thousand one hundred and twenty four only) as rent per month.
Period of lease for Three years.
EMD amount: Rs.5.00Lakhs (Rupees Five lakhs only).
Total Extent of (15) Shops: 284.78Sq.mts. (or) 3065.34Sq.fts.
Tender Schedule:

Sl. No.	Details	Schedule
1.	Dates for issue of Tender forms	04.07.2023 to 18.07.2023 till 1.00 PM
2.	Last date for submission of sealed Tenders	18.07.2023 up to 3.00 PM.
3.	Date for opening of sealed Tenders	18.07.2023 at 3:30 PM

Tender documents viz Terms & Conditions etc. can be obtained from the office of the A.P. State Waqf Board. For details can contact Sri M.Inayath, Superintendent, APSWB, Cell No.9704730432.

Sd/- CHIEF EXECUTIVE OFFICER

ఇక బిహార్ వంతు...?

బిహార్‌లోనూ మహారాష్ట్ర తరహా రసవత్తర రాజకీయ క్రీడకు తెర లేవనుందా? తద్వారా ఉత్తరాదిన కొరకరాని కొయ్యగా మారిన ఏకైక రాష్ట్రాన్నీ బీజేపీ గుప్పిట పట్టజూస్తోందా? అందుకోసం నితీశ్ పార్టీ జేడీ(యూ)ను చీల్చి నిర్వీర్యం దిశగా పావులు కదుపుతోందా...? పరిస్థితులను చూస్తుంటే అవుననే అనిపిస్తోంది...



మహారాష్ట్ర తరహాలో ఆపరేషన్ కమలం!

- జేడీ(యూ)ను చీల్చే యత్నాలకు పదును
- ఉత్తరాదిని పూర్తిగా గుప్పిట పట్టడమే కమలనాథుల లక్ష్యం

మహారాష్ట్రలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చీలిక ఆశ్చర్యకరమేమీ కాదు. అనుకోనిది అసలే కాదు. శరద్ పవార్ అన్న కొడుకు అజిత్ పవార్ ఏకంగా మూడింట రెండొంతుల మంది ఎమ్మెల్యేలతో కలిసి అధికార బీజేపీ–శివసేన (షిండే) కూటమికి జై కొట్టి షాకిచ్చారు. గాలివాటును బట్టి రాజకీయ వైఖరి మార్చడంలో చిన్నాన్న కంటే రెండాకులు ఎక్కువే చదివానని నిరూపించుకున్నారు. ఏడాది క్రితమే ఏక్‌నాథ్ షిండే ద్వారా శివసేనను బీజేపీ నిలువునా చీల్చి బలహీనపరచడం తెలిసిందే. అందుకు బదులుగా షిండేకు సీఎం పీఠం దక్కితే తాజాగా ఎన్సీపీని చీల్చినందుకు అజిత్‌కు డిప్యూటీ సీఎం పోస్టు దక్కింది. వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నాటికో, తదనంతరమో ఈ రెండు చీలిక వర్గాలూ కమల దళంలో విలీనమైపోతాయని భావిస్తున్నారు. తద్వారా శివసేన, ఎన్సీపీలను నామమాత్రంగా మార్చేసి బలమైన విపక్షమన్నదే లేకుండా చేసుకోవడం బీజేపీ వ్యూహంగా కన్పిస్తోంది. అయితే మహారాష్ట్ర అసెంబ్లీలో మెజారిటీకి మించిన బలమున్నా ఎన్సీపీని చీల్చడం ఆసక్తికరమైన పరిణామమే. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలను కూడగట్టే ప్రయత్నాల్లో కొంతకాలంగా కీలకంగా వ్యవహరిస్తున్న శరద్ పవార్‌కు ఈ రూపంలో కమలనాథులు కోలుకోలేని షాకిచ్చినట్టు కన్పిస్తోంది. పిలవడమే తడవుగా రెక్కలు కట్టుకుని తన గూటిలోకి వచ్చి వాలేందుకు అజిత్ ఎప్పట్నుంచో సిద్ధంగా ఉన్నా పనిగట్టుకుని ఇప్పుడే ఎన్సీపీని బీజేపీ దెబ్బ కొట్టడం వెనక ఇదే ప్రధాన కారణమన్నది పరిశీలకుల అభిప్రాయం. పవార్ ప్రస్తుతం విపక్ష నేతల సానుభూతి వెల్లువలో ఉక్కిరిబిక్కిరవుతున్నారు! నాలుగేళ్ల నాడు ఇలాగే శివసేనతో జట్టు కట్టిన అజిత్‌ను అతికష్టమ్మీద దారికి తెచ్చుకోగలిగిన ఆయనకు తాజా దెబ్బ నుంచి కోలుకోవడం పవార్‌కు కష్టమే కావచ్చు. ఆయనకు నమ్మినబంటైన ఎన్సీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రఫుల్ పటేల్ వంటి నేతలు కూడా అజిత్ పంచన చేరడమే ఇందుకు నిదర్శనమంటున్నారు. పవార్ కూతురు సుప్రియా సులే సమర్థురాలే అయినా ఎన్సీపీకి ఉద్ధవ్ పార్టీ గతి పట్టకుండా కాచుకోవడం శక్తిని మించిన పనేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిణామం ఇతర విపక్షాలనూ ఆలోచనలో పడేసింది. జూలై 13–14 తేదీల్లో బెంగళూరులో తలపెట్టిన తదుపరి మేధోమథన భేటీ కూడా నాలుగు రోజుల పాటు వాయిదా పడింది! ఇలా బీజేపీ ఒకే దెబ్బతో ఒకటికి మించిన లక్ష్యాలను తాత్కాలికంగానైనా సాధించినట్టేనన్న భావన వ్యక్తమవుతోంది. కాంగ్రెస్–ఆప్ విభేదాలతో ఇప్పటికే డీలా పడ్డ విపక్షాల ఐక్యతా యత్నాలకు ఈ పరిణామం గట్టి దెబ్బేనంటున్నారు.

తదుపరి టార్గెట్ నితీశే...!

మహారాష్ట్ర అనంతరం ఇప్పుడిక బీజేపీ దృష్టి బిహార్‌పైకి మళ్లినట్టు కన్పిస్తోంది. అందుకు కారణాలూ లేకపోలేదు. తొమ్మిదేళ్లుగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌కు, పలు రాష్ట్రాల్లో స్థానిక విపక్షాలకు చుక్కలు చూపుతున్న బీజేపీకి ఉత్తరాదిన బిహార్ మాత్రం ఓ పట్టాన కొరుకుడు పడటం లేదు. నిజానికి ఏడాది క్రితం షిండే శివసేనను చీల్చినప్పుడే బిహార్‌లోనూ అలాంటిదేదో జరుగుతుందని చాలామంది ఊహించారు. ఒకరకంగా దానికి భయపడే బీజేపీకి అవకాశమివ్వకుండా అప్పట్లో నితీశ్ కుమార్ తానే తొలి ఎత్తు వేశారు. బీజేపీకి గుడ్‌బై చెప్పి, ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు తదితరాలన్నింటినీ కలుపుకోవడం ద్వారా అధికారాన్ని నిలుపుకుని రాజకీయ చతురత ప్రదర్శించారు. కానీ బీజేపీ మాత్రం ప్రయత్నాలు మానలేదు. జేడీ(యూ) బలాన్ని కొద్దికొద్దిగా తగ్గిస్తూ వస్తోంది. నితీశ్‌కు నమ్మకస్తుడైన ఉపేంద్ర కుష్వాహా జేడీ(యూ)కు గుడ్‌బై చెప్పి సొంత కుంపటి పెట్టుకోవడం, జితన్‌రామ్ మాంఝీ సారథ్యంలోని హిందూస్తానీ అవామ్ మోర్చా అధికార కూటమిని వీడటం వంటివన్నీ దాని ఫలితమేనంటారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి వీరంతా బీజేపీ తీర్థం పుచ్చుకున్నా ఆశ్చర్యం లేదు. జేడీ(యూ)కూ సేన, ఎన్సీపీ గతి తప్పదంటూ కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథావాలే, బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుశీల్‌కుమార్ మోదీ వంటి వారు ఇప్పటికే మాటల దాడికి దిగుతున్నారు. ఇదంతా బీజేపీ మైండ్‌గేమ్‌లో భాగమేనని భావిస్తున్నారు. నితీశ్ కరిష్మా క్రమంగా తగ్గుతుండటం, ప్రధాని మోదీ మేనియా నానాటికీ విస్తరిస్తుండటం జేడీ(యూ) నేతలు, ఎమ్మెల్యేల్లో చాలామందిని 'ఆలోచన'లో పడేస్తోందన్నది రాజకీయ వర్గాల విశ్లేషణ. ఏళ్ల తరబడి బీజేపీ మిత్రపక్షంగా కొనసాగిన జేడీ(యూ) ప్రభ తగ్గుతూ వస్తోంది. ఇలాంటప్పుడే ఆ పార్టీని వీలైనంత గట్టి దెబ్బ తీస్తే మరో కీలక రాష్ట్రమూ చిక్కినట్టేనన్నది కమలనాథుల వైఖరిగా కన్పిస్తోంది. ఈ తాజా దాడిని కాచుకునేందుకు నితీశ్ ఇప్పటికే రంగంలోకి దిగారు. పార్టీ ఎమ్మెల్యేలతో విడివిడిగా సమావేశమవడం తదితరాల ద్వారా వారి విధేయత సడలకుండా చూసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా ఎత్తులూ పై ఎత్తులతో రంజుగా సాగుతున్న బిహార్ రాజకీయ చదరంగంలో చివరికి ఎవరిది పై చేయి అవుతుందన్నది ఆసక్తికరం.

క్లుప్తంగా...

మోదీ నివాసంపై డ్రోన్!

అలాంటిదేమీ లేదన్న ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారిక నివాసంపై డ్రోన్ ఎగురుతూ కనిపించిందన్న సమాచారం తీవ్ర కలకలం సృష్టించింది. అయితే, అనుమానాస్పద డ్రోన్ ఇక్కడ సంచరించినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని ఢిల్లీ పోలీసులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నివాసంపై డ్రోన్ లాంటి ఎగిరే వస్తువు సంచరిస్తున్నట్లు సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో కంట్రోల్ రూమ్‌కు ఫోన్ వచ్చిందని అన్నారు. వెంటనే అప్రమత్తమై ప్రధాని నివాసంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టామని, డ్రోన్ కనిపించలేదని వెల్లడించారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ)కు సైతం అనుమానాస్పద డ్రోన్ కనిపించలేదన్నారు. ఈ మొత్తం ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలోని లోక్‌కల్యాణ్ మార్గ్‌లో మోదీ అధికారిక నివాసం ఉంది. ఈ ప్రాంతాన్ని నో–ఫ్లై జోన్‌గా ప్రకటించారు.

పురుషులకు జాతీయ కమిషన్ పిల్ కొట్టేసిన సుప్రీంకోర్టు


న్యూఢిల్లీ: పురుషుల హక్కుల పరిరక్షణకు 'జాతీయ కమిషన్ ఫర్ మెన్' ఏర్పాటు చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. గృహ హింస కారణంగా ఆత్మహత్యలకు పాల్పడే పురుషుల కేసులపై విచారణకు మార్గదర్శకాలను రూపొందించాలని పిటిషనర్ న్యాయవాది మహేశ్ కుమార్ తివారీ కోరారు. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం 2021లో 1,64,033 ఆత్మహత్యలు చేసుకోగా వారిలో 81,063 మంది వివాహితులైన పురుషులున్నారని, 28,680 మంది వివాహిత మహిళలని వివరించారు. వీరిలో కుటుంబ సమస్యలతో బలవన్మరణాలకు పాల్పడిన వారు 33.2% కాగా, వివాహ సంబంధిత సమస్యలతో 4.8% మంది తనువు చాలించినట్లు తెలిపారు. వివాహమైన పురుషుల ఆత్మహత్యల సమస్యను పరిష్కరించేందుకు, గృహ హింసకు గురవుతున్న పురుషుల ఫిర్యాదులను స్వీకరించడానికి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్చార్సీ)ని ఆదేశించాలని పిటిషనర్ కోరారు. ఈ పిల్‌పై సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం విచారణ చేపట్టింది. 'మీరు నాణేనికి ఒక వైపునే చూపించాలనుకుంటున్నారు. పెళ్లవగానే చనిపోతున్న యువతుల డేటాను మీరివ్వగలరా? చనిపోవాలని ఎవరూ అనుకోరు. అది వ్యక్తిగతంగా వారు ఎదుర్కొనే పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది' అని పేర్కొంది. పిల్ ఉపసంహరించుకునేందుకు పిటిషనర్‌కు అవకాశం ఇచ్చింది.

విపక్షాల భేటీ.. 17, 18తేదీల్లో...?

న్యూఢిల్లీ: దేశంలో అధికార బీజేపీ వ్యతిరేక కూటమి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ఇప్పటికే మొదలయ్యాయి. ప్రతిపక్ష నేతలు జూన్ 23న బిహార్ రాజధాని పాట్నాలో సమావేశమైన సంగతి తెలిసిందే. తదుపరి భేటీ ఈ నెల 17, 18న కర్ణాటక రాజధాని బెంగళూరులో జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ సోమవారం ట్వీట్ చేశారు. ఫాసిస్ట్, అప్రజాస్వామిక శక్తులను ఓడించాలన్నదే ధ్యేయమని, అందుకోసమే ప్రతిపక్షాలు చేతులు కలుపుతున్నాయని చెప్పారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నదే విపక్ష కూటమి సంకల్పమని వివరించారు. వాస్తవానికి విపక్షాల సమావేశాన్ని ఈ నెల 13, 14న నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. ఆ సమయంలో కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ సమావేశాలు ఉండడంతో తమ భేటీని 17, 18వ తేదీకి వాయిదా వేయాలని నిర్ణయించారు.

మోదీ వాషింగ్ పౌడర్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ మరోసారి విరుచుకుపడ్డారు. మహారాష్ట్రలో ఎన్సీపీ నాయకులు అవినీతిపరులంటూ ఆరోపించిన మోదీ ఇప్పుడు ఆదే నాయకులను ప్రభుత్వంలో ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. బీజేపీ వాషింగ్ మెషీన్ మళ్లీ పని చేస్తోందని, ఇన్‌కం ట్యాక్స్, సీబీఐ, ఈడీ(ఐసీఈ) అనే సబ్బుతో అవినీతిపరులను పరిశుద్ధులను చేస్తోందని ట్విట్టర్‌లో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. అన్ని మరకలను చిటికెలో తొలగిస్తుంది అనే ట్యాగ్‌లైన్‌తో 'మోదీ వాషింగ్ పౌడర్' చిత్రాన్ని జైరామ్ రమేశ్ షేర్ చేశారు. విపక్షాల కూటమి ఏర్పాటు కాకూడదని కోరుకుంటున్న బీజేపీకి భంగపాటు తప్పదని స్పష్టం చేశారు.



'సెమీ క్రయోజనిక్' టెస్ట్... సూపర్ సక్సెస్

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కీర్తికిరీటంలో మరో కలికితురాయి చేరింది. పిలిచే సెమీ క్రయోజనిక్ ఇంజిన్ ఇంటర్మీడియట్ కాన్ఫిగరేషన్ పరీక్ష (పవర్ హెడ్ టెస్ట్ ఆర్టికల్)ను సంస్థ మొదటి ప్రయత్నంలోనే విజయవంతంగా నిర్వహించింది. తమిళనాడులోని తిరునల్వేలి జిల్లా మహేంద్రగిరి వద్ద ఇస్రో ప్రపొల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్సీ) సెంటర్‌లో జూలై 1న ఈ పరీక్ష జరిపినట్లు సోమవారం ఇస్రో ప్రకటించింది. ''భవిష్యత్తు ప్రయోగ వాహనాలను దృష్టిలో ఉంచుకుని బూస్టర్ దశలను శక్తిమంతం చేయడం, 2000 కేఎన్ థ్రస్ట్ సెమీ క్రయోజనిక్ ఇంజన్‌ను అభివృద్ధి చేయడం ఈ పరీక్ష లక్ష్యం. గ్యాస్ జనరేటర్, టర్బో పంపులు, ప్రీ–బర్నర్, కంట్రోల్ కాంపోనెంట్‌ల వంటి కీలకమైన సబ్ సిస్టమ్‌ల సమగ్ర పనితీరును 4.5 సెకండ్ల స్వల్ప వ్యవధిలో హాట్ ఫైరింగ్ చేసి ధ్రువీకరించడం దీని ముఖ్య ఉద్దేశం'' అని తన వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ఇంధనం, ఆక్సిడైజర్ పంపులను నడపడానికి ప్రధాన టర్బైన్‌ను నడిపించే ప్రీ బర్నర్ ఛాంబర్‌లోని వేడి–గ్యాస్ జ్వలన, ఉత్పత్తిని పరీక్షించారు. ఇప్పటిదాకా లిక్విడ్ ఆక్సిజన్, లిక్విడ్ హైడ్రోజన్‌తో కలిపి క్రయోజనిక్ ఇంజిన్లు తయారు చేశారు. ఈ సెమీ క్రయోజనిక్ ఇంజన్‌ను మాత్రం సరికొత్తగా తయారు చేస్తున్నారు. ఇందులో లిక్విడ్ ఆక్సిజన్‌కు తోడుగా కిరోసిన్ ప్రపొల్లెంట్ కలయికతో నిర్వహించే ప్రయత్నం చేస్తున్నారు. కిరోసిన్ కలయికతో సెమీ క్రయోజనిక్ ఇంజన్ తయారు చేయాలని చిరకాల ప్రయత్నం ఇప్పటికి కార్యరూపు దాల్చింది. తదుపరి పరీక్షల్లో పనితీరును మరింత మెరుగు పరుచుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకునే దిశగా ఇస్రో అడుగులు వేస్తోంది.

13న చంద్రయాన్-3 ప్రయోగం

న్యూఢిల్లీ: చంద్రుడిపై అన్వేషణకు ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చంద్రయాన్–3 మిషన్ ఏర్పాట్లు తుదిదశకు చేరుకుంటున్నాయి. ఈ నెల 13వ తేదీన ఇస్రో దీనిని ప్రయోగించనుంది. ల్యాండర్–రోవర్ కాంబినేషన్‌తో చేపట్టే ఈ ప్రయోగం లక్ష్యం చంద్రుడిలోని సుదూర ప్రాంతాల అన్వేషణ. ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు లాంచ్ విండో అందుబాటులో ఉంటుంది. అయితే, తొలిరోజే ప్రయోగం చేపట్టాలనుకుంటున్నామని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ తెలిపారు.

ఎన్ఐఆర్ఎఫ్ టాప్-10లో ఐఐటీ హైదరాబాద్

ఉత్తమ కాలేజీలకు ర్యాంకులు ప్రకటించిన కేంద్ర విద్యాశాఖ

న్యూఢిల్లీ: నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఎఫ్) 8వ ఎడిషన్‌ను కేంద్ర విద్యాశాఖ విడుదల చేసింది. టాప్–10లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) హైదరాబాద్‌కు చోటు దక్కింది. 2016–2022 కాలంలో ఏడు వార్షిక ర్యాంకుల ఆధారంగా 2023 సంవత్సరానికి గాను ఆయా కాలేజీలకు ర్యాంకులు నిర్ణయించినట్లు తెలిపింది. ఏటా మాదిరిగానే ఈసారి కూడా అడ్మిషన్ సీజన్‌కు కొద్ది వారాలు ముందుగా వీటిని ప్రకటించింది. పరిశోధన సంస్థలు, డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, లా, మెడికల్, డెంటల్ మరియు ఆర్కిటెక్చర్ ప్లానింగ్ అంశాల్లో ర్యాంకులు, టీచింగ్ లెర్నింగ్ తదితర అంశాల పరిగణనలోకి తీసుకుంటూ టాప్–50 కాలేజీలకు ర్యాంకులిచ్చింది.

తొలి పది ఇవే...

1. ఐఐటీ మద్రాస్
2. ఐఐటీ ఢిల్లీ
3. ఐఐటీ బాంబే
4. ఐఐటీ కాన్పూర్
5. ఐఐటీ రూర్కీ
6. ఐఐటీ ఖరగ్‌పూర్
7. ఐఐటీ గువాహటి
8. ఐఐటీ హైదరాబాద్
9. ఐఐటీ తిరుచిరాపల్లి
10. జాదవ్‌పూర్ యూనివర్సిటీ

మణిపూర్ పరిణామాలపై నివేదిక ఇవ్వండి: సుప్రీం

న్యూఢిల్లీ: మణిపూర్ హింసాకాండపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. బాధితుల పునరావాసంతోపాటు శాంతి భద్రతలను మెరుగుపర్చేందుకు చేపట్టిన చర్యలు, ఆయుధాల స్వాధీనం వంటి అంశాలపై తాజా నివేదికను సమర్పించాలని మణిపూర్ ప్రభుత్వాన్ని సోమవారం ఆదేశించింది. రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, కర్ఫ్యూ సమయాన్ని ఐదు గంటలకు కుదించామని మణిపూర్ ప్రభుత్వం తెలియజేసింది. మణిపూర్‌లో మైనార్టీలైన కుకీ తెగ గిరిజనులకు రక్షణ కల్పించాలని కోరుతూ ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ(ఎన్జీవో) 'మణిపూర్ ట్రైబల్ ఫోరం' దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ ఆగస్టు 10కి వాయిదా పడింది. మరోవైపు, వేసవి సెలవుల అనంతరం సుప్రీంకోర్టు సోమవారం పునఃప్రారంభమైంది. మణిపూర్ పరిణామాలకు సంబంధించిన పిటిషన్లపై విచారణను మొదలుపెట్టింది.

ఆస్పత్రిలో చేరిన సీఎం స్టాలిన్

సాక్షి, చెన్నై: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్(70) సోమవారం సాయంత్రం హఠాత్తుగా చెన్నై గ్రీమ్స్ రోడ్డులోని అపోలో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేరారని, మంగళవారం సీఎం స్టాలిన్ డిశ్చార్జి అవుతారని ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కె.వెంకటాచలం హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సీఎం స్టాలిన్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయంత్రం ఆయన అపోలో ఆసుపత్రి చేరినట్టు బులిటెన్ విడుదల కావడంపై డీఎంకే వర్గాల్లో ఆందోళన కలిగించింది. ఆసుపత్రి పరిసరాలలో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు.

ఎత్తులు పై ఎత్తులు



ఫడ్నవిస్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న అజిత్ పవార్. చిత్రంలో ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బల్, సునీల్ తత్కారే

రసకందాయంలో ఎన్సీపీ రగడ

- పార్టీపై పట్టుకోసం ఇరు వర్గాల యత్నాలు
- అజిత్ ఎమ్మెల్యేలపై వేటేయండి
- స్పీకర్‌కు పవార్ వర్గం ఫిర్యాదు
- కీలక నేతల బహిష్కరణ

ముంబై/సతారా: మహారాష్ట్ర రాజకీయ పరిణామాలు తీవ్ర ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)పై ఆధిపత్యం కోసం అజిత్ పవార్ వర్గం, శరద్ పవార్ వర్గం ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. అజిత్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని శరద్ పవార్ వర్గం, శరద్ వర్గం ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని అజిత్ వర్గం పట్టుబడుతున్నాయి. శరద్ వర్గం నాయకులను పార్టీ పదవుల నుంచి అజిత్ వర్గం తొలగించింది. అసెంబ్లీలో ఎన్సీపీ పక్షనేతగా అజిత్ పవార్ నియమితులైనట్లు ఆయన వర్గం చెబుతోంది. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అజిత్ పవార్‌తోపాటు మంత్రులుగా ప్రమాణం చేసిన 8 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఎన్సీపీ అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్‌కు ఫిర్యాదు చేసింది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం 9 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా తేల్చడానికి తగిన ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. శరద్ పవార్ వర్గం నేత జితేంద్ర అవద్ ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఈ మేరకు స్పీకర్‌కు విజ్ఞాపన అందించారు. ఇదిలా ఉండగా, అజిత్ పవార్‌తో సహా 9 మంది ఎమ్మెల్యేలకు శరద్ పవార్ వర్గం సోమవారం నోటీసులు జారీ చేసింది. ఎన్సీపీతో వారికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. ఇక ఏ వేదికపైనా ఎన్సీపీ ప్రతినిధులుగా చెప్పుకోవద్దని వారికి తేల్చిచెప్పింది. పార్టీని ధిక్కరించి బయటకు వెళ్లిపోయిన వారు పార్టీ నేతలమని చెప్పుకోవడం చట్టవ్యతిరేకం అవుతుందని ఎన్సీపీ మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ స్పష్టం చేశారు. 9 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేయడానికి వీలుగా ఎన్సీపీ క్రమశిక్షణా కమిటీ ఇప్పటికే ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఎన్సీపీ ఫిర్యాదు తగిన నిర్ణయం తీసుకుంటానని స్పీకర్ చెప్పారు. పవార్‌కు ఎంతమంది ఎమ్మెల్యేలు మద్దతిస్తున్నదీ తనకు తెలియదన్నారు.

అజిత్ తిరుగుబాటు వెనుక నా ప్రమేయం లేదు: పవార్

తన ఆశీస్సులతోనే అజిత్ పవార్ తిరుగుబాటు చేశారంటూ వినిపిస్తున్న వాదనలను ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ఖండించారు. బీజేపీ–శివసేన ప్రభుత్వంలో అజిత్ చేరడం వెనుక తన ప్రమేయం ఎంతమాత్రం లేదన్నారు. ఆయన సోమవారం సతారా జిల్లాలో మీడియాతో మాట్లాడారు. ఎన్సీపీ బలోపేతం కోసం ప్రజల్లోకి వెళ్తానని, రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తానని తెలిపారు.

పటేల్, తత్కారే బహిష్కరణ

కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రఫుల్ పటేల్, లోక్‌సభ సభ్యుడు సునీల్ తత్కారేను ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సోమవారం తమ పార్టీ నుంచి బహిష్కరించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు వారిపై ఈ మేరకు చర్య తీసుకున్నట్లు ట్విట్టర్‌లో వెల్లడించారు. ఇక మహారాష్ట్ర ఎన్సీపీ అధ్యక్షుడిగా లోక్‌సభ సభ్యుడు సునీల్ తత్కారేను నియమించినట్లు ప్రఫుల్ పటేల్ ప్రకటించారు. అసెంబ్లీలో ఎన్సీపీ పక్ష నేతగా అజిత్ వ్యవహరిస్తారని అన్నారు. గరిష్ట సంఖ్యలో ఎన్సీపీ ఎమ్మెల్యేల మద్దతు ఉందని అజిత్ అన్నారు.

అజిత్ కు బీజేపీ సీఎం పదవి ఎర: కాంగ్రెస్

అజిత్‌కు సీఎం పదవి కట్టబెడతామని బీజేపీ హామీ ఇచ్చిందని కాంగ్రెస్ ఆరోపించింది. ''బీజేపీ–శివసేన ప్రభుత్వంలో అజిత్ చేరుతారని ఎప్పుడో తెలుసు. 16 మంది సేన(షిండే) ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించి షిండేను సీఎం పదవి నుంచి దింపేస్తారు. అజిత్‌ను కూచోబెడతారు'' అని కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ అన్నారు. శివసేన (ఉద్ధవ్) పత్రిక 'సామ్నా' సంపాదకీయంలోనూ ఇదే విషయం రాసింది.

సుప్రీంకోర్టులో ఉచిత వైఫై సేవలు



డిజిటల్ సౌకర్యాలతో సిద్ధమైన సుప్రీంకోర్టు రూమ్

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు డిజిటైజేషన్ దిశగా మరో కీలక అడుగు పడింది. అత్యున్నత న్యాయస్థానంలోని మొదటి అయిదు కోర్టు రూముల్లో వైఫై సేవలను అందుబాటులో తెచ్చినట్లు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్ సోమవారం ప్రకటించారు. లాయర్లు, కక్షిదారులు, మీడియా వ్యక్తులు, ఇతర సందర్శకులకు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఇనిషియేటివ్‌లో భాగంగా తీసుకువచ్చిన ఈ వెసులుబాటును "SCI WiFi" లాగిన్ చేయడం ద్వారా ఉపయోగించుకోవచ్చునన్నారు. 'అన్ని కోర్టు రూములు ఇకపై పుస్తకాలు, పేపర్లు కనిపించవు. అయితే దీనర్థం, పుస్తకాలు, కాగితాలపై అస్సలు ఆధారపడబోమని కాదు'అని సీజేఐ పేర్కొన్నారు. కాగా, వేసవి సెలవుల అనంతరం సోమవారం సుప్రీంకోర్టు తిరిగి పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించింది.

పార్టీల ఆర్థిక నివేదికల దాఖలుకు ఈసీ ఆన్‌లైన్ పోర్టల్

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో గుర్తింపుపొందిన అన్ని రాజకీయ పార్టీలు ఆర్థిక నివేదికలను దాఖలు చేసేందుకు వీలుగా ప్రత్యేక పోర్టల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం నుంచి అందుబాటులోకి తెచ్చింది. రాజకీయ పార్టీల ఆర్థిక ఖర్చులు, నిధులలో మరింత పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచేందుకు ఈ పోర్టల్ ఉపయోగపడుతుందని వెల్లడించింది. అన్ని రాజకీయ పార్టీలు తమ ఆర్థిక ఖాతాలను ఇకపై htt pr://iemr.eci.gov.in అనే వెబ్ పోర్టల్‌లో పొందుపరచాలని ఈసీ ప్రకటించింది. భౌతికంగా ఆర్థిక నివేదికలను దాఖలు చేయడంలోని ఇబ్బందులను అధిగమించడం, ప్రామాణిక పద్ధతిలో వాటిని సకాలంలో దాఖలు చేయడం లక్ష్యంగా ఈ పోర్టల్‌ను తెచ్చినట్లు రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ఎన్నికల సంఘం పేర్కొంది. రాజకీయ పార్టీల కంట్రిబ్యూషన్ రిపోర్ట్, ఆడిట్ చేయబడిన వార్షిక ఖాతా, ఎన్నికల వ్యయ ప్రకటనలను ఆన్‌లైన్‌లో దాఖలు చేసేందుకు ఈ పోర్టల్ దోహద పడుతుందని పేర్కొంది.

సిసోడియా బెయిల్ పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయిన ఆప్ నేత మనీష్ సిసోడియాకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. ఈ కేసులో మార్చి 9వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ పిటిషన్‌పై సోమవారం జస్టిస్ దినేశ్ కుమార్ శర్మ విచారణ జరిపారు. సిసోడియా తీవ్ర ఆరోపణలను ఎదుర్కొంటున్నారని చెప్పారు.

హరియాణాలో అవివాహిత పింఛన్!

చండీగఢ్: హరియాణాలో అవివాహిత మహిళలు, పురుషులకు నెలవారీ పింఛన్ ఇవ్వాలని యోచిస్తున్నట్లు సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ వెల్లడించారు. 45 ఏళ్ల పైబడిన వారికి ఉద్దేశించిన ఈ పథకం విధి విధానాలను నెల రోజుల్లో ఖరారు చేస్తామన్నారు. కర్నాల్ జిల్లా కలంపురా గ్రామంలో సోమవారం జరిగిన జన్ సంవాద్ కార్యక్రమంలో ఓ 60 ఏళ్ల వ్యక్తి చేసిన పింఛను సంబంధిత ఫిర్యాదుపై సీఎం ఖట్టర్ ఈ మేరకు ప్రకటన చేశారు.



బ్రిటన్‌లోని వైట్లీబే పట్టణ సమీపంలోని సెయింట్ మేరీస్ దీపస్తంభం వద్ద దేదీప్యమానంగా వెలిగిపోతున్న సూపర్‌మూన్. చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతూ కాస్త దగ్గరిగా వచ్చినపుడు ఇలా సూపర్‌మూన్‌లా దర్శనమిస్తాడు. సాధారణ రోజులతో పోలిస్తే ఈ సమయంలో 5.8 శాతం పెద్దదిగా, 12.8 శాతం మరింత ప్రకాశవంతంగా చంద్రుడు కనిపిస్తాడు.

ప్రజల వద్దకు అభివృద్ధి పనులు

కేబినెట్ భేటీలో మంత్రులతో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: గత తొమ్మిదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ప్రధాని మోదీ చెప్పారు. వచ్చే తొమ్మిది నెలల కాలంలో ఈ పనుల గురించి ప్రజలకు వివరించాలని మంత్రివర్గ సహచరులను ఆయన కోరారు. సోమవారం రాత్రి ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌లో మోదీ అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ప్రధానిమాట్లాడారు. 2047లో వందో స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే నాటికి మౌలిక వసతులు మొదలుకొని బడ్జెట్ పరిమాణం వరకు ప్రగతి ప్రయాణాన్ని వివరించే పవర్ ప్రజెంటేషన్ కూడా జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటి నుంచి 2047వ సంవత్సరం వరకు స్వర్ణయుగం, అమృత్ కాల్‌గా ప్రధాని మోదీ పేర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించిన ప్రధాని, అదే సమయంలో దేశం సాధించిన ప్రగతిని ప్రశంసించారు. విదేశాంగ, రక్షణ సహా పలు మంత్రిత్వ శాఖలకు చెందిన కార్యదర్శులు కూడా ఈ సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా, ఈజిప్టు దేశాల్లో పర్యటనల సందర్భంగా సాధించిన విజయాలను వారు వివరించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సుమారు నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో బడ్జెట్ కేటాయింపులను సరిగ్గా వినియోగించుకోవడమెలాగనే అంశంపైనా చర్చించారు. అనంతరం ప్రధాని మోదీ ట్విట్టర్‌లో..'కేబినెట్ సమావేశం ఫలప్రదంగా సాగింది. వివిధ విధివిధానాలపై అభిప్రాయాలను పంచుకున్నాం' అని పేర్కొన్నారు. త్వరలో పార్లమెంట్ సమావేశాలు జరగనుండటం, ఇటీవల బీజేపీ అగ్ర నాయకత్వం వరుస సమావేశాలు జరుపుతున్న నేపథ్యంలో కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కేబినెట్ భేటీ చర్చిస్తుందన్న వార్తలు గత కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున ప్రచారమవుతున్న విషయం తెలిసిందే.

క్లుప్తంగా...

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు

సాక్షి, అమరావతి: బంగాళాఖాతంలో ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి, అంబేద్కర్ కోనసీమ, విజయనగరం, కాకినాడ జిల్లాల్లో సోమవారం పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అనకాపల్లి జిల్లా నాతవరంలో 8.8, అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో 8.5 సెంటీమీటర్ల వర్షం పడింది. రాబోయే మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

ఆవులపల్లి రిజర్వాయర్ పనులు కొనసాగించాలి

- సుప్రీంకోర్టులో పిటిషన్

సాక్షి, న్యూఢిల్లీ: ఎన్జీటీ ఆదేశాల వల్ల చిత్తూరు జిల్లాలోని ఆవుల పల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు నిలిచిపోయాయని.. అవి కొనసాగేలా ఆదేశాలివ్వాలని కోరుతూ ఆ ప్రాంత రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఎల్లంరాజుగారి కోదండరాజు తదితరులు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేదితో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలతో రిజర్వాయర్ పనులు నిలిచిపోయాయని.. దీంతో పొలాలు నీటితో నిండిపోతున్నాయని రైతులు తరపు న్యాయవాది తెలిపారు. రిజర్వాయర్ పనులు కొనసాగేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన ప్రధాన పిటిషన్‌లో అప్లికేషన్ వేసుకోవాలని పిటిషనర్లకు సుప్రీంకోర్టు సూచిస్తూ.. విచారణను ముగించింది.

'సమ్మాన్ కనెక్షన్' ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

సాక్షి, అమరావతి:జల్ జీవన్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ మంచినీటి కొళాయి ఏర్పాటు, దాని ద్వారా నీటి అవసరాలు తీర్చుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేంద్ర జలశక్తి శాఖ 'సమ్మాన్ కనెక్షన్' అనే ఒక ప్రచార కార్యక్రమం మొదలుపెట్టింది. గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, యునిసెఫ్ వలంటీర్, టాటా ట్రస్టు ఉమ్మడిగా నిర్వహించతలపెట్టిన ఈ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టరును గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ఈఎన్‌సీ కృష్ణారెడ్డి ఆవిష్కరించారు.

తెలంగాణ

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నారా?

- మంత్రులు పువ్వాడ, వేముల ధ్వజం

సాక్షి, హైదరాబాద్ : రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను కనీస అవగాహన లేకుండా ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చదివి వెళ్లిపోయారని రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. రిమోట్ గాంధీలా వ్యవహరించారే తప్ప ఆయనకు దేశ ప్రజల గురించి కనీస విషయ పరిజ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో సోమవారం వారు ప్రభుత్వ విప్ ప్రభాకర్, ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, సురేందర్, వెంకటవీరయ్య, ఎంపీ రవిచంద్రలతో కలసి మీడియాతో మాట్లాడారు. ఖమ్మం సభలో రాహుల్ గాంధీ వ్యాఖ్యల పట్ల విరుచుకుపడ్డారు. తాము గెలిస్తే రూ.4 వేల పెన్షన్ ఇస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ.. ఇటీవల గెలిచిన కర్ణాటకలో పెన్షన్ ఎంత ఇస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.వెయ్యికి మించి వృద్ధులకు పెన్షన్ లేదని, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్‌లలో అమలు చేస్తున్న పెన్షన్ స్కీమ్, దాని వివరాలు ఏమిటో రాహుల్‌కు తెలుసా అని నిలదీశారు. ఛత్తీస్‌గఢ్‌లో రూ.500 వృద్ధాప్య పెన్షన్, వితంతువులు, వికలాంగులకు రూ.350 ఇస్తున్నారని, దానికి కూడా సవాలక్ష నిబంధనలు పెట్టారని విమర్శించారు. దేశ వ్యాప్తంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పే దమ్ము కాంగ్రెస్‌కు ఉందా? అని ప్రశ్నించారు.

సొంతంగా ఎదుగుతాం.. కలిసొస్తే ఆదరిస్తాం: కేసీఆర్

సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్ ఏ ఇతర పార్టీకి ఏ టీమో, బీ టీమో కాదని.. భారత్‌లో గుణాత్మక మార్పు కోసం సొంతంగా జాతీయ స్థాయిలో ఎదిగేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. జాతీయ పార్టీలుగా చెప్పుకొంటున్న కాంగ్రెస్, బీజేపీ మినహా ఇతర భావసారూప్య పార్టీలను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సోమవారం రాష్ట్రానికి వచ్చిన యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ప్రగతిభవన్‌కు వెళ్లి సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు జాతీయ రాజకీయాల గురించి సుమారు రెండు గంటల పాటు చర్చించినట్లు సమాచారం. అఖిలేశ్ యాదవ్ గత నెల 23న బీహార్ రాజధాని పట్నా వేదికగా జరిగిన ప్రతిపక్ష పార్టీల భేటీలో జరిగిన చర్చల సారాంశాన్ని కేసీఆర్‌కు వివరించారని తెలిసింది. బీఆర్ఎస్ సహా బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని తాము కోరుకుంటున్నామని చెప్పారని.. పట్నా భేటీలో పలువురు నేతలు ఈ విషయాన్ని నొక్కి చెప్పారని వివరించినట్లు సమాచారం. బీఆర్ఎస్‌ను ఆహ్వానిస్తే పట్నా సభకు తాము హాజరుకాబోమని తేల్చి చెప్పామంటూ ఖమ్మం సభలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు కూడా ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది.

రైతుకుంది ధీమా.. రామోజీకే లేదు

- దేశం మెచ్చిన వైఎస్సార్ ఉచిత పంటల బీమాపై ఈనాడు విషపు రాతలు
- చంద్రబాబు మళ్లీ అధికారం పొందదన్న ఆందోళనతో అడ్డగోలు కథనం

సాక్షి, అమరావతి: ప్రజలకు, రైతులకు మేలు చేసే పథకాలు, కార్యక్రమాలను ఎవరైనా స్వాగతిస్తారు. నిలువెల్లా విషం నింపుకున్న పచ్చ పత్రికలు తప్ప. ప్రజల, రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై రోజూ ఏదో విధంగా విషం కక్కడమే ఆ పత్రికల విధానం. ఇందుకు నిదర్శనమే అన్నదాతలకు ఎంతో మేలు చేస్తున్న వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకంపై ఈనాడు పత్రిక రాస్తున్న అసత్య కథనాలు. దేశం మొత్తం మెచ్చిన ఈ పథకంపై వాస్తవాలకు విరుద్ధంగా రోజుకో కథతో రైతులను గందరగోళ పరచడమే లక్ష్యంగా పెట్టుకుంది. వైఎస్ జగన్ ప్రభుత్వం రైతులపై పైసా భారం పడకుండా ఈ పథకాన్ని అందిస్తోంది. మొత్తం భారమంతా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. రికార్డు స్థాయిలో బీమా పరిహారం అందిస్తూ అన్నదాతకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. దెబ్బతిన్న పంటల నమూనా సేకరణ కూడా అత్యంత పారదర్శకంగా జరుగుతుంది. నమూనాలను రైతు ఎదుటే అధికారులు సేకరిస్తారు. దానికి సంబంధించిన వివరాలు కూడా అక్కడే సేకరిస్తారు. ఈ ప్రక్రియ మొత్తానికి సంబంధించి రైతు సంతకం కూడా తీసుకుంటారు. తద్వారా రైతులకు ఎటువంటి అనుమానాలు లేకుండా పారదర్శకంగా ఈ ప్రక్రియ మొత్తం నిర్వహిస్తారు. పంట నమూనా సేకరణ, బీమా పరిహారం చెల్లింపు, పంటలకు సంబంధించి ఇతరత్రా విషయాల్లో రాష్ట్రంలోని ప్రతి రైతూ ధీమాగా ఉన్నాడు. ధీమా లేనిది రామోజీకే. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రారన్న ఆందోళనతో అడ్డగోలుగా అబద్ధాలు రాసేస్తున్నారు. అదే ధోరణిలో పంటల ఉచిత బీమాపై ఈనాడులో ఓ తప్పుడు కథనాన్ని అచ్చేశారు. ఈ కథనంలో వాస్తవమెంతుందో ఒక్కసారి పరిశీలిద్దాం.

ఆరోపణ : ఇదేనా మీరిచ్చే ధీమా?

వాస్తవం : చంద్రబాబు హయాంలో తొలి రెండేళ్లు వ్యవసాయ బీమా పథకం, ఆ తర్వాత పీఎంఎఫ్‌బీవై అమలు చేశారు. 2014–16 మధ్య వ్యవసాయ బీమా పథకం కింద 6.92 లక్షల మందికి రూ.887.69 కోట్లు, 2016–19 మధ్య పీఎంఎఫ్‌బీవై కింద 23.93 లక్షల మందికి రూ.2,523.51 కోట్ల చొప్పున ఐదేళ్లలో సుమారు 30.85 లక్షల మందికి రూ.3,411.20 కోట్ల పరిహారం ఇచ్చారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఇప్పటికే 44.28 లక్షల మందికి రూ.6,684.84 కోట్ల పరిహారం ఇచ్చింది. తాజాగా ఖరీఫ్–2022 సీజన్‌కు 10.20 లక్షల మందికి మరో రూ.1,117.21కోట్ల పరిహారం ఇవ్వబోతోంది. అంటే నాలుగేళ్లలో 54.48 లక్షల మందికి రూ.7802.05 కోట్ల పరిహారం రైతులకు ఇచ్చినట్టవుతుంది. అంటే టీడీపీ హయాంలో ఏటా సగటున రూ.682 కోట్ల పరిహారం ఇస్తే, వైఎస్ జగన్ ప్రభుత్వం ఏటా సగటున రూ.1,950.51 కోట్ల పరిహారం ఇచ్చింది. బాబు హయాంలో ఏటా సగటున 6.17 లక్షల మంది లబ్ధి పొందితే, వైఎస్ జగన్ ప్రభుత్వం ద్వారా ఏటా సగటున 13.62 లక్షల మంది లబ్ధి పొందారు. అంటే చంద్రబాబు హయాంలోకంటే ఈ నాలుగేళ్లలో రెట్టింపు సంఖ్యలో రైతులు బీమా పరిహారం పొందారు.

ఆరోపణ : ప్రీమియం చెల్లింపులో గోప్యత ఎందుకు?

వాస్తవం : పీఎంఎఫ్‌బీవై కింద 2016–18 మధ్య రైతులు వారి వాటాగా రూ.753.70 కోట్లు చెల్లిస్తే బాబు ప్రభుత్వం చెల్లించింది కేవలం రూ.912 కోట్లు మాత్రమే. కానీ వైఎస్ జగన్ ప్రభుత్వం 2019–20లో రైతుల వాటాతో కలిపి రూ. 971 కోట్లు చెల్లించింది. ఆ తర్వాత రెండేళ్లు బీమా కంపెనీలతో సంబంధం లేకుండా రైతులు నష్టపోయిన పరిహారాన్ని పూర్తిగా ప్రభుత్వమే చెల్లించింది. 2022–23లో కేంద్రం దిగి రావడంతో పీఎంఎఫ్‌బీవైతో కలిపి ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తోంది. దిగుబడి ఆధారిత పంటల కోసం ఖరీఫ్–2022 సీజన్‌కు రైతుల వాటాతో కలిపి రూ.1,213.37 కోట్లు ప్రభుత్వమే బీమా కంపెనీలకు చెల్లించింది. వాతావరణ ఆధారిత పంటలకు గతంలో మాదిరిగానే పరిహారం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ గణాంకాలు చాలు ఎవరి హయాంలో రైతులకు ధీమా లభించిందో చెప్పడానికి.

ఆరోపణ : మరీ ఇంత తక్కువ పరిహారమా?

వాస్తవం : ఎకరాకు కంది పంటకు రూ.828, వేరుశనగకు రూ.1,106, పత్తికి రూ.1,815 మాత్రమే ఇచ్చారంటూ చేసిన ఆరోపణలో వాస్తవమే లేదు. ఎందుకంటే వాతావరణ ఆధారిత బీమా పథకంలో అసాధారణ పరిస్థితుల వల్ల కలిగే నష్టాన్నే పరిహారంగా ఇస్తారు. ఖరీఫ్– 2022 అనుకూల వాతావరణ పరిస్థితులు నమోదవడంతో బీమా పరిహారం వాస్తవ డేటాను అనుసరించి వర్తింపజేశారు. వాస్తవ దిగుబడుల ఆధారంగా సగటున కంది పంటకు రూ.10,158, వేరుశనగకు రూ.2,444, పత్తికి రూ.4,036 చొప్పున చెల్లిస్తున్నారు. ఎక్కడయితే నిబంధనల మేరకు ఎక్కువ పరిహారం వర్తించలేదో దానిని మాత్రమే హైలెట్ చేస్తూ రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం ఈనాడుకే చెల్లింది.

ఆరోపణ: ఆర్బీకేల్లో కనిపించని జాబితాలు

వాస్తవం : బీమా పరిహారానికి అర్హత సాధించిన రైతుల జాబితాలను సామాజిక తనిఖీ కోసం సంబంధిత ఆర్బీకేల్లో గత నెల 28వ తేదీ నుంచి ప్రదర్శిస్తున్నారు. పంట నష్టం జరగని కారణంగా అర్హులెవరూ లేకపోవడంతో కొన్ని ఆర్బీకేల్లో జాబితాలు ప్రదర్శించలేదు. రోజూ ఆర్బీకేలను సందర్శిస్తున్న రైతులు ఈ జాబితాలను పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు కేవలం 160 అభ్యంతరాలు మాత్రమే వచ్చాయంటే, ఈనాడుకు తప్ప రైతుల్లో ఎలాంటి గందరగోళం, అయోమయం లేదన్నది సుస్పష్టం.

ఆరోపణ : దానిమ్మ రైతులను దగా చేశారు

వాస్తవం : దానిమ్మ పంటను అనంతపురం జిల్లాలో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద పరిగణనలోకి తీసుకున్నారు. అయితే వాతావరణ అంశాలకు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఆ జిల్లాలో పరిహారం వర్తించలేదు కాబట్టి జాబితాలో ఆ పంట వివరాలు పొందుపర్చలేదు.

ఆరోపణ : రైతుల లెక్క ఇలా చేశారు

వాస్తవం: ఒక రైతు పేరుతో 2, 3, 4 సెంట్ల చొప్పున వేర్వేరు ఐడీలు నమోదు చేసి ముగ్గురు రైతులుగా పేర్కొన్నారు. ఇలా 10.20 లక్షల మంది రైతులను చూపారంటూ అవగాహన లేని ఆరోపణ చేశారు. వాస్తవానికి రైతులకు చెందిన ప్రతి సర్వే నంబరు పరిధిలో అతను సాగు చేసిన పంటలను ఈ పంటలో నమోదు చేశారు. రికార్డుల పరంగా, సర్వే నంబర్ వారీ ప్రచురించిన జాబితాల ప్రకారం చూసుకుంటే లబ్ధి పొందిన రైతుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. కానీ ఆర్బీకేలవారీగా లబ్ధిదారులను లెక్కించి 10.20 లక్షల మందిగా నిర్ధారించారు.

ఆరోపణ : పంట నష్టపోయినా బీమా ఇవ్వలేదు

వాస్తవం : ఏదైనా పంట నష్టం జరిగితే వెంటనే రైతు వారీగా నష్టం అంచనా వేసి 33 శాతం కన్నా ఎక్కువ నష్టపోయిన సందర్భంలో ఇన్‌పుట్ సబ్సిడీ వర్తిస్తుంది. అయితే బీమా పరిహారానికి మార్గదర్శకాలు పూర్తిగా నోటిఫై చేసిన పంటకు, నోటిఫై చేసిన యూనిట్‌కు మాత్రమే వర్తిస్తాయి. ఇన్‌పుట్ సబ్సిడీ మాదిరిగా కంటితో చూసి ధ్రువీకరించి పరిహారం లెక్కింపు ఉండదు. శాస్త్రీయ పద్ధతిలో పంట కోత ప్రయోగాలు నిర్వహించి వచ్చిన దిగుబడి హామీ దిగుబడికన్నా తక్కువ వస్తే, ఆ లోటు శాతాన్ని బీమా మొత్తంతో గణించి పరిహారంగా ఇస్తారు. అదే వాతావరణ ఆధారిత బీమా పథకంలో వివిధ వాతావరణ అంశాల ఆధారంగా బీమా పరిహారం చెల్లిస్తారు. ఈనాడు ఈ వాస్తవాలు తెలుసుకోకుండా ఇష్టమొచ్చినట్టుగా, తోచినట్టుగా అసత్యాలు అచ్చేసింది.

ఆరోపణ : దాటవేత వైఖరి ఎందుకు?

వాస్తవం: 17 జిల్లాలకు వాతావరణ బీమా వర్తింపచేయాల్సి ఉండగా, 9 జిల్లాలను తప్పించారన్న ఆరోపణలో వాస్తవం లేదు. దిగుబడి ఆధారిత పంటల బీమా కింద 25 జిల్లాల్లో 17 పంటలు, వాతావరణ ఆధారిత పంటల బీమా పరిధిలో 17 జిల్లాల్లో 8 పంటలను నోటిఫై చేశారు. వాతావరణ ఆధారిత బీమా కింద 16 జిల్లాలకు పరిహారం మంజూరైంది. జిల్లాలవారీగా పరిహారం వివరాలు విడుదల చేసినా కళ్లుండీ కబోదిలా 9 జిల్లాలకు సున్నా అంటూ అడ్డగోలు ఆరోపణలు చేసింది ఈనాడు.

టీడీపీ హయాంలో చెల్లించిన బీమా వివరాలు


సీజన్	రైతులు (లక్షల్లో)	లబ్ధి పొందిన మొత్తం (రూ.కోట్లలో)
2014–15	1.03	132.24
2015–16	4.35	339.7
2016–17	8.70	954.75
2017–18	6.77	720.6
2018–19	10	1263.91
(ఖరీఫ్–2018)		
మొత్తం	30.85	3411.20

గడిచిన మూడేళ్లలో చెల్లించిన బీమా వివరాలు

సీజన్	రైతులు	బీమా మొత్తం (రూ.కోట్లల్లో)
గత ప్రభుత్వ బకాయిలు	6,19,641	715.84
ఖరీఫ్ 2019	9,48,000	1252.18
ఖరీఫ్ 2020	13,00,000	1739
ఖరీఫ్–2021	15,60,703	2977.82
ఖరీఫ్–2022	10,20,000	1117.21
(జూలై 8న సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి జమ చేయబోతున్నారు.)		
మొత్తం	54,48,344	7802.05

డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి.. బాధ్యులెవరో తేల్చండి

- పోలవరం ఈసీఆర్ఎఫ్ నిర్మాణ ప్రాంతంలో అగాథాలు ఏర్పడటానికి కారకులను కూడా..
- వాటిని చక్కదిద్దడానికి రూ.2,020 కోట్లను వ్యయం చేయాల్సి వస్తోంది
- ఈ భారీ విధ్వంసానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే
- కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి షెకావత్ ఆదేశం



సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పునాది అయిన డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి బాధ్యులెవరో తేల్చాలని కేంద్ర జల్‌శక్తి శాఖ, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), పీపీఏ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ)లను ఆ శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఆదేశించారు. వరద ప్రవాహాన్ని మళ్లించేలా స్పిల్ వే, స్పిల్ ఛానల్ పూర్తిచేయకుండానే.. 41.15 మీటర్ల కాంటూరు పరిధిలోని నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండా ఎవరైనా ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ పనులు చేపడతారా? అని ప్రశ్నించారు. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణ ప్రాంతంలో ఇసుక తిన్నెలు కోతకు గురై, అగాథాలు ఏర్పడటానికి.. భారీ విధ్వంసం చోటుచేసుకోవడానికి కారణం ఎవరో తేల్చాలని ఆదేశించారు. డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న ప్రాంతంలో కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మించడానికి.. ఈసీఆర్ఎఫ్ నిర్మాణ ప్రాంతంలో అగాథాలను పూడ్చి యథాస్థితికి తెచ్చే పనులకు రూ.2,020 కోట్లకు పైగా వ్యయం చేయాల్సి వస్తోందన్నారు. ఈ భారీ విధ్వంసానికి బాధ్యులెవరో తేల్చి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్‌ను మంత్రి ఆదేశించారు. రూ.2,020 కోట్లకు పైగా ప్రభుత్వ ఖజానాపై భారం పడటానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని షెకావత్ స్పష్టంచేశారు. ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యాలయంలో ఆ శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్, సలహాదారు వెదిరె శ్రీరాం, సీడబ్ల్యూసీ చైర్మన్ కుశ్వీందర్‌సింగ్ వోరా, డీడీఆర్పీ (డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానల్) చైర్మన్ ఏబీ పాండ్య, పీపీఏ సీఈఓ శివ్‌నందన్‌కుమార్ తదితరులతో మంత్రి షెకావత్ సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ సి. నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

ప్రణాళికా లోపంవల్లే విధ్వంసం..

పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టకపోవడంవల్లే భారీ విధ్వంసం చోటుచేసుకుందని మంత్రి షెకావత్ కుండబద్దలు కొట్టారు. గోదావరి వరద ప్రవాహాన్ని మళ్లించేలా స్పిల్ వే, స్పిల్ ఛానల్‌ను తొలుత పూర్తిచేశాక.. 41.15 మీటర్ల కాంటూరు పరిధిలోని నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తూ ఎగువ కాఫర్, దిగువ డ్యామ్‌ల పనులు చేపట్టాలన్నారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు పూర్తయ్యేలోగా నిర్వాసితులకు పునరావాసం కల్పించాల్సి ఉంటుందన్నారు. ఆ తర్వాత ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పునాది డయాఫ్రమ్ వాల్ వేసి.. ఆ తర్వాత ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు చేపట్టాలన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టి ఉంటే.. పోలవరంలో పెను విధ్వంసం చోటుచేసుకుని ఉండేది కాదని షెకావత్ అభిప్రాయపడ్డారు. ప్రణాళికా లోపంతో పనులు చేపట్టడంవల్లే భారీ విధ్వంసం చోటుచేసుకుందని.. దీనికి బాధ్యులెవరో తేల్చాలని కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్‌ను మంత్రి షెకావత్ ఆదేశించారు.

మరింత సమన్వయం అవసరం..

ఇక పోలవరం వంటి భారీ బహుళార్థక జాతీయ ప్రాజెక్టు పనుల్లో కేంద్ర జల్‌శక్తి శాఖ, సీడబ్ల్యూసీ, డీడీఆర్పీ, సీఎస్ఎంఆర్ఎస్, సీడబ్ల్యూపీఆర్ఎస్, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారుల మధ్య మరింత సమన్వయం అవసరమని కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి షెకావత్ అభిప్రాయపడ్డారు. డిజైన్ల రూపకల్పన నుంచి పనులు చేపట్టడం వరకూ సమన్వయం ఉంటే తప్పులు చోటుచేసుకోవని చెప్పారు. అధికారుల మధ్య సమన్వయ లోపం కూడా గైడ్‌బండ్ జారడానికి కూడా ఒక కారణమన్నారు. ఇందుకు దారితీసిన పరిస్థితులపై నిజనిర్ధారణ కమిటీ ముసాయిదా నివేదిక మాత్రమే ఇచ్చిందని.. తక్షణమే పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఈ దశలో కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ జోక్యం చేసుకుంటూ.. ఇసుక, బంకమట్టి, ఇసుక–బంకమట్టి కలగలసిన నేలలు వంటి విభిన్న స్వభావం ఉన్న నేలల్లో పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నామని చెప్పారు. ఇసుక–బంకమట్టి కలగలిసిన నేలల్లో వైబ్రో కాంపాక్షన్ స్టోన్ కాలమ్స్ పనులు చేపట్టడంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడటానికి సీడబ్ల్యూసీ, సీఎస్ఆర్ఎంఎస్, ఐఐటీ ప్రొఫెసర్లు సభ్యులుగా సబ్ కమిటీని నియమించాలని.. ఆ కమిటీ నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చూస్తే.. పనుల్లో ఎలాంటి లోటుపాట్లు చోటుచేసుకునే అవకాశమే ఉండదని ఏపీ అధికారులు చేసిన ప్రతిపాదనతో పంకజ్‌కుమార్ ఏకీభవించారు. ఆ మేరకు సబ్ కమిటీని నియమిస్తామని చెప్పారు.

షెడ్యూల్ ప్రకారం వైద్య శాఖ ఉద్యోగులకు ప్రమోషన్లు



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణబాబు

సాక్షి, అమరావతి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలో ఏటా షెడ్యూల్ ప్రకారం ఉద్యోగులకు ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాలని విభాగాధిపతులను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో కృష్ణబాబు సమావేశం నిర్వహించారు. ఉద్యోగులకు సంబంధించిన పలు డిమాండ్లను నాయకులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలాఖరుకు అన్నీ క్యాడర్లకు సంబంధించిన ప్రమోషన్ల ప్రపోజల్స్ సిద్ధం చేయాలని కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. దీంతోపాటు ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ స్మార్ట్ కార్డులు జారీ చేస్తామన్నారు. ఏపీ జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసులు, ఏపీజేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ జయధీర్, ఇతర వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ నివాస్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సీఈవో హరేంధిరప్రసాద్, డీఎంఈ డాక్టర్ నరసింహం, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ రామిరెడ్డి సమావేశానికి హాజరయ్యారు.

పోలవరానికి రూ.17,148 కోట్లు

▶ మొదటి పేజీ తరువాయి

అక్కడి నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని శశిభూషణ్‌కుమార్ చెప్పారు. ఈ వ్యయాన్ని కలుపుకుంటే.. తొలిదశ పూర్తికి రూ.17,148 కోట్లు అవసరమని వివరించారు. ఇందుకు మంత్రి షెకావత్ అంగీకరించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను ఈనెల 15లోగా సీడబ్ల్యూసీకి పీపీఏ పంపాలని.. అనంతరం ఈనెల 31లోగా కేంద్ర జల్‌శక్తి శాఖకు పంపాలని ఆదేశించారు. ఆ మెమొరాండాన్ని కేంద్ర కేబినెట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదం తీసుకుని, ప్రాజెక్టుకు నిధులు విడుదల చేస్తామని షెకావత్ చెప్పారు.

డయాఫ్రమ్‌వాల్‌పై మేధోమథనం..

మరోవైపు.. ఈసీఆర్ఎఫ్ గ్యాప్–2లో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న చోట్ల.. దానికి సమాంతరంగా 'యూ' ఆకారంలో కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మించి.. పాత దానితో అనుసంధానం చేసే పనులపై నిర్మాణ సంస్థ మేఘా అనుమానాలు వ్యక్తంచేస్తోందని మంత్రి షెకావత్‌కు కేంద్ర జల్‌శక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరాం చెప్పారు. మంత్రి స్పందిస్తూ.. పాత డయాఫ్రమ్ వాల్‌లో దెబ్బతిన్న 30 శాతం చోట్ల కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ఎంత వ్యయమవుతుంది? గ్యాప్–2లో మొత్తం 1,396 మీటర్ల పొడవునా కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందని ప్రశ్నించారు. దీనిపై సీడబ్ల్యూసీ చైర్మన్ కుశ్వీందర్‌సింగ్ వోరా స్పందిస్తూ.. పాత దానిలో దెబ్బతిన్న 30 శాతం చోట్ల కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.400 కోట్లు.. మొత్తం 1,396 మీటర్ల పొడవున కొత్తగా డయాఫ్రమ్ వాల్ వేయడానికి రూ.600 కోట్లు వ్యయం అవుతుందని చెప్పారు. దీనిపై షెకావత్ స్పందిస్తూ.. ఇందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఈ అంశాలపై సోమవారంలోగా తుది నిర్ణయాన్ని తనకు వెల్లడించాలని సీడబ్ల్యూసీ చైర్మన్ వోరాకు మంత్రి షెకావత్ కోరారు.

పోలవరం పనులకు లైన్ క్లియర్

పోలవరం ప్రాజెక్టు పనులను నిర్విఘ్నంగా కొనసాగించడానికి కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలవరం ప్రాజెక్టు పనులను నిలిపేయాలంటూ జారీచేసిన 'స్టాప్‌వర్క్ ఆర్డర్' అమలును మరో ఏడాదిపాటు నిలుపుదల చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ శాస్త్రవేత్త యోగేంద్రపాల్ సింగ్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులు ఈనెల నుంచి 2024, జూలై వరకూ లేదా సుప్రీంకోర్టులో కేంద్ర జల్‌శక్తి శాఖ అఫిడవిట్ దాఖలు చేసేవరకూ అమల్లో ఉంటాయని అందులో పేర్కొన్నారు. తద్వారా పోలవరం పనులకు కేంద్రం లైన్‌క్లియర్ చేసింది. బహుళార్థక సాధక పోలవరం ప్రాజెక్టుకు అటవీ, పర్యావరణ సహా అన్ని అనుమతులను మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొచ్చాకే ఆ ప్రాజెక్టు పనులను జలయజ్ఞంలో భాగంగా ప్రారంభించారు. వీటివల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతోందంటూ ఒడిశా సర్కార్ 2007లో సుప్రీంకోర్టులో ఎస్సెల్పీ (స్పెషల్ లీవ్ పిటిషన్) దాఖలు చేసింది. దీనిపై విచారించిన సుప్రీంకోర్టు.. పోలవరం ప్రాజెక్టు పనులను ఆపేయాలంటూ 2011, ఫిబ్రవరి 8న కేంద్రాన్ని ఆదేశించింది. దాంతో ప్రాజెక్టు పనులను ఆపేయాలంటూ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ స్టాప్‌వర్క్ ఆర్డర్‌ను జారీచేసింది. ప్రాజెక్టు పనులను చేపట్టాలంటే.. స్టాప్‌వర్క్ ఆర్డర్‌ను నిలుపుదల చేయడం లేదా ఎత్తేయడం తప్పనిసరి. ఈ కేసును సుప్రీంకోర్టు విచారిస్తున్న నేపథ్యంలో స్టాప్‌వర్క్ ఆర్డర్‌ను ఎత్తేయడం న్యాయ ఉల్లంఘన కిందకు వస్తుంది. దీంతో ప్రాజెక్టు పనులు చేసుకోవడానికి వీలుగా స్టాప్‌వర్క్ ఆర్డర్ అమలును నిలుపుదల (అబయన్స్‌లో పెట్టాలని) చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం 2012 నుంచి కేంద్రానికి ప్రతిపాదన పంపుతోంది.

నిజానికి.. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించాక.. పోలవరం ప్రాజెక్టు పనులను శరవేగంగా చేయ డానికి వీలుగా రెండేళ్లపాటు స్టాప్‌వర్క్ ఆర్డర్ అమలును నిలిపేయాలని కేంద్రాన్ని కోరారు. దీంతో కేంద్రం 2019 నుంచి స్టాప్‌వర్క్ ఆర్డర్ నుంచి రెండేళ్లపాటు నిలుపుదల చేస్తూ వస్తోంది. ఈ గడువు ఈ నెలతో పూర్తవుతోంది. ఈ నేపథ్యంలో మరో రెండేళ్లపాటు నిలుపుదల చేయాలని కోరగా జూలై 2024 వరకు లేదా సుప్రీంకోర్టులో కేంద్ర జలశక్తి శాఖ అఫిడవిట్ దాఖలుచేసే వరకూ స్టాప్‌వర్క్ ఆర్డర్‌ను నిలుపుదల చేసింది.

ఉత్సాహంగా జగనన్న సురక్ష క్యాంపులు

- అక్కడికక్కడే సమస్యలు పరిష్కరిస్తున్న అధికారులు
- గంటల వ్యవధిలో అవసరమైన ధ్రువీకరణ పత్రాల అందజేత

సాక్షి, అమరావతి/సాక్షి, నెట్‌వర్క్: గతంలో చెప్పులరిగేలా తిరిగినా లభించని వివిధ ధ్రువీకరణ పత్రాలు.. ఇప్పుడు గంటల వ్యవధిలోనే చేతిలో ఉంటున్నాయి. తమ సమస్య ఇంత తొందరగా పరిష్కారం అవడం చూసి రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులు ఎనలేని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా సీఎం వైఎస్ జగన్ సుపరిపాలన ఫలితమేనని ఆనందం వెలిబుచ్చుతున్నారు. కొందరికి మ్యారేజ్ సర్టిఫికెట్, మరికొందరికి కుల ధ్రువీకరణ పత్రం, ఇంకొందరికి రేషన్ కౌలుదారు కార్డు ఇలా అవసరం ఏదైనా జగనన్న సురక్ష కార్యక్రమంలో చిటికెలో సమస్య పరిష్కారం అవుతోంది.

387 క్యాంపుల్లో 1.10 లక్షల వినతులు

నెల రోజుల పాటు నిర్వహించతలపెట్టిన జగనన్న సురక్ష క్యాంపులు సోమవారం 387 గ్రామ వార్డు సచివాలయాల వద్ద కొనసాగినట్టు అధికారులు వెల్లడించారు. ఆయా సచివాలయాల పరిధిలో వలంటీర్లు వారం రోజుల పాటు ఇంటింటా సర్వే నిర్వహించిన అనంతరం 1,40,592 సమస్యలను గుర్తించగా.. వాటిలో 1,10,088 వినతులను సోమవారం ఆయా సచివాలయాల వద్ద క్యాంపుల్లో అక్కడికక్కడే పరిష్కరించినట్టు గ్రామ వార్డు సచివాలయాల శాఖ అధికారులు వివరించారు. మరో 30,503 వినతులను సైతం వీలైనంత త్వరగా పరిష్కరించే ప్రక్రియలో భాగంగా ఆయా శాఖల పరిశీలనలో ఉన్నట్టు అధికారులు వివరించారు.

అప్పటికప్పుడే.. అక్కడికక్కడే..



ఈ ఫొటోలో కనిపిస్తున్న ఆమె పేరు భారతి. తిరుపతి నగరంలోని 40వ డివిజన్‌లో ఉంటున్నారు. బీసీ–ఏ కేటగిరీకి చెందిన ఆమెకు గడిచిన 16 ఏళ్లుగా కుల ధ్రువీకరణ పత్రం లేదు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వార్డు వలంటీర్లు ఆమె ఇంటికి వెళ్లి అందుతున్న పథకాల వివరాలు ఆరా తీశారు. తనకు కులధ్రువీకరణ పత్రం లేదని ఆమె చెప్పిన వెంటనే తగిన పత్రాలు తీసుకుని సంబంధిత వార్డు సెక్రటరీ ద్వారా అక్కడికక్కడే ఆన్‌లైన్లో దరఖాస్తు చేశారు. నిమిషాల వ్యవధిలో సర్టిఫికెట్ మంజూరైనట్లు భారతి మొబైల్‌కు మెసేజ్ వచ్చింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎలాంటి సర్వీసు చార్జీ లేకుండా, తిరిగే పనిలేకుండా సర్టిఫికెట్‌ను పొందడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కౌలుగుర్తింపు కార్డు అందింది



బండారు వెంకటరమణది విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం సీతారాంపురం గ్రామం. ఆయనకు సెంటు భూమి లేదు. చాలాకాలంగా భూమిని కౌలుకు తీసుకుని సాగుచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఇప్పటివరకు ఆయనకు కౌలుగుర్తింపు కార్డు అందలేదు. ఎలాంటి రాయితీలు అందేవికావు. ఆయన కూడా ఎప్పుడూ కౌలు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేయలేదు. రెండు రోజుల కిందట వలంటీర్ ఆయన ఇంటికి వెళ్లినప్పుడు ఈ విషయం తెలిసింది. ఆయనకు రోజుల వ్యవధిలో కౌలు గుర్తింపు కార్డు మంజూరైంది. ప్రభుత్వ రాయితీలు, పంట నష్టపోయిన సమయంలో పరిహారం అందుతుందని అధికారులు వివరించారు. ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతులమీదుగా కౌలు గుర్తింపుకార్డు అందుకోవడంతో ఆయన ఆనందానికి అవధుల్లేవు.

అరగంటలోనే పని పూర్తయింది



నాకు గతంలో పట్టాదారు పాసు పుస్తకానికి సంబంధించి 1బీ సర్టిఫికెట్ ఇచ్చారు. కానీ తహశీల్దార్ డిజిటల్ సంతకం తేడా రావడంతో అనేకసార్లు స్థానిక అధికారుల వద్దకు వెళ్లాల్సి వచ్చింది. అయినా ఫలితం లేకుండా పోయింది. జగనన్న సురక్షలో మా గ్రామంలో పెట్టిన క్యాంపులో నేను దరఖాస్తు చేసుకున్న 30 నిమిషాలు లోపే అధికారులు 1బీ డిజిటల్ సంతకం చేశారు. ఒరిజినల్ డిజిటల్ సర్టిఫికెట్ అందింది. ఈ కార్యక్రమం చాలా బాగుంది. సామాన్యులకు చాలా మేలు జరుగుతోంది.

–కె.వి.ఎస్.రామచంద్రరావు, పెదపళ్ల, ఆలమూరు మండలం, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఏళ్ల తరబడి సమస్యకు పరిష్కారం



నా భర్త సుబ్బారెడ్డి ఐదేళ్ల కిందట మృతి చెందారు. మాకు ఇద్దరు కుమారులు. కుటుంబసభ్యుల ధ్రువీకరణ పత్రం కోసం గతంలో దరఖాస్తు చేసుకున్నాం. ధ్రువీకరణ పత్రం వచ్చేందుకు చాలా సమయం పట్టింది. ఇటీవల జగనన్న సురక్ష పథకం పేరుతో రూపొందించిన కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి మా సమస్యలు అడిగి తెలుసుకొని పెండింగ్‌లో ఉన్న సమస్యను గుర్తించి ఈ రోజు జరిగిన గ్రామసభలో అధికారుల చేతుల మీదుగా కుటుంబసభ్యుల ధ్రువీకరణపత్రం అందజేశారు. ఇలాంటి కార్యక్రమం చాలా ఉపయోగకరం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు.

– పగడాల ఆదిలక్ష్మి, వితంరాజుపల్లి గ్రామం, వినుకొండ రూరల్ మండలం

క్లుప్తంగా...

జగనన్న విదేశీ విద్యాదీవెనకు 186 దరఖాస్తులు

సాక్షి, అమరావతి: ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు వెళ్లే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విదేశీ విద్యాదీవెన పథకానికి 186 దరఖాస్తులు వచ్చాయి. తొలుత దరఖాస్తుల దాఖలుకు గడువును జూన్ 10వ తేదీగా ప్రకటించినా.. అభ్యర్థుల విజ్ఞాపనల మేరకు జూన్ నెలాఖరు వరకు పొడిగించారు. కాగా,దరఖాస్తుదారులకు మంగళవారం నుంచి తాడేపల్లిలోని సాంఘిక సంక్షేమ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.

మరింత మెరుగ్గా సాంకేతిక విద్యాశాఖ వెబ్‌సైట్

సాక్షి, అమరావతి: విద్యార్థులకు అన్ని విధాలా ఉపయుక్తంగా ఉండేలా సాంకేతిక విద్యాశాఖ నూతన వెబ్‌సైట్‌ను రూపొందించామని ఆ శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. స్క్రీన్ రీడర్లను ఉపయోగించడం ద్వారా దృష్టి లోపం ఉన్నవారు సైతం చదవగలిగేలా కొత్త వెబ్‌సైట్‌లో కంటెంట్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. సాంకేతిక విద్యాశాఖ కొత్తగా రూపొందించిన వెబ్‌సైట్‌ను సోమవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని కమిషనరేట్‌లో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ.. నూతన వెబ్‌సైట్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాలిటెక్నిక్‌ల సమస్త సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను సైతం ఈ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు. సూచనల ఆధారంగా వెబ్‌సైట్‌లో అవసరమైన మార్పులు చేస్తామని తెలిపారు.

వ్యవసాయ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో డిల్లేశ్వరికి ఫస్ట్ ర్యాంకు



అనకాపల్లిటౌన్: వ్యవసాయ ఇంజినీరింగ్ (బీటెక్) కోర్సు ప్రవేశ పరీక్షలో స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానానికి చెందిన విద్యార్థి ఆర్.డిల్లేశ్వరి రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఆమెను ఏడీఆర్ పి.వి.కె.జగన్నాథరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఏఆర్ఎస్‌కు చెందిన విద్యార్థులు టి.హరిణి, ఉమామహేశ్వరరావు, బి.స్మైలీ, పి.అశ్రిత,జి.ఎస్.డి.ఫణిశ్రీ వరుసగా 3, 4, 5, 7, 8 ర్యాంకులు సాధించారని తెలిపారు. పరిశోధనాస్థానం ప్రిన్సిపాల్‌ఎస్.వి.ఎస్.గోపాలస్వామి పాల్గొన్నారు.

నూరుశాతం విద్యాకానుక అందించాలి: ప్రవీణ్ ప్రకాష్

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ నూరుశాతం జగనన్న విద్యా కానుకను అందజేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అధికారులను ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరంలో జేవీకే వినియోగంపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధన సంస్థలు ఉపయోగించే బేయస్ సెంట్రల్ లిమిట్ థియరీమ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ విధానంలో సర్వే చేసినట్లు పేర్కొన్నారు. దీని ప్రకారం ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 87 నుంచి 91 శాతం మంది విద్యార్థులకు విద్యా కానుక కిట్లు అందాయని, 84 శాతం మంది కొత్త యూనిఫారం కుట్టించుకుని ధరిస్తున్నట్లు తేలిందన్నారు. రోజూ 90 నుంచి 94 శాతం మంది విద్యార్థులు బూట్లు ధరిస్తున్నారన్నారు.

హైకోర్టుకు హాజరైన ముత్యాలరాజు, పోలా భాస్కర్

సాక్షి, అమరావతి: కోర్టుధిక్కార కేసులో సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్య కార్యదర్శి రేవు ముత్యాలరాజు, జీఏడీ కార్యదర్శి పోలా భాస్కర్ సోమవారం హైకోర్టులో వ్యక్తిగతంగా హాజరయ్యారు. రాష్ట్ర సెక్రటేరియట్‌లో సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా తాత్కాలిక పదోన్నతులు కల్పించడంపై వారు కోర్టుకు వివరణ ఇచ్చారు. పదోన్నతులకు సంబంధించి ఈ ఏడాది జనవరిలో జారీచేసిన జీవో 121ని ఉపసంహరించుకున్నట్లు వారి న్యాయవాది కోర్టుకు నివేదించారు. మరో కోర్టుధిక్కార కేసులో పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్, కమిషనర్ సురేశ్‌కుమార్ హైకోర్టుకు హాజరయ్యారు. ప్రైవేటు పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టుల భర్తీ విషయంలో ఆయా విద్యాసంస్థలకు అనుమతులిచ్చే విషయంలో వారు కోర్టుకు వివరణ ఇచ్చారు.

నేడు, రేపు డిఫెన్స్ పెన్షనర్ల ఫిర్యాదుల స్వీకరణ

సాక్షి, అమరావతి: రక్షణ సేవ పెన్షనర్లు, రక్షణ పౌర పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లు (స్పర్ష్) గౌరవానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 4, 5 తేదీల్లో కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ (చెన్నై) ఆధ్వర్యంలో గుంటూరులో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసింది. గుంటూరులోని పోలీస్ గ్రౌండ్ ఎదురుగా నగరం పాలెంలో శుభమస్తు కల్యాణ మండపంలో రెండు రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.గుణ శీలా ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 86888 17827, 98499 94278, 83097 05635 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



జస్టిస్ 'ఏఐ'!

పాత తీర్పులను విశ్లేషించి తాజా తీర్పును అంచనా వేసే సామర్థ్యం

- కోట్ల సంఖ్యలో కొలువుల కోత తప్పదు
- గరిష్టంగా ఆఫీస్, అడ్మినిస్ట్రేటివ్ సపోర్ట్ ఉద్యోగాల్లో 46 శాతం కోత
- లీగల్ రంగంపైనా ప్రతికూల ప్రభావమే
- కృత్రిమ మేధతో సరికొత్త కొలువులు ఆవిష్కృతం
- ప్రపంచవ్యాప్తంగా జీడీపీ 7 శాతం పెరగవచ్చని అంచనా
- అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల నిరాసక్తత
- ఏఐని ఆహ్వానించేందుకు ఉవ్విళ్లూరుతున్న చైనా, భారత్
- 'గోల్డ్‌మాన్ శాక్స్' తాజా నివేదికలో వెల్లడి



(ఎం.విశ్వనాథరెడ్డి, సాక్షి ప్రతినిధి)

కృత్రిమ మేధ (ఏఐ) క్రమంగా అన్ని రంగాల్లోకి విస్తరించడం మొదలైంది! ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో కార్యాలయాల పని తీరు, జీవన విధానాల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకోనున్నాయి. సమాచార సాంకేతిక పరిజ్ఞానం (ఐటీ) తీసుకొచ్చిన మార్పులు 50 ఏళ్ల క్రితం ఊహాతీతమైన అంశాలే. ఇప్పుడున్న అంచనాల మేరకు ఏఐని అన్ని రంగాలకు విస్తరిస్తే ప్రపంచవ్యాప్తంగా 30 కోట్ల ఉద్యోగాలకు ఎసరు తప్పదని నిపుణుల నివేదిక అంచనా వేస్తోంది. అయితే సరికొత్త అవకాశాలు ప్రపంచం ముందు ఆవిష్కృతమవుతాయని పేర్కొంటున్నారు. ఏఐ రాకతో గ్లోబల్ జీడీపీ 7 శాతం పెరుగుతుందని విశ్లేషిస్తున్నారు. అమెరికాలో పారిశ్రామిక అవసరాలు, నైపుణ్యాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా 900 రకాల ఉద్యోగాలకు సంబంధించి 'ఓనెట్' డేటాబేస్‌ను రూపొందించింది. ఈ ఉద్యోగాలపై 'ఏఐ' ప్రభావం ఎంత మేరకు ఉంటుందనే అంశాన్ని 'గోల్డ్‌మాన్ శాక్స్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్' తాజా నివేదికలో విశ్లేషించింది. 'ద పొటెన్షియల్లీ లార్జ్ ఎఫెక్ట్స్ ఆఫ్ ఏఐ ఆన్ ఎకనమిక్ గ్రోత్' పేరిట వెలువరించిన ఈ నివేదికలో ఏఐ రాకతో పరిశ్రమల స్వరూపం, ఉద్యోగాల తీరుతెన్నులూ మారతాయని అంచనా వేసింది. కొత్త నైపుణ్యాలు అవసరమని పేర్కొంటూ ఇప్పుడున్న ఉద్యోగాలపై ప్రతికూల ప్రభావం తప్పదనే విషయాన్ని ప్రస్తావించింది.

కోర్టు తీర్పులను అంచనా వేసే స్థాయికి..

ఏఐ ప్రతికూల ప్రభావం చూపే తదుపరి రంగం లీగల్. కాంట్రాక్ట్ ఒప్పందాల విశ్లేషణ లాంటి చాలా అంశాలు 'ఆటోమేషన్' పరిధిలోకి వస్తాయని నివేదిక పేర్కొంది. ఇంకో అడుగు ముందుకేసి న్యాయస్థానాల్లో గతంలో వెలువడ్డ తీర్పుల ఆధారంగా తాజా కేసులో ఎలాంటి తీర్పు వస్తుందనే విషయాన్ని ముందుగానే అంచనా వేసే స్థాయి ఏఐకి ఉందని నివేదికలో పేర్కొనడం గమనార్హం. కార్మికులు ఎక్కువగా అవసరమయ్యే రంగాల్లో మాత్రం ఏఐ ప్రభావం పెద్దగా ఉండదని నివేదిక పేర్కొంది. ఏఐ ఇప్పటికి కొత్త సాంకేతిక పరిజ్ఞానమే! అభివృద్ధి చెందే సామర్థ్యం, వివిధ రంగాలు ఏఐని వినియోగించుకొనే శక్తిపై భవిష్యత్తు మార్పులు ఆధారపడి ఉంటాయి. కొత్త సాంకేతికతను ఆహ్వానించే తీరు అన్ని దేశాలు, రంగాలకు ఒకే రకంగా లేదని, కొన్ని మాత్రం ఏఐని ఆహ్వానించేందుకు తహతహలాడుతున్నాయని నివేదిక పేర్కొంది.

సగం ఉద్యోగాలకు కోత!

ఏఐ ప్రవేశంతో గరిష్టంగా ఆఫీస్, అడ్మినిస్ట్రేటివ్ సపోర్ట్ ఉద్యోగాల్లో 46 శాతం కోత ప్రభావం ఉంటుందని గోల్డ్‌మాన్ శాక్స్ నివేదిక అంచనా వేసింది. సమావేశాలను షెడ్యూల్ చేయడం, నివేదికలు రూపొందించడం, డేటా సిద్ధం చేసి అందించడం లాంటివి ఈ ఉద్యోగాలను నిర్వర్తించే వారి ప్రధాన విధులు. ఏఐ వల్ల ఇలాంటి ఉద్యోగుల అవసరం దాదాపు సగం తగ్గుతుందని అంచనా.

ఏఐ ప్రతికూల ప్రభావం ఎంత?

ఉద్యోగాలు/రంగం	ఏఐ ప్రభావం (శాతాల్లో)
1. ఆఫీస్, అడ్మినిస్ట్రేటివ్ సపోర్ట్	46
2. లీగల్	44
3. ఆర్కిటెక్చర్ అండ్ ఇంజనీరింగ్	37
4. జీవ, భౌతిక, సామాజిక శాస్త్రాలు	36
5. బిజినెస్ అండ్ ఫైనాన్సియల్ ఆపరేషన్స్	35
6. సామాజిక సేవ	33
7. మేనేజ్‌మెంట్	32
8. సేల్స్	31
9. కంప్యూటర్ అండ్ మేథమేటికల్	29
10. వ్యవసాయం, చేపలపెంపకం, అటవీ	28
11. సెక్యూరిటీ సేవలు	28
12. హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ అండ్ టెక్నికల్	28
13. విద్య బోధన, లైబ్రరీ	27
14. హెల్త్‌కేర్ సపోర్ట్	26
15. కళలు, వినోదం, మీడియా, క్రీడలు	26
16. సరాసరిన అన్ని పరిశ్రమలు	25
17. పర్సనల్ కేర్ అండ్ సర్వీసెస్	19
20. ఆహార పదార్థాల తయారీ, సర్వింగ్	12

ముందు వరుసలో చైనా, సౌదీ, భారత్

ఏఐ రాకతో సేవలు, ఉత్పాదకత మరింత మెరుగుపడతాయా? క్షీణిస్తాయా? అనే అంశంపై మల్టీ నేషనల్ మార్కెట్ రీసెర్చ్ సంస్థ 'ఐపీఎస్‌వోఎస్' వరల్డ్ ఎకనమిక్ ఫోరం కోసం పలు దేశాల్లో సర్వే చేసింది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలున్న దేశాల్లో ప్రజలు కృత్రిమ మేధను ఆహ్వానించడానికి సానుకూలంగా ఉండగా ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాల్లో అంత సానుకూలంగా లేరని పేర్కొంది. చైనాలో 78 శాతం మంది, సౌదీ అరేబియాలో 76 శాతం, భారత్‌లో 71 శాతం మంది ఏఐ పట్ల సానుకూలంగా స్పందించారు. బ్రిటన్‌లో 38 శాతం, జర్మనీ, ఆస్ట్రేలియాలో 37 శాతం, అమెరికాలో 35 శాతం, కెనడాలో 32, ఫ్రాన్స్‌లో 31 శాతం మంది మాత్రమే ఏఐ పట్ల సానుకూలత వ్యక్తం చేశారు.

కింది కోర్టులు కూడా ఇంటర్‌ప్రిటేషన్ చేయాలి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్

గుంటూరులీగల్: హైకోర్టు, సుప్రీంకోర్టులు మాత్రమే చేస్తున్న ఇంటర్‌ప్రిటేషన్‌ను (సెక్షన్ భావాన్ని వివరించడం) ఇకపై కింది కోర్టులు కూడా చేయాల్సి వస్తుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ తెలిపారు. రాష్ట్రంలోని పలువురు న్యాయమూర్తులకు వృత్తిపరమైన పురోగతి కోర్సును కాజలోని జ్యుడిషియల్ అకాడెమీలో సోమవారం ప్రారంభించారు. అకాడెమీ డైరెక్టర్ హరిహరనాథ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టాల్లో వస్తున్న మార్పులు, నూతన తీర్పులను న్యాయమూర్తులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌లోని రూల్–7 ప్రకారం ఎస్సీ, ఎస్టీ కేసు విచారణకు డీఎస్పీ తప్పనిసరి కాదని వివరించారు. హిందూ మ్యారేజి యాక్ట్, ఆర్బిట్రేషన్, అప్పిలేట్ అధికార పరిధి తదితర అంశాలపై న్యాయమూర్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 41 మంది సబ్ జడ్జిలు, 30 మంది పదోన్నతి పొందిన జిల్లా జడ్జిలు, ఆరుగురు డైరెక్టు రిక్రూట్‌మెంట్ జిల్లా జడ్జిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, పక్కన జ్యుడిషియల్ అకాడెమీ డైరెక్టర్ హరిహరనాథ శర్మ

కొత్త జిల్లాలకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు

- జువైనల్ జస్టిస్ బోర్డులు కూడా ఏర్పాటుకు నిర్ణయం
- అర్హుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం
- దరఖాస్తులకు గడువు ఈ నెల 13

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కొత్త జిల్లాలు, కొన్ని పూర్వపు జిల్లాలకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ(సీడబ్ల్యూసీ)లు, జువైనల్ జస్టిస్ బోర్డు (జేజేబీ)లు ఏర్పాటు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకుడు బీడీవీ ప్రసాదమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జువైనల్ జస్టిస్ (బాలల రక్షణ–సంరక్షణ) చట్టం–2015(సవరణ చట్టం –2021) ప్రకారం ఈ నియామకాలు చేపట్టినట్టు తెలిపారు. ప్రతి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీలో ఒక చైర్మన్, నలుగురు సభ్యులు ఉంటారు. జిల్లా మెజిస్ట్రేట్ చైర్మన్‌గా వ్యవహరించే జేజేబీలో ఇద్దరు సామాజిక కార్యకర్తలు సభ్యులుగా ఉంటారు. కొత్త జిల్లాల్లో పూర్తిస్థాయి సీడబ్ల్యూసీ, జేజేబీలతో పాటు పూర్వపు జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్ జిల్లా (విజయవాడ), ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో ఉన్న ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. సీడబ్ల్యూసీలు, జేజేబీల్లో నియామకానికి అర్హత గల అభ్యర్థులు ఈ నెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 35 నుండి 65 సంవత్సరాల మధ్య వయసు, బాలల విద్య, వైద్యం, సంక్షేమం తదితర రంగాల్లో ఏడేళ్ల అనుభవం కలిగిన పట్టభద్రులు నిర్దేశిత ప్రొఫార్మాలో విజయవాడలోని ప్రధాన కార్యాలయానికి దరఖాస్తులు పంపాలని తెలిపారు. ఈ–మెయిల్ ద్వారా పంపిన, అసంపూర్తి దరఖాస్తులను తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. దరఖాస్తు ఫారం, విద్యార్హతలు, అనుభవం, ఎంపిక విధానం, ఇతర వివరాలను http:// wdcw. ap. gov. in వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని ప్రసాదమూర్తి వివరించారు.

వైఎస్ జగన్ సర్కారు మార్గమే సరైనది

- మేనిఫెస్టోకు విలువనిచ్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీదే
- టీడీపీ, పచ్చ పత్రికలు అవాస్తవాలు ప్రచారం చేస్తూ మభ్యపెడుతున్నాయి
- నాటా తెలుగు మహాసభల రాజకీయ ప్యానల్ చర్చలో వక్తలు

సాక్షి, హైదరాబాద్: సమాజంలో అట్టడుగు స్థాయి వరకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా, సంస్కరణలతో కూడిన పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తున్న దారే సరైనదని 'నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ (నాటా)' తెలుగు మహాసభల్లో వక్తలు తేల్చి చెప్పారు.. వైఎస్సార్ సీపీ అమలు చేస్తున్న పథకాలు, విధానాలను ఏపీలో ప్రతిపక్షాలతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా అనుసరించడం ఇందుకు సాక్ష్యమని స్పష్టం చేశారు. అమెరికాలోని డాలస్‌లో జరుగుతున్న నాటా తెలుగు మహాసభలు–2023లో భాగంగా రాజకీయ ప్యానెల్ చర్చలు జరిగాయి. ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, సాక్షి మీడియా గ్రూప్ ఎడిటర్ వర్ధెల్లి మురళి, సాక్షి టీవీ మేనేజింగ్ ఎడిటర్ నేమాని భాస్కర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, కర్నూల్ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి తదితరులు ఈ చర్చలో పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతూ..

ఇటీవల చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారని.. ఏదైనా వైఎస్ జగన్ చేసిన దానికి ఐదు రెట్లు చేస్తామని ప్రకటించారని కొమ్మినేని చెప్పారు. ఇన్నాళ్లూ జగన్ సంక్షేమ పథకాలను తప్పుపట్టిన రెండు పత్రికలు.. చంద్రబాబు హామీలను ఎంతో పొగిడాయని గుర్తు చేశారు. అంటే వైఎస్ జగన్ చేస్తున్నదే సరైనదని, చంద్రబాబు దాన్ని అనుసరించాల్సిందేనని వారే ఒప్పుకొంటున్నారని స్పష్టం చేశారు. దేశంలో ఎన్నికల మేనిఫెస్టోకు ఒక విలువ, ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని.. చెప్పింది చెప్పినట్టుగా 98.5 శాతం హామీలను జగన్ నెరవేర్చారని చెప్పారు. దీనితో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తప్పుపట్టలేక.. కావాలని రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవంటూ అవాస్తవ ప్రచారాలకు దిగుతున్నారని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్ కేంద్రంపై అనవసర విమర్శలు చేయకుండా, పేచీలు పెట్టుకోకుండా ఉండటం వల్ల ఏపీకి ఎంతో ప్రయోజనం కలిగిందని.. రెవెన్యూ లోటు పూడ్చేందుకు రూ.11 వేల కోట్లు, పోలవరం కోసం రూ.13వేల కోట్లు కలిసి రూ. 24 వేల కోట్లను వైఎస్ జగన్ అడగగానే కేంద్రం విడుదల చేసిందని వివరించారు. కానీ దీనినీ తప్పుపట్టేలా రెండు పత్రికలు అబద్ధపు ప్రచారాలకు దిగాయన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్ల విధ్వంసకర వ్యవహారాలకు పాల్పడుతున్నాయని, ఇది చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాలో ఉన్న తెలుగువారు ఈ అంశాలన్నింటినీ గమనించాలని.. వాస్తవాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సుస్థిర అభివృద్ధి దిశగా పాలన

''స్వాతంత్ర్యం నాటికి విపరీతమైన అసమానతలు, భిన్నత్వం, కుల వ్యవస్థ, పాలన తీరు వంటివి ఉన్నా.. రాజ్యాంగం దేశాన్ని ఒక్కటిగా, ప్రజాస్వామ్య మార్గంలోకి తీసుకెళ్లింది. రాజ్యాంగ పీఠిక ప్రజలందరికీ సమాన అవకాశాలు, సమన్యాయం కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ సైద్ధాంతిక పునాది, స్ఫూర్తితోనే పేదలు ఏయే రంగాల్లో వెనుకబడి ఉన్నారో అన్నింటిలోనూ వారిని ముందుకు తీసుకువచ్చేందుకు వీలుగా.. సుస్థిర అభివృద్ధికి వీలుగా విధానాలను, పథకాలను అమలు చేస్తున్న ఒకే ఒక ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమే..'' అని 'సాక్షి' మీడియా గ్రూపు ఎడిటర్ వర్ధెల్లి మురళి తెలిపారు. ఇటీవలి 'టైమ్స్ నౌ–నవభారత్ సర్వే' ప్రజల్లో వైఎస్ జగన్‌కు ఉన్న ఆదరణను పట్టి చూపిందని, 24–25 ఎంపీ సీట్లు వైఎస్సార్ సీపీకే వస్తాయని తేల్చిందని వివరించారు.

నాడు–నేడు ఎంతో మార్పు

విద్య, వైద్యంతోపాటు సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో 'నాడు–నేడు' ఎంతో మార్పు వచ్చిందని.. మౌలిక సదుపాయాల కల్పన నుంచి ఆర్థిక సాయం దాకా అన్ని అంశాల్లో పేదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని సాక్షి టీవీ మేనేజింగ్ ఎడిటర్ నేమాని భాస్కర్ చెప్పారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు పథకాలను అమలు చేస్తుంటే దోచిపెడుతోందంటూ ప్రతిపక్షం అవాస్తవ ప్రచారాలకు పాల్పడుతోందన్నారు.

వివేకా హత్య కేసులో బాధితుడిగా గుర్తించాలని కృష్ణారెడ్డి పిటిషన్

- విచారణ చేపడతామన్న సుప్రీంకోర్టు
- విచారణ రేపటికి వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో బాధితులు ఎవరనే అంశంపై సుప్రీం కోర్టు బుధవారం విచారించనుంది. తనను బాధితుడిగా గుర్తించాలంటూ వివేకా పీఏ కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కృష్ణమురారి, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. ఈ అంశంపై హైకోర్టుకు వెళ్లాలని ఇరు వర్గాలకు ధర్మాసనం తొలుత సూచించింది. పీఏ కృష్ణారెడ్డి బాధితుడా కాదా అనే అంశం హైకోర్టు తేలుస్తుందని చెప్పింది. కృష్ణారెడ్డి బాధితుడు కావొచ్చు, కాకపోవచ్చని, హైకోర్టు ఏ విషయం తేల్చిన తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించొచ్చని పిటిషనర్, వివేకా కుమార్తె సునీత నర్రెడ్డికి సూచించింది. సుప్రీంకోర్టులో లేవనెత్తిన ప్రశ్నలను హైకోర్టులో లేవనెత్తాలని పేర్కొంది. మృతుడి భార్య, కుమార్తె బాధితులని హైకోర్టు పేర్కొందని సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ కేసులో సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేయనుందని, దీంట్లో కృష్ణారెడ్డి పాత్రపైనా ఏవైనా అంశాలు ఉండొచ్చని పేర్కొన్నారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన వ్యక్తి న్యాయ సహాయం కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారని, మరోవైపు సీబీఐ దర్యాప్తు గడువు అంశంపై 5న సీజేఐ ధర్మాసనం విచారించనుందని సిద్ధార్థ వివరించారు. అనంతరం, ఈ అంశం చాలా సున్నితమైనదని, లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. బాధితులు ఎవరనే అంశంపై విచారణ చేపడతామని పేర్కొంది. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

తాడిపత్రి అర్బన్ సీఐ ఆనందరావు ఆత్మహత్య

▶ మొదటి పేజీ తరువాయి

దాదాపు అర్ధరాత్రి రెండు గంటల వరకూ గొడవపడ్డారు. అనంతరం పక్కనే ఉన్న హాల్లోకి భార్య అనురాధ, ఇద్దరు కుమార్తెలు వెళ్లారు. తమ వెనుకే ఆనందరావు వస్తాడనుకున్నారు. పది నిమిషాలైనా రాకపోవడంతో బెడ్‌రూంలోకి వెళ్లి పడుకున్నాడేమోనని భావించి వెళ్లి తలుపు కొట్టారు. ఎంత పిలిచినా తలుపులు తీయకపోవడంతో కిటికీలోంచి లోపలికి చూశారు. అప్పటికే ఉరికి వేలాడుతూ కనిపించడంతో భయంతో గట్టిగా కేకలు వేశారు. దీంతో కింద ఉన్న ఇంటి యజమాని, చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగులగొట్టి ఆనందరావును కిందకు దించారు. అప్పటికే ఆయన మృతి చెందడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్న డీఎస్పీ గంగయ్య.. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకు సమాచారం ఇచ్చారు.

కుటుంబ కలహాలతోనే సీఐ ఆత్మహత్య

తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని ప్రాథమిక విచారణలో తేలినట్లు అనంతపురం జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు వెల్లడించారు. ఆత్మహత్య విషయం తెలియగానే ఎస్పీ సోమవారం తెల్లవారుజామునే తాడిపత్రిలోని సీఐ నివాసానికి చేరుకున్నారు. ఘటనపై భార్య అనురాధ, ఇద్దరు కుమార్తెలను ఆరా తీశారు. తాడిపత్రి ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం సీఐ మృతదేహానికి నివాళులర్పించారు. తర్వాత మృతదేహాన్ని స్వస్థలం తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కల్‌రోడ్డుపల్లికి అంబులెన్స్‌లో పంపించారు. పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేలా చూడాలని సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. అంతకుముందు ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ సీఐ ఆనందరావుకు రాజకీయ, వృత్తిపరమైన ఒత్తిళ్లు ఏవీ లేవని స్పష్టం చేశారు. కుటుంబ సమస్యల నేపథ్యంలో భార్యాభర్త తరచూ గొడవ పడేవారన్నారు. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి కూడా వాదులాడుకున్నారని, మనస్తాపంతో ఆనందరావు బలవన్మరణానికి పాల్పడ్డారని ప్రాథమికంగా తెలుస్తోందన్నారు. అయినా ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు చెప్పారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సీఐ ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, అదనపు ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం నేతలు తదితరులు నివాళులర్పించినవారిలో ఉన్నారు.

రాజకీయం చేయడం నీతిమాలిన చర్య : ఎమ్మెల్యే పెద్దారెడ్డి

సీఐ ఆనందరావు ఆత్మహత్యను రాజకీయంగా వాడుకునేందుకు టీడీపీ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రయత్నించడం నీతిమాలిన చర్య అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మండిపడ్డారు. తాడిపత్రిలోని అధికార పార్టీ నాయకుల ఒత్తిడి కారణంగానే సీఐ ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందని జేసీ ప్రభాకర్‌రెడ్డి మీడియాతో వ్యాఖ్యానించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మంచి అధికారి ఆత్మహత్య చేసుకుంటే, అతని చావుపైనా రాజకీయం చేసే నీచుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి అంటూ దుయ్యబట్టారు. అధికారులను భయపెట్టే నీచ సంస్కృతి అతనికి మాత్రమే ఉందన్నారు. 'నీ వీపును ఒకసారి చూసుకుంటే నీ గత చరిత్ర పాపాలు నీకే గుర్తుకొస్తాయి. నీ జన్మ సక్రమమే అయితే ఫేక్ ఇన్సూరెన్స్‌ల వ్యవహారంలో ప్రమేయం లేదని ప్రమాణం చేయగలవా?' అంటూ సవాల్ విసిరారు. సీఐ ఆత్మహత్య సంఘటనపై ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమన్నారు.

గొడవపడిన కాసేపటికే వస్తాడనుకున్నాం.. కానీ

కుటుంబంలో నెలకొన్న సమస్యల వల్లే తన తండ్రి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ ఆనందరావు పెద్ద కుమార్తె కావ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కాగా సీఐకు, ఆయన భార్య అనురాధకు మధ్య గత కొన్నేళ్లుగా కలహాలు ఉన్న విషయం బయటపడటంతో పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. ఆత్మహత్యకు ముందు జరిగిన పరిణామాలను ఎస్పీ శ్రీనివాసరావుతో పాటు డీఎస్పీ గంగయ్యలు సీఐ కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. సీఐ ఆత్మహత్య చేసుకోవడానికి గంట ముందు వరకూ భార్యాభర్తలు గొడవ పడినట్లు అంగీకరించారు. గతంలో అమ్మానాన్న గొడవపడిన సమయంలో కాసేపటికే నాన్న మునుపటిలా కుటుంబ సభ్యులతో మాట్లాడేవారని, ఇప్పుడు కూడా అలానే గొడవపడిన కాసేపటికి వస్తారనుకున్నామని, కానీ నాన్న ఈ సారి ఏకంగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని కుమార్తె కావ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యాసంస్థపై విషపు రాతలు దిగజారుడుతనం

- 2019లో ట్రిపుల్ ఐటీ నిధులు రూ.185 కోట్లు ఇతరాలకు మళ్లించిన అప్పటి సర్కారు
- అప్పుడు ఒక్కవార్త కూడా రాయని ఎల్లో మీడియా
- ఇప్పుడు విషం చిమ్ముతున్న వైనం
- ఆర్జీయూకేటీ చాన్సలర్ ప్రొఫెసర్ కె.సి.రెడ్డి



మాట్లాడుతున్న చాన్సలర్ ప్రొఫెసర్ కె.సి.రెడ్డి

ఎచ్చెర్ల క్యాంపస్: పేదపిల్లలకు ఉత్తమవిద్య అందిస్తూ, వారి అభ్యున్నతికి కృషిచేస్తున్న రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) వంటి విద్యాసంస్థను రాజకీయాల్లోకి లాగడం ఎల్లో మీడియా దిగజారుడుతనానికి నిదర్శనమని ఆ విశ్వవిద్యాలయం చాన్సలర్ ప్రొఫెసర్ కె.సి.రెడ్డి పేర్కొన్నారు. శ్రీకాకుళంలోని ఎస్.ఎం.పురం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2008లో ఉమ్మడి రాష్ట్రంలో ఇడుపులపాయ, బాసర, నూజివీడు ప్రాంతాల్లో ఆర్జీయూకేటీ కింద ట్రిపుల్ ఐటీల ఏర్పాటు కమిటీ సభ్యుడిగా ఉన్నట్లు చెప్పారు. ఈ విద్యాసంస్థలతో పేదవిద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నది అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ధ్యేయమని పేర్కొన్నారు. ఆయన తర్వాత వచ్చినవారు ఈ విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేశారని చెప్పారు. 2016లో అప్పటి ప్రభుత్వం శ్రీకాకుళం, ఒంగోలుల్లో క్యాంపస్‌లు ఏర్పాటు చేసి నిర్లక్ష్యంగా వదిలేశాయని తెలిపారు. శ్రీకాకుళం క్లాస్‌వర్క్ నూజివీడులో, ఒంగోలు క్లాస్‌వర్క్ ఇడుపులపాయలో నిర్వహించాయని చెప్పారు. మరో పక్క 2019లో ఎన్నికల ముందు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ నిధులు రూ.185 కోట్లను అప్పటి ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించిందని తెలిపారు. అప్పట్లో వీటిపై ఒక్కవార్త కూడా రాయని ఎల్లో మీడియా ఇప్పుడు సజావుగా నడుస్తున్న క్యాంపస్‌లపై విషం చిమ్మడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని చెప్పారు. అప్పటికే ఉన్న 21వ శతాబ్ది గురుకులాల్లో శ్రీకాకుళం క్యాంపస్ ప్రారంభించి, వసతి లేక నూజివీడులో క్లాసులు నిర్వహించారని, తాను నాలుగువేల మంది విద్యార్థులతో నిర్వహించేలా ఏర్పాట్లు చేశానని తెలిపారు. ఒంగోలులో అద్దె క్యాంపస్‌లో నాలుగేళ్ల ఇంజినీరింగ్ క్లాస్‌వర్క్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒంగోలు క్యాంపస్‌కు రూ.1,200 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం విడతల వారీగా నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. ఇడుపులపాయ, నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలు క్యాంపస్‌లను గ్రీన్‌చానల్ కిందకు తెచ్చి నిధుల కొరత లేకుండా నడిపిస్తున్నట్లు చెప్పారు. క్యాంపస్‌లకు యూజీసీ వంటి అధీకృతసంస్థల గుర్తింపు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి వస్తున్న పిల్లలే ఇక్కడ ఉన్నారని, అలాంటి సంస్థపై తప్పుడు వార్తలు రాయడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు, ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఎల్.సుధాకర్‌బాబు, ఏఓ ముని రామకృష్ణ, డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ కొర్ల మోహన్‌కృష్ణచౌదరి పాల్గొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 14+6 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 103

మంగళవారం 4-7-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు. పేదింట్లో పుట్టిన ప్రతి ప్రతిభావంతుడు ఉన్నత చదువులు చదవాలి.'







జనహృదయనేతకు
స్వాగతం-సుస్వాగతం
ప్రజాక్షేత్రంలో తిరుగులేని నాయకునిగా...
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని
దేశంలోనే శక్తివంతమైన పార్టీగా తీర్చిదిద్ది...
ప్రజలకు పార్టీని చేరువ చేయడంలో
అద్భుతమైన విజయాలను
సాధించిన నవరత్నాల సృష్టికర్త
మన ముఖ్యమంత్రివర్యులు
శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు
నేడు చిత్తూరులో పాల డెయిరీ
పున:ప్రారంభోత్సవానికి
మరియు CMC 300 పడకల ఆసుపత్రి
శంకుస్థాపనకు విచ్చేస్తున్న శుభసందర్భంగా
వారికి ఇదే మా హృదయపూర్వక
స్వాగతం - సుస్వాగతం.
కట్టమంచి ధీరజ్ రెడ్డి
Director, A.P. Educational Welfare
infrastructure Development Corporation

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
మంగళవారం । 4 । జూలై । 2023



మహానటుడు ఎస్వీఆర్

ఎస్వీ రంగారావు మహోన్నత నటుడని ఏపీ అధికార భాషా సంఘం చైర్మన్ పి.విజయబాబు అన్నారు. ఎస్వీ రంగారావు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు.



వెండి తాపడానికి విరాళం

పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ ఆలయంలోని అంకమ్మ ఉపాలయం వెండి తాపడానికి సోమవారం గ్రామానికి చెందిన పచ్చల సునీల్‌కుమార్, త్రివేణి దంపతులు రూ.1,00,116 విరాళం అందజేశారు.

'డైట్' ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా రేణుక



గుడ్లవల్లేరు: అంగలూరులోని ప్రభుత్వ జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ(డైట్) ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా సి.వి.రేణుక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా జిల్లా విద్యాశాఖాధికారిగా పని చేస్తున్న రేణుక డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలను స్వీకరించారు.

అమ్మ సొమ్ముపై అబద్ధపు రాతలు

- కళ్లెదుటే అభివృద్ధి కనిపిస్తున్నా గంతలు కట్టే ప్రయత్నం
- సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో పనులు చేస్తున్నా అపనిందలు
- ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా చేయడం లేదని వితండవాదం
- పనులు కొనసాగుతున్నా ఆగిపోయాయంటూ ఏడుపు
- ఆలయ ఎఫ్‌డీలను కరిగించేస్తున్నారంటూ వింత వాదనలు
- కనీస అవగాహన లేకుండా రాతలు

కన్ను, మిన్ను కానని 'ఈనాడు'



దుర్గగుడి మాస్టర్ ప్లాన్ నమూనా

ఫ్యాక్ట్ చెక్

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ వారి ఆలయాన్ని విశేషంగా అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేక అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. ఓ వైపు అభివృద్ధి పనులు కళ్లెదుటే స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ.. ఆగిపోయాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై నిత్యం బురదజల్లడమే పనిగా పెట్టుకున్న రామోజీ తాజాగా మరో తప్పుడు కథనాన్ని వండివార్చారు. అమ్మ సొమ్ముకు ఎసరు అంటూ అర్థం పర్థం లేని వింత వాదనలను తెరపైకి తీసుకొచ్చారు. కనీస అవగాహన లేకుండా రోత రాతలు రాసి భక్తుల్లో అభద్రతాభావాన్ని, గందరగోళాన్ని సృష్టించేందుకు పన్నాగం పన్నారు. అయితే వాస్తవం మరోలా ఉంది. అది కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది.

ఎన్నడూ లేనంతగా అభివృద్ధి..

కనకదుర్గమ్మ గుడి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుర్గగుడి అభివృద్ధికి రూ.70 కోట్లను మంజూరు చేశారు. దీనికి సంబంధించి దేవస్థానం అధికారులు తొమ్మిది పనులను ప్రతిపాదించారు.

- ఇందులో కొండరాళ్లు జారి పడకుండా ఉండే విధంగా రూ.4.25 కోట్లతో చేపట్టిన మెస్ పనులు పూర్తయ్యాయి.
- స్కాడాకు సంబంధించి రూ.2.75 కోట్లతో పనులను ప్రతిపాదించగా, రివైజ్డ్ అంచనాలతో పని విలువ రూ. 3.25 కోట్లకు చేరింది. ఈ పనులు కూడా దాదాపు పూర్తయ్యాయి.
- రూ.5.60 కోట్లతో చేపట్టిన శివాలయం, మండపం పనులు రూ.2.05 కోట్లతో చేపట్టిన మండపం పనులు తుది దశకు చేరాయి. ఆగస్టు నాటికి పనులు పూర్తి కానున్నాయి.
- కేశఖండనశాల నిర్మాణాన్ని రూ.17.85 కోట్లతో నిర్మించేందుకు ప్రతిపాదించగా, ఫ్లై ఓవర్ కింద నీటి పారుదల శాఖ రివర్ బౌండ్ ఏరియాలో కట్టేందుకు వీలు లేదని అభ్యంతరం చెప్పడంతో దానిని రద్దు చేశారు.
- భక్తుల మౌలిక వసతుల పనులకు సంబంధించిన నిర్మాణపు పనులను టీటీడీ సత్రానికి సంబంధించిన స్థలంలో ప్రతిపాదించారు. స్థల దాత అభ్యంతరం పెట్టడంతో రూ.6కోట్ల పనులను రద్దు చేశారు.
- పూజా మండపాలకు రూ.3.5 కోట్లు కేటాయించారు. మారిన మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా దేవస్థానమే వీటిని నిర్మిస్తోంది.
- ప్రధానంగా ప్రసాదం కౌంటర్ నిర్మాణానికి రూ.8.50 కోట్లు, అన్నదానం బిల్డింగ్‌కు రూ.19.75 కోట్లు కేటాయించారు. ఇవి నిర్మించే స్థలాలు మారటం వల్ల జాప్యం జరిగింది.
- అయితే తాజా మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రూ.70 కోట్ల నిధుల్లో రద్దు చేసిన పనులకు సంబంధించిన నిధులను కలుపుకొని అధునాతన వసతులతో అన్న ప్రసాదం భవనం రూ. 30 కోట్లు, ప్రసాదం పోటు కాంప్లెక్స్‌ను రూ. 27 కోట్లతో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.
- వీటిలో ఇప్పటి వరకు రూ.14.30 కోట్ల పనులు పూర్తికాగా, అయిన పనులకు అనుగుణంగా బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నారు.
- కాంట్రాక్టర్లకు సంబంధించి బిల్లులు ఏవీ పెండింగ్‌లో లేవు. ఇది వాస్తవం. కాగా ఈనాడు తప్పుడు రాతలు రాసింది. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదని, వారు పనులు చేయకుండా ఆపేశారని తప్పుడు కథనం వండింది.

ఎఫ్‌డీల అవసరం రాదు..

గుడికి సంబంధించి ఉత్సవాలు జరుగుతుండటంతో ఏడాదిలో నాలుగు నెలలు మాత్రమే పనిచేసే అవకాశం ఉంటుందని ఇంజినీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు. జరిగే పనులకు దుర్గగుడి వచ్చే ఆదాయం సరిపోతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎఫ్‌డీలను వాడే అవసరం రాదని పేర్కొంటున్నారు. ఈ మాస్టర్ ప్లాన్‌లోనే బీఓటీ విధానంలో రూ.60 కోట్లతో మల్టీలెవెల్ కార్ పార్కింగ్ నిర్మిస్తున్నారు. దాదాపు ప్రభుత్వం రూ.200 కోట్లతో దుర్గగుడి అభివృద్ధి చేస్తోంది.

కొత్తగా రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఇదే..

పని పేరు	అంచనా విలువ
రాజగోపురం వద్ద నూతన అన్నదాన భవనం	రూ. 20 కోట్లు
మహామండపం గోశాల వద్ద మల్టీపర్పస్ బిల్డింగ్	రూ. 23 కోట్లు
మహా మండపం దక్షిణ భాగంలో నూతన క్యూ కాంప్లెక్స్	రూ. 28 కోట్లు
అర్జున వీధి అభివృద్ధి, గ్రీనరీ పనులకు	రూ. 10 కోట్లు
కనకదుర్గనగర్ నుంచి మహామండపం వరకు ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్	రూ. 13 కోట్లు
కనకదుర్గానగర్‌లో గాలిగోపురం నిర్మాణం	రూ. 7.10 కోట్లు
నూతన పూజా మండప భవనం	రూ. 8.90 కోట్లు
కొండపై అడ్మినిస్ట్రేటివ్ భవనం	రూ. 3 కోట్లు
మల్లేశ్వర స్వామి వారి ఆలయం ఉత్తరం వైపు విస్తరణ పనులు	రూ. 12 కోట్లు
మొత్తం	రూ. 125 కోట్లు
కనకదుర్గా నగర్‌లో ఆటోమేటెడ్ టవర్ పార్కింగ్	రూ. 60 కోట్లు

ఆదాయం భళా..



దుర్గగుడికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో సగటున రోజుకు 10 వేల మంది భక్తులు వస్తే ఆ సంఖ్య ఇప్పుడు రెట్టింపు అంటే 20 వేలకు పైగా చేరింది. గతంలో పోల్చితే ఆదాయం కూడా భారీగా పెరిగింది. ప్రస్తుతం నెలకు రూ.7.5 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. అందుకనుగుణంగా మెరుగైన సౌకర్యాల కల్పనపై దేవదాయ శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా వాస్తుకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.125 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించింది. ఈ పనులను దేవస్థానానికి వచ్చే ఆదాయం ద్వారా చేపట్టనున్నారు. అయితే ఈనాడు మాత్రం అదేదో పెద్ద తప్పిదమైనట్లు అడగోలు రాతలు రాసింది. అభివృద్ధి పేరుతో ఏళ్లనాటి ఎఫ్‌డీ(ఫిక్స్‌డ్ డిపాజిట్లు)లపై కన్ను వేశారంటూ, ఈ నిధులను కరిగించేందుకు ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయని తప్పుడు కథనాలు వండి వార్చి భక్తులను తప్పుదోవ పట్టించే యత్నం చేసింది.

భక్తులకు సౌకర్యాలు మెరుగు పరుస్తున్నాం..



భక్తులకు సౌకర్యాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నాం. స్థలాభావం ఉన్నందున, ఉన్న దాంట్లోనే భక్తులకు సౌకర్యాల కల్పనకు ఏర్పాట్లు చేస్తున్నాం. దేవాలయానికి వచ్చే ఆదాయానికి అనుగుణంగా భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు చేపడుతున్నాం. నెలకు రూ.7.5 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. పనులు చేసేందుకు ఎఫ్‌డీలు తీయాల్సిన అవసరం లేదు. కొంత మంది దాతలు సైతం ఈ నిర్మాణాల్లో పాలు పంచుకొనేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇక్కడ కాంట్రాక్టర్లు చేసిన పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో లేవు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నాం.

– భ్రమరాంబ, ఈవో దుర్గగుడి

న్యూస్‌రీల్

96.74 శాతం పెన్షన్ కానుక పంపిణీ



విజయవాడ 23వ డివిజన్‌లో జి.శివకుమారికి పింఛన్ ఇస్తున్న వలంటీర్ లావణ్య

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో వైఎస్సార్ పెన్షన కానుక మూడు రోజుల్లో 96.74 శాతం పంపిణీ జరిగింది. జిల్లాలో మొత్తం 2,27,292 మంది పెన్షనర్లకుగాను 2,19,877 మంది పెన్షన్ కానుక అందుకున్నారు. జిల్లాలో అత్యధికంగా జి.కొండూరు మండలంలో 98.38 శాతం, ఇబ్రహీంపట్నం మండలంలో 97.75 శాతం, వీరులపాడు మండలంలో 97.2 శాతం, కంచికచర్ల మండలంలో 96. 92 శాతం, విజయవాడ రూరల్‌లో 96.85 శాతం పెన్షన్ కానుక పంపిణీ పూర్తయింది.

'సురక్ష' శిబిరాల్లో 3,852 మందికి పత్రాలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లాలో రెండో రోజైన సోమవారం 28 క్యాంపులు నిర్వహించారు. వీటిలో నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలంలో రెండు సచివాలయాలు, విజయవాడ కార్పొరేషన్ పరిధిలోని 26 సచివాలయాల్లో ఈ క్యాంపులు జరిగాయి. ఈ క్యాంపుల్లో 1,768 మందికి ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 1,635 మందికి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు జారీ చేశారు. ఇవి కాక 449 మందికి ఇతర ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మొత్తం 3,582 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు గ్రామ, వార్డు సచివాలయాల అధికారి అనురాధ ఓ ప్రకటనలో తెలిపారు.

దుర్గమ్మకు రూ. 4 లక్షల విలువైన బంగారు హారం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు మంగళగిరికి చెందిన భక్తులు సోమవారం రూ. 4 లక్షల విలువైన బంగారపు హారాన్ని కానుకగా సమర్పించారు. మంగళగిరికి చెందిన భోగి సన్యాసిరావు కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. సుమారు రూ. 4 లక్షల విలువైన 65 గ్రాముల బంగారంతో తయారు చేయించిన ఫ్యాన్సీ హారాన్ని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేసింది. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు. కార్యక్రమంలో కాళహస్తి దేవస్థానం చైర్మన్ ఏ. శ్రీనివాసులు, ఈవో కేవీ సాగర్‌బాబు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సంఘం కోఆర్డినేటర్‌గా శశిధర్



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయాల ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఎం.శశిధర్‌ను నియమించినట్లు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ జానీ పాషా తెలిపారు. మూడు సంవత్సరాలుగా ఫెడరేషన్ బలోపేతం కోసం శశిధర్ చేసిన సేవలను గుర్తించి ఈ నియామకం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా, ప్రాంతీయ కమిటీలను సమన్వయం చేసుకుంటూ సమాఖ్యను బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా శశిధర్ తెలిపారు.

నేటి నుంచి సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలు

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) సెంట్రల్ జోన్ అంతర జిల్లాల సీనియర్ పురుషుల క్రికెట్ పోటీలు ఈ నెల నాల్గో తేదీ నుంచి మూలపాడు ఏసీఏ క్రికెట్ మైదానాల్లో నిర్వహిస్తున్నట్లు గ్రౌండ్ అడ్మిన్ మేనేజర్ కె.రమేష్ తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల జట్లు ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు. రౌండ్‌రాబిన్ లీగ్ పద్ధతిలో ఈ పోటీలను నిర్వహించేందుకు ఏసీఏ సన్నాహాలు చేసిందన్నారు. ఉదయం 9.30 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయన్నారు.

విభిన్న ప్రతిభావంతుల సమస్యలకు తక్షణ పరిష్కారం

- స్పందనలో కలెక్టర్ ఢిల్లీరావు
- ప్రజల నుంచి 135 అర్జీలు స్వీకరణ



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): స్పందన కార్యక్రమంలో అర్జీదారులకు ప్రయాణ భారం పడకుండా మండల స్థాయిలోనే వీలైనంత మేరకు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతుల అర్జీలు సత్వరం పరిష్కరించాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, డీఆర్వో కె. మోహన్ కుమార్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యల సంబంధిత శాఖ సహాయ సంచాలకులు పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోనే స్థానిక సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయ స్థాయిలో నిర్వహించే క్యాంపులలో సమస్యలను పరిష్కరించుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. స్పందనలో మొత్తం 135 అర్జీలు నమోదైనట్లు కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు తెలిపారు. వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించినవే 51 ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వచ్చిన అర్జీల్లో కొన్ని..

- పేదరికంతో బాధపడుతున్న తనకు రైతు బజారులో ఉచితంగా షాపు కేటాయించాలని కొత్తపేటకు చెందిన ఆవాల దాలమ్మ స్పందనలో అర్జీ సమర్పించారు.
- తన భూమికి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు కాలేదని, తనకు పాస్ బుక్ మంజూరు చేయాలని ఏ కొండూరు మండలం మత్రియ తండాకు చెందిన మఖ్యరాణి అర్జీ సమర్పించారు.
- వ్యవసాయ భూమిని 22ఏ దేవదాయ శాఖ భూములుగా రికార్డ్స్‌లో చూపించారని, ఆ జాబితా నుంచి తన భూమిని తొలగించాలని పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన జి. సురేష్ అర్జీ సమర్పించారు.

రేపు ఉత్తమ రైతులకు పురస్కారాల ప్రదానం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ బుధవారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఉత్తమ రైతులను సత్కరించనున్నట్లు బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ప్రతి మండలం నుంచి ఉత్తమ రైతులను వ్యవసాయ శాఖ ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. మొత్తం 54 మంది రైతులు ఒక్కొక్కరికీ రూ. 10వేల చొప్పున నగదు పురస్కారం, మెమెంటో, సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు నాగేశ్వరరావు చెప్పారు. జూలై 8న మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రైతు దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అయితే కేడీసీసీ ఆధ్వర్యంలో 5వ తేదీనే వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు తదితరులు పాల్గొంటారన్నారు.

ముత్యాల పందిరిలో వి'హరి'ంచె



నిండుపున్నమి వేళ.. ముత్యాల పందిరిలో.. దేవేరులతో కలిసి సర్వాంగ సుందరంగా ముస్తాబైన మంగళగిరి నృసింహుడు వెన్నెల వాకిళ్లలో విహరించాడు. భక్తజనులను దివ్య మంగళ స్వరూపంతో కటాక్షించాడు. ఫలితంగా భక్తి పారవశ్యం ఉప్పొంగింది. గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో ముత్యాల పందిరి ఊరేగింపు వైభవంగా జరిగింది. కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు స్వామి, దేవేరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. – మంగళగిరి

శాకంబరీ.. మనసాస్మరామీ

- పూర్ణాహుతితో ముగిసిన ఉత్సవాలు
- మూడు రోజుల్లో 1.60లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నట్లు అంచనా
- కొనసాగిన ఆషాఢ సారె సమర్పణలు





పూర్ణాహుతి కార్యక్రమంలో చైర్మన్ రాంబాబు దంపతులు, ఈవో భ్రమరాంబ,(ఇన్‌సెట్) పండ్ల అలంకరణలో ఉత్సవ మూర్తి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై శాకంబరీదేవి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. సోమవారం ఉదయం 8 గంటలకు సప్తశతి హవనం, మహా విద్యా పారాయణం, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం 10.30 గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించగా, చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకుడు ఎల్‌డీ ప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు, వేద పండితులు పాల్గొన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన దాతలు, రైతులు, వ్యాపారులకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆలయ అధికారులు పేర్కొన్నారు. మూడు రోజుల్లో సుమారు 1.60 లక్షల మంది భక్తులు అమ్మవారిని శాకంబరీదేవిగా దర్శించుకున్నారని అంచనా వేస్తున్నారు.

కిక్కిరిసిన ఇంద్రకీలాద్రి..

ఉత్సవాలలో మూడో రోజైన సోమవారం అమ్మవారిని వివిధ రకాల పండ్లు, కాయలు, డ్రై ఫ్రూట్స్‌తో అలంకరించారు. ప్రధాన ఆలయంతో పాటు లోపల, వెలుపల, ఆలయ ప్రాకారం చుట్టూ బత్తాయి, పైనాపిల్, పుచ్చకాయలు, ద్రాక్షలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాజగోపురం ఎదుట ఐస్ దిమ్మలతో తయారు చేసిన శివలింగం ఆకృతి భక్తులను ఆకట్టుకుంది.పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు దేవస్థానం కదంబం ప్రసాదాన్ని అందజేసింది. అమ్మవారి దర్శనంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా దేవస్థాన అధికారులు, పాలక వర్గం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

అమ్మవారి సన్నిధిలో శ్రీలంక ప్రతినిధులు

ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను శాకంబరీదేవిగా శ్రీలంకకు చెందిన పలువురు ప్రతినిధులు దర్శించుకున్నారు. శ్రీలంక ఈస్టర్న్ ప్రావిన్స్ గవర్నర్ సెంథిల్ తొండమాన్, శ్రీలంక డెప్యూటీ హై కమిషనర్ డాక్టర్ డి. వెంకటేశ్వరన్ అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేయగా, ఆలయ చైర్మన్ రాంబాబు, ఈవో భ్రమరాంబలు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం, ఆలయ అధికారులు ప్రసాదాలను అందించారు.

దుర్గమ్మ సేవలో తెలంగాణ సీఎల్పీ నేత

తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క దంపతులు ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భట్టి విక్రమార్కను ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. మహానివేదన అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు ప్రసాదాలను అందజేశారు.

మనసారా.. కొలి'సారె'



సారెతో దుర్గగుడికి చేరుకున్న తిరుపతమ్మ ఆలయ అధికారులు, సిబ్బంది

పెనుగ్రంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానం నుంచి దుర్గమ్మకు ఆషాఢ సారెను సమర్పించారు. తిరుపతమ్మ ఆలయ చైర్మన్ చిన్నకేశవరావు, ఈవో కె. రమేష్‌నాయుడుతో పాటు ఆలయ అధికారులు సిబ్బంది రథం సెంటర్ నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి ఆలయానికి చేరుకున్న తిరుపతమ్మ దేవస్థాన అధికారులను దుర్గగుడి చైర్మన్, రాంబాబు, ఈవో భ్రమరాంబ సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం చీర, పసుపు, కుంకుమ, పూజా సామగ్రిని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ, ఆలయ అర్చకులకు అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి ప్రసాదాలను అందించారు.

అంకితభావంతో పని చేయండి



నియామకపత్రాలు అందజేస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ జాషువా, ఎమ్మెల్యే కైలే అనిల్

చిలకలపూడి(మచిలీపట్నం): వివిధ శాఖల్లో నియమితులైన ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని కృష్ణా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో సోమవారం సాయంత్రం వివిధ శాఖల్లో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఆయా శాఖలు కేటాయిస్తూ నియామకపత్రాలను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కారణాలతో కుటుంబ సభ్యులు మరణించటం బాధాకరమని ఆ స్థానంలో అర్హత కలిగిన మీకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించామన్నారు. 23 మందికి నియామకపత్రాలు అందజేయగా వీరిలో 18 మంది జూనియర్ అసిస్టెంట్లుగా, ముగ్గురు ఆఫీస్ సబార్డినేట్లుగా, ఇరువురు స్వీపర్లుగా నియమితులయ్యారు. కార్యక్రమంలో ఎస్పీ పి. జాషువా, ఎమ్మెల్యే కైలే అనిల్, డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో జీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

చట్ట పరిధిలో సమస్యలకు పరిష్కారం

పోలీస్ స్పందనలో జిల్లా ఎస్పీ జాషువా



స్పందనలో బాధితుల సమస్యలు ఆలకిస్తున్న ఎస్పీ జాషువా


కోనేరుసెంటర్(పెనమలూరు): స్పందనలో అందిన అర్జీలపై చట్ట పరిధిలో విచారణ జరిపించి పరిష్కార చర్యలు తీసుకుంటామని కృష్ణా జిల్లా ఎస్పీ పి. జాషువా తెలిపారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లోని స్పందన హాల్లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి ఎస్పీ హాజరై వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. బాధితుల సమస్యలను ఆలకించిన ఆయన వీలైనంత త్వరగా వాటికి పరిష్కార మార్గాలు చూపుతామని హామీ ఇచ్చారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు పరిష్కార మార్గం చూపుతామని బాధితులు అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

ముఖ్యమైన అర్జీలు ఇవీ..

- మచిలీపట్నం బలరామునిపేటకు చెందిన కార్తీక్‌తో 2013లో తనకు వివాహమైందని, ఇద్దరు సంతానం కలిగారని, వివాహమైన నాటి నుంచి భర్త అధిక కట్నం కోసం వేధిస్తూ చిత్ర హింసలు పెడుతున్నాడని కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామానికి చెందిన వేముల కీర్తి ఫిర్యాదు చేసింది. వేధిస్తున్న భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కంకిపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు చెప్పింది. కోర్టులో కేసు నడుస్తుండగా భర్త తనను తన పిల్లలను పట్టించుకోకుండా రెండో వివాహం చేసుకునేందుకు సిద్ధపడుతున్నాడని, తనకు, తన బిడ్డలకు న్యాయం చేయాలని వేడుకుంది.
- తనకు 30 ఏళ్ల క్రితం వివాహమైందని, ముగ్గురు సంతానం కాగా భర్త వ్యసనాలకు బానిసై అదనపు కట్నం తీసుకురావాలంటూ వేధిస్తున్నాడని కృత్తివెన్ను మండలం గుడిదిబ్బ గ్రామానికి చెందిన ఎస్. లక్ష్మీకాంతం ఫిర్యాదు చేశారు. తన భర్త ఇతర మహిళలతో వివాహేతర సంబంధం పెట్టుకుని, తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని, అతని చర్యలకు అత్తింటి వారు సహకరిస్తున్నారని, అతనిపై చర్యలు తీసుకుని తమ కుటుంబానికి న్యాయం చేయాలని అర్జీ సమర్పించింది. బాధితులకు న్యాయం చేస్తానంటూ ఎస్పీ హామీ ఇచ్చారు.

ముంచెత్తిన వాన

- ఉమ్మడి కృష్ణా జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం
- పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం
- సాగు పనులకు వర్షం ఊతమిచ్చిందంటున్న అన్నదాతలు



విజయవాడ నగరంలో జోరున కురుస్తున్న వాన

కంకిపాడు(పెనమలూరు): వాన ముంచెత్తింది. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా సోమవారం సాయంత్రం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కొద్ది రోజులుగా ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న క్రమంలో వర్షంతో వాతావరణం చల్లబడింది. సాగు పనుల్లో నిమగ్నమయ్యేందుకు వర్షం దోహదపడుతుందని అన్నదాతలు అభిప్రాయ పడుతున్నారు.

కుండపోత వర్షం...

నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. ఉక్కపోత, ఎండ వేడిమికి ప్రజలు అల్లాడుతున్నారు. ఈ పరిస్థితుల్లో సోమవారం సాయంత్రం వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి ఆకాశం మేఘావృతమై కారు మబ్బులు కమ్మేశాయి. రెండు నుంచి మూడు గంటల పాటు విజయవాడ నగరంతోపాటుగా ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల భారీ వర్షం కురిసింది. పెడన, పెనమలూరు, మచిలీపట్నం, గన్నవరం, గుడివాడ ప్రాంతాల్లో భారీ వర్షం నమోదైంది. మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో మోస్తరు వర్షం, చిరుజల్లులు కురిశాయి. వర్షం కారణంగా రహదారులు జలమయంగా మారాయి. పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవటంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు. వర్షానికి ఉరుములు, మెరుపులు తోడయ్యాయి. బలమైన గాలులు వీచాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కాకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

సాగుకు ఊతం..

నైరుతి రుతుపవనాల ప్రభావంతో తొలకరి పలకరింపుతో జిల్లాలో రైతులు సాగు పనులకు ఉపక్రమించారు. తదుపరి ఎండలు తీవ్రంగా ఉండటంతో రైతులు సాగు పనులను వేగిరం చేయలేదు. బోర్ల సదుపాయం ఉన్న ప్రాంతాల్లో మాత్రం రైతులు దుక్కి దున్ని నారుమడులు, ఉద్యాన పంటల సాగుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. తాజాగా మోస్తరు నుంచి భారీ వర్షం కురవడంతో వ్యవసాయ పనులు మరింత ముమ్మరంగా సాగుతాయని రైతులు అంటున్నారు. భారీ వర్షం సాగు పనులకు ఉపయుక్తంగా ఉంటుందని చెబుతున్నారు.

అడ్మిషన్లు జరుగుచున్నవి
త్రివేణి కాలేజెస్
Top in Academics... Best in Placements...
DEGREE: B.Sc (Comp.Science), B.Sc., (Data Science) B.Com., (Computers), INTER: MPC, MEC, CEC
బాలికల క్యాంపస్: NSM స్కూల్ రోడ్డు, పటమట, 8897313456, 8790466755
బాలికల క్యాంపస్: సీతారామపురం సిగ్నల్ దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ సెల్: 9393965566, 9393975566.
బాలుర క్యాంపస్: దుర్గామహల్ దగ్గర, పటమట, 8897813456, 8790466766
THINK OF PLACEMENTS - JOIN IN TRIVENI

బస్సు ఢీకొని మహిళ దుర్మరణం

మొవ్వ(పామర్రు): ఆర్టీసీ బస్సు ఢీకొని కూరగాయల వ్యాపారం చేసే మహిళ మృతి చెందిన ఘటన మొవ్వ మండలం కూచిపూడి బస్టాండ్‌లో సోమ వారం మధ్యాహ్నం జరిగింది. కూచిపూడి ఎస్ఐ డి.సందీప్ కథనం మేరకు.. మొవ్వ మండలం కోసూరు ఎస్సీ కాలనీకి చెందిన బుర్రె కసూర్తి(55) కూరగాయల వ్యాపారం చేస్తూ జీవిస్తోంది. కూచిపూడి రైతు బజార్‌లో కూరగాయలు కొనుగోలు చేసి తిరిగి వెళ్తుండగా ఆర్టీసీ బస్సు వెనక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో కాళ్లు, తలకు బలమైన గాయాలవడంతో కస్తూరి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి బంధువు బుర్రే సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
MRB TOYOTA
WE ARE HIRING
POSITIONS
- CEO
- GM Service
- Service Manager
- Branch Head
- Team Leader
- Sales Officer
Pruthvi Toyota
SEND YOUR CV AND RESUME TO
hrepruthvitoyota.com
97016 66428
Rajahmundry | Kakinada

దొంగల ముఠా గుట్టురట్టు

- ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఆటో, ద్విచక్రవాహనాలు, మోటార్లు, బ్యాటరీలు రికవరీ



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్

కోడూరు(అవనిగడ్డ): విలాస జీవనం, చెడు వ్యసనాలకు బానిసలై ఈజీ మనీ కోసం దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ ఈ దొంగల ముఠాకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. మండలంలోని నరసింహపురం గ్రామానికి చెందిన జెల్లీ హర్షవర్ధన్, కోడూరు తొమ్మిదో వార్డుకు చెందిన గోరుముచ్చు నాంచారయ్య, నవీన్, గుంటూరు రాము, భార్గవ్, శ్రీహరి పదో తరగతి పూర్తి చేశారు. వారిలో కొంతమంది ఆటోలు నడుపుతూ, మరి కొంత మంది మోటార్ మెకానిక్‌లుగా పని చేస్తున్నారు. ఈ ఆరుగురు చెడు వ్యసనాలకు బానిసై ఈజీ మనీ కోసం ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలు ప్రారంభించారు. ఆరు నెలల నుంచి కోడూరు, చుట్టు పక్కల గ్రామాల్లోని నూతనంగా నిర్మించే గృహాల వద్ద మోటార్లు, ఆట్లోని స్టెఫిన్ టైర్లు, బ్యాటరీలను అపహరించడం ప్రారంభించారు. చోరీ చేసిన వాటిని బయట ప్రాంతాల్లో విక్రయించి, వాటి ద్వారా వచ్చిన డబ్బుతో జల్సా చేస్తున్నారు. ఈ ముఠా పగలంతా గ్రామాల్లో రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. సోమవారం ఉదయం ఆరు గంటల సమయంలో ఆరుగురు నిందితులను ఉల్లిపాలెం తెలుగుతల్లి విగ్రహం సమీపంలో పోలీసులు అరెస్టు చేసి, 15 కేసులు నమోదు చేశారు. వారిని అవనిగడ్డ కోర్టులో హాజరుపరిచారు. నిందితుల నుంచి ఒక ఆటో, మూడు ద్విచక్ర వాహనాలు, 12 మోటార్లు, ఒక ఆయిల్ ఇంజిన్, నాలుగు బ్యాటరీలు, ఒక స్టెఫిన్ టైర్, టేప్ రికార్డర్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకొని వస్తువులను రికవరీ చేసిన హెచ్‌సీ ప్రశాంత్‌కుమార్, కానిస్టేబుల్ కోటేశ్వర రావు, హోంగార్డు గంగాప్రసాద్‌ను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వీరికి నగదు బహుమతులను అందించారు. అవనిగడ్డ సీఐ జి.శ్రీనివాస్, ఎస్ఐ రాజేంద్రప్రసాద్, ఏఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

సెమిస్టర్- 2 పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం



పుస్తకాల పంపిణీని పర్యవేక్షిస్తున్న ఆంజనేయులు.

ఆటోనగర్(విజయవాడతూర్పు): ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాల పంపిణీ సోమవారం ప్రారంభమైంది. ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా 1,25,730 లక్షల పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ పాఠ్యపుస్తాకాల సేల్స్ మేనేజరు ఎస్.కె.ఆంజనేయులు తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి మొదటి సెమిస్టర్ పాఠ్యపుస్తకాలను వంద శాతం పంపిణీశామని పేర్కొన్నారు. తొలుత ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా జేవీకే పాయింట్లకు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పుస్తకాల పంపిణీని త్వరలో పూర్తిచేస్తామని తెలిపారు. ఆయా మండలాల పాఠశాల హెచ్‌ఎంలు పూర్తి బాధ్యతతో ఈ పుస్తకాలను విద్యార్థులకు చేర్చాలని సూచించారు.

రైలు కింద తలపెట్టి వ్యక్తి ఆత్మహత్య



రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): రైలు కింద తల పెట్టి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన విజయవాడ రైల్వే స్టేషన్‌లో జరిగింది. జీఆర్పీ పోలీసుల కథనం మేరకు.. సోమవారం ఉదయం 10.30 గంటలకు విజయవాడ స్టేషన్‌లోని ఒకటో నంబర్ ప్లాట్‌ఫారంపై సికింద్రాబాద్-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు వస్తోంది. అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ప్లాట్‌ఫాంపై నుంచి దూకి కదులుతున్న రైలు కింద తలపెట్టాడు. ఈ ఘటనలో అతని తల మొండెం నుంచి వేరవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్‌మన్ ఫిర్యాదు మేరకు జీఆర్పీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి వయస్సు 45 ఏళ్లు ఉంటుందని, 5.5 అడుగుల ఎత్తు ఉంటాడని, వంటిపై సిమెంట్ కలర్ ప్యాంటు, నలుపు, పచ్చ రంగు గడుల ఫుల్ హ్యాండ్స్ షర్ట్, కుడి చేతిపై డీజీఎల్ అనే ఇంగ్లిషు అక్షరాలతో పచ్చబొట్టు ఉన్నాయని రైల్వే పోలీసులు తెలిపారు. అతడి గురించి తెలిపే ఆధారాలు లభ్యం కాలేదని పేర్కొన్నారు. మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు విజయవాడ జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు.

రౌడీషీటర్‌కు ఆరునెలల జైలు

విజయవాడ స్పోర్ట్స్: నగర బహిష్కరణ ఉత్తర్వులను ఉల్లంఘించిన రౌడీ షీటర్‌కు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి వై.శ్రీనివాసరావు సోమవారం తీర్పు చెప్పారు. విజయవాడ వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన బెవర శ్రీను అలియాస్ పిల్లా శ్రీను గతంలో అనేక నేరాలకు పాల్పడి జైలు జీవితం గడిపాడు. 2022 జూన్ 25వ తేదీన రౌడీషీటర్ శ్రీనును పోలీస్‌కమిషనర్ టి.కె.రాణా నగరం నుంచి బహిష్కరించారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించి శ్రీను రెండు దఫాలు నగరంలోకి ప్రవేశించాడు. దీంతో నగర బహిష్కరణను సీపీ రాణా పొడిగించారు. ఈ ఉత్తర్వులను మరో సారి ఉల్లఘించి ఈ ఏడాది జనవరి 17వ తేదీన నిందితుడు నగరంలోకి ప్రవేశించడంతో వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.కృష్ణకిషోర్ కోర్టుకు వాదనలు వినిపించారు. ఏడుగురు సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో రౌడీషీటర్ శ్రీనుకు జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

నేడు గురుకుల విద్యాలయాల ప్రవేశానికి కౌన్సెలింగ్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులాల్లో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలి ఉన్న ఖాళీ సీట్లకు ఈ నెల నాలుగో తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా సమన్వయ అధికారి బి.సుమిత్రాదేవి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో మిగిలి ఉన్న ఖాళీ సీట్లు భర్తీ చేసేందుకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏపీజీపీ సెట్ - 2023 మెరిట్ లిస్ట్‌లో ఉన్న విద్యార్థులు మాత్రమే అర్హులని స్పష్టంచేశారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు కుంటముక్కల గురుకుల పాఠశాలలో బాలికలకు, మధ్యాహ్నం రెండున్నర గంటలకు బాలికలకు కృష్ణారావుపాలెం గురుకుల పాఠశాలలో కౌన్సెలింగ్ జరుగుతుందని తెలిపారు.


నేడు గ్రేడ్-2 హెచ్‌ఎంలకు కౌన్సెలింగ్

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో ఖాళీగా ఉన్న గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసేందుకు జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ల సీనియార్టీ జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు డీఈఓ తాహెరాసుల్తానా సోమవారం తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులకు ఈ జాబితాను పంపించామని పేర్కొన్నారు. సీనియార్టీ జాబితాలో స్కూల్ అసిస్టెంట్లు అందరూ మంగళవారం ఉదయం 11 గంటలకు డీఈఓ కార్యాలయంలోని సమావేశపు హాలులో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ఆమె సూచించారు.

అప్పుల బాధతో యువకుడి బలవన్మరణం

కృష్ణలంక(విజయవాడతూర్పు): అప్పుల బాధ తాళలేక ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గిడుతూరి పృథ్వీ(25) బీసెంట్‌రోడ్డులో చెప్పుల షాపు నిర్వహిస్తూ కృష్ణలంక బీచ్ రోడ్డులో నివసిస్తున్నాడు. అతనికి నాలుగేళ్ల క్రితం గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన పద్మప్రియతో వివాహమైంది. వారికి ఒకరు సంతానం. అప్పులు ఎక్కువ అవడంతో అతను తరచూ బాధపడుతుండేవాడు. భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో మూడు నెలల క్రితం పద్మప్రియ పుట్టింటికి వెళ్లింది. మూడు రోజులుగా పృథ్వీ షాపునకు వెళ్లకుండా ఇంటిలోనే ఉంటున్నాడు. రోజు అతనికి తల్లి సరోజని భోజనం తీసుకెళ్లి ఇస్తోంది. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో భోజనం తీసుకెళ్లి ఎంతసేపు తలుపు తట్టినా పృథ్వీ నుంచి స్పందన రాలేదు. చుట్టుపక్కల వారి సాయంతో తలుపు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని వేలాడుతూ కలనిపించాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాల సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జేఈఈలో సత్తాచాటిన విద్యార్థికి రూ.36 లక్షల రివార్డు



మాట్లాడుతున్న ఫిట్జీ మేనేజింగ్ పార్టనర్ రమేష్‌బాబు, పక్కన విద్యార్థులు బాలాజీ, తేజశ్వర్

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఐఐటీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 55వ ర్యాంకు సాధించిన ఫిట్జీ విద్యార్థి కారెడ్ల బాలాజీకి రూ.36 లక్షల నగదు రివార్డు అందచేస్తున్నామని ఆ విద్యాసంస్థ మేనేజింగ్ పార్టనర్ పిన్నెపు రమేష్‌బాబు తెలిపారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులోని ఫిట్జీ సంస్థ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఏటా తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. 55వ ర్యాంకు సాధించిన బాలాజీ ఐఐటీ ముంబాయిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సాధించాలని ఆకాంక్షించారు. తాము ఇస్తున్న ఈ నగదు అతని ఉన్నత విద్యకు దోహదపడుతుందన్నారు. ముంబాయిలో జరిగిన ఒలింపియాడ్ సిస్టంలో ఇండియా తరపున ఐదుగురు విద్యార్థులు ఎంపిక కాగా, అందులో ఫిట్జీ విద్యార్థి కోడూరి తేజశ్వర్ ఉన్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నందిరాజు మృతదేహం

నాగాయలంక(అవనిగడ్డ): పోలీస్‌స్టేషన్ పరిధిలోని భావదేవరపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కృత్తివెన్ను మండలం కమలపూడి గ్రామానికి చెందిన యువకుడు షెట్టి నందిరాజు (32) మృతిచెందాడని ఎస్ఐ ఎం.సుబ్రహ్మణ్యం తెలిపారు. నందిరాజు కొద్ది రోజులుగా భావదేవరపల్లి గ్రామంలో నివసిస్తూ కమ్మనమోలు గ్రామం సమీపంలోని రొయ్యల చెరువుల వద్ద కూలి పనులు చేస్తున్నాడు. రోజువారీ విధుల్లో భాగంగా నందిరాజు సోమవారం ఉదయాన్నే చెరువుల వద్దకు బైక్ పై బయలుదేరాడు. వేగంగా వెళ్తూ గ్రామం శివారులో రోడ్డుపై నున్న స్పీడ్ బ్రేకర్‌ను దాటించే ప్రయత్నంలో అదుపు తప్పి రోడ్డుపై పడిపోయాడు. తలకు బలమైన గాయమై అక్కడిక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వాస్పత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించామని పేర్కొన్నారు.

రంగా జయంతి వేడుకలను జయప్రదం చేయండి



రంగా జయంతి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆకుల శ్రీనివాస్ కుమార్ తదితరులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించనున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగారావు (రంగా) 76వ జయంతి వేడుకలకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆకుల శ్రీనివాస్ కుమార్ కోరారు. భవానీపురంలోని తన కార్యాలయంలో ఆయన సోమవారం రంగా జయంతి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాల ప్రజల గుండెల్లో రంగా గూడు కట్టుకుని ఉన్నారని పేర్కొన్నారు. సేవా భావంతోనే రంగా రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. నగరంలో చోటు చేసుకున్న విపత్తు సమయాల్లో బాధితులకు వెన్నుదన్నుగా నిలిచిన వ్యక్తి రంగా అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పది మంది రంగా సన్నిహితులను సత్కరించనున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కాపు సామాజికవర్గ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో రంగా జయంతి వేడుకల ఆహ్వాన కమిటీ సభ్యులు పొదిలి చంటిబాబు, అల్లం పూర్ణచంద్రరావు, ఏలూరు వెంకన్న, యరజర్ల మురళి, జక్కా నాగ మల్లికార్జున రావు, రాచమళ్ల సుధాకర్(సబ్బుల్స్) తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత నటుడు ఎస్వీరంగారావు

అధికారభాషా సంఘం చైర్మన్ విజయబాబు

విజయవాడ కల్చరల్: ఎస్వీ రంగారావు మహోన్నత నటుడని ఏపీ అధికార భాషా సంఘం చైర్మన్ పి. విజయబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విశ్వకళా పరిషత్ సంగీత నృత్యశాఖ, సమైక్యభారతి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ నృత్య సంగీత కళాశాలలో సోమవారం సినీ నటుడు, నిర్మాత, దర్శకుడు ఎస్వీ రంగారావు 105 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విజయబాబు మాట్లాడుతూ.. తెలుగు జాతి గర్వించదగిన నటుడు ఎస్వీరంగారావు అని కొనియాడారు. భాషా వికాసానికి అధికార భాషా సంఘం కృషి చేస్తోందని తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ డాక్టర్ వరప్రసాద మూర్తి మాట్లాడుతూ.. తెలుగు సినిమాల్లో విశ్వరూపం చూపించిన నటుడు ఎస్వీఆర్ అని అభివర్ణించారు. కేవలం సంభాషణల ద్వారానే లక్షలాది తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ.. ఏ పాత్రలోనైనా ఇమిడిపోయే నటుడు ఎస్వీఆర్ అని పేర్కొన్నారు. సాహితీవేత్త డాక్టర్ ఎం.ప్రభాకర్, జి.నారాయణ రావు, సమైక్యభారతి జాతీయ సమ న్వయకర్త పి. కన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాట్యాచారి ఎన్.పి.రాధిక ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థినులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాంశాలు ఆకట్టుకున్నాయి.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

- శ్రీనివాస టెక్నో ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940
- B.Sc.- Anesthesia, Cardiac, Radiology, Emergency, O.T. Tech., Optometry, BPT, MPT, Paramedical Diploma - Govt. Recog. (C) : 74166 98395, 72079 98395

REAL ESTATE

FLAT FOR SALE

- VJA, పటమట RTC కాలనీ 4th లైన్ విక్రమ్ హాస్పటల్ ఎదురుగా, దావడి రెసిడెన్సీ Flat No. 4B, రీసేల్ అమ్మకమునకు కలదు. ప్రొజెక్టర్ + 4 Ac's ధర : కోటి 10 లక్షలు. ఫోన్ : 92487 74444

PLOTS FOR SALE

- VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 99668 71039
- గుంటూరు, గోరంట్ల, అమరావతిరోడ్డు కార్పొరేషన్ పరిధిలో విల్లాస్‌కి దగ్గర ఇన్వెస్ట్‌మెంట్/ కన్‌స్ట్రక్షన్‌కు అనువైన 200 చ॥గ॥ల ప్లాట్లు కలవు. రేటు గ॥ 13 వేలు - 18 వేలు. 9502168948
- 5 సెంట్లు కేవలం 1,50,000లు మాత్రమే, మహాగణి మొక్కలతో, వినుకొండ దగ్గరలో. ఫోన్ : 6304823691

RENT / LEASE

- 10K Sft నుండి 120K Sft పెద్ద అద్దెకు లీక లీజుకు ఇవ్వబడును. (Sft 3 రూ॥లు) సోలార్, పరిశ్రమలకు, గోడౌన్స్‌కు అనుకూలంగా ఉన్నవి. ఫోన్ 83176 49046

SERVICES

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును.స్పాట్‌క్యాష్ ✆ 8886 177 699
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 81818 97978

TAILORING CLASSES

- సాంప్రదాయ Boutiques టైలరింగ్ & ఫ్యాషన్ డిజైనింగ్ నేర్పబడును. మీకు తగిన విధంగా మీ ఇంటి వద్దకు వచ్చి కూడా నేర్పబడును. ✆ 99499 06399

WANTED

- పనివారు వెంటనే కావలెను. వృద్ధులకు సేవ చేయుటకు మరియు ఇంటి పని, వంట పనిచేయుటకు స్త్రీ & పురుషులు కావలెను. మంచి జీతం. ✆ 77992 86702, 8247637756
- Part Time & Full Time Only For Housewifes ఉద్యోగ అవకాశం కేవలం గృహిణులకు మాత్రమే. Qly: SSC-PG. Age: 30-65Y, Sal: 30-50 K. ✆ 93910 92911
- విజయవాడలోని బెంజిసర్కిల్, ఆటోనగర్ కాటా పరిసర ప్రాంతాలలో చదువు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. మంచి జీతం PF, ESI. ✆ 9441239336, 7893884421
- బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు సేల్స్+రికవరీలో అనుభవం కలిగి హిందీ మాట్లాడే లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్స్ ✆ 90309 56565
- కంచికచర్ల దగ్గర, కీతనకొండలో ప్రముఖ స్కూల్‌కు హౌస్‌కీపింగ్ లేడీ స్టాఫ్ (జీ: 8,500), హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్ (జీ: 12,000/-) కావలెను. డ్యూటీ: 9 గం. ✆ 9912348186
- Wanted Telecallers & Executives in ICICI Bank Personal Loans DSA, Salary: 10,000/- +. Contact: ✆ 95332 22228
- విజయవాడలోని ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ స్టాఫ్ (Male/Female) కావలెను. డ్యూటీ: 8 గంటలు. సంప్ర॥ ✆ 83415 49425
- Wanted Data Entry Operators & IZZAC Analysts. Q: Inter/Degree ✆ 97013 63513, 93927 57704. to work in Morning or Evening or Night Shifts.
- Wanted Female Teachers & Study Hour Teachers for English Medium School. Eluru Rd. Machavaram down. VJA ✆ 80198 52592
- Part Time Lady Tutors Needed for a School in Vijayawada.Salary: Rs.7000/-, .Timings: 4.30PM to 6.30PM. Cont: 85230 58441
- VJA, నవరంగ్ థియేటర్ వద్ద ఆటోమొబైల్స్ & యాక్ససిరీస్ షాపునందు పనిచేయుటకు హెల్పర్స్ & బైక్ మెకానిక్స్ అనుభవం గల 25 సం. లోపు యువకులు కావలెను. ✆ 95507 91946
- బెంజిసర్కిల్ దగ్గర ప్రముఖ ఆఫీస్ నందు అనుభవం గల ఆఫీస్ అసిస్టెంట్ (F) కావలెను. నో Age లిమిట్. టైం 10am-6pm ✆ 98853 99999
- మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. కాల్ చేయండి. 95736 33520, 90596 33520
- గృహిణులు (మహిళలు), ఐటీ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ విద్యార్థులు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, పార్ట్ టైం 12 లక్షలు సంవత్సరానికి సంపాదిస్తారు. 88859 99606
- RBL CREDIT CARDS AGENCY నందు పని చేయుటకు Recovery Executives కావలెను. జీతం + అలవెన్స్ : 16 వేలు. వివరాలకు సంప్రదించండి : 79816 57599, 89856 96117
- VISA Consultation overseas Blue & White Colour Jobs. All Profiles Lucrative. Salary High Pay. Interview 3rd to 5th July Hyd & 8 to 11 July Vizag. Ph: 9717618737

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనకర్తలు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించవలెను.

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

సాక్షి క్లాసిఫైడ్స్
7995092112 | 9010131135 | 9505507329 | 9010577706 | 9010210382
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా రూ.600/ రూ.150/ + 5% GST

క్లుప్తంగా

నేడు వలంటీర్లకు ఇంటర్వ్యూలు

పటమట(విజయవాడతూర్పు): నగరపాలక సంస్థ పరిధిలో 18వ దశలో 173 మంది వలంటీర్ల అభ్యర్థుల ఎంపిక ఈ నెల 4వ తేదీ మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలు పటమటలోని సర్కిల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ చాంబర్‌లో జరుగుతాయని, ఆయా వార్డులకు సంబంధించిన అభ్యర్థులు తమకు కేటాంచిన కేంద్రంలో మౌఖిక పరీక్షకు అన్ని సర్టిఫికెట్లతో హాజరు కావాలని వివరించారు. వివరాలకు స్పెషల్ ఆఫీసర్ (వార్డ్ సెక్రటేరియట్స్) వార్డు సెక్రటేరియట్ స్పెషల్ సెల్, వీఎంసీ 8185933187 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి



పటమట(విజయవాడతూర్పు): రానున్న రోజుల్లో ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని 8 ఆంధ్ర నావెల్ యూనిట్ కమాండింగ్ అధికారి కెప్టెన్ ఆర్.శ్రీనివాస్ అన్నారు. వరల్డ్ ప్లాస్టిక్ ఫ్రీడే పునీత్‌సాగర్ అభియాన్‌లో భాగంగా సోమవారం ఎన్‌సీసీ విద్యార్థులు స్టెల్లా కళాశాల నుంచి గురునానక్ కాలనీ మీదగా ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో మానవాళి, పర్యావరణం, పశుపక్ష్యాదులు అనేక రోగాల బారిన పడుతున్నారని, కేన్సర్ వంటి అనేక భయంకర రోగాలకు ప్లాస్టిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ వస్తువులే కారణమని,యువత ముఖ్యంగా ఎన్‌సీసీ కేడెట్లు ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన ఉండాలని ప్రతి మార్పు ముందుగా కుటుంబాల నుంచే ప్రారంభం కావాలని తెలిపారు. అనంతరం ఎన్‌సీసీ కెడెట్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్‌సీసీ అధికారి యుగందర్, పరమేశ్వరరావు, స్వప్న పాల్గొన్నారు.

మహనీయులను స్మరించుకోవాలి



విజయవాడ కల్చరల్: జాతికి స్ఫూర్తినిచ్చిన మహనీయులను స్మరించుకోవాలని సినీ నటుడు త్రిపురనేని గోపీచంద్ అన్నారు. భాషా సాంస్కృతిక వైభవంలో భాగంగా సోమవారం నగరంలోని విక్టోరియా మ్యూజియంలో పింగళి వెంకయ్య విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు కూడా జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాల్సిన అవసరముందన్నారు. భాషతోనే జాతి మనుగడ సాగుతుందన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్త గోళ్ల నారాయణరావు, వెంకటేశ్వరరావు, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

కృష్ణలంక(విజయవాడతూర్పు): వివాహిత కనిపించకుండా పోయిన ఘటనపై కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాణిగారితోటకు చెందిన ఎం.సుప్రియకు స్థానికుడు డి.రాజ్‌కుమార్‌తో ఇటీవల వివాహమైంది. కొన్ని రోజుల నుంచి ఆమె పుట్టింటిలో ఉంటోంది. ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులు కలిసి భోజనం చేసి నిద్రపోయారు. రాత్రి 2 గంటల సమయంలో ఆమె తల్లి లేచి చూడగా కుమార్తె కనిపించలేదు. పలుచోట్ల వెదికినా ఫలితం లేదు. తన కుమార్తె కనిపించడం లేదని ఎం.శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆరో డివిజన్‌లో వైఎస్సార్ సీపీ బ్యానర్ల చించివేత



మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఆరో డివిజన్‌లో బ్యానర్ల చించివేత వివాదం సోమవారం నెలకొంది. 6వ డివిజన్‌లో రూ.40 లక్షల వ్యయ అంచనాతో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులకు దేవినేని అవినాష్, మేయర్ రాయన భాగ్యలక్ష్మిలు ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ డివిజన్ నాయకులు బ్యానర్లను ఏర్పాటు చేశారు.

ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బ్యానర్లను చించివేశారు. సోమవారం తెల్లవారుజామున విషయం తెలుసుకున్న కార్పొరేటర్ అమర్‌నాథ్ ఆ ప్రాంతాలను పరిశీలించి ఈ విషయాన్ని దేవినేని అవినాష్‌తో పాటుగా మాచవరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ రహదారిలో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. బ్యానర్ల చించివేయడాన్ని నిరసిస్తూ నేతలు, కార్యకర్తలు కొద్దిసేపు ధర్నా చేశారు. టీడీపీ వారే బ్యానర్ల చించివేతకు పాల్పడ్డారని నాయకులు ఆరోపించారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



దర్శిపేటలో అమ్మవారు



దత్తపీఠంలో గురుపౌర్ణమి వేడుకలు



గురువుల పాదాలకు నమస్కరిస్తున్న టింకరింగ్ కార్మికులు



తంగెళ్లమూడి వీరరాఘవయ్య దంపతులను సన్మానిస్తున్న యోగా సభ్యులు

పటమట(విజయవాడతూర్పు): నియోజకవర్గంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. పటమటలోని దత్త పీఠంలో ఉదయం 6 గంటలకు శ్రీ శ్యామ కమలలోచన దత్తాత్రేయ ఆలయంలో దత్తాత్రేయ స్వామికి పంచామృత అభిషేకం చేశారు. 8 గంటలకు దత్తాత్రేయ పాదుకా పూజను భక్తులు సామూహికంగా నిర్వహించారు. అనంతరం అనఘాష్టమి వ్రతాన్ని భక్తులు కుటుంబ సభ్యులతో కలసి ఆచరించారు.

పటమట దర్శిపేటలో..

దర్శిపేటలోని శ్రీ రాజరాజేశ్వరి శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవార్ల దేవస్థానంలో ఆషాఢపున్నమి సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో శాకాంబరీ దేవిగా అలంకరించారు, అనంతరం మహిళమండలి వారితో లలిత సహస్రనామ పారాయణం, భజన, అభిషేక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడులు ఆవుల నాసరయ్య, ప్రధాన కార్యదర్శి పొత్తంశెటి నాగేశ్వరరావు, కోశాధికారి యామా శివ నారాయణ, తాండవ రంగలక్ష్మి, కాలవ ప్రసాద్, కొఠారి భాస్కర్, జగన్, శ్రీ రాజరాజేశ్వరి మహిళ మండలి, కమిటీసభ్యులు పాల్గొన్నారు

ఫన్‌టైమ్స్ క్లబ్‌లో

పటమట ఆర్టీసీ కాలనీలోని ఫన్‌టైమ్స్ క్లబ్‌లో యోగా సభ్యుల ఆధ్వర్యంలో యోగా గురువులు తంగెళ్లమూడి వీరరాఘవయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ డైరెక్టర్ ఏవీ అప్పారావు యోగా ఆవశ్యకతను, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో శరత్‌బాబు, లోయ కుటుంబరావు, ఆజాద్‌బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో..

ఆటోనగర్(విజయవాడతూర్పు): మోటార్ టింకర్స్ గ్యాస్ వెల్డర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు జవహర్ ఆటోనగర్ 5వ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పనినేర్పిన గురువులకు శిష్యులు పాదాభివందనంతో సన్మానించారు. సోమవారం అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో టింకర్స్ గ్యాస్ వెల్డర్స్ అండ్ వర్కర్స్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చిమటా పూర్ణ, కార్యదర్శిషేక్ మునీనర్, కోశాధికారి ఎస్ శంకర్‌తో పాటు కాలేషావలి, అబ్దుల్ రెహమాన్(రఫీ), తదితరులు గురువులను సన్మానించారు. అనంతరం గురువులకు విందు ఏర్పాటు చేశారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

రూ.80 లక్షలతో అభివృద్ధి పనులు



భూమి పూజ చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, దేవినేని అవినాష్ తదితరులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన చేస్తున్నారని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం కృష్ణలంక 21వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన రూ.80 లక్షల నిధులతో పాతగుడ్ల బజార్, నిమ్మలవారి వీధి, కొట్టు సుబ్బారావు వీధుల్లో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మేయర్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్, స్థానిక కార్పొరేటర్ పుప్పాల కుమారితో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. రణదీవెనగర్ కట్ట ప్రాంతవాసుల మంచి నీటి కష్టాలు తీర్చడానికి రూ.8 లక్షల వీఎంసీ నిధులతో ఏర్పాటు చేసిన కొత్త మోటార్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అవినాష్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వంలో పర్యటించినప్పుడు రోడ్ల అవసరాన్ని తన దృష్టికి తీసుకురాగా వెంటనే కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారన్నారు. గత ప్రభుత్వంలో కృష్ణలంక ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, సరైన రోడ్లు లేక ట్రాఫిక్ సమస్యలకు కారణమయ్యారని దుయ్యబట్టారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి వదిలేశారని, కానీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తి చేయడంతో పాటు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి, వైఎస్సార్ సీపీ నాయకుడు టీపీ రెడ్డి పాల్గొన్నారు.

జ్ఞానజ్యోతిని వెలిగించేది గురువు



సంగీత, సాహితీవేత్తలకు సత్కారం

విజయవాడ కల్చరల్: జ్ఞానజ్యోతిని వెలిగించేది గురువని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సంస్కారభారతి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్ కొత్తా పూర్ణానందం కళా వేదికమీద సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా నటరాజ పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలు, సంగీత సాహిత్యరంగంలో లబ్ధప్రతిష్టులైన వారికి ఆత్మీయ సత్కారం చేశారు. మల్లాది విష్ణు మాట్లాడుతూ గురు సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. సంస్కారభారతి విజయవాడ మహానగర్ అధ్యక్షుడు విజయభాస్కర శర్మ సంస్థ లక్ష్యాలను వివరించారు. న్యాయవాది వేములు హజరత్తయ్య గుప్తా సంస్కారభారతి సంస్థ యువతలో ప్రతిభను గుర్తించి వెలుగులోకి తీసుకొస్తోందన్నారు. సంస్కారభారతి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పీవీఎస్ కృష్ణ ఆధ్వర్యంలో అచ్చతెలుగు అవధాని డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, సంగీత విద్వాంసుడు పోపూరి గౌరీనాథ్‌లను సత్కరించారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సంగీత కళాశాల నృత్యవిభాగం అధ్యాపకుడు అజయ్‌కుమార్ బృందం సంప్రదాయ నృత్యాలను, గౌరీనాథ్ బృందం దేశభక్తి గీతాలను, డాక్టర్ పీవీఎస్ కృష్ణ బృందం ఏకపాత్రాభినయం కార్యక్రమాలను ప్రదర్శించారు. సంస్కారభారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీఎస్ శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి సీహెచ్ సీతారత్నం, సభ్యులు పాల్గొన్నారు.

హనుమంతరాయ గ్రంథాలయంలో

■ పుష్పాంజలి రిథమ్స్ ఆధ్వర్యంలో హనుమంతరాయ గ్రంథాలయంలో గురుపూర్ణిమ వేడుకలను నిర్వహించారు. డాక్టర్ చల్లా హరికుమార్ ఆధ్వర్యంలో గాయకుడు, తెలుగు సినీ పాటల పరిశోధకుడు బాలాజీకుమార్ దంపతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కళాకారులు ప్రజలు హృదయాల్లో గుర్తుండిపోతారని నిర్వాహకులు తెలిపారు. కొత్తా పూర్ణానందం విలాస్‌లోని రంగస్థల ఐక్యవేదిక కార్యాలయంలో పరబ్రహ్మాచారి, నాగేశ్వరరావు, సూర్యనారాయణను సత్కరించారు. రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు గుమ్మడి జీవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అగురు త్రినాథాచారి పాల్గొన్నారు.

రేపు పేరంటాలమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోని శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయ నూతన ధర్మకర్తల మండలి కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈ సందర్భంగా వరుసగా రెండవసారి ఎన్నికైన ఆలయ చైర్మన్ బోయిన భానుప్రదీప్ మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి 26న గత పాలకవర్గ పదవీ కాలం ముగిసిందన్నారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ కొమ్మా కోట్లు సహకారంతో 8 మందితో కూడిన ధర్మకర్తల మండలి సభ్యుల పేర్లను దేవదాయశాఖ ఉన్నతాధికారులు అధికారికంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. బుధవారం తనతో పాటు సభ్యులుగా మత్తె కిరణ్‌కుమార్, దొండపాటి అచ్యుతరావు, అంగిరేకుల సునీత, శిఖాకొల్లి యల్లమందయ్య, మాచెర్ల అరుణకుమారి, వేమినేని రజిత, ఉప్పు శివలీల, కాకాని ప్రశాంతి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అమ్మవారి భక్తులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సామాజిక సేవలోనే ఆనందం

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): సామాజిక సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని బ్రహ్మోస్ ఎరోస్పేస్ ప్రయివేట్ లిమిటెడ్ (న్యూఢిల్లీ) జనరల్ మేనేజర్ సయ్యద్ మసూద్ అహ్మద్ చెప్పారు. సిద్ధార్థ ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం సేవాభారతి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్ సెంటర్లల్లో పిల్లలకు న్యూట్రిషన్ సప్లిమెంటరీ ఫుడ్ (సుపోషణ ప్రాజెక్ట్) ప్రారంభోత్సవం జరిగింది. అక్కడ జరిగిన సభలో మసూద్ అహ్మద్ మాట్లాడుతూ సుపోషణ ప్రాజెక్టులో భాగస్వామ్యమైనందుకు సంతోషంగా ఉందన్నారు. ఆర్‌ఎస్ఎస్ అఖిల భారత కార్యకారిణి సభ్యులు వి.భాగయ్య మాట్లాడుతూ సమాజంలోని పీడిత వర్గాలను అక్కున చేర్చుకుని వారి అవసరాలను తోటి సమాజం తీర్చినప్పుడే సామాజిక సమతుల్యత సాధ్యమవుతోందన్నారు. సేవా భారతి అధ్యక్షుడు సాయి కిషోర్, సహాయ కార్యదర్శి మాధురి, సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో చెరువు అభివృద్ధి

పాతపాడు(విజయవాడరూరల్): పాతపాడు గ్రామంలోని ఎర్ర చెరువును ఎన్విరాన్‌మెంటల్ ఫ్రెండ్లీ ఇండియా అనే స్వచ్ఛంద సేవా సంస్థ అభివృద్ధి చేస్తోంది. గత మూడు రోజులుగా పొక్లెయిన్‌తో చెరువు లోపల భాగం మట్టిని తీసి కట్టను బలోపేతం చేసే పనులు జరుగుతున్నాయి. చెరువు చుట్టూ ఫెన్సింగ్, వాకింగ్‌ట్రాక్ నిర్మాణం, చెట్ల పెంపకం లాంటి అభివృద్ధి పనులను స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్. చెన్నకేశవరావు తెలియజేశారు. చెరువులోకి పక్షులు వచ్చే విధంగా తగిన సదుపాయాలను కల్పించేందుకు కూడా సంస్థ ప్రతినిధులు చర్యలు తీసుకుంటారని కార్యదర్శి తెలియజేశారు. చెరువును అభివృద్ధి చేయడం వలన గ్రామంలోని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, వాకింగ్ ట్రాక్ నిర్మాణంతో ప్రజలు ఆరోగ్యకరంగా ఉండేందుకు దోహదం చేస్తుందన్నారు. స్వచ్ఛంద సేవాసంస్థ చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బు తీసుకుని మోసం చేసిన ఘటనపై కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సోమవారం చీటింగ్ కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కృష్ణలంక ద్వారకానగర్‌కు చెందిన అల్లాడి శైలజ టైలరింగ్ పని చేస్తూ కుటుంబంతో నివసిస్తోంది. ఆమె మేనల్లుడు దోర పోలరాజు ఒక బ్యాంకులో ఉద్యోగి. 2016లో సూరంపల్లిలోని ఒక బ్యాంకులో పనిచేస్తుండగా అక్కడ స్వీపర్ ఉద్యోగం ఖాళీగా ఉంది, అది నీకు ఇప్పిస్తానని చెప్పి అతని అత్త అల్లాడి శైలజ వద్ద నుంచి విడతల వారీగా రూ.5లక్షలు తీసుకున్నాడు. అప్పటినుంచి ఉద్యోగం ఇప్పించగా పోగా తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని అడిగితే నేను ఇవ్వను, నీ ఇష్టం వచ్చింది చేసుకో అంటూ అసభ్యకరంగా మాట్లాడుతున్నాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చల్లబడిన నగరం



ఆటోనగర్(విజయవాడతూర్పు): కొన్ని రోజుల నుంచి తీవ్రమైన ఎండతో నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో ప్రజలు ఉపశమనం పొందారు. గాలులతో కూడిన వర్షం కురిసింది. గురునానక్ కాలనీ, జవహర్ ఆటోనగర్ తో పాటు పలు ప్రాంతాల్లో కురిసిన వానతో ప్రజలు సేదతీరారు.

అలరించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): 'ధర్మపథం'లో భాగంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో పలువురు కళాకారులు ఆంధ్ర నాట్య ప్రదర్శన ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ఎదుట కళావేదికపై శ్రీ నటరాజ నృత్యాలయానికి చెందిన నాట్యాచార్య రాయన శ్రీనివాసరావు బృందం ఆంధ్ర నృత్య ప్రదర్శన చేసింది. నృత్యాలయానికి చెందిన పలువురు చిన్నారులు పలు కీర్తనలకు నాట్య ప్రదర్శన చేశారు. అనంతరం వారు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

బ్యాడ్మింటన్‌లో ప్రతిభ చాటిన శ్రీహర్ష, అనూప్‌లకు అభినందన

గన్నవరంరూరల్: ఆలిండియా నేషనల్ డాక్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి చిన అవుటపల్లి డాక్టర్స్ సుధా అండ్ నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనుమోలు వెంకట నాగ శ్రీహర్ష, పామర్రుకు చెందిన డాక్టర్ అనూప్ ఎంపికయ్యారు. ఈ నెల 2వ తేదీన విజయవాడ దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో జరిగిన మైక్రో బ్యాడ్మింటన్ కప్ డాక్టర్స్ టోర్నమెంట్‌లో వీరు ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో 150 మంది డాక్టర్లు పాల్గొనగా వీరు ద్వితీయ స్థానంలో రాణించడం విశేషం. ఈ జట్టు 2024లో జరిగే నేషనల్ డాక్టర్స్ టోర్నమెంట్‌కు బెంగళూరుకు వెళ్లనుంది. శ్రీహర్ష, అనూప్‌లను సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ సి.నాగేశ్వరరావు, ఏవో వై.మధుసూదనరావు సోమవారం అభినందించారు.

సంతృప్తికరంగా పరిష్కారాలను అందించండి

వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్‌పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు సంతృప్తికరంగా పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. వీఎంసీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన 7 ఫిర్యాదులను సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందనలో పట్టణ ప్రణాళిక విభాగం-2, ఇంజినీరింగ్ విభాగం-5 వినతులు అందాయి. జగనన్నకు చెబుదాం 1902, స్పందన, అవర్ వీఎంసీ పోర్టల్‌లను నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతిరోజూ పరిశీలించుకోవాలని, ఫిర్యాదులు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, డెప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ఎ.డి.హెచ్ శ్రీనివాసు, మేనేజర్ బి.శ్రీనివాస్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సర్కిల్ కార్యాలయాలలో స్పందన - 1 అర్జీలు

సర్కిల్ కార్యాలయాలలో జోనల్ కమిషనర్లు స్పందన కార్యక్రమము నిర్వహించగా చిట్టినగర్‌లోని సర్కిల్ -1 కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగానికి - 1 అర్జీ, సత్యనారాయణపురంలోని సర్కిల్ - 2, పటమటలోని సర్కిల్ -3 కార్యాలయంలో అర్జీలు రాలేదని జోనల్ కమిషనర్లు తెలిపారు.



స్పందనలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



అవంతి గవర్నమెంట్ స్కూల్లో సర్టిఫికెట్లు ఇస్తున్న దేవినేని అవినాష్

గుణదల(విజయవాడ తూర్పు): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడమే 'జగనన్న సురక్ష' ముఖ్య ఉద్దేశమని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలిపారు. ఈఎస్ఐ ఆసుపత్రి రోడ్డు అవంతి గవర్నమెంట్ స్కూల్‌లో 11,12,13,14,23 సచివాలయాలు, ఎన్ఏసీ పక్క రోడ్డులో 6,7,8,9,10 సచివాలయాల్లోని ప్రజలకు 855 సర్టిఫికెట్లను జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో ఉచితంగా అందచేశారు. అవినాష్ మాట్లాడుతూ వారం రోజులుగా జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో వలంటీర్లు ఇంటింటి సర్వే చేసి అవసరమైన సేవలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారని చెప్పారు. అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) సత్యవతి, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్ ప్రవల్లిక, కో-ఆప్షన్ మెంబర్ ముసునూరి సుబ్బారావు, జోనల్ కమిషనర్లు కృష్ణ, రవిచంద్, వైఎస్సార్ సీపీ నాయకులు గల్లా పద్మావతి, డేవిడ్ రాజు పాల్గొన్నారు.

సచివాలయం సిబ్బందే సర్వే చేశారు



సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బంది లేకుండా సచివాలయం సిబ్బందే వచ్చి సర్వే చేశారు. ఇన్‌కం సర్టిఫికెట్ అవసరమని చెప్పడంతో దానికి దరఖాస్తు చేయించారు. ఉచితంగా ఇన్‌కమ్ సర్టిఫికెట్ అందచేయడం చాలా సంతోషంగా ఉంది.

-వి.లక్ష్మి, 13వ సచివాలయం, గుణదల

పరిపాలన చేరువైంది



జగనన్న సురక్ష పథకంలో భాగంగా ఉచితంగా సర్టిఫికెట్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. నాకు కుల ధ్రువీకరణ పత్రాన్ని ఉచితంగా పొందాను. సచివాలయాల వ్యవస్థ ఏర్పాటుతో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా అన్ని సేవలు అందుతున్నాయి. సచివాలయాలతో పరిపాలన ప్రజలకు చేరువైంది.

-భీమిశెట్టి సునీత, గుణదల

నట యశస్వి ఎస్వీ రంగారావు



ఎస్వీరంగారావు జయంతిలో అడపా శేషు, నృసింహం, ఉప్పురంగ ప్రసాద్ తదితరులు

విజయవాడ కల్చరల్: నట యశస్వి సినీ నటుడు ఎస్వీ రంగారావు అని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు అన్నారు. కళామంజరి సాంస్కృతిక సేవా సంస్థ, సి.రామ్మోహనరావు కల్చరల్ అకాడమీ ఆధ్వర్యాన సోమవారం తుమ్మపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం వద్ద ఎస్వీ రంగారావు 105 జయంతి వేడుకలను నిర్వహించారు. అడపా శేషు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించే మహోన్నత నటుడు ఎస్వీఆర్ అని అభివర్ణించారు. కళామంజరి వ్యవస్థాపకుడు పీవీఎల్ నృసింహం మాట్లాడుతూ ఎస్వీఆర్ నటించిన నర్తనశాల తొలి సారిగా విదేశాల్లో ప్రదర్శించినట్లు గుర్తు చేశారు. వివిధ సంస్థల ప్రతినిధులు చినుకు హరగోపాల్, బడేటి ధర్మారావు, ఉప్పురంగ ప్రసాద్, పెన్నారు దామోదరం, ఇ.వాసు, మాంతి రమణ ఎస్వీఆర్ నట సేవలను వివరించారు. అతిథులు ఎస్వీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి అంజలి ఘటించారు.

విద్యార్థి దశలోనే నైపుణ్యం పెంచుకోవాలి



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న పాఠశాల ప్రతినిధులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): విద్యార్థి దశలోనే నైపుణ్యం పెంచుకోవడంపై దృష్టి పెట్టాలని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.సీతారామయ్య చెప్పారు. నాసా ఇటీవల అమెరికాలోని నిర్వహించిన సోషల్ మీడియా హ్యూమన్ ఎక్స్‌పరేషన్ రోవర్ చాలెంజ్‌లో అర్హత పొందిన సిద్ధార్థ స్కూల్ పూర్వ విద్యార్థి సాయి అక్షర, కేసీపీ సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ స్కూల్ పూర్వ విద్యార్థి చిట్టినేని ఆకర్ష్‌లను సోమవారం సిద్ధార్థ స్కూల్ ఆవరణలో అభినందించారు. అండర్-19 విభాగంలో మన దేశం నుంచి ఎంపికైన ఆరుగురు సభ్యుల బృందంలో సాయి అక్షర, ఆకర్ష్‌లు అమెరికాకు వెళ్లి రోవర్ ప్రాజెక్టుపై వివరించారని చెప్పారు. ప్రత్యేకమైన ప్రోత్సాహక బహుమతిని నాసా విభాగం ఈ విద్యార్థులకు అందజేశారని సీతారామయ్య చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల కన్వీనర్ సురెడ్డి విష్ణు, పాఠశాల ప్రైమరీ విభాగం ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి పాల్గొన్నారు.

● **కంకిపాడు:** కుష్టు వ్యాధి నిర్మూలనకు బాధ్యతతో పనిచేయాలని జిల్లా లెప్రసీ అధికారి వెంకటరావు సూచించారు. ఉప్పలూరు గ్రామంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను ఆయన సోమవారం పరిశీలించారు. ఇంటింటి సర్వే, వ్యాధి నిర్ధారణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది సేకరిస్తున్న వివరాలకు సంతృప్తి వ్యక్తం చేశారు. డీఎస్ఎంఓ వేణుగోపాలకృష్ణ, వైద్యాధికారి డాక్టర్ సుందర్‌కుమార్, డీపీఎంఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

సాక్షి బిజినెస్
మంగళవారం
4-7-2023

స్టాక్ మార్కెట్లు (తొలిరెండు రాత్రి 11.30 ముగింపు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	486	65,205
నిఫ్టీ ▲	134	19,323

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు

నాస్‌డాక్	13,817	▲	29
డోజోన్స్	34,418	▲	11
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,527	▽	4
డాక్స్	16,081	▽	67
షాంఘై	3,244	▲	42
నికాయ్	33,753	▲	564

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (24 క్యారెట్)	57,730
బంగారం (22 క్యారెట్)	54,980
వెండి (కేజీ)	75,500

భారతి సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.

జియో భారత్ ఫోన్ @ రూ. 999

రూ. 123 నెలవారీ ప్లాన్‌తో అపరిమిత కాల్స్, 14 జీబీ డేటా



న్యూఢిల్లీ: టెలికం సంస్థ జియో తాజాగా ఇంటర్నెట్ ఆధారిత చౌక 'జియో భారత్' మొబైల్ ఫోన్లను ఆవిష్కరించింది. దీని ధర రూ. 999. నెలవారీ రీచార్జి రూ. 123గా ఉంటుంది. దీనితో అపరిమిత వాయిస్ కాల్స్, 14 జీబీ డేటా లభిస్తుంది. జూలై 7 నుంచి 10 లక్షల పైచిలుకు జియో భారత్ ఫోన్ల ప్రయోగాత్మక ట్రయల్స్ ప్రారంభమవుతాయని జియో ఒక ప్రకటనలో తెలిపింది. ఇతర ఆపరేటర్లు అందిస్తున్న ఫీచర్ ఫోన్ నెలవారీ ప్లాన్లతో పోలిస్తే 30 శాతం చౌకగా, 7 రెట్లు ఎక్కువ డేటాను యూజర్లు పొందవచ్చని పేర్కొంది. 2జీ విముక్త భారత్ లక్ష్య సాధనను వేగవంతం చేసే దిశగా జియో ఈ మొబైల్స్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం 25 కోట్ల పైచిలుకు 2జీ ఫీచర్ ఫోన్లను వాడుతున్నారని అంచనా. ఒకవైపు ప్రపంచం 5జీ విప్లవం ముంగిట నిల్చుండగా.. 25 కోట్ల మంది ఇంకా 2జీ శకంలోనే చిక్కుబడిపోయి ఉన్నారని, ప్రాథమిక ఇంటర్నెట్ ప్రయోజనాలను కూడా పొందడం లేదని రిలయన్స్ జియో చైర్మన్ ఆకాశ్ అంబానీ తెలిపారు. డిజిటల్ సమాజంలో.. టెక్నాలజీ ప్రయోజనాలు ఏ కొందరికో పరిమితం కాకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చే దిశగా జియో భారత్ ఫోన్ మరో ముందడుగని ఆయన పేర్కొన్నారు.

ప్రియం కానున్న టాటా కార్లు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వాహన తయారీ దిగ్గజం టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్ ధరలను సవరిస్తున్నట్టు ప్రకటించింది. సగటున 0.6 శాతం ధర పెంచుతున్నట్టు సోమవారం వెల్లడించింది. తయారీ వ్యయం పెరగడంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ వెహికల్స్‌తోసహా అన్ని మోడళ్లు, వేరియంట్లకు ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది. కొత్త ధరలు జూలై 17 నుంచి అమలులోకి వస్తాయని టాటా మోటార్స్ తెలిపింది. జూలై 16 వరకు నమోదయ్యే బుకింగ్స్, జూలై 31లోగా జరిగే డెలివరీలకు పాత ధరలు వర్తిస్తాయని వెల్లడించింది

సెన్సెక్స్ @ 65000

- 19,300 పైకి నిఫ్టీ
- ర్యాలీకి అధిక వెయిటేజీ షేర్ల దన్ను
- ఇంధన, ఆర్థిక, మెటల్ షేర్లకు డిమాండ్
- మూడోరోజూ కొత్త రికార్డుల నమోదు



సెన్సెక్స్ మైలురాళ్లు

స్థాయి	అందుకున్న తేది
65,000	జూలై 03 2023
64,000	జూన్ 28 2023
63,000	నవంబర్ 30 2022
62,000	అక్టోబర్ 19 2021
61,000	అక్టోబర్ 14 2021

ముంబై: సానుకూల జాతీయ, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో స్టాక్ సూచీల రికార్డు ర్యాలీ సోమవారమూ కొనసాగింది. అధిక వెయిటేజీ రిలయన్స్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్ ద్వయం షేర్లు రాణించడం, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కలిసొచ్చాయి. దేశీయంగా మెరుగైన స్థూల ఆర్థిక గణాంకాలు నమోదు, ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలోని సానుకూలతలు సెంటిమెంట్‌ను మరింత బలపరిచాయి. సెన్సెక్స్ ఉదయం 117 పాయింట్ల లాభంతో 64,836 వద్ద మొదలైంది. నిఫ్టీ 58 పాయింట్లు పెరిగి 19,247 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. తొలి గంట తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు పాల్పడటంతో సూచీలు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. అయితే మిడ్‌సెషన్ సమయంలో యూరప్ మార్కెట్ల లాభాల ప్రారంభం ఇన్వెస్టర్లకు ఉత్సాహాన్నిచ్చింది. ఇంధన, ఆర్థిక, మెటల్, ఎఫ్‌ఎంసీజీ రంగాల షేర్లలో అధికంగా కొనుగోళ్లు జరిగాయి. ఇంట్రాడేలో వరుసగా మూడోరోజూ సెన్సెక్స్ 581 పాయింట్లు పెరిగి 65,300 వద్ద, నిఫ్టీ 156 పాయింట్లు బలపడి 19,345 కొత్త జీవితకాల గరిష్టాలను నమోదు చేసాయి. చివరికి సెన్సెక్స్ 486 పాయింట్ల లాభంతో 65,205 వద్ద ముగిసింది. ఈ సూచీకిది వరుసగా నాలుగోరోజూ లాభాల ముగింపు. మార్కెట్ ముగిసేసరికి 134 పాయింట్లు బలపడి 19,323 వద్ద స్థిరపడింది. లార్జ్ క్యాప్ షేర్లతో పాటు చిన్న, మధ్య తరహా షేర్లకూ డిమాండ్ నెలకొంది. ఫలితంగా బీఎస్ఈ మిడ్, స్మాల్ సూచీలు 0.56%, 0.30% చొప్పున లాభపడ్డాయి. జూన్ వాహన విక్రయాలు అంతంత మాత్రంగా ఉండటంతో ఆటో షేర్లు నష్టపోయాయి. ఐటీ, టెక్, విద్యుత్ షేర్లూ అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. డాలర్ మారకంలో రూపాయి విలువ 15 పైసలు బలపడి 81.95 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ అరశాతానికి పైగా ర్యాలీ చేయడంతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈ కంపెనీల మొత్తం విలువ రూ.1.73 లక్షల కోట్లు పెరిగి జీవితకాల గరిష్ట స్థాయి రూ.2.98 లక్షల కోట్లకు చేరింది. ద్రవ్యోల్బణం దిగిరావడంతో కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్ల సైకిల్‌ను ఆపేయ్యొచ్చనే అంచనాలతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు లాభాల్లో కదలాడుతున్నాయి. ఆసియాలో జపాన్ ఇండెక్స్ నికాయ్ 33 ఏళ్ల గరిష్టం(33,753) ముగిసింది.

''మార్కెట్లో కొనసాగుతున్న ర్యాలీతో పలు షేర్ల వాల్యుయేషన్లు భారీగా పెరిగాయి. నిఫ్టీ ఎఫ్‌వై 24 ఆదాయ అంచనాకు 20 రెట్ల అధిక ప్రీమియంతో ట్రేడవుతోంది. ఇది చరిత్రాత్మక సగటు కంటే ఎక్కువ. ప్రస్తుతం నెలకొన్న సానుకూల పరిస్థితులు మార్కెట్‌ను మరింత ముందుకు తీసుకెళ్లే వీలుంది. ఏదైన చిన్న ప్రతికూలాంశం అనూహ్య దిద్దుబాటుకు దారి తీయవచ్చు. కావున పెట్టుబడులు పెట్టేటప్పుడు ఇన్వెస్టర్లు అప్రమత్తత వహించాలి'' అని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహకర్త వీకే విజయ కుమార్ తెలిపారు.

మార్కెట్లో మరిన్ని సంగతులు

- విలీనం తర్వాత తొలి ట్రేడింగ్ సెషన్‌లో హెచ్‌డీఎఫ్‌సీ ద్వయం షేర్లు సానుకూలంగా స్పందించాయి. ఇంట్రాడేలో హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు వరుసగా 4%, 3% చొప్పున ర్యాలీ చేసి రూ.2,926 వద్ద, రూ.1,758 వద్ద ఏడాది గరిష్టాన్ని తాకాయి. చివరికి హెచ్‌డీఎఫ్‌సీ షేరు 2% లాభంతో రూ.2,871 వద్ద ముగిసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు షేరు ఒక శాతం పెరిగి రూ.1,719 వద్ద స్థిరపడింది. మొత్తంగా ఈ రెండు కంపెనీల మార్కెట్ విలువ రూ.14.93 లక్షల కోటక్లు పెరిగింది.
- ఎన్ఎస్ఈలో బ్యాంక్ నిఫ్టీ సూచీ ఏడాది గరిష్టం (45,353) తాకింది. చివరికి ఒకశాతం లాభంతో 45,158 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండెక్స్ సైతం 52 వారాల గరిష్టం(20,398) అందుకొని ఆఖరికి 1% లాభంతో 20,253 వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం జీవితకాల గరిష్ట స్థాయి వద్ద ముగిశాయి.

మైక్రోచిప్.. రూ.2,460 కోట్ల పెట్టుబడి



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎంబెడెడ్ కంట్రోల్ సొల్యూషన్స్‌లో ఉన్న యూఎస్ కంపెనీ మైక్రోచిప్ టెక్నాలజీ భారత్‌లో రూ.2,460 కోట్ల పెట్టుబడి చేయనున్నట్టు ప్రకటించింది. కార్యకలాపాల విస్తరణ, ఇంజనీరింగ్ ల్యాబ్స్, నిపుణుల నియామకం, సాంకేతిక కేంద్రాలకు మద్దతు, విద్యా సంస్థలకు ఈ మొత్తాన్ని వెచ్చించనుంది. కాగా, ఇక్కడి కోకాపేట్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న వన్ గోల్డెన్ మైల్ ఆఫీస్ టవర్‌లో 5 అంతస్తులను కంపెనీ కొనుగోలు చేసింది. పరిశోధన, అభివృద్ధి కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చింది. ఈ కేంద్రంలో 1,000 మంది ఉద్యోగులు కూర్చునే వీలుంది. భారత్‌లో కార్యకలాపాలను పెంపొందించడానికి మైక్రోచిప్ ముఖ్యమైన వ్యూహాత్మక నిబద్ధతను ప్రకటించిందని సంస్థ ప్రెసిడెంట్, సీఈవో గణేశ్ మూర్తి ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ఇండస్ట్రియల్, డేటా సెంటర్, కంప్యూటింగ్, ఆటోమోటివ్, కన్స్యూమర్ అప్లయాన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్ వంటి రంగాలకు మైక్రోచిప్ సేవలు అందిస్తోంది.

గిఫ్ట్ నిఫ్టీలో ట్రేడింగ్ ప్రారంభం..

తొలి సెషన్‌లో 1.12 బిలియన్ డాలర్ల లావాదేవీలు



గాంధీనగర్: సింగపూర్ ఎస్‌జీఎక్స్ నిఫ్టీ స్థానంలో ప్రవేశపెట్టిన గిఫ్ట్ నిఫ్టీలో సోమవారం నుంచి ట్రేడింగ్ ప్రారంభమైంది. ఎస్‌జీఎక్స్ నిఫ్టీకి సంబంధించిన 9.4 బిలియన్ డాలర్ల ఓపెన్ ఇంట్రెస్ట్‌ను గిఫ్ట్ నిఫ్టీకి బదలాయించగా.. మొదటి రోజున తొలి సెషన్‌లో 1.12 బిలియన్ డాలర్ల విలువ చేసే లావాదేవీల పరిమాణం నమోదైంది. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో గిఫ్ట్ నిఫ్టీ ట్రేడింగ్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు తమ ట్రేడింగ్‌లో కొంత భాగం విదేశాల్లో జరిగేదని, ఇప్పుడిక పూర్తిగా దేశీయంగానే నిర్వహించవచ్చని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) ఎండీ ఆశీష్ చౌహాన్, ఎన్ఎస్ఈ ఐఎక్స్ ఎండీ వి. బాలసుబ్రమణియమ్ తెలిపారు.

రెండు సెషన్లలో.. దాదాపు 21 గంటలు.. గిఫ్ట్ నిఫ్టీలో ట్రేడింగ్ అంతా అమెరికన్ డాలర్ల మారకంలో జరుగుతుంది. ఉదయం 6.30 గం.ల నుంచి మరుసటి రోజు 2.45 గం.ల వరకు రెండు సెషన్లుగా, దాదాపు 21 గంటల పాటు ఇందులో ట్రేడింగ్ కొనసాగుతుంది. తొలుత గిఫ్ట్ నిఫ్టీ 50, గిఫ్ట్ నిఫ్టీ బ్యాంక్, గిఫ్ట్ నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, గిఫ్ట్ నిఫ్టీ ఐటీ డెరివేటివ్ కాంట్రాక్టులు ఎన్ఎస్ఈ ఐఎక్స్‌లో అందుబాటులో ఉంటాయి. తర్వాత మరిన్ని సూచీలను క్రమంగా అందుబాటులోకి తెస్తారు. సాధారణంగా దేశీ మార్కెట్ల ఓపెనింగ్‌ను అంచనా వేసేందుకు ట్రేడర్లు ఎస్‌జీఎక్స్ నిఫ్టీని పరిగణనలోకి తీసుకుంటారు.

ఐడీఎఫ్‌సీ బ్యాంకులో ఐడీఎఫ్‌సీ విలీనానికి ఓకే

ముంబై: ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో మాతృ సంస్థ ఐడీఎఫ్‌సీ లిమిటెడ్ విలీనం కానుంది. పూర్తిగా షేర్ల మార్పిడి ద్వారా లావాదేవీని చేపట్టనున్నారు. ఇందుకు రెండు సంస్థల బోర్డులూ ఆమోదించినట్లు ఐడీఎఫ్‌సీ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు తాజాగా వెల్లడించాయి. విలీన ప్రతిపాదన ప్రకారం ఐడీఎఫ్‌సీ వాటాదారులకు తమ వద్దగల ప్రతీ 100 షేర్లకుగాను 155 ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు షేర్లు జారీ చేయనున్నారు. ప్రధానంగా మౌలిక రంగానికి రుణాలందించే ఐడీఎఫ్‌సీ 1997లో ఆవిర్భవించింది. 2015లో ఐసీఐసీఐ, ఐడీబీఐ తరహాలో బ్యాంకింగ్ అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. 2018 డిసెంబర్‌లో క్యాపిటల్ ఫస్ట్‌ను టేకోవర్ చేసింది.

పవన్ హన్స్ విక్రయం రద్దు

గెలుపొందిన బిడ్డర్ అనర్హత ఎఫెక్ట్



న్యూఢిల్లీ: హెలికాప్టర్ సర్వీసుల పీఎస్‌యూ పవన్ హన్స్ లో వ్యూహాత్మక వాటా విక్రయానికి బ్రేక్ పడింది. బిడ్డింగ్‌లో విజయవంతమైన కన్సార్షియంలోని ఒక కంపెనీపై న్యాయపరమైన వివాదాల రీత్యా అనర్హతవేటు పడటం దీనికి కారణమని దీపమ్ పేర్కొంది. వెరసి పవన్ హంస్ ప్రయివేటైజేషన్ ప్రయత్నాలకు మూడోసారి చెక్ పడింది. బిడ్‌ను గెలుపొందిన స్టార్9 మొబిలిటీ ప్రయివేట్ లిమిటెడ్ కన్సార్షియంలోని అల్మాస్ గ్లోబల్ అపార్చునిటీ ఫండ్ ఎస్‌పీసీపై పెండింగ్ కేసుల నేపథ్యంలో ప్రభుత్వం పవన్ హంస్ డిజిన్వెస్ట్‌మెంట్ నిర్ణయాన్ని రద్దు చేసినట్లు దీపమ్ తెలియజేసింది. భాగస్వామ్య కంపెనీ పవన్ హంస్‌లో ప్రభుత్వానికి 51 శాతం, ఇంధన రంగ పీఎస్‌యూ దిగ్గజం ఓఎన్‌జీసీకి 49 శాతం చొప్పున వాటా ఉంది.

2018లో షురూ: తొలుత పవన్ హన్స్ లో గల 51 శాతం వాటా విక్రయానికి ప్రభుత్వం 2018లో బిడ్స్‌కు ఆహ్వానం పలికింది. అయితే ఓఎన్‌జీసీ సైతం 49 శాతం వాటాను విక్రయించేందుకు సిద్ధపడటంతో నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. 2019లో తిరిగి కంపెనీలో 100 శాతం వాటా విక్రయానికి బిడ్స్‌ను ఆహ్వానించినప్పటికీ స్పందన లభించకపోవడం గమనార్హం! ప్రభుత్వం 2020 డిసెంబర్‌లో మూడోసారి పవన్ హన్స్ విక్రయానికి తెరతీసింది. కంపెనీ కొనుగోలుకి ఆసక్తి వ్యక్తీకరణ(ఈవోఐ) బిడ్స్‌ను ఆహ్వానించింది. 2022 ఏప్రిల్‌లో స్టార్9 మొబిలిటీ కన్సార్షియం గరిష్ట బిడ్డర్‌గా నిలిచింది. కన్సార్షియంలో అల్మాస్ గ్లోబల్ అపార్చునిటీసహా.. బిగ్ చార్టర్ ప్రయివేట్ లిమిటెడ్, మహరాజ ఏవియేషన్ ప్రయివేట్ లిమిటెడ్ సైతం భాగస్వాములుగా ఉన్న సంగతి తెలిసిందే.

భవిత

గ్రూప్1, గ్రూప్2 ప్రత్యేకం- ఇండియన్ పాలిటీ కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

ఆంధ్రప్రదేశ్ పోలీసు ఉద్యోగాలకు సంబంధించిన స్టడీమెటీరియల్, సిలబస్, ప్రీవియస్ పేపర్స్, మోడల్ పేపర్స్, గైడెన్స్, బిట్‌బ్యాంక్, కరెంట్ అఫైర్స్, ఆన్‌లైన్ టెస్టులు మొదలైన వాటి కోసం www.sakshieducation.com చూడొచ్చు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

విద్య, ఉద్యోగ సమాచారం

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 1000 మేనేజర్ స్కేల్-2 పోస్టులు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హ్యూమన్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్.. రెగ్యులర్ ప్రాతిపదికన దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకు శాఖల్లో మెయిన్ స్ట్రీమ్ కేటగిరీలో మిడిల్ మేనేజ్‌మెంట్ గ్రేడ్ స్కేల్-2 మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 1000
- » **అర్హత:** ఏదైనా డిగ్రీ,సీఏఐఐబీ ఉత్తీర్ణులై ఉండాలి. పీఎస్‌బీ/ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్/ఆర్ఆర్‌బీలో ఆఫీసర్‌గా మూడేళ్ల పని అనుభవం ఉండాలి(లేదా) పీఎస్‌బీ/ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్/ఆర్ఆర్‌బీలో క్లర్క్‌గా ఆరేళ్ల పని అనుభవంతోపాటు సంబంధిత విభాగంలో ఎంబీఏ/ఎంసీఏ/పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- » **వయసు:** 31.05.2023 నాటికి 32 ఏళ్లు మించకూడదు.
- » **పే స్కేల్:** నెలకు రూ.48,170 నుంచి రూ.69,810 చెల్లిస్తారు.
- » **పోస్టింగ్ స్థలం:** దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల్లో
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- » **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:**15.07.2023
- » **ఆన్‌లైన్ పరీక్ష తేది:**ఆగస్టు రెండు/మూడో వారం
- » **వెబ్‌సైట్:** www.centralbankofindia.co.in

ఐబీపీఎస్ 4,045 క్లర్క్ పోస్టులు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్).. 2024-25 సంవత్సరానికి సంబంధించి కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్(సీఆర్‌పీ) -XIII.. క్లర్క్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:**4,045 క్లర్క్ పోస్టులు
- » **అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. కనీస కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
- » **వయసు:** 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
- » **ఎంపిక విధానం:** రెండు దశల్లో కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష ఉంటుంది. మొదట 100 మార్కులకు ప్రిలిమ్స్, రెండో దశలో 200 మార్కులకు మెయిన్స్ ఉంటాయి. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి మాత్రమే మెయిన్స్ రాసే అవకాశం ఉంటుంది.
- » **ప్రిలిమినరీ పరీక్ష తేది:**2023 ఆగస్టు/సెప్టెంబర్లో
- » **మెయిన్స్ పరీక్ష తేది:** అక్టోబర్ 2023లో నిర్వహిస్తారు
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- » **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:**21.07.2023
- » **వెబ్‌సైట్:** www.ibps.in

కేజీబీవీల్లో 1241 కొలువులు

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా(కేజీబీవీ)లు, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్(యూఆర్ఎస్)ల్లో 1241 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసే ఈ పోస్టులకు ఆన్‌లైన్ రాత పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. జూన్ 26 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో పోస్టుల సంఖ్య, అర్హతలు, ఎంపిక విధానం, పరీక్ష స్వరూపం, ప్రిపరేషన్ తదితర వివరాలు..



పోస్టుల వివరాలు

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా(కేజీబీవీ)ల్లో.. స్పెషల్ ఆఫీసర్స్(ఎస్‌వో), పోస్టు గ్రాడ్యుయేట్ కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్స్(పీజీ సీఆర్‌టీ), కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్స్(సీఆర్‌టీ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్(పీఈటీ) పోస్టులు; అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యూఆర్ ఎస్)ల్లో.. స్పెషల్ ఆఫీసర్స్(ఎస్‌వో), కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్స్(సీఆర్‌టీ) పోస్టులు భర్తీ చేయనున్నారు.

మొత్తం పోస్టుల సంఖ్య: 1241

- **కేజీబీవీ-పోస్టులు 1218:** స్పెషల్ ఆఫీసర్-38, పీజీ సీఆర్‌టీ(ఇంగ్లిష్)-110, పీజీ సీఆర్‌టీ(మ్యాథమేటిక్స్)-60, పీజీ సీఆర్‌టీ(నర్సింగ్)-160, పీజీ సీఆర్‌టీ(తెలుగు)-104, పీజీ సీఆర్‌టీ(ఉర్దూ)-2, పీజీ సీఆర్‌టీ(బోటనీ)-55, పీజీ సీఆర్‌టీ(కెమిస్ట్రీ)-69,పీజీ సీఆర్‌టీ(సివిక్స్)-55, పీజీ సీఆర్‌టీ(కామర్స్)-70, పీజీ సీఆర్‌టీ(ఎకనామిక్స్)-54, పీజీ సీఆర్‌టీ(ఫిజిక్స్)-56, పీజీ సీఆర్‌టీ(జువాలజీ)-54, సీఆర్‌టీ(బయో సైన్స్)-25, సీఆర్‌టీ(ఇంగ్లిష్)-52, సీఆర్‌టీ(హిందీ)-37, సీఆర్‌టీ (మ్యాథమెటిక్స్)-45,సీఆర్‌టీ(ఫిజికల్ సైన్స్)-42, సీఆర్‌టీ(సోషల్ స్టడీస్)-26, సీఆర్‌టీ(తెలుగు)-27, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్-77.
- **యూఆర్ఎస్-మొత్తం పోస్టులు-23:** స్పెషల్ ఆఫీసర్-4,సీఆర్‌టీ(తెలుగు)-5, సీఆర్‌టీ(ఇంగ్లిష్)-5,సీఆర్‌టీ(సైన్స్)-6,సీఆర్‌టీ(సోషల్ స్టడీస్)-3

విద్యార్హతలు

- **పీజీసీఆర్‌టీ:** 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ తోపాటు బీఈడీ పూర్తి చేసి ఉండాలి.
- **స్పెషల్ ఆఫీసర్:** కనీసం 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్‌తో పాటు బీఈడీ పూర్తి చేసి ఉండాలి. తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్ టెట్)/ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (2014.06.02 కంటే ముందు నిర్వహించిన ఏపీ టెట్)/సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్) పేపర్ 2లో ఉత్తీర్ణత సాధించాలి.
- **సీఆర్‌టీ:** 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్/పోస్టు గ్రాడ్యుయేషన్‌తో పాటు బీఈడీ పూర్తి చేయాలి. తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్ టెట్)/ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (2014.06.02 కంటే ముందు నిర్వహించిన ఏపీ టెట్)/సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) పేపర్ 2లో ఉత్తీర్ణతఉండాలి.
- **పీఈటీ:** కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్‌తోపాటు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో సర్టిఫికెట్/డిప్లొమా ఉండాలి. లేదా బ్యాచిలర్ డిగ్రీతో పాటు కనీసం ఏడాది వ్యవధి ఉన్న బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపీఈడీ)లో ఉత్తీర్ణత సాధించాలి.
- కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలల్లో స్పెషల్ ఆఫీసర్, సీఆర్‌టీ, పీఈటీ, పీజీసీఆర్‌టీ పోస్టులకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు దివ్యాంగులు అనర్హులు.

వయసు

2023 జూలై 1 నాటికి అభ్యర్థుల వయసు 18 నుంచి 44 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/బీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులకు మూడేళ్లు, దివ్యాంగ అభ్యర్థులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.

ఎంపిక విధానం

రాత పరీక్షలో అర్హులైన అభ్యర్థుల ప్రతిభ, టెట్ స్కోరు, అనుభవం ఆధారంగా తుది ఎంపిక చేస్తారు. అన్ని పోస్టులకు రాత పరీక్షలో అర్హత సాధించాలంటే.. ఓసీ అభ్యర్థులు 40 శాతం మార్కులు, బీసీ అభ్యర్థులు 35 శాతం మార్కులు; ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులు 30 శాతం మార్కులు సాధించాలి. పీఈటీ పోస్టులకు రాతపరీక్షలో మార్కుల(100 శాతం వెయిటేజీ) ఆధారంగా ఎంపిక చేస్తారు.

రాత పరీక్ష స్వరూపం

- **పీజీసీఆర్‌టీ:** మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు. పరీక్ష కాలవ్యవధి 120 నిమిషాలు. జనరల్ స్టడీస్, బేసిక్ ప్రొఫిషీయెన్సీ ఇన్ ఇంగ్లిష్, పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్, సబ్జెక్టు కంటెంట్, పెడగాజీ విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.
- **స్పెషల్ ఆఫీసర్:** మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు. పరీక్ష కాలవ్యవధి 120 నిమిషాలు. జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, బేసిక్ ప్రొఫిషీయెన్సీ ఇన్ ఇంగ్లిష్, పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్, పెడగాజీ, చైల్డ్ డెవలప్‌మెంట్, స్కూల్ మేనేజ్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.
- **సీఆర్‌టీ:** ఇందులో కూడా మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. పరీక్ష కాలవ్యవధి 120 నిమిషాలు. జనరల్ స్టడీస్, బేసిక్ ప్రొఫిషీయెన్సీ ఇన్ ఇంగ్లిష్, పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్, సబ్జెక్టు కంటెంట్, పెడగాజీ విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.
- **పీఈటీ:** మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు. పరీక్ష కాలవ్యవధి 120 నిమిషాలు. జనరల్ స్టడీస్, జనరల్ ఇంగ్లిష్‌తోపాటు ఫిజియాలజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్, శిక్షణ తదితర అంశాలపై ప్రశ్నలు అడుగుతారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** schooledu.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** జూలై 5, 2023
- **రాత పరీక్ష తేది:** జూలై 2023
- **వెబ్‌సైట్:** https://schooledu.telangana.gov.in

ఐఐటీల్లో కొత్త కోర్సులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)లు ప్రతి ఏడాదిలాగానే ఈసారి కూడా విద్యార్థుల కోసం పలు కొత్త కోర్సులను ప్రవేశపెట్టాయి. ఏఐ, మెషిన్ లెర్నింగ్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం ఐఐటీ గాంధీనగర్ బీటెక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును రూపొందించింది. ఐఐటీ-ఇండోర్, ఐఐటీ-పాట్నాలో బీటెక్ ఇన్ ఇంజనీరింగ్ ఫిజిక్స్, ఐఐటీ బాంబేలో డ్యూయల్ డిగ్రీ ఇన్ క్వాంటం టెక్నాలజీ తదితర కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థులు తమ ఆసక్తి, సామర్థ్యాలకు తగిన కోర్సు ఎంచుకోవచ్చు. ఈ నేపథ్యంలో.. ఆయా కోర్సుల తీరుతెన్నులు, ప్రవేశం విధానం, కెరీర్ అవకాశాలు తదితర వివరాలు..

ఐఐటీ ఇండోర్

ఈ ఏడాది ఐఐటీ ఇండోర్ ఎక్కువ సంఖ్యలో కొత్త కోర్సులను ప్రారంభించింది. బీటెక్ ఇన్ ఇంజనీరింగ్ ఫిజిక్స్, బీటెక్ ఇన్ మ్యాథమేటిక్స్ అండ్ కంప్యూటింగ్, బీటెక్ ఇన్ స్పేస్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టింది. 2023-24 విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ ఇండోర్ ఈ కోర్సులలో ప్రవేశాలను ప్రారంభించనుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

ఐఐటీ పాట్నా

ఐఐటీ పాట్నా ఈ సంవత్సరం ఇంజనీరింగ్ ఫిజిక్స్‌లో కొత్తగా బీటెక్‌ను ప్రారంభించింది. ఫిజిక్స్‌లో ధ్వని శిక్షణ, విద్యార్థులకు సరికొత్త టెక్నాలజీలను పరిచయం చేయడం ఈ కోర్సు ప్రధాన ఉద్దేశం. సమకాలీన ఫిజిక్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌ను మిళితం చేసి విద్యార్థులను సైన్స్, టెక్నాలజీ రెండింటిలో సమాన సామర్థ్యాలుండే నిపుణులుగా తీర్చిదిద్దడమే ఈ కోర్సు లక్ష్యం.

ఐఐటీ బాంబే

ఐఐటీ బాంబే క్వాంటమ్ టెక్నాలజీలో ఇంటర్ డిసిప్లినరీ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఐడీడీపీ)ను త్వరలో ప్రారంభించనుంది. ఈ కోర్సును సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ క్వాంటం ఇన్ఫర్మేషన్ కంప్యూటింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(క్యూయూఐసీఎస్‌టీ) ఆఫర్ చేస్తోంది. ఐఐటీ బాంబేలో ఏదైనా బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ(బీటెక్) కోర్సులో చేరిన విద్యార్థులు ఐఐడీడీపీ ప్రోగ్రామ్‌లో నమోదు చేసుకోవచ్చు. డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్ నిర్మాణం ఇంకా ఖరారు కానప్పటికీ.. రెండేళ్ల కాలవ్యవధి ఉన్న ఈ కోర్సులో క్వాంటం టెక్నాలజీతోపాటు క్యూయూఐసీఎస్‌టీకి అనుబంధంగా ఉన్న పరిశోధనా బృందంతో చేపట్టే ప్రాజెక్ట్ వర్క్‌కు ప్రాధాన్యతనివ్వనున్నారు. ఇతర డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌ల మాదిరిగానే ఈ కొత్త కోర్సులో చేరిన విద్యార్థులు ఐదేళ్ల వ్యవధిలో బ్యాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేస్తారు. బీటెక్ విద్యార్థులు సంబంధిత కోర్సు మూడవ సంవత్సరంలో ఈ ప్రోగ్రామ్‌ను ఎంచుకోవచ్చు.



ఐఐటీ జోధ్‌పూర్

ఐఐటీ జోధ్‌పూర్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్.. కొత్తగా బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఫిజిక్స్ విత్ స్పెషలైజేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. బేసిక్ సైన్స్, అత్యాధునిక సాంకేతికతలపై ఆసక్తి ఉన్న విద్యార్థుల కోసం ఈ కోర్సును తీసుకువచ్చారు. విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణమైన స్పెషలైజేషన్ల ద్వారా వివిధ కెరీర్ మార్గాలను అందించడం ఈ కోర్సు లక్ష్యం. జేఈఈ అడ్వాన్స్‌డ్ స్కోరు ఆధారంగా ఈ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తారు. నాలుగేళ్ల ఈ ప్రోగ్రామ్‌ను ఎనిమిది సెమిస్టర్‌లుగా విభజించారు.

ఐఐటీ హైదరాబాద్

ఐఐటీ, హైదరాబాద్.. బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మేటిక్స్‌లో పరిశ్రమ ఆధారిత బీటెక్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ కోర్సును అభ్యసించే విద్యార్థులు బయోలాజికల్ డేటాను అర్థం చేసుకోవడానికి అవసరమైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్‌లోనూ శిక్షణ పొందుతారు. ఇది ఎనిమిది సెమిస్టర్లు, నాలుగేళ్ల కాలవ్యవధి ఉన్న ఫుల్‌టైమ్ కోర్సు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంకింగ్స్ ఆధారంగా అడ్మిషన్ కల్పిస్తారు.

ఐఐటీ గాంధీనగర్

ఐఐటీ, గాంధీనగర్.. బీటెక్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును ప్రవేశపెట్టింది. దీనిలోని కొన్ని సబ్జెక్టులు బీటెక్ కంప్యూటర్ సైన్స్‌లోని సబ్జెక్టులతో ఉమ్మడిగా ఉన్నప్పటికీ.. చాలా సబ్జెక్టులు భిన్నంగా ఉన్నాయి. ఏఐ, మెషిన్ లెర్నింగ్‌పై ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ కోర్సును ఎంచుకోవచ్చు. ఏఐ,మెషిన్ లెర్నింగ్ లో విద్యార్థులు పట్టుసాధించేలా కరికులాన్ని రూపొందించారు. అంతేకాకుండా ఎలక్టివ్స్ సౌకర్యం ఉండటంతో విద్యార్థులు ఏఐకు చెందిన వివిధ విభాగాలు, కంప్యూటర్ విజన్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ తదితర అడ్వాన్స్‌డ్ ఏఐ అంశాలను ప్రత్యేకంగా ఎంచుకోవచ్చు.

ఈ కోర్సు పూర్తి చేయడం ద్వారా విద్యార్థులు పరిశ్రమలో అప్లయిడ్ ఏఐలో అద్భుత కెరీర్ సొంతం చేసుకోవచ్చు. బీటెక్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును నాలుగేళ్లు, ఎనిమిది సెమిస్టర్‌లుగా పేర్కొన్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ స్కోర్ ఆధారంగా దీనిలో ప్రవేశం కల్పిస్తారు. ఐఐటీ పాట్నా, ఐఐటీ గువాహటిలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.